# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక
## OFFICIAL REPORT

,,,

బుధవారం, 28 ఫిబ్రవరి, 2001

వాల్యూం -- II నంబరు -- 5

**శకసంవత్సరము - 1922, ఫాల్గుణ - 9**

THURSDAY, THE 28th FEBRUAR Y, 2001
VOL-- II No. 5
9 - PHALGUN , 1922 - S.E.

#

శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - **500 004.**

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( నాల్గవ సమావేశము : పదకొండవ రోజు )

**బుధవారము, 28 ఫిబ్రవరి, 2001**

సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

## విషయ సూచిక


1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

2. సభాసమక్షంలో ఉంచిన పత్రములు

3. 2001 –2002 వార్షిక ఆదాయ వ్యయ పట్టిక
   సాధారణ చర్చ – ఆరవరోజు
   ఆర్థిక శాఖామంత్రి ప్రత్యుత్తరము

--------

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## శ్రీకాకుళం జిల్లాలోని పైడి భీమవరం వద్ద పారిశ్రామికవాడ కోసం భూమి సేకరణ

ప్రశ్న నం.91 (1641)

సర్వశ్రీ కె. రేవతీపతి (టెక్కలి), గద్దె బాబూరావు (చీపురుపల్లి) , డా. ఎం.వి. కృష్ణారావు (ఇచ్ఛాపురం) ః గౌరవనీయులైన పెద్దతరహా పరిశ్రమల శాఖామంత్రిగారు, దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా?

అ) శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలంలోని పైడి భీమవరం గ్రామం వద్ద పారిశ్రామికవాడ కోసం ఎ.పి.ఐ.ఐ.సి. 1986లో భూమిని సేకరించిన విషయం వాస్తవమేనా?

ఆ) ఆ భూమితోపాటుగా ఎన్.హెచ్.5 నుండి దేమునిపాలవలస గ్రామం వరకుగల రోడ్డును కూడా సేకరించిన విషయం వాస్తవమేనా?

ఇ) అయినచో, దేమునిపాలవలస గ్రామానికి ఏమైనా ప్రత్యామ్నాయ రోడ్డును వేశారా?

ఈ) లేనిచో, అందుకుగల కారణాలెవ్వి?  అందుకు సంబంధించి తీసుకొనబోవు చర్య ఏమి?

**భారీ పరిశ్రమల శాఖామంత్రి ( శ్రీ కె. విద్యాధరరావు):**

అ) అవునండీ.
ఆ) అవునండీ.
ఇ) అవునండీ.
ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె. రేవతిపతి: రెస్పెక్టెడ్ మేడమ్ స్పీకర్, శ్రీకాకుళం జిల్లా పైడిభీమవరం ప్రాంతంలో పంచాయితీరాజ్

డిపార్ట్‌మెంట్‌నుండి ఎ.పి.ఐ.ఐ.సి. వారు సేకరించిన సైట్‌కు మీ డిపార్ట్‌మెంట్ తరపున ఏమైనా కాంపెన్‌సేషన్ చెల్లించారా? మీరు హేండోవర్ చేసుకున్న తరువాత, అప్పటి ఒప్పందం ప్రకారం ఆ ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న ఇంటర్నల్ రోడ్స్, ట్ఫ్ఫిట్ఫ్ఫ మెయింటెనెన్స్ విషయంలో, ఇంటర్నల్ రోడ్స్‌ను బి.టి. రోడ్స్‌గా మలచే విషయంలో మీరేమైనా చర్యలు తీసుకున్నారా? ఇండస్ట్రీస్ వద్దనుండి డెవలప్‌మెంట్ కొరకు కొన్ని నిధులు సేకరిస్తున్న విషయం వాస్తవమా, కాదా? వాస్తవమైనట్లయితే రోడ్స్ వేసే విషయంలో ఎందుకు చర్యలు తీసుకోలేదు? అక్కడ ఉన్నటువంటి 5, 6 ఫార్మాస్యూటికల్ లేబరేటరీస్‌నుండి విడుదలయ్యే కాలుష్య పదార్థాలు, విషపూరిత పదార్థాలు అక్కడ ఉన్నటువంటి ఒక చిన్న కాలువలోకి విడిచిపెట్టడం జరుగుతోంది. కామన్ ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఎస్టాబ్లిష్ చేసి ఈ వేస్ట్‌ను సముద్రంలోకి పంపే ఏర్పాట్లు ఏమైనా చేస్తున్నారా?

శ్రీ కె. విద్యాధరరావు: అధ్యక్షా, పైడి భీమవరంవద్ద ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పాటుచేయటం కోసం 403 ఎకరాల 34 సెంట్స్ సేకరించటం జరిగింది. ఇందులో 316 ఎకరాల 88 సెంట్లు గవర్నమెంట్ పట్టాల్యాండ్, 86 ఎకరాల 46 సెంట్స్ ప్రభుత్వ భూమి. దీనికి కాంపెన్‌సేషన్ పే చేసి తీసుకోవటం జరిగింది.

వారు వేసిన క్వశ్చన్ ''Whether it is also a fact that a road from NH.5 to Demuni Palavalasa village was also acquired along with the said land". అక్కడ కార్ ట్రాక్ ఉండేది. ఈ కార్ ట్రాక్ కూడా ప్రభుత్వ భూమితోపాటు సేకరించిన మాట వాస్తవం. రోడ్డును ఇంటర్నల్‌గా ప్రభుత్వమే డెవలప్‌చేసింది. ఆ ఊరికి వేరే రహదారి లేకపోవటంవల్ల పైడిభీమవరంనుండి వెళ్లే రోడ్డును టేకప్ చేస్తామని ఇటీవల కాలంలో పంచాయితీరాజ్ డిపార్ట్‌మెంట్ ఎ.పి.ఐ.ఐ.సి.కి లెటర్ వ్రాయటం జరిగింది. Industrial Corporation is handing over the path to them for developing it as a model road.

Common Effluent Treatment Plant గురించి అడిగారు. That is a different question. If he comes in a different form, I will answer.

శ్రీ గద్దె బాబూరావు: శ్రీకాకుళం జిల్లా వెనుకబడిన జిల్లా. అక్కడ ఒక ఇండస్ట్రియల్ ఎస్టేట్ వస్తోందంటే ఆ చుట్టుప్రక్కల గ్రామాలవారు తమకు ఉద్యోగాలు వస్తాయని, మంచి రోడ్లు వస్తాయని ఎదురు చూస్తుంటారు. పైడిభీమవరంవద్ద సమారు 40 ఎకరాలు ఎ.పి.ఐ.ఐ.సి. వారు తీసుకున్నారు. ఇది ఎన్.హెచ్.5 ప్రక్కనే ఉండటంవలన ఇక్కడి నుండి దేమునివలస గ్రామంవరకు రోడ్డును సేకరించినప్పుడు ప్రతాగమ్నాయ రోడ్డు వేస్తామని ప్రామిస్ చేయటం జరిగింది. అయితే ఈనాటి వరకు ప్రత్యామ్నాయ

రోడ్డు వేయకపోవటానికి గల కారణాలు ఏమిటి? ఇక్కడ వీధి లైట్స్ కూడా లేవు. ఎ.పి.ఐ.ఐ.సి. వారు అక్కడ టాక్స్ కూడా వసూలు చేస్తున్నారు. వారు వసూలు చేసిన టాక్స్ మొత్తాన్ని పంచాయితీకి జమచేసినట్లయితే పంచాయితీ వారైనా రోడ్లను కొంతవరకు అభివృద్ధి చేసుకోవటానికి అవకాశం ఉంటుంది. ఈ విధంగా డబ్బు పంచాయితీకి జమచేస్తారా? పొల్యూషన్ ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటుచేసి వేస్ట్ అంతా సముద్రంలోకి వెళ్లేటట్లు చేస్తామని, అందుకు అవసరమైన పైప్‌లైన్ నిర్మిస్తామని చెప్పారు. కాని చేయలేదు. నేను పంపిన ప్రశ్నకు సమాధానంగా 19వ తేది రెండవ నెలనుండి తాము ఆ రోడ్డును హేండోవర్ చేసుకుంటున్నట్లు ఒక పేపర్‌పైన మామూలు పెన్‌తో, ఇంగ్లీష్‌లో వ్రాసి నాకు సమాధానం పంపారు. ఇది మీకు పంపిస్తున్నాను. వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈ రోడ్డును ఎప్పటిలోగా వేస్తారు? అసలు వేస్తారా, వేయరా? నేను ఈ ప్రశ్న వేసిన తరువాత ఈ సమాధానం నాకు హడావుడిగా పంపినట్లు అనిపిస్తోంది. ఇప్పటికైనా పంపినందుకు సంతోషం. వీలైనంత త్వరలో ఈ రోడ్డును వేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు: ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో వీధిలైట్స్ లేవని వారు చెప్పారు. I wil definitely take immediate action on that. In the Industrial Estate the APIIC is supposed to develop internal roads, supply of drinking water and provide street lights. If that is not done, వీధిలైట్లు ఏర్పాటుచేయకపోతే వెంటనే వీధిలైట్లు ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకుంటామని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. On 23-11-2000 Panchayat Raj E.E., Srikakulam has sent a letter to our zonal manager that the road is handed over to us. వారు తమకు రోడ్డు హేండోవర్ చేస్తే రోడ్డు తామే డెవలప్ చేస్తామని చెప్పారు. మేము కూడా హేండోవర్ చేయమని చెప్పటం జరిగింది. మీరు కూడా అడుగుతున్నారు కాబట్టి మేము పంచాయితీరాజ్ ఇ.ఇ.తో మాట్లాడి ఫాలో అప్ చేసి We will see that the road is completed.

Now, regarding Common Effluent Treatment Plant - that is a different question. I will enquire and get back to the Hon'ble Members.

## దేవాలయాల పునరుద్ధరణకు ఉమ్మడి శ్రేయోనిధి

ప్రశ్న నం.92 (1572)

సర్వశ్రీ శీతంశెట్టి వెంకటేశ్వరరావు (యల్లవరం) , పల్లె రఘునాధరెడ్డి (నల్లమడ) : గౌరవనీయులైన దేవాదాయశాఖామంత్రిగారూ దయచేసి ఈక్రింది విషయములు తెలిపెదరా?

అ) రాష్ట్రంలోని దేవాలయాలు, మసీదులు, చర్చీల పునరుద్ధరణకు ఏ మేరకు ఉమ్మడి శ్రేయోనిధిని (సి.జి.ఎఫ్) మంజూరు చేశారు?

ఆ) సమాజంలో నీతి నియమాలు లేని కొన్ని శక్తులు ధ్వంసం చేసిన దేవాలయాలు, మసీదులు, చర్చీలను మరమ్మత్తు చేయాలను ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వ సమక్షమునందున్నదా?

ఇ) లేనిచో, అందుకుగల కారణాలెవ్వి?

**దేవాదాయశాఖామంత్రి (శ్రీ డి. శివరామరాజు):**

అ) కేవలం హిందూ దేవాలయాలను పునరుద్ధరించటానికి మాత్రమే సర్వశ్రేయోనిధి ఉన్నది. మసీదులు, చర్చీలు, దేవాదాయశాఖ పరిధి క్రిందకు రావు. కాబట్టి వాటి పునరుద్ధరణకు ఎట్టి నిబంధన లేదు. గత 5 సంవత్సరాల కాలంలో 999 దేవాలయాలను పునరుద్ధరించడానికి రూ.31,50,68,141ల మొత్తాన్ని మంజూరుచేయడమయింది.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: మేడమ్ స్పీకర్, బి.సి., ఎస్.సి., ఎస్.టి. కాలనీలలోని ప్రజలు రూ.1000 భరించుకున్నట్లయితే రామాలయ నిర్మాణానికి ప్రభుత్వం రూ.29,000 ఇస్తున్న మాట వాస్తవమేనా? మిగిలిన దేవాలయాలకు 20% డబ్బు ప్రజలు భరించుకున్నట్లయితే మిగిలిన 80% ప్రభుత్వం ఇస్తున్న మాట వాస్తవమేనా? సి.పి.ఐ., సి.పి.ఎం., రైతుకూలీసంఘం, బహుజనసంఘాలకు సంబంధించిన పార్టీలవారు దేవస్థాన భూములను అక్రమంగా ఆక్రమిస్తున్న మాట వాస్తవమేనా? కౌలుదారి చట్టం ఉపయోగించుకుని కొందరు వ్యక్తులు దేవస్థాన భూములపై ఆధిపత్యం సాగిస్తున్నందువల్ల దేవస్థానాల ఆదాయానికి నష్టం వాటిల్లుతుంది. కనుక కౌలుదారి చట్టం దేవస్థాన భూములకు వర్తించకుండా చేసే ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి ఉందా? దేవస్థాన భూముల్లో రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌వారు దేవస్థానంవారికి ఎటువంటి కాంపెన్‌సేషన్ చెల్లించకుండా కాంప్లెక్స్‌లు, బలహీన వర్గాలకు ఇండ్ల స్థలాలు కేటాయిస్తున్న మాట వాస్తవమేనా? సి.జి.ఎఫ్.పై బ్యాన్ ఉన్నప్పటికీ పలుకుబడి ఉన్న వ్యక్తులకు నిధులు శాంక్షన్ అవుతున్న మాట వాస్తవమేనా? దీనిని ఎత్తివేసి దేవాలయాలను ఆదుకునే ఆలోచనేమైనా ప్రభుత్వానికి ఉందా?
ఉ.8-40

శ్రీ డి.శివరామ రాజు: మేడమ్, నేను దేవాదాయ శాఖ మంత్రినే కాని దేవుణ్ణి కాదు. మొత్తం ప్రశ్నలన్నీ ఒకేసారి అడిగేశారు గౌరవ సభ్యులు. మేడమ్ స్పీకర్, ఈ ప్రశ్న దేవాలయ ఆస్తులకు సంబంధించినది. గౌ.సభ్యులు రెనోవేషన్ గురించి అడిగారు. దానికి వేరే ప్రశ్న వేయాలి నేను దేవాలయాల ఆస్తులకు సంబంధించి ప్రిపేర్ అయి వచ్చాను. అయితే వారు చెప్పింది వాస్తవం దీని గురించి అందరు గౌ.సభ్యులు శ్రద్ధ తీసుకోవలసిన అవసరమంది. దేవాలయాల ఆస్తులు కబ్జా అవుతున్న మాట వాస్తవం కాబట్టి మేము దానిని పబ్లిక్ ఆక్షన్‌లో వేలం వేయాలనే ఆలోచనతో ఉన్నాం . రామాలయాల నిర్మాణం కోసం వెనుకబడిన ప్రాంతాలలో అయితే వెయ్యి రూపాయలు వాళ్లు భరిస్తే మిగతా రు .29 వేల కామన్ గుడ్ ఫండ్ నుండి దేవాదాయ శాఖ మంజూరు చేస్తుంది అదే కోస్తా ప్రాంతంలో నైతే ఐదు వేల రూపాయలు పబ్లిక్ కాంట్రిబ్యూషన్ చేస్తే మిగతా 25 వేల రూపాయలు దేవాదాయ శాఖ మంజూరు చేస్తుంది.

గత ఐదు సంవత్సరాల నుండి రు.31,50,68,141 రూపాయలు కామన్ గుడ్ ఫండ్ క్రింద శాంక్షన్ చేయడం జరిగింది.దానికి సంబంధించిన పనులన్నీ జరుగుతున్నాయి.ఇకపోతే రామాలయాల నిర్మాణం కోసం సిజిఎఫ్ నుండి శాంక్షన్ కోసం ఎవరికైనా కన్సిడర్ చేయడం జరుగుతుంది.

శ్రీ కె.అచ్చన్నాయుడు (హరిశ్చంద్రపురం) : అధ్యక్షా, రాష్ట్రంలో పాడైపోతున్న దేవాలయాలన్నింటినీ పునరుద్ధరించే ప్రణాళిక ఏదైనా ప్రభుత్వంవద్ద ఉందా? ఉన్నట్లయితే ఇవన్నీ ఎప్పటిలోగా చేయాలని ఆలోచగిస్తున్నారు? సిజిఎఫ్ నుండి దాని కోసం ఈ సంవత్సరం ఎంత ఖర్చు చేయాలనుకుంటున్నారు?

శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డి (బాల్కొండ) : అధ్యక్షా, మంత్రి గారేమో నేను దేవుణ్ణి కాదన్నారు. దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వడన్నట్లు ఇక్కడ పరిస్థితి ఉంది. గత ఐదు సంవత్సరాల నుండి సి.జి.ఎఫ్ క్రింద 31 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామన్నారు. కాని ఆ డబ్బును కొన్ని ప్రత్యేకమైన ప్రాంతాలకు సంబంధిన నియోజకవర్గాలకే పరిమితం చేశారు. ఈ శాంక్షన్స్

అన్నీ ఈక్విటబుల్‌గా లేవు. చాలా నియోజకవర్గాలలో దేవాలయాలన్నీ దాదాపు కూలిపోయే పరిస్థితుల్లో ఉన్నాయి. వాటినన్నింటిని పునరుద్ధరించే ఆలోచన ప్రభుత్వానికుందా? ఉంటే ఎప్పటిలోగా పూర్తి చేస్తారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రింద ముంపుకు గురైన దేవాలయాలకు సంబంధించిన డబ్బును రెహాబిలిటేషన్ డిపార్ట్‌మెంట్‌వారు ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్ వారి దగ్గర డిపాజిట్ చేసి పదేళ్లయింది.దాని పై వచ్చే వడ్డీతో డిపార్ట్‌మెంట్ వాళ్లు జీపులు అవీ కొంటున్నారు తప్ప ఆ ప్రాంతంలో మందిరాల నిర్మాణపు పనులు చేపట్టడం లేదు.ఎప్పుడు చేపడతారు? సీజీఎఫ్ క్రింద మందిర నిర్మాణాలు చేపట్టడానికి ప్రభుత్వం వద్ద ఉన్నటువంటి డిమాండు ఎంత? వాటిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

శ్రీ డి.శివరామ రాజు: మేడమ్ స్పీకర్, సీజీ ఎఫ్ క్రింద మందిరాల పునరుద్ధరణ కోసం మా దగ్గర డిమాండు దాదాపు ఆరు కోట్ల రూపాయలుండగా మా దగ్గర ఉన్న నిధులు రు.3,09,80,000/- మాత్రమే. మా డిపార్టుమెంటుకు గవర్నమెంటు నుండి ఒక్క పైసా కూడా రాదు. కేవలం భక్తులు ఇచ్చిన డబ్బు, కానుకలతోనే మెయిన్‌టెయిన్ అవుతున్నది. డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా భక్తులిచ్చిన డబ్బుతోనే జీతాలు చెల్లించడం జరుగుతున్నది. భక్తుల నుండి వచ్చిన డబ్బులో 15 పర్సెంట్ జీతాలకు, 3 పర్సెంట్ సీజీఎఫ్‌కు ఒకటిన్నర పర్సెంట్‌తో ముఖ్యంగా మా డిపార్ట్‌మెంట్ అడ్మినిస్ట్రేషన్ నడుస్తున్నది.
దేవాలయాల పునరుద్ధరణ గురించి కొంతమంది గౌ.సభ్యులు టేకప్ చేయలేదని చెప్పారు. ఆ వివరాలను నాకు ఇచ్చినట్లయితే తప్పనిసరిగా వాటిని టేకప్ చేయడానికి చర్యలు తీసుకుంటాము. దేవాలయాల భూములు కానీ, ఆస్తులు కానీ కబ్జా కాకుండా సంబంధిత శాసనసభ్యులు ఎప్పటికప్పుడు గమనిస్తూ వారి సహాయ సహకారాలను అందివ్వవలసిందిగా కోరుతున్నాము. దేవాలయాలన్నీ ధూప, దీప నైవేద్యాలతో నిత్యం విలసిల్లాలంటే వాటికి కూడా మీ అందరి సహకారం అవసరం .ఎవరికి వారు వారి నియోజకవర్గాలలో ఉన్న టెంపుల్స్ యొక్క ఆస్తులు కబ్జా కాకుండా పరిరక్షించడంలో వారి సహాయ సహకారాలను అర్థిస్తున్నాను.

శ్రీ కె.దయాకర్ రెడ్డి (అమరచింత) : అధ్యక్షా, గత ఐదు సంవత్సరాలలో దేవాలయాల పునరుద్ధరణ కోసం 31 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని మంత్రి గారన్నారు. నా నియోజకవర్గంలో జిల్లాకే తలమానికమైన కురుమూర్తి స్వామి టెంపుల్‌కు నేను శాసనసభ్యుణ్ణి కాకముందు కేవలం ఐదు వేల రూపాయల లోపు ఆదాయముండగా నేడు అది 85 లక్షల రూపాయలకు చేరుకుంది. ఆ దేవస్థానానికి 13 లక్షల రూపాయలు సీజీఎఫ్ క్రింద శాంక్షన్ అయినప్పటికీ నాలుగు సంవత్సరాల నుండీ చెప్పులరిగేలా తిరిగినప్పటికీ ఆ డబ్బును రిజర్వ్ చేయకుండా ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్ వారు సతాయిస్తున్నారు. దానిని మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చినా ప్రయోజనం లేదు. అలాగే అమరచింత నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీలకు కావలసిన టెంపుల్‌ను మూడు సంవత్సరాల నుండీ సీజీఎఫ్‌లో పెట్టలేదు. యానికల్‌లో సీతారామ టెంపుల్ పెండింగ్‌లో ఉంది. పెద్దచింతకుంటలో ఆంజనేయ స్వామి టెంపుల్ పెండింగ్‌లో ఉంది. వాళ్లు వాటి కోసం రెండు లక్షల రూపాయలు కూడా రెడీగా పెట్టుకున్నారు. ఇప్పటి వరకు రిలీజ్ చేయలేదు. ఎప్పటిలోగా రిలీజ్ చేస్తారో చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ డి.నాగేందర్ (ఆసిఫ్‌నగర్) :మేడమ్ స్పీకర్, రు31 కోట్లతో 999 టెంపుల్స్‌ను పునరుద్ధరించడం జరుగుతుంతని మంత్రి గారు చెప్పడం జరిగింది. ఆ టెంపుల్స్ ఏవో ఆయా శాసన సభ్యులందిరికీ సర్క్యులేట్ చేస్తే ఎవరికి సంబంధించినవి వారు పర్స్యూ చేయడానికి వీలుగా ఉంటుంది. మా నియోజకవర్గంలో ఐదు టెంపుల్స్ ఉన్నాయి. సీతారాంబాగ్‌లో ఉన్న హనుమాన్ టెంపుల్‌లో టెంపుల్ అట్మాస్ఫియర్ కూడాలేదు. రెండవది మురళీధర్‌బాగ్‌లోఉన్న టెంపుల్. దానిని అప్పటి ఎండోమెంట్ మినిస్టర్ గారితో కలిసి జాయింట్ ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది.
ఉ 8.50

అలాగే మూడవది ఏమంటే శంకర్‌బాగ్‌లో వున్న తుల్జాభవానీ టెంపుల్. ఈ టెంపుల్ పరిస్థితి కూడా దయనీయంగా వుంది. మీడి పార్టుమెంటుకు రెవెన్యూ వచ్చే మార్గాలను చెబుతాం . విజయనగర్ కాలనీ సెంటర్‌లో ఒక టెంపుల్ వుంది, దాని

ద్వారా కూడా మీ డిపార్టుమెంటుకు ఎంతో ఆదాయం వస్తోంది. అదేవిధంగా కుర్మ బస్తీ, చింతల బస్తీలో కూడా టెంపుల్స్ వున్నాయి, వీటిని పట్టించుకోవడం లేదు. మంత్రిగారేమో మేము అడిగినటువంటి వాటికి సమాధానం చెబుతూ, నేను దేవుణ్ణి కాదు, దయ్యాన్ని అని చెబుతున్నారు. అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన సబ్జెక్ట్ . కావున మామీద దయవుంచి కాదుకాని, దేవుని మీద దయతో నేను ఇచ్చిన సమాచారంతో ఈ టెంపుల్స్‌ను రెనోవేట్ చేయడానికి ఎప్పటిలోగా చర్యలు తీసుకుంటారో చెప్పాలి. అదేవిధంగా మురళీధర్‌బాగ్‌లో వున్న టెంపుల్ విషయం గురించి ...........

(అంతరాయం)

అధ్యక్షా, నేను ఏది మాట్లాడినా కాంట్రవర్సీ అవుతోంది. నేను మంత్రిగారితో రిక్వెస్ట్ చేసేదేమంటే , మనమందరం కలిసి ఈ టెంపుల్స్‌ను విజిట్ చేద్దాం . వెంకటేశ్వరస్వామి టెంపుల్ తదితర టెంపుల్స్ కూడా వున్నాయి. మీకు ఎపుడు సమయం వుంటే అపుడు చెప్పండి, మనమంతా కలిసి జాయింట్ విజిట్ చేద్దాం . ఎండోమెంట్ డిపార్టుమెంటుకు రెవెన్యూ వచ్చే మార్గాలను చూపిస్తాం .

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రేకల్) : అధ్యక్షా, పురాతన దేవాలయాలకు, ప్రసిద్ధి చెందిన దేవాలయాలకు సంబంధించి కొంత డబ్బు ఇచ్చామని మంత్రిగారు చెబుతున్నారు. నల్గొండ సమీపంలోని పానగల్లులో ఎంతో ప్రసిద్ధి గాంచిన ఛాయా సోమేశ్వరాలయం వుంది. దానికి సంబంధించి ఇప్పటివరకు ఏమైనా డబ్బు కేటాయించారా? మరొక విషయం ఏమంటే దేవుడి పేరు మీద వున్న ఇనాం భూములను కూడా కొంతమంది పెద్దలు అనుభవిస్తున్నారు. ఆవిధంగా అనుభవించబడుతున్న భూములు ఎన్నో వున్నాయి. వాటి గురించి మీరు ఏమి చర్యలు తీసుకున్నారు? నిరుపయోగంగా వున్న దేవాలయ భూములను పేదవాళ్లు, భూమిలేని వారు సాగు చేసుకుంటున్నారు, అటువంటి వారు మీదృష్టిలో ఏమైనా వున్నారా? ఈ భూములకు సంబంధించి తమకు పట్టాలు ఇవ్వాలని వాళ్లు కోరుతున్న విషయం వాస్తవమేనా? ఇపుడు ప్రత్యేకించి దీపం సమర్పయామి, ధూపం సమర్పయామి, నైవేద్యం సమర్పయామి అని అంటున్నారు. కాని అవి భగవంతునికి పోకుండా కొంతమంది పెద్దలు తినేస్తున్న విషయం వాస్తవమేనా? దేవుడి పేరు మీద ఉన్న ఆస్థిపాస్థులను కొంతమంది పెద్దలు అనుభవిస్తున్నారు. రాజుల డబ్బు రాళ్ల పాలు, దేవుని భూములు పెద్దల పాలు అన్నట్లుగా వుంది పరిస్థితి. ఈ పరిస్థితిని అరికట్టడానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటున్నదో దయచేసి మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి .రాములు (అచ్చంపేట) : అధ్యక్షా, దేవాలయ పునరుద్ధరణకుగాని, నిర్మాణానికి గాని సిజిఎఫ్ లేదా శ్రేయో నిధిని ఏ ప్రాతిపదికన మంజూరు చేస్తున్నారు? చాలా దేవాలయాల పునరుద్ధరణకు ప్రతిపాదనలు పంపడం జరిగింది. అవి ఇప్పటికీ పెండింగులోనే వున్నాయి. దయచేసి ఈ శ్రేయో నిధిని ఏ ప్రాతిపదికన మంజూరు చేస్తున్నారో చెప్పాలని కోరుతున్నాను. దేవాలయాల ఆస్తులు, భూములను పరిరక్షించడంలో అక్కడ వున్నటువంటి యంత్రాంగం యొక్క నిర్లక్ష్యం వల్ల అవి పరులపాలు అయ్యే అవకాశం వుంది, దాని మూలంగా దేవాలయాలకు నష్టం వాటిల్లే ప్రమాదం వుంది. కావున దయచేసి ప్రభుత్వం, ముఖ్యంగా దేవాలయ శాఖా మంత్రిగారు దేవాలయాల ఆస్తులను పరిరక్షించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదేవిధంగా ఇంతకుముందు మంత్రిగారు చెప్పినట్లుగా, వీకర్ సెక్షన్స్ కాలనీల్లోగాని, వీకర్ సెక్షన్స్ ప్రాంతాల్లో రామాలయ నిర్మాణం కొరకు ఒక వెయ్యి రూపాయలు డిపాజిట్ చేస్తే రూ.29వేలు మంజూరు చేస్తామన్నారు. అది ఎక్కడ కూడా అమలు జరుగడం లేదు. కావున ఈ వీకర్ సెక్షన్స్ కాలనీల్లో రామాలయాల నిర్మాణం జరిగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి. శివరామరాజుః అధ్యక్షా, ఇప్పటికే ఐదుగురు అడిగారు. వారందరికీ చక్కగా సమాధానం చెబుతాను. దయాకర్‌రెడ్డిగారు మాట్లాడుతూ, చెప్పులు అరిగిపోయేలా తిరిగాను కాని పని కాలేదు, లోగడ మాకు శాంక్షన్ చేసిన అమౌంటును ఇస్తారా? అని అడిగారు. వారు అడిగిన విషయం రూ. 6కోట్ల డిమాండు, కాని మాదగ్గర వున్నది రూ.3కోట్లు మాత్రమే . కాబట్టి భవిష్యత్తులో వీటిని ప్రయారిటీ బేసిస్ మీద పెట్టుకుని తప్పనిసరిగా రిలీజ్ చేయడానికి ప్రయత్నం చేస్తాం .

అదేవిధంగా మిత్రులు నాగేందర్‌గారు మాట్లాడుతూ ఒక విషయం గురించి అడిగారు. దేవాదాయ శాఖ ఇప్పుడు ఒక నిర్ణయం తీసుకోబోతోంది. అదేమంటే దేవాలయాలకు సంబంధించి పట్టణాలలో, కార్పోరేషన్లలో, మున్సిపాలిటీల్లో ఖాళీగా వున్న స్థలాల్లో షాపింగ్ కాంప్లెక్స్ కట్టడం లేదా, వేరే ఇతర కట్టడాలు కట్టి ఖాళీ స్థలాలు లేకుండా చేయడం జరుగుతుంది. 1999 సంవత్సరానికి సంబంధించిన వివరాలు ఇవ్వమని సభ్యులు అడిగారు, తప్పనిసరిగా ఇవ్వడం జరుగుతుంది . ఈ ట్విన్ సిటీస్‌లో వున్న దేవాలయాల స్థలాల వివరాలు మా కమిషనర్‌గారికి ఇవ్వండి, ఆ స్థలాలను నేనే స్వయంగా విజిట్ చేస్తాను. ఒక్క నాగేందర్‌గారినే కాకుండా ఈ ట్విన్ సిటీస్‌కు సంబంధించి వున్న గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను, ఎక్కడెక్కడ దేవాలయాల భూములు కబ్జాకు గురవుతున్నాయో వాటి వివరాలు నాకు ఇవ్వండి, మనమంతా కలిసి దాన్ని పరిశీలించి ఎటువంటి చర్యలు తీసుకోవాలో ఆలోచిద్దాం . నర్సింహయ్యగారు మాట్లాడుతూ ఒక విషయం అడిగారు. అసలు ఇక్కడ వున్న ప్రశ్న వేరు, ఆయన అడిగింది వేరు. భూముల కబ్జాల గురించి అడిగారు, దానికి అవకాశం ఇవ్వం . సన్నకారు, చిన్నకారు రైతుల విషయంలో సరైన పద్ధతిలో వ్యవహరించడం జరుగుతుంది. 150 ఎకరాలు, 90 ఎకరాలు, 80 ఎకరాల దేవాలయ భూములను స్వాహా చేసే భూబకాసురులను ఈ ప్రభుత్వం క్షమించదు. అదేవిధంగా రాములుగారు మాట్లాడుతూ, రామాలయాల నిర్మాణం గురించి అడిగారు. రామాలయాలను కట్టించడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా వున్నది, పబ్లిక్ కాంట్రిబ్యూషన్ ఇవ్వండి, బి.సి. కాలనీలలో కూడా రామాలయాలను కట్టడానికి ఆలోచిస్తామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ డి. నాగేందర్ః దేవాలయ భూములను కబ్జా చేసుకున్నటువంటి వారికి సంబంధించి ఎంతమంది మీద ఇప్పటివరకు చర్యలు తీసుకున్నారు? ముఖ్యమైన విషయాల గురించి మంత్రిగారు సమాధానం చెప్పడం లేదు.

## మెదక్ జిల్లాలో మంజీరా నదిపై ఎత్తిపోతల పథకాలు

క్వశ్చన్ నెం .93(959)

సర్వశ్రీ పి. కిష్టారెడ్డి (నారాయణ్ ఖేడ్) , ఎ.విఠల్‌రెడ్డి (రామాయంపేట) , గురునాథరెడ్డి (కొడంగల్) , మహ్మద్ ఫరీదుద్దీన్ (జహీరాబాద్) , డా. జి. చిన్నారెడ్డి (వనపర్తి) : గౌరవనీయులైన చిన్న తరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) మెదక్ జిల్లా, నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గం లోని పులకుర్తి, తోర్నాల, అమీరాబాదు గ్రామాల వద్ద మంజీరా నదిపై నాబార్డు సహాయంతో ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వం మంజూరు చేసిన మాట వాస్తవమేనా?
ఆ) అయితే ఎప్పుడు ఈ పథకాలను ప్రారంభించి, పూర్తి చేస్తారు?

**చిన్న తరహా సాగునీటి శాఖ మంత్రి( శ్రీ కె.ఇ.ప్రభాకర్)ః**

అ) అవునండీ

ఆ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాగునీటి అభివృద్ధి సంస్థ అక్రమాలకు పాల్పడినట్లు కొన్ని ఫిర్యాదులు అందిన మీదట ఈ పథకం పనులను నిలుపు చేయడం అయింది. ఈ మూడు ఎత్తిపోతల పథకాలపై నిషేధాన్ని ఎత్తివేసే విషయం పరిశీలనలో వుంది.

శ్రీ పి. కిష్టారెడ్డిః మేడమ్ స్పీకర్, మెదక్ జిల్లాలో ఒకే ఒక్క నది మంజీరా వుంది. ఆ నది పైన నిజాంసాగర్ ప్రాజెక్టు కట్టి 2.75 లక్షల ఎకరాలకు సాగునీరు, అదేవిధంగా ఘనాపూర్ ఆనకట్ట క్రింద 75వేల ఎకరాలు, హైదరాబాదు, సికింద్రాబాదు ప్రాంతానికి త్రాగు నీటి కోసం 1962లో ఫస్ట్ ఫేజ్ , దాని తర్వాత వ1975లో రెండవ ఫేజ్, అదేవిధంగా 1976లో సింగూరు ప్రాజెక్టును ఆ నదిపై టేకప్ చేసి వేల ఎకరాలను ముంపుకు గురి చేశారు. అప్పటి ప్రభుత్వాలు 40వేల ఎకరాలకు సాగునీరు ఇస్తామని చెప్పినా ఇప్పటివరకు మెదక్ జిల్లాలో ఒక్క ఎకరానికి కూడా సాగునీరు మంజీరా నుంచి రాలేదు. గతంలో అంటే 1978లో కీర్తిశేషులు మర్రి చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నపుడు మెదక్ జిల్లాలోని ప్రజలు చేసిన భూముల త్యాగం గురించి ఆలోచించి, రెండు టిఎంసిల మిగులు నీటికి సంబంధించి కొన్ని ఎత్తిపోతల పథకాలకు ప్రతిపాదనలు చేయడం జరిగింది. నా నియోజకవర్గంలో షాపూర్, తోర్నాల్, పులకుర్తి, అమీరాబాదు తదితర అయిదు ఎత్తిపోతల పథకాలకు సంబంధించి ప్రతిపాదనలుంటే, అందులో కేవలం రెండు మాత్రమే పూర్తి అయ్యాయి. గత పది సంవత్సరాల నుంచి ఇవి ఎటువంటి కార్యరూపం దాల్చలేదు. అయితే దాని తర్వాత 1989-94 మధ్య కాలంలో నాబార్డు క్రింద మూడు స్కీములు మంజూరై కమిటీలను ఏర్పాటు చేసి, కార్యక్రమం మొదలైన తర్వాత, 1994లో ఈ ప్రభుత్వం రాగానే ఏవేవో కారణాలు చెప్పి వాటిని ఆపేయడం జరిగింది. మూడు స్కీములకు సంబంధించి కమిటీలను ఏర్పాటు చేసి, సొసైటీలను రిజిష్టర్ చేసిన తర్వాత పనులను సడెన్‌గా ఆపేస్తూ, వివిధ కారణాలను చూపించడం సరైన పద్ధతి కాదు. అప్పుడున్న ఎంఎల్ఏ కూడా దురుద్దేశ్యంతోటే నీటి గురించి పట్టించుకోకుండా వదలేశారు. మెదక్ జిల్లా వెనకబడిన ప్రాంతం, నారాయణ్‌ఖేడ్ ప్రాంతంలో 18వేల ఎకరాల భూమిని కోల్పోయాము, అదేవిధంగా 30 గ్రామాలు ముంపుకు గురయ్యాయి. హైదరాబాదు - సికింద్రాబాదులకు అక్కడి నుంచి త్రాగునీరు ఇచ్చారేగాని, మా ప్రాంతంలో కనీసం ఒక్క ఎకర భూమి కూడా సాగునీటికి నోచుకోకుండా పోయింది. నెత్తి మీద గంగ వున్నా, త్రాగడానికి అవకాశం లేదనట్లుగా వుంది మా పరిస్థితి. నాబార్డు క్రింద స్కీమ్సు మంజూరు అయినా ఇంతవరకు వాటిని ప్రారంభించకుండా కుంటిసాకులు చూపిస్తున్నారు. ప్రత్యేకంగా అమీరాబాదు, పులకుర్తి, తోర్నాల్ ఎత్తిపోతల పథకాలను ఎప్పటిలోగా ప్రారంభించి పూర్తి చేయబోతున్నారో దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

ఉ.9.00

ఎన్ని రోజుల గడువు ఉంది? వేరే స్కీములో మిగులు వాటర్ మీద మెదక్ జిల్లాలో కొన్ని స్కీములు ఇస్తున్నారు. అవి ఎప్పుడు చేయబోతున్నారు?

శ్రీ కె.ఇ.ప్రభాకర్ః మేడమ్ స్పీకర్, మెదక్ జిల్లాలో ఈ మూడు ఎత్తిపోతల పథకాలను 1997వ సంవత్సరంలో అప్పటి ఎమ్.డి.గారు టెక్నికల్ శాంక్షన్ ఇవ్వడం జరిగింది. గౌరవ సభ్యులు ఎప్పటి లోపల ప్రారంభిస్తారని అడిగారు. ఈ పనులను మరల వచ్చే పదిహేను రోజులలో ప్రారంభిస్తామని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎ.విఠల్‌రెడ్డిః అధ్యక్షా, మంజీరా నదిపైన రామాయంపేట నియోజక వర్గంలో పొల్చారం మండలంలో చిన్న గణపూరు వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పది సంవత్సరాల క్రితం తీసుకోవడం జరిగింది. దానికి సంబంధించి జాక్‌వెల్స్ నిర్మాణం పూర్తి అయింది. పైప్‌లైన్ అయింది. ఒక ట్రాన్స్‌పార్మర్ పెట్టారు. 40 హెచ్‌పి వి రెండు మోటర్సు పెట్టారు. కాని ఇంకొక ట్రాన్స్‌ఫార్మర్ అవసరం

ఉందనే కారణంగా దానిని ఉపయోగంలోకి తేలేదు. ఎపిఎస్ఐడిసి ఆఫీసు సంగారెడ్డి నుండి తీసివేశారు. మేమెవరిని అడగాలి? ఎక్కడ అడగాలి? తెలియదు. పది సంవత్సరాలనుంచి ఎన్నో డబ్బులు ఖర్చు పెట్టాక కూడా దీనిని ఇంతవరకు ఉపయోగంలోకి తేలేదు. దానిని ఉపయోగంలోకి తెస్తే రెండు వందల ఎకరాల భూమి ఎస్సి, ఎస్టి, బలహీన వర్గాల వారి భూమి సేద్యం అయ్యే అవకాశం ఉంది. దానిని ఎప్పటి వరకు పూర్తి చేస్తారని, దానికి సంబంధించి హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె.ఇ.ప్రభాకర్ః అక్కడున్న రైతాంగాన్ని ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ పనులను డిసెంబర్–2001 వరకు పూర్తి చేస్తుందని హామీ కూడా ఇస్తున్నామని తెలియచేస్తున్నాము.

శ్రీ మహ్మద్ ఫరీదుద్దీన్ః అధ్యక్షా, ఈ మంజీరా నదిపైన హుస్నాబాద్ గ్రామం జహీరాబాద్ కాన్స్టిట్యుయెన్సీలో ముంపుకు గురైంది. అప్పుడు ప్రభుత్వం దీనికి ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ఆ పనులు చేసే ఉద్దేశ్యం ఉందా? ఐడిసిలో సక్రమంగా పనులు నడవడం వలేదు. మంజీరా కాకుండా పోచంపాడు, మంజీరాలో మునిగిన కొన్ని గ్రామాలకు సరిగా పని నడవడం లేదు. ల్యాండ్ అక్విజిషన్లో గురైన వారికి ఇంతవరకు కంపెన్సేషన్ రాలేదు. వారికి పునరావాసం కల్పిస్తామన్నారు. ఇంతవరకు చేయలేదు. లిఫ్ట్ ఇరిగేషన్ విషయానికి వస్తే ఒక్క పని కూడా సరిగా జరగడం లేదు. ఈ పనులు సక్రమంగా చేసే విధానం ఏమైనా ఉందా అని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ కె.ఇ.ప్రభాకర్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన మాట వాస్తవం కాదు. ఎపిఎస్ఐడిసి ద్వారా నాబార్డు ద్వారా 90 స్కీములు చేపట్టడం జరిగింది. రు. 164కోట్లతో దాదాపు 30 పథకాలను పూర్తి చేయడం జరిగింది. మూడు లక్షల ఎకరాల వరకు భూమి సాగులోకి వస్తుంది. వారు చెప్పిన విషయం స్పెసిఫిక్గా ఉంటే మా దృష్టికి తెస్తే ఆ విధంగా పరిశీలించడం అవుతుందని తెలియచేస్తున్నాను.

## నర్సారావుపేట లోని పారిశ్రామికవాడలో అవకతవకలు

ప్రశ్న నెం .94(1644–ఎల్)

డా. కోడెల శివప్రసాదరావు (నర్సారావుపేట) : గౌరవనీయులైన భారీ పరిశ్రమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. నర్సారావుపేట వద్ద పారిశ్రామిక వాడలలో జరిగిన అక్రమాల విషయంలో ప్రభుత్వం సిబిసిఐడి విచారణ కోసం ఉత్తరువు చేసిన మాట వాస్తవమేనా?

ఆ. అయితే, ఆ విచారణలో వెల్లడైన విషయాలు ఏమిటి?

ఇ. ఇందుకు బాధ్యులైన వ్యక్తులపై తీసుకున్న చర్య ఏమిటి?

**శ్రీ కె.విద్యాధరరావు**

అ. అవునండీ.

ఆ. సిబిసిఐడి వివిధ ప్లాట్ల అమ్మకంలో కొన్ని డీవియేషన్లు జరిగినట్లు కనుగొన్నది. శాఖచే సవివరమైన విచారణ జరుపవలసిందిగా సిఫారసు చేసింది.

ఇ.  ఈ విషయంలో శాఖ విచారణ జరిపింది. సిబిసిఐడి శాఖ నిర్వహించిన విచారణలో కొన్ని మార్పులు జరిగినట్లు తెలియవచ్చింది. ఈ విషయంలో క్రొత్తగా ఒక సవివరమైన దర్యాప్తును జరుపవలసిందిగా జాయింటు కలెక్టరును కోరడం జరుగుతుంది. అటు పిమ్మట చర్యలు తీసుకోవడమవుతుంది.

డా.కోడెల శివప్రసాదరావుః వ్రతం చెడ్డా ఫలితం దక్కలేదనడానికి ఇది చక్కని ఉదాహరణ. నా స్కూల్ డేస్‌లో నర్సరావుపేటను ఆనుకొని పెద్ద చెరువు ఉండేది. ఆ చెరువు నిండా నీళ్లతో కళకళలాడుతూ ఉండేది. అది సుమారు వంద ఎకరాల చెరువు. నాగార్జునసాగర్ కాలువ వచ్చిన తరువాత ఎక్కడ పడితే అక్కడ నీళ్లు దొరుకుతాయని, ఈ చెరువుతో పని లేదని, దానిని పూడ్చి, అందులో 25 ఎకరాలను ఇండస్ట్రియల్ ఎస్టేట్‌గా డెవలప్ చేసి అనెంప్లాయిడ్ యూత్‌కి, యంగ్ ఎంటర్‌ప్రెన్యూర్స్‌కి ప్లాట్సు ఇచ్చినట్లయితే వారందరూ పరిశ్రమలు పెట్టుకుంటారని, అందువల్ల చాలామందికి ఉద్యోగాలు వస్తాయనే సదుద్దేశ్యంతో ఇండస్ట్రియల్ ఎస్టేట్ 25 ఎకరాలలో స్టార్ట్ చేశారు. అది వికటించి ఇండస్ట్రియల్ ఎస్టేట్ పోయి రియల్ ఎస్టేట్ అయింది. ఉదాహరణకు 56 ప్లాట్సులో ఒక కుటుంబానికి చెందిన వారిలో భార్యకు, భర్తకు, కొడుకుకు, కోడలికి కూడా ప్లాట్సు ఉన్నాయి. ఈ విధంగా అనేక రకాలుగా కొన్ని కుటుంబాలకు, కొద్దిమందికి మాత్రమే పరిమితమయ్యేట్టుగా అయింది. తీసుకున్న వారు ఏ పరిశ్రమ పెడతామన్నారో ఆ పరిశ్రమలు పెట్టకుండా కొన్ని రోజులు చూసిన తరువాత లక్షలాది రూపాయలకు అమ్ముకుంటున్నారు. ఐ కెన్ గివ్ ఎగ్జాంపుల్స్. అద్దెకు ఇచ్చిన వారు, ఖాళీ పెట్టిన వారు, అమ్ముకునే వారు కూడా పరిశ్రమ పెడతామని చెప్పి వేరే పరిశ్రమ పెట్టిన వారు ఉన్నారు. వీటిలో 95శాతం డీవియేషన్సు ఉన్నాయి. రెండు సంవత్సరాల నుండి ఈ ప్రభుత్వం దృష్టికి, మంత్రిగారి దృష్టికి కూడా తేవడం జరిగింది. ఇందులో డిపార్ట్‌మెంట్ ఎంటర్‌ప్రెన్యూర్స్ మీద కోర్టుకు వెళ్లిన సంధర్భాలు కూడా ఉన్నాయి. కాని డిపార్ట్‌మెంట్ ఎంటర్‌ప్రెన్యూర్స్‌తో లాలూచిపడి కోర్టుకు హాజరుకాకపోవడం, గవర్నమెంట్ ప్లీడర్సు అడిగిన వివరాలు చెప్పకుండా పోవడం జరిగింది. ప్రభుత్వానికి అనుకూలంగా జడ్జిమెంట్ ఇచ్చినా కూడా మరల పై కోర్టులో అప్పీలు చేసుకోవడానికి అవకాశం కల్పించడం జరుగుతుంది. అనేక రకాలుగా ప్రభుత్వ ధ్యేయం కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. ఇది వాస్తవం కాదా అని అడుగుతున్నాను. సిబిసిఐడి రిపోర్టు ఇచ్చింది. దాని మీద శాఖాపరంగా ఎంక్వైరీ చేశారు. ఈ రెండింటికి డీవియేషన్ ఉంది. ఈ డీవియేషన్సు ఉన్నప్పుడు ఫ్యాక్ట్స్ కనుమరుగు కావు. మంత్రిగారు నాతో వచ్చినా లేదా, దీని మీద హౌస్ కమిటీ అపాయింట్ చేయండి. అందరం వెళ్లి వాస్తవాలు కనుక్కొని, ప్రభుత్వ ఉద్దేశ్యం దుర్వినియోగం కాకుండా చూడాలి. ఇండస్ట్రీ పెట్టుకోవడానికి ఎంటర్‌ప్రెన్యూర్స్ కొన్ని వందల మంది ఇప్పటికి కూడా క్యూలో ఉన్నారు. వీరందరినీ కాదని అనుభవం లేని వారికి కొమ్ముకాస్తు ఇచ్చిన మాట వాస్తవం . దీని మీద హౌస్ కమిటీ వేయండి. లేదా ఒక రిటైర్డ్ జడ్జిని అపాయింట్ చేసి ఎంక్వైరీ చేయించండి. గౌరవ ముఖ్యమంత్రిగారికి కూడా చెప్పదలచుకున్నాను. ఎంతోమంది ఇండస్ట్రీస్ పెట్టాలని కోరుతున్నారు. ఇండస్ట్రీలు రావడం లేదు. భిన్నంగా జరుగుతుంది. కోట్లాది రూపాయల ఆస్తులు దుర్వినియోగం జరుగుతున్నాయి. వాటి మీద సరైన చర్య తీసుకోవాలి. వాటి గురించి సక్రమంగా ఎంక్వైరీ చేయిస్తారా? దీనికి కారణమైన వారి పైన చర్య తీసుకుంటారా, లేదా?

శ్రీ కె.విద్యాధరరావుః అధ్యక్షా నేను స్పష్టంగా చెప్పాను. వారు పంచాయితీరాజ్ మినిస్టరుగా ఉన్నప్పుడు ఎంక్వైరీ కావాలని వ్రాశారు. CBCID has found fault with the allotment of plots. The details of the probe by the concerned department are called for. అందుకని చెప్పి డిపార్ట్‌మెంటల్ ఎంక్వైరీ జరుపవలసిందిగా మేము ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం డిపార్ట్‌మెంటల్ ఎంక్వైరీ కూడా జరపడం జరిగింది. డిపార్ట్‌మెంటల్ ఎంక్వైరీకి, సిబిసిఐడి ఎంక్వైరీకి వేరియేషన్సు ఉన్నాయి.

ఉ. 9.10

రికార్డ్సు ఉన్నాయి . There is a total variation in some of the transactions. I will call for an immediate enquiry. May be it will take a month. I will request the Joint Collector to conduct an enquiry because this is pertaining to one estate with 56 plots. రిటైర్డు జడ్జిని వేసి జాప్యం చేయవలసిన అవసరం లేదు . I have no intention of shielding anyone. వారు చెప్పినట్లు కొన్ని కుటుంబాలకు ఎలాట్ చేశారు . ఎవరికి ఇవ్వలేదని చెప్పలేదు . But it clearly says that there is a deviation. ఏ అధికారి అయినా సీజ్ చేయాలంటె, ఈ విధంగా అధికారుల సలహా ఏమిటంటబె, డిపార్టుమెంటల్ ఎంక్వయిరి అన్నారు . చదివి చెపుతాను . క్లియర్‌గా వయలేషన్ వుందని స్టేట్‌మెంటు వుంది . సిబిసిఐడి ఎంక్వయిరి – డిపార్టుమెంటు ఎంక్వయిరి అని విభేదాలు గురించి జాయింటు కలక్టరుతో ఎంక్వయిరి జరిపించి, ఇంకా ఏదైనా వుంటె, I will ask the Joint Collector to give intimation to the Hon'ble legislator also so that they can enquire into the matter and he can associate himself with the enquiry or whatever allegations he has made and ascertain once again and get the report and take immediate action. గౌరవసభ్యులకు ఎస్యూరెన్సు ఇస్తున్నాను .

శ్రీ కోడెల శివప్రసాదరావు : నర్సారావు పేటలో మరియు రాష్ట్రంలో అనేక ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ ఉన్నాయి . అందులో చాలా ఇర్రెగ్యులారిటీస్ వున్నాయి . ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వారు ఇండస్ట్రియల్ ఎస్టేటులో ఒక ప్లాటును ఎలాట్ చేసినప్పుడు కొంత కాలపరిమితిని – వ్యవధిని వారికి ఇస్తారు . ఈ పరిధిలో ఇండస్ట్రీని స్టార్టుచేయాలి . లేకుంటె, ప్రభుత్వం మళ్లీ తీసుకుని వేరే వారికి ఎలాట్ చేసే నిబంధన వుందా లేదా? ఆ నిబంధనలను అమలు చేస్తున్నారా లేదా? దానికి కట్టుబడని పారిశ్రామిక వేత్తల నుంచి తీసుకుని వేరే వారికి ఇవ్వాలి . అనేక పారిశ్రామిక వేత్తలకు ప్లాట్లు ఇస్తున్నారు . కాని ఒకే కుటుంబంలోని సభ్యులకు బెనామి పేర్లతో ప్లాట్లు పొందినటువంటి పరిస్థితి వుంది . ఆఫీసర్లతో కొల్యూడ్ అయి పొందడం జరిగింది . అటువంటి అధికారులపై చర్యలు తీసుకున్నారా లేదా స్పష్టంగా సమాధానం కోరుతున్నాను .

శ్రీ కె . విద్యాధరరావు : అధ్యక్షా, 1996 వరకు స్పష్టమైన కండిషన్స్ వుండేది . మనం ఎవరికి అయినా విక్రయిస్తున్నప్పుడు . If they do not utilise the land for the said industry which they had applied for, we will resume the land. That clause is there. But in the year 1996, they have relaxed the condition. In the year 1998, APIIC has taken a totally different stand. ఒకసారి 100 పెర్సెంటు కట్టి రిజిస్ట్రేషన్ చేస్తే వారు ఏది అయినా చేసుకోవచ్చు అని వుంది . అవకతవకలు జరిగిన మాట వాస్తవం . చర్య తీసుకోవడానికి ఇమ్మీడియేట్‌గా ఇన్ ఫర్మేష న్ తెప్పించుకుని, దీని మీద డైరెక్షన్ ఎపిఐఐసికి ఇవ్వడం జరుగుతుంది . Since this is a Statutory Corporation, ఆ విధంగా చర్యలు తీసుకుంటామని తెలియచేసుకుంటున్నాను .

## వైద్యకళాశాలల్లో బోధనా సిబ్బంది

Q.No.95(1421)

Sri N.Indrasena Reddy (Malakpet) : Will the Minister for Medical and Health be pleased to state

(a) whether it is a fact that the Medical Colleges in the State are not having sufficient teaching staff;

(b) whether it is also a fact that permission is not granted by All India Medical Council to fill up the vacancies;

(c) if so, the reasons therefor and the number of vacancies in each department;

(d) the action taken in this regard.

MINISTER FOR HEALTH, MEDICAL AND FAMILY WELFARE(SMT.S.ARUNA):

(a) No, Sir.

(b) No, Sir. The Medical Council of India has no role in filling up the vacancies. The Government/Director of Medical Education are competent to fill up the vacancies.

(c) At present there are 46 vacancies of Professors and 97 vacancies of Associate Professors and 86 vacancies of Assistant Professors. The details of vacancies department-wise is indicated in the annexure.

(d) Supplementary Departmental Promotion Committees are being drawn up for filling up the posts of Professors/Associate Professors in various specialities. The posts of Assistant Professors are being filled up by drawing qualified candidates from Director of Health/Commissioner, A.P.Vaidya Vidhana Parishad.

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి : మొదటి ప్రశ్నకు లేదు అని సమాధానం ఇచ్చారు . 225 వెకెన్సిస్ వున్నాయని చెప్పారు . దాని ప్రకారం అక్కడ చాలినంత స్టాఫ్ లేని అర్థం కాదా? అధ్యక్షా, బేసిక్‌గా– మన దగ్గర కాలేజెస్ వున్నాయి . కాని టీచింగు స్టాఫ్ లేదు . టీచింగు స్టాఫ్ లేకపోవడం వల్ల సెంట్రల్ గవర్నమెంటు నుంచి ఎప్పుడు అయినా ఇన్‌స్పెక్షన్‌కు వచ్చినప్పుడు – గుంటూరు నుంచి విశాఖపట్నంకు, విశాఖపట్నం నుంచి హైదరాబాదుకు వన్‌వీక్ కొరకు ట్రాన్స్ఫర్ చేసి ఇక్కడ వున్నారని చెప్పి నివేదిక పంపిస్తున్న పరిస్థితి వుంది . జనరల్‌గా ఇది ప్రైవేటు కాలేజీల్లో చేస్తాము . ఎప్పుడు అయినా ఇన్‌స్పెక్షన్‌కు వస్తుంటారు . ప్రొఫెసర్లను బయట నుంచి – కర్నూలు నుంచి తెచ్చి చూపడం జరుగుతుంది . క్వాలిఫైడ్ పోస్టుగ్రాడ్యుయేట్ పర్సన్స్ లేరు . కాబట్టి వారిని ఫిలప్ చేస్తారా? క్వాలిఫైడ్ పి .జి . స్టూడెంట్సు నుంచి మెడికల్ కౌన్సిల్‌కు ఫీజు కట్టాలి కాదా? ఆ రకంగా క్వాలిఫైడ్ పిజి , స్టూడెంట్సుకు సర్టిఫికెట్సు ఇవ్వడానికి ఈ సర్టిఫికెట్సు అన్ని ప్లేసెస్‌లో చెల్లడానికి ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా? అదేరకంగా, సప్లిమెంటరీ డిపిసి వుంటుంది అన్నారు . దాని అవసరం లేదు . సెకండు క్వశ్చన్‌లతో ఆన్సర్ ఏమి చెప్పారంటె, మేము మిగతా హాస్పిటల్స్ నుంచి డ్రా చేస్తామని అన్నారు . కేవలం టీచింగు కాలేజిలలో 225 పోస్టులు ఖాళీగా వున్నాయి . వాటిని ఎట్లా ఫిలప్ చేస్తారు . డాక్టర్సు ఖాళీలు వున్న ట్లయితే వాటినవి ఎట్లా ఫిలప్ చేస్తారు . ఎప్పటివరకు ఇవి పిలప్ చేస్తారు? మిగతా క్వాలిఫైడ్ స్టూడంట్సు రావడానికి, గవర్నమెంటు తీసుకుంటున్న చర్యలు ఏమెటో చెప్పాలని నేను కోరుతున్నాను .

డా . ఎస్ . అరుణ : ఈ సమస్య మన రాష్ట్రంలోనే కాదు దేశ వ్యాప్తంగా వుంది . వీటిని ఫిలప్‌చేయడానికి గౌరవసభ్యులు శ్రీ ఇంద్రసేనారెడ్డిగారు చెప్పినట్లుగా మిగతా 1855 పోస్టులను మరియు నాన్‌క్లినికల్ పోస్టులను 959 ....

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి : స్టాటిస్టిక్స్ ఆల్‌రెడి చెప్పారు .

డా . ఎస్ . అరుణ : వారు చెప్పినట్లుగా విజిట్‌కు వచ్చినప్పుడు వారు చెప్పింది వాస్తవం . రాబోయే కాలంలో ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఆలోచిస్తున్నది . అలా కాకుండా, ముఖ్యంగా నాన్ క్లినికల్ పోస్టులు చాలా భర్తీ కావడం లేదు . అన్నిటి ని భర్తీచేయడం కోసం వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది . ఆ చర్చల్లో మొదటగా 2001

సంవత్సరానికి గాను నాన్ క్లినికల్ స్టాఫ్‌ను పిజి స్టూడెంట్సును టీచర్సుగా వేయడం జరుగుతుంది .ఎపి . వైద్య విధాన పరిషత్తు పునపరిశీలించి టీచర్సుకు ట్రయినింగు చేయడం జరుగుతున్నది . రెండవది – కొంత మరిని డెప్యూట్ చేసుకొని ఫిలప్‌చేశాము . మెడికల్ కౌన్సిల్ నిబంధనల మేరకు 65 సంవత్సరాల వరకు వీరిని కొనసాగించవచ్చు . అలాగే, 58 సంవత్సరాలకు రిటైర్‌మెంటు అవుతున్నారు . గత సంవత్సరంలో రిటైర్ అయిన వారిని – ప్రొఫెసర్స్‌ను తరువాత రాబోయేకాలంలో వీరందరికి కూడా నాన్ క్లినికల్ సైడ్ ప్రాక్టికల్ బేసిస్ మీద తీసుకోవడం జరిగింది . కొన్ని క్లినికల్ సైడ్‌లో ఫిలప్ చేస్తారు . అంతేకాకుండా కొన్ని క్లినికల్ సైడ్‌లో ముఖ్యంగా, రేడియోలజీ, సైకియాట్రి , ఫోరెన్సిక్ ఇతర వాటిలో చాలా మంది జాయిన్ కావడం లేదు . 100 మంది జాయిన్ అయితే 100 మంది నాన్ క్లినికల్ సైడ్ పోవడం లేదు . సర్వేలెన్సులో రావడానికి వుంటుంది . వచ్చినా డిపార్టుమెంటు వీటిలో కాంట్రాక్టు బేసిస్‌లో కొంతమంది డాక్టర్సును ఎప్పాయింటు చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది . అలాగే, ఈ యొక్క నాన్‌క్లినికల్ సైడ్‌లో వుండే పోస్టులను అన్నిటిని భర్తీచేయడానికి చర్యలు తీసుకుంటున్నాము . నాన్ క్లినికల్ బోధనా సిబ్బందిని కాలేజీలో భర్తిచేయడానికి మెడికల్ కాలేజీలోని నాన్‌మెడికల్ స్టూడెంట్సు ఎంఎస్‌సి, పిహెచ్‌డి చేసినవారిత్పో పోస్టులను భర్తీచేసి ముందు రాబోయేకాలంలో, క్వాలిఫైడ్ వారు వచ్చినప్పుడు తీసుకోవడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది . 30 పర్సెంటు of the people, they can fill up this way. ఎంసిఐ నారమ్స్‌లో వుంది . రాబోయే కాలంలో ఈవిధంగా భర్తీచేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది .

ఉ.9.20

విధంగా రాబోయే కాలంలో, ముఖ్యంగా రిటైర్ అయిన వారిని 65 సంవత్సరాల వరకూ అప్పాయింట్ చేస్తూ, నాన్ క్లినికల్ సైడ్‌లో గల పి.జిలను ట్యూటర్స్‌గా జాయిన్ చేసుకుంటూ, రాబోయే కాలంలో ఈ రిటైర్‌మెంట్ వేకన్సీలన్నిటినీ కూడా కాంట్రాక్ట్ బేసిస్‌లో నియామకం చేసుకుంటూ, నాన్ క్లినికల్ సైడ్ నియామకాలు చెయ్యడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. రాజస్థాన్, గుజరాత్, తమిళనాడు రాష్ట్రాలలో ఈ సమస్యను పరిష్కరిస్తున్నారు కనుక, అక్కడ స్టడీ చేస్తాము. కోర్టు లిటిగేషన్స్ వల్ల కొన్ని పోస్టులు ఫిలప్ కావడం లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః అవన్నీ అడగలేదు. ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నాయి. ఈ రోజున ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీలను పెట్టాలని అనుకుంటున్నాము. దానికోసం లెక్చరర్స్, ప్రొఫెసర్స్ కావాలి. పి.జి స్టూడెంట్స్ కావాలి. పి.జి. స్టూడెంట్స్ కావలసినంత మంది రావడం లేదు. హాస్పటల్స్‌లో స్పెషలైజ్ చేసిన డాక్టర్స్ రావడం లేదు. కనుక పి.జి. స్టూడెంట్స్ సంఖ్యను పెంచడానికి ప్రయత్నం చెయ్యాలి. సైమల్టేనియస్‌గా ఇక్కడ గల కాలేజెస్‌లో ప్రాపర్ టీచింగ్ కావాలి అంటే ప్రాపర్‌గా నియామకాలు జరగాలి. 58 సంవత్సరాలకు రిటైర్ అయిన వారిని, క్యాండిడేట్స్ దొరకనందును 65 సంవత్సరాల వరకూ ఉంచుతున్నారు. క్రొత్త వారు రావడానికి ప్రయత్నం చెయ్యాలి. డొనేషన్ కట్టి, డిపాజిట్స్ పెట్టి చదువుకోడానికి చాలా మంది ముందుకు వస్తారు. ఇక్కడ అవకాశం లేక చదువుకోడానికి వేరే రాష్ట్రాలకు వెడుతున్నారు. పి.జి స్టూడెంట్స్ స్ట్రెంగ్త్‌ను పెంచడానికి ప్రయత్నం చేస్తే, మిగతా సమస్యలకు సొల్యూషన్ దొరుకుతుంది. ఆ విధంగా చర్యలు తీసుకోవాలని, దీనిపై ముఖ్యమంత్రిగారు స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం)ః మేడమ్ స్పీకర్, యాక్చ్యువల్‌గా పి.ఎ.సి కమిటీ తరఫున సాంబశివరాజుగారి ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. సర్వీస్ రంగానికి విపరీతంగా గవర్నమెంట్ సపోర్ట్ చేస్తోంది. కె.జి.హెచ్ ఉంది. నాన్ క్లినికల్, క్లినికల్ స్టాఫ్ తగినంత మంది లేరనే ఉద్దేశంతో ఈ రోజున ఆపరేషన్స్ కండక్ట్ చెయ్యడం లేదు. పి.జి డాక్టర్స్ చాలా మంది ప్రొఫెషనల్ సాటిస్‌ఫ్యాక్షన్ లేదనే ఉద్దేశంతో రిజైన్ చేశారు. కేర్ హాస్పటల్‌లో జాయిన్ అవుతున్నారు. వారికి ప్రొఫెషనల్ సాటిస్‌ఫ్యాక్షన్ ఉండడం లేదు. అంతకు ముందు కె.జి.హెచ్‌లో రిజైన్ చేస్తున్న వారిని నేను కాంటాక్ట్ చేశాను. ఛైర్మన్‌గారు

విశాఖపట్నంలో చూద్దాము అంటే చూశాము. నాన్ క్లినికల్ స్టాఫ్ సరిగ్గా లేరు. ముఖ్యమంత్రిగారి మీద బాగా వత్తిడి ఉంది. ఎవరికయినా గుండె ఆపరేషన్ అవసరమయితే, ముఖ్యమంత్రిగారి వద్దకు వెడతారు. వారు ప్రతి దానికీ లిబరల్‌గా రాస్తున్నారు. వారి పరిధిలో ఉండే ఫండ్స్ అన్నీ ఎగ్జాస్ట్ అయితే ఏం చెయ్యాలి అని ముఖ్యమంత్రి గారు అంటున్నారు. ఐ యాం వెరీ మచ్ ఇంట్రెస్టెడ్. ముఖ్యమంత్రిగారి పాలసీ కూడా అదే. ప్రొఫెషనల్ కాలేజెసస్‌లో సీట్లు పెంచితే నష్టం లేదు. చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. నేను డైరెక్టర్‌తో మాట్లాడాను. ఆయన అన్నారు. ఎక్కడయినా పి.జి క్యాండిడేట్ ఉంటే చెప్పండి, పోస్టింగ్ ఇస్తాము అన్నారు. ఎం.ఎస్ చేస్తే, ఫ్యాకల్టీ ఉంటే చెప్పండి మేము వెంటనే పోస్టింగ్ ఇస్తాము అన్నారు. ఇంజనీరింగ్ కాలేజెస్ చాలా ఇస్తున్నాము. ఇంజనీరింగ్ చదువుకుని, అమెరికాకు పోతున్నారు. మెడికల్ సైడ్ పి.జి కోర్సులకు ఎక్కువగా అవకాశాలు ఇవ్వాలి. మెడికల్‌లో మొనోపలీకి అవకాశం లేకపోతేనే మంచిది. నాకేదయినా గుండె ఆపరేషన్ అవసరం అయినా, నేను మిడిల్ క్లాస్ వాడిని, నేను ముఖ్యమంత్రిగారి వద్దకు సహాయం కోసం వెళ్లవలసిందే. వారు రు. 1.50 లక్షలు శాంక్షన్ చెయ్యకపోతే ఆపరేషన్ చేయించుకునే పరిస్థితి లేదు. ఈ రకమైన పరిస్థితులు ఉన్నాయి. కనుక పి.జి కోర్సులలో సీట్ల సంఖ్య పెంచి, ఎక్కువ మంది పి.జి. చేసిన క్యాండిడేట్స్ ఉండేలా చెయ్యాలి. డాక్టర్స్ సంఖ్యను బాగా ఎక్కువగా పెంచినట్లయితే, వారే పేషెంట్స్‌ను వెతుక్కుంటూ వెడతారు. మొనోపలీ తీసివేస్తే, ఖచ్చితంగా బాగుంటుంది కనుక తమ గుడ్ ఆఫీసెస్ ఉపయోగించాలి. ఇంజనీరింగ్ చేస్తున్న వారి సంఖ్య ఎక్కువగా ఉంది కనుక చదువుకున్న వారు ఎక్కడయినా రు. 2000 ఇస్తామన్నా దొరికే పరిస్థితి ఉంది. తుమ్మల నాగేశ్వర రావుగారికి కూడా తెలుసు. తక్కువ జీతానికి కూడా ఇంజనీర్లు పని చేస్తున్నారు. మెడికల్‌లో కూడా సీట్ల సంఖ్య పెంచి, మొనోపలీ లేకుండా ఏం చేస్తారు?

డా. జి. కుతూహలమ్మ(వెపంజరి)ః మేడమ్, అడిగిన ప్రశ్న చాలా స్పష్టంగా ఉంది. వైద్య కళాశాలలలో ప్రొఫెసర్ పోస్టులు కానీ ఇంకా మిగతా ఖాళీలు ఉన్నాయా అంటే మంత్రిగారు స్పష్టంగా లేదు అని సమాధానం చెప్పారు. రెండవ ప్రశ్నకు ఖాళీలు ఉన్న లిస్ట్‌ను మాకు సబ్మిట్ చేశారు. టీచింగ్, నాన్ టీచింగ్, క్లినికల్ , నాన్ క్లినికల్ అన్నిటిలోను ఒక నోట్ ఇచ్చారు. సుమారు 46 పోస్టులు టీచింగ్ సైడ్, నాన్ టీచింగ్ సైడ్ కలిపి ఉన్నాయి. ఏ రకంగా మంత్రిగారు మొదటి ప్రశ్నకు లేదు అని సమాధానం చెప్పారో మాకు అర్థం కావడం లేదు. అందు వల్ల నేను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. ఖాళీలు ఉన్న మాట వాస్తవం అని వారు కూడా ఒప్పుకుంటున్నారు. ఏ ఏ కాలేజీలలో, ఏ ఏ సబ్జెక్ట్స్‌కు ఎన్ని ఖాళీలు ఉన్నాయి? ఎప్పటిలోగా వాటిని ఫిలప్ చేస్తారు? రిటైర్ అయిన వారిని తీసుకుంటాము, కాంటాక్ట్ పద్ధతిలో తీసుకుంటాము అని కూడా వారు చెబుతున్నారు. ఎందు వల్ల ఈ ఖాళీలు అరైజ్ అయినాయి? క్రొత్త పోస్టులు రావడం వలనా, రిటైర్ కావడం వలనా, లాంగ్ లీవ్ పెట్టి, విదేశాలకు వెళ్లడం వలనా ఎందుకు? అప్పల సూర్యనారాయణగారు చెప్పినట్లు గవర్నమెంట్ హాస్పటల్స్‌లో రిజైన్ చేసి, ఎక్కువ జీతాలు వస్తాయని, ప్రైవేట్ హాస్పటల్స్‌లో జాయిన్ అవుతున్నందునా? ఏ రకంగా ఖాళీలు వస్తున్నాయి? రూల్ ఆఫ్ రిజర్వేషన్ విధానాన్ని పాటిస్తున్నారా, లేదా చెప్పాలి.

డా. జి. ఉమ (తెనాలి)ః మేడమ్, మెడికల్ కాలేజీలలో టీచింగ్ స్టాఫ్ కొరత చాలా చోట్ల ఉంది. క్రొత్తగా ఉద్యోగాలకు అప్లయ్ చేసుకుంటున్న వారు ఎక్కువగా పట్టణాలలోనే ఉండాలనే ఉద్దేశంతో కాలేజీలలో, ఇన్‌స్టిట్యూషన్స్‌లో పోస్టింగ్ వేయించుకున్నా, జాయిన్ కాగానే, లాంగ్ లీవ్ పెట్టి వెడుతున్నారు. అటువంటి వారి మీద ఏ విధంగా చర్య తీసుకుంటున్నారు? మా వుమెన్ వెల్ఫేర్ కమిటీ తరపున కాకినాడకు వెడితే, అక్కడ హాస్పటల్‌లో 4 యూనిట్స్‌లో, 3 గైనిక్ యూనిట్స్‌లో ప్రొఫెసర్స్ లేరని తెలిసింది. ఈ విధంగా ఉంటే మహిళలకు వైద్య సౌకర్యం ఏ రకంగా అందుతుంది? కనుక లాంగ్ లీవ్ పెట్టిన వారి మీద ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటున్నది?

ఉ. 9-30

డా. ఎస్. అరుణ:-అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇంద్రసేనారెడ్డిగారు, కుతూహలమ్మగారు, అప్పల సూర్యనారాయణగారు, డా. ఉమగారు వీరందరు బోధనా సిబ్బంది విషయం అడిగారు. ముఖ్యంగా క్లరికల్ సైడ్ ఎలాంటి ఇబ్బందులు లేవు. నాన్

క్లరికల్ సైడ్ ఇబ్బందులు కనబడుతున్నాయి. క్లరికల్ సైడ్ వున్న వారిని పోస్టు గ్రాడ్యుయేట్స్‌ను డైరెక్ట్‌గా ట్యూటర్స్‌గా తీసుకోవడం ఒక ప్రొసీజర్. రెండవది ఎక్కడైనా కొంత మంది ప్రొఫెసర్స్, అసోసియేట్ ప్రొఫెసర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్‌ను ఇమీడియట్‌గా కావలసినట్లయితే రిటైర్డ్ పీపుల్స్‌ను 65 సంవత్సరాల వరకు తీసుకోవడం జరుగుతుంది. చాలా మంది ప్రొఫెసర్స్ లేరని ఉమగారు అన్నారు. ఎక్కడా తీసుకోనటువంటి చర్య మేము అధికారంలోకి వచ్చిన తరువాత తీసుకున్నాము. 300 మందికి లాంగ్‌లీవులో వెళ్లిన వాళ్లందరికి ఇంటిమేట్ చేయడం, అందులో 187 మంది డాక్టర్స్‌ను టెర్మినేట్ చేయడం కూడా జరిగింది. ఇలాంటి చర్య ఇంతవరకు ఎప్పుడు జరగలేదు. ఇదే ఫస్ట్ టైమ్ ఆఫ్ ద హిస్టరీ. ఇలా చేయడం వలన ప్రొఫెసర్స్ అందరు కూడా రాబోయే కాలంలో లాంగ్ లీవులు పెట్టకుండా వుంటారు. ఇక నాన్ క్లరికల్ సైడ్ పరిశీలించినట్లయితే అనాటమీ, ఫిజియోలజీకి ఎవ్వరు రావడానికి ఇష్టపడడం లేదు. ముఖ్యంగా తమిళనాడులో తారామణి ఇనిస్టిట్యూట్ ఆఫ్ బేసిక్ మెడికల్ సైన్స్ పెట్టారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్‌లో ఇలాంటి ఇనిస్టిట్యూట్ పెట్టినట్లయితే క్లరికల్ పోస్టులు భర్తీ చేయడానికి ఎలాంటి ఇబ్బంది వుండదు. 361 పోస్టులు డి.పి.సి.లో క్లియరై ప్రొఫెసర్స్‌లగా, అసోసియేట్ ప్రొఫెసర్స్‌గా, అసిస్టెంట్ ప్రొఫెసర్స్‌గా ఇవ్వడవలన కొన్ని ఖాళీలు వున్నాయి. వాటిని కూడా భర్తీ చేయడనికి ముందుకు వెడుతున్నాము. మనం ఎంత జాగ్రత్తలు తీసుకున్నా కూడా రిటైర్‌మెంట్ వలన కానీ, ట్రాన్స్‌ఫర్స్ వలన కానీ, వాలంటరీ వలన కానీ, రిజిగ్నేషను వలన కానీ, 5 శాతం పోస్టులు కొన్ని చోట్ల ఖాళీగా వుంటున్నాయి. దానికి మనం ఏమీ చేయలేము. అప్పటికప్పుడు మనం నింపుకోవలసిన అవసరం వున్నది. దానికి ప్రభుత్వం ఖచ్చితంగా చర్యలు తీసుకుంటుంది. కె.జి.హెచ్.కు వచ్చేసరికి సభ్యులు అడిగిన సమస్య విషయంలో ఇమీడియట్‌గా వాళ్ల ప్రాబ్లంను సాల్వ్ చేయడానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని గౌరవ సభ్యులకు తెలియజేయడం జరుగుతుంది.

(అంతరాయం)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- అధ్యక్షా, మేము అడిగిన ప్రశ్నకు సరైన సమాధానం రాలేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:-అధ్యక్షా, ఇంద్రసేనారెడ్డిగారు చెప్పినట్లుగా మెడికల్ ఎడ్యుకేషన్ మీద మనం ప్రీవియస్‌గా శ్రద్ధ తీసుకోకపోయినందువలన మనకు ఇబ్బందులు వచ్చాయి. ఇటీవల అన్ని జిల్లాల్లో ఒక మెడికల్ కాలేజీ, ఒక డెంటల్ కాలేజీ ఇవ్వాలని అనుకున్నాము. ఆ విధంగా చాలా వరకు వస్తున్నాయి. వచ్చిన తరువాత ఇమీడియట్‌గా కమెన్స్ చేయడం వలన కొన్ని చిన్న, చిన్న సమస్యలు వస్తున్నాయి. అదే మాదిరిగా పి.జి. కోర్సులులో చాలా తక్కువ సీట్లు వున్నాయని చెప్పారు. మన వాళ్లు చెప్పినది వాస్తవం. అయితే గవర్నమెంట్‌లోనే గాకుండా అవసరమైతే మంచి రెప్యూటెడ్ ప్రైవేట్ ఇన్‌స్టిట్యూట్స్‌లో ఇవ్వడానికి వీలుంటుందేమో అనేది కూడా ఆలోచించుకోవలసిన అవసరం వున్నది. తప్పకుండా నేను ఎగ్జామిన్ చేస్తాను. ఏ ఫ్యాకల్టీకి ఎక్కువ డిమాండ్ వున్నదనేది చూసుకుని సీట్లు ఇంక్రీజ్ చేయడానికి ప్రయత్నం చేస్తాను. కొన్ని సీట్లు ఇంక్రీజ్ చేశాము. ఇంకా కొన్ని చేయవలసిన అవసరం వున్నది. ఈ రోజున అనాటమీ కానీ, ఫిజియోలజీ కానీ, ఫోరన్సిక్ మెడిసిన్ కానీ, సోషల్ ప్రివెంటివ్ మెడిసిన్ కానీ ఇలాంటి వాటిలో సీట్లు వున్నాయి. కానీ స్టూడెంట్స్ రావడం లేదు. డిమాండ్ వున్న చోట సీట్లు లేవు. ఏ విధంగా ఇంప్రూవ్ చేయవలయునో ఆ విధంగా చేస్తామని తెలియజేసుకుంటున్నాను.

మేడమ్ స్పీకర్:- ఇప్పుడు గం. 9-35 నిమిషములైనది. ఇప్పటి నుండి సింగిల్ సప్లమెంటరీస్ తీసుకుంటాను.

## కళాశాల విద్యార్థులకు వివాహానికి పూర్వమే సలహాలను ఇచ్చుట

ప్రశ్న నెం. 96(2217)

శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి (ఆళ్లగడ్డ) , సర్వశ్రీ సీతంశెట్టి వెంకటేశ్వరరావుప, ఎస్. చంద్రమోహనరెడ్డి (సర్వేపల్లి) , కె. వెంకటరావు (మల్లేశ్వరం) , గద్దె బాబురావు , పల్లె రఘునాథరెడ్డి, ఎన్. ప్రసన్నకుమార్‌రెడ్డి (కోవూరు) , రమేష్ రాథోడ్ (ఖానాపూర్) , పి. బాబుమోహన్ (ఆంధోల్) , ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి (లక్కిరెడ్డిపల్లి) , డి.వి. బాలవర్ధనరావు (గన్నవరం) : గౌరవనీయులైన మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో వివాహపుర్వ కౌన్సిలింగు కోసం ప్రతి పదిహేను రోజులలో కనీసం ఒక గంట సమయాన్ని కేటాయించడానికి సంబంధించిన ప్రతిపాదనలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ మండలి ప్రభుత్వానికి పంపిన విషయం నిజమేనా?

(ఆ) అట్టి కౌన్సిలింగు యువతను చెడు అలవాట్ల నుండి దూరం చేస్తూ సెక్సు విషయంలో అపోహలను తొలగించ గలదనే విషయం కూడా నిజమేనా?

(ఇ) అయితే ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య లేమిటి?

**మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి ఎస్. సరస్వతి)**

(అ, ఆ, ఇ) మహిళా సాధికారంపై ఒక శిభిరాన్ని 30-9-2000, 3-10-2000 తేదీల మధ్య నిర్వహించడమయింది. అందులో మహిళలకు సంబంధించిన వివిధ విషయాలలో చర్చించడమయింది. కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో వివాహ పూర్వ కౌన్సిలింగును నిర్వహించాలనే సిఫారసు ఈ శిభిరంలో చేసిన అనేక సిఫారసులలో ఒకటి. ఈ సిఫారసును వివిద శాఖలతోపాటు అన్ని ఏజెన్సీలకు సర్క్యులేటు చేయమయింది. వివాహపూర్వ కౌన్సిలింగు కోసం ప్రత్యేకంగా రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ మండలి నుండి లాంఛనప్రాయ ప్రతిపాదన ఏదీ అందనప్పటికీ, శిభిరంలో వ్యక్తపరచిన అభిప్రాయాలను మహిళా సాధికార విధానంలో పొందుపరచడమయింది. విధానంలోని వివిధ అంశాలను అమలు చేయడం కోసం ప్రభుత్వం చర్యలను తీసుకుంటున్నది. దీని వల్ల లింగ పరిజ్ఞానం కలిగించడానికి వీలవుతుంది.

శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి:-అధ్యక్షా, ఈ రోజు సినిమాలు,టి.వి.ఛానల్స్,శృతి మించిన శృంగారాలు చూపించి సెక్స్ అంటే ఇదేనేమో అన్న అవగాహనను యువతలో తీసుకువచ్చి యువతను తప్పు త్రోవ పట్టిస్తున్నాయి. అంతేగాకుండా ఈ సెక్స్ మీద , ఫ్యామిలీ లైఫ్‌లో కూడా అవగాహన లేకపోవడం వలన ఎన్నో వివాహాలు విచ్ఛిన్నమైన సంఘంటనలు వున్నాయి. అందుచేత బాల్య వివాహాలను అరికట్టాలి. ఏ వయస్సులో వివాహం చేసుకోవాలి, ఏ వయస్సులో పిల్లలను కంటే ఆరోగ్యకరమైన పరిస్థితులు వుంటాయనేది కూడా ఎడ్యుకేట్ చేయవలసిన అవసరం వుంటుంది. అంతేగాకుండా దీని వలన ప్రాణాంతకమైన ఎయిడ్స్ వ్యాధిని కూడా మనం అరికట్టే అవకాశం కూడా వుంటుంది. అందుచేత దీనిని ఎడ్యుకేట్ చేసి యువతలో ఒక అవగాహన తెప్పించే ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి వున్నదా? ఉంటే దాని మీద ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

శ్రీమతి ఎస్. సరస్వతి:- అధ్యక్షా, గౌరవ సభ్యురాలు శోభా నాగిరెడ్డిగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ప్రస్తుత యువతరానికి వివాహల మీద సరైన అవగాహన లేకపోవడం వలన, అనేక ఊహాగానాల వలన, వివాహనికి ముందు అనేక విధాలుగా నడుచుకోవడం వలన వివాహమైన తరువాత వారి వైవాహిక జీవితం పైన సరైన అవగాహన లేకపోవడం వలన వారు విడిపోవడం

ప్రస్తుత సమాజంలో ఒక సాంఘిక సమస్యగా తయారైంది. దీనికి సంబంధించి వర్క్‌షాప్స్ కండక్ట్ చేయడం జరిగింది. దీని మీద చాలా మంది ఇంటలెక్చువల్స్ వారి అభిప్రాయాలను వ్యక్తం చేయడం జరిగింది. ఇంకా కూడా అనేక మంది అభిప్రాయాలను తీసుకుని భవిష్యత్తులో దీనికి సంబంధించిన ప్లాన్ చేసుకోడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. ఈనాడు యువతలో అడాలసెన్స్ పీరియడ్‌లో వస్తున్న మార్పుల గురించి తెలియజేయడానికి, అదే విధంగా వివాహానికి పూర్వం ఏ విధమైన మార్పులు వుంటాయనేది తెలియజేయడానికి, వాళ్లలో మనో ధైర్యాన్ని, ఆత్మస్థైర్యాన్ని తీసుకుని రావడానికి ఈ సదస్సులు బాగా ఉపయోగపడతాయని తెలియజేస్తున్నాను. దీని మీద ఎవ్వరైనా సలహాలు ఇస్తే వాటిని బేస్ చేసుకుని భవిష్యత్తులో దీనిని ఇంప్లిమెంట్ చేయడానికి ప్రభుత్వం యోచిస్తున్నదని తెలియజేస్తున్నాను.

## నల్గొండ జిల్లా, పానగల్లులో నకిలీ పట్టా పత్రాలు

Q.No. 97 (1191)

SRI K. VENKATA REDDY (Nolgonda): Will the Minister for Revenue be pleased to state?

a) Whether the Government are aware of the fact that people who came from Hyderabad to the out-skirts of Nalgonda are creating troubles in Panagallu and other villages by producing land related duplicate patta documents with the support of Revenue Officials; and

b) If so, the steps taken against the persons responsible?

MINISTER FOR REVENUE (SRI P. ASHOK GAJAPATHI RAJU):

a) Yes, Madam. Some bogus patta certificates were found in Panagallu village of Nalgonda Mandal.

b) Detailed enquiry is going on. On receipt of the report, action will be taken against the persons responsible.

శ్రీ కె. వెంకటరెడ్డి:- అధ్యక్షా, ఎప్పటిలోగా చర్యలు తీసుకుంటారో ప్రకటించవలసినదిగా కోరుతున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU: As soon as the enquiry report is available we will definitely act as per the law of the land.
ఉ. 9.40

## నెల్లూరు జిల్లా ముంగలదొరువు గ్రామంలో తక్కువ ప్రమాణంతో అంగన్‌వాడి భవనాల నిర్మాణం

ప్రశ్న నం .98(1642 కె)

శ్రీ ఎస్. చంద్రమోహన్‌రెడ్డి: గౌరవనీయులైన మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) నెల్లూరు జిల్లా, బి. పి. గూడూరు మండలం, ముంగలదొరువు గ్రామంలో కొత్తగా నిర్మించిన అంగన్‌వాడి భవన నిర్మా ణాన్ని సక్రమంగా చేయలేదన్న మాట వాస్తవమేనా?

(ఆ) భవన నిర్మాణాన్ని సంబంధిత మదర్స్ కమిటీకి యివ్వకుండా, కాంట్రాక్టరుకు అప్పగించగా, అతను సదరు నిర్మాణాన్ని సక్రమంగా చేయలేదన్న మాట వాస్తవమేనా?
(ఇ) నెల్లూరు జిల్లాలోని అనేక భవనాలను కాంట్రాక్టర్లు లోపభూయిష్టంగా నిర్మించిన మాట వాస్తవమేనా?
( ఈ ) అయిన ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చ ర్యలేమిటి?

**శ్రీమతి యస్. సరస్వతి :**

(అ) లేదండీ.
(ఆ) లేదండీ. భవనాన్ని మదర్స్ కమిటీయే నిర్మించింది. నిధులను ముంగలదొరువు గ్రామం మదర్స్ కమిటీ జాయింట్ ఎకౌంట్‌కు విడుదల చేయడం జరిగింది.
(ఇ) లేదండీ.
(ఈ) ఈ ప్రశ్నకు తావు లేదు .

శ్రీ యస్. చంద్రమోహన రెడ్డి: అధ్యక్షా, మొదటి ప్రశ్న ఏమంటే, నెల్లూరు జిల్లా, బి. పి. గూడూరు మండలం, ముంగల దొరువు గ్రామంలో కొత్తగా నిర్మించిన అంగన్ వాడీ భవన నిర్మాణాన్ని సక్రమంగా చేయలేదన్న మాట వాస్తవమేనా అని అడిగితే '' లేదండీ '' అని సమాధానం చెప్పారు. నేను ఆ భవనం ప్రారంభోత్సవానికి వెళ్లాను. సర్పంచ్ యిచ్చిన కొబ్బరి కాయను ఫ్లోరింగ్ గచ్చుమీద కొడితే కొబ్బరి కాయ బదులు గచ్చు పగిలింది. ఆ ఇసుక నా కళ్లలో పడితే సర్పంచ్ యిచ్చిన కర్చీఫ్‌తో తుడుచుకున్నాను. పత్రికల్లో ఫోటోలు కూడా వచ్చాయి. డిడిఆర్‌సి మీటింగ్‌కు మదర్స్ కమిటీ వారు వచ్చి తమతో సంబంధం లేకుండా బలవంతంగా ఇంజనీర్స్ కంట్రాక్టర్లకు ఆ పని అప్పచెప్పి చేయించినట్లు, నిర్మాణానితో తమకు ఎలాంటి సంబంధం లేదని కంప్లయింట్ చేయడం జరిగింది. అదే బిల్డింగ్‌కు క్రాక్స్ వస్తే రిపెయిర్స్ చేయించిన మాట వాస్తవమా? అది కూడా పత్రికల్లో వచ్చింది. డిడిఆర్‌సి మీటింగ్‌లో మదర్స్ కమిటీ, సర్పంచ్ యిచ్చిన కంప్లయింట్స్‌ను జిల్లా యిన్‌ఛార్జ్ మంత్రిగారికి నేను యిచ్చాను. శాసనసలో వచ్చిన ప్రశ్నకు సభను మిస్‌లీడ్ చేసేవిధంగా సమాచారం అధికారులు యిచ్చారు. పత్రికల్లో పతాక శీర్షికలో ఈ విషయమంతా వస్తే దానికి మంత్రిగారు యిచ్చిన సమాధానం ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా నెల్లూరు జిల్లా ప్రజలంతా చూస్తున్నారు. పిడి, ఐసిడియస్ రాంగ్ యిన్‌ఫర్మేషన్ యివ్వడం వల్ల, వారిపై యాక్షన్ తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఈ వర్క్స్‌ను యస్ఇ గారు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు ఎన్‌ట్రస్ట్ చేశారు. 1992 లో ఆత్మకూరు శాసనసభ్యుడు సుందరరామిరెడ్డి గారు యస్‌సి హాస్టల్ బిల్డింగ్‌కు ప్రారంభోత్సవం చేస్తే , యస్‌సి కార్పొరేషన్ వారు నిర్మించిన ఆ భవనం తదుపరి కాలంలో కుప్పకూలింది. జన్మభూమి సందర్భంగా ఆ హాస్టల్ బిల్డింగ్‌కు ఫౌండేషన్ స్టోన్ వేశాము. యస్‌సి కార్పొరేషన్‌కు కాకుండా డిపార్ట్‌మెంట్‌కు అంగన్‌వాడీ భవన నిర్మాణం హ్యాండ్‌వోవర్ చేయవలసిందిగా చెప్పాను. చైర్‌ను కోరేది ఏమంటే తప్పుడు సమాచారం పంపించిన సంబంధిత అధికారి మీద చర్యలు తీసుకోవలసిందిగా తమరు డైరెక్షన్ యివ్వవలసిందిగా కోరుతున్నాను. ఈ రకమైన సమాచారం యిస్తూ వుంటే శాసనసభలో వచ్చే ప్రశ్నలకు విలువ వుండదనే విషయం తమద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీమతి యస్. సరస్వతి: మేడం స్పీకర్, గౌరవసభ్యులు చంద్రమోహన్ రెడ్డిగారు ప్రారంభోత్సవానికి వెళ్లినప్పుడు గచ్చు మీద కాకుండా రాయి మీద కొబ్బరికాయ కొట్టి వుంటే బాగుండేది.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, గౌరవసభ్యుడు చంద్రమోహన్ రెడ్డిగారు చెప్పినట్లు యిన్‌ఫీరియర్ క్వాలిటీ వర్క్ జరుగుతే తప్పకుండా చర్యలు తీసుకోవలసిందే. డిపార్ట్‌మెంట్ సమాచారం ఎలా యిచ్చిందో నాకు తెలియదు. ఇక్కడి నుండి సీనియర్ ఆఫీసర్‌ను పంపించి , వారు చెప్పింది వాస్తవమైతే సమాధానం పంపిన వారి మీద చర్యలు తీసుకుంటాము.

నాలుగైదు రోజుల్లో యాక్షన్ తీసుకుంటానని తెలియజేసుకుంటున్నాను. ఇక్కడే సెక్రటరీ గారు వున్నారు. రేపు ఉదయం సీనియర్ ఆఫీసర్‌ను పంపించి మూడు రోజుల్లో సమాచారం తెప్పించవలసిందిగా సెక్రటరీ గారిని ఆదేశిస్తున్నాను. ఈ శాసనసభను ప్రచార వేదికగా కాకుండా ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఉపయోగిస్తే అన్ని విధాలా సహకరిస్తాము. అందులో ఏమాత్రం సందేహం లేదని తెలియజేసుకుంటున్నాను. ప్రచార వేదికగా వాడుకుంటే ప్రజలే నిర్ణయం తీసుకుంటారు.

## నేరుగా ఎప్రంటీస్ ఉపాధ్యాయుల నియామకం

ప్ర నం . 99(1296)

సర్వశ్రీ నోముల నర్సింహయ్య, సున్నం రాజయ్య (భద్రాచలం) : గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) ప్రభుత్వం టీచర్లకు అప్రెంటిస్ కాలపరిమితిని పొడిగించిన మాట నిజమేనా?
(ఆ) అయితే, అందుకుగల కారణాలు ఏమిటి?
(ఇ) ఈ టీచర్లను ప్రభుత్వం రెగ్యులర్ స్కేలులో నేరుగా నియామకం చేయడానికి చర్యలను తీసుకుంటున్నదా?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీ కడియం శ్రీహరి)**

(అ) అవునండీ.
(ఆ)నాలుగు సంవత్సరాల అప్రెంటిస్‌షిప్ కాలంలో ప్రధానోపాధ్యాయుడు లేదా ప్రధానోపాధ్యాయిని లేదా మండల విద్యాధికారి సాధారణ పర్యవేక్షణ క్రింద ఈ టీచర్లు పని చేస్తారు. విద్యా ప్రమాణాలను పెంచడం కోసం దానిని ప్రవేశపెట్టడమయింది.
(ఇ) విద్యా ప్రమాణాలను బోధనా ప్రమాణాలను పెంచడం కోసం దీన్ని ప్రవేశపెట్టడం జరిగింది. అప్రెంటిస్‌షిప్ కాలాన్ని సంతృప్తికరంగా పూర్తి చేసిన తరువాత రెగ్యులర్ పోస్ట్‌లో అభ్యర్థులను నియమించడం జరుగుతుంది. అప్రెంటిస్‌షిప్ కాలాన్ని ప్రొబేషన్ నిమిత్తం లెక్కకట్టడం జరుగుతుంది.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా,' సి ' ప్రశ్నకు సమాధానంగా మంత్రిగారు విద్యా ప్రమాణాలను పెంచడం కోసం దీన్ని ప్రవేశపెట్టినట్లు చెబుతున్నారు. ఇప్పటికే టిటిసిలకు సంబంధించి రెండు సంవత్సరాలు చేశారు. బిఇడి వారికి అన్ని రకాల ప్రాక్టికల్స్ పెట్టి , ఫీల్డ్ వర్క్ పెట్టి వారికి కావలసిన శిక్షణ యిస్తున్నారు. ఇంకా ఏ రకమైన ఎక్స్‌పీరియన్స్ కావాలనేది తెలియడం లేదు. ప్రాధమిక, ఉన్నత పాఠశాలలలో విద్యాబోధనకు సంబంధించి టిటిసిలకు రెండు సంవత్సరాల అనుభవం సరిపోదా? అప్రెంటిస్‌షిప్‌ను పని మెరుగుపర్చడం కోసం నిర్దేశించబడిందని అన్నారు. తమ ద్వారా గౌరవమంత్రిగారిని ఒక విషయం అడుగుతున్నాను. డియస్‌సి ద్వారా ఎంపిక అయినవారిలో ఎక్కువ మంది పిజి, డబుల్ గ్రాడ్యుయేషన్ చేసిన వారు, గ్రాడ్యుయేట్స్ వున్నారు. వీరికి యింకా విజ్ఞానం ఏరకంగా అవసరం? ఇప్పుడున్న క్వాలిఫికేషన్స్ సరిపోవా? ఆపరేషన్ బ్లాక్‌బోర్డ్ పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం నుండి ఉపాధ్యాయుల శాలరీస్ నిమిత్తం పర్ హెడ్ ఎంత క్లెయిమ్ చేస్తున్నాము? వివరంగా తెలియజేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. ఈ సమాధానం చూస్తూ వుంటే విద్యను మెరుగుపర్చడం కోసం యిదంతా చేస్తున్నట్లుగా వుంది. కనీస వేతనాన్ని ప్రభుత్వం మినిమం రు. 600గా నిర్ణయించింది. పార్లమెంటరీ సాంప్రదాయాల ప్రకారం చూసినా, మినిమం వేజెస్ చట్టాన్ని బట్టి చూసినా మీరు యిస్తున్న జీతాలు చాలవు. చట్టాన్ని ఉల్లంఘించిన వారం అవుతామని తెలియజేస్తున్నాను. వివరాలు తెలియజేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, డియస్‌సి 2000 ద్వారా ఎంపిక చేయబడిన అభ్యర్థులకు ఈ నిబంధనలు వర్తింపచేయడం జరిగింది. 23,327 పోస్టులు నోటిఫై చేయగా 19,169 మంది అభ్యర్థులు జాయిన్ కావడం జరిగింది. ఆ అభ్యర్థులకు అప్రెంటిస్‌షిప్ కాలం నాలుగు సంవత్సరాలుగా ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో, లోకల్ బాడీస్ క్రింద ఉన్న పాఠశాలల్లో విద్యాప్రమాణాలను, బోధనాపద్ధతులను మెరుగుపర్చవలసి వుంది. దాన్ని దృష్టిలో వుంచుకొని నిర్ణయం తీసుకున్నాము. మినిమం వేజెస్ యాక్ట్ గురించి సభ్యులు మాట్లాడారు. దాన్ని దృష్టిలో వుంచుకొని పునః పరిశీలన చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది.

శ్రీ నోముల నర్సింహయ్య : ఆపరేషన్ బ్లాక్ బోర్డుకు సంబంధించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి ఎంత క్లెయిమ్ చేస్తున్నారు?

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, ఇది సపరేట్ క్వశ్చన్. ఒబిబి గురించి సపరేట్ క్వశ్చన్ వేస్తే సమాధానం చెబుతాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, నేను ప్రొటెస్ట్ చేయదలచుకున్నాను. ఒక్కొక్క ఉపాధ్యాయుని కోసం రు. 3,000 గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి క్లెయిమ్ చేస్తున్నారు. రు. 1200 నుండి రు. 1400 వరకు మాత్రమే వారికి నెలకు యిస్తున్నారు. కేంద్రప్రభుత్వ నిధులను బోధనా ఉపాధ్యాయులకు యివ్వకుండా 'పీసంలో మాసం కొట్టేసే విధంగా ' నాణ్యత పేరు చెబుతున్నారు. రు. 394కు ఉపాధ్యాయులు, ఇతరత్రా పని చేస్తున్న వారికి యిస్తే కడుపు కాలుతూ వుంటే నాణ్యత గల విద్య రాదు. మంత్రిగారు సవివరమైన సమాధానం చెప్పకుండా దాటవేస్తున్నారు.

మేడమ్ స్పీకర్: అది సపరేట్ క్వశ్చన్ కదా.

శ్రీ నోముల నర్సింహయ్య: ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. వేలాది మంది ఇప్పుడే వచ్చిన వారు కడుపు కాలుతూ వుంటే నాణ్యతగల విద్య బోధించలేరు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యిచ్చే డబ్బును యితరత్రా వాడుకుంటున్నారు. దీన్ని నిరశిస్తూ వాకౌట్ చేస్తున్నాను.

(సిపిఐ(యం) సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు)

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, వారు పూర్తిగా అసత్యమైన విషయాన్ని సభ దృష్టికి తెచ్చారు. డియస్‌సి 2000 పోస్టులకు ఒబిబి పోస్టులకు సంబంధం లేదు. ఒబిబి పోస్టులు ప్రైమరీ స్కూల్స్‌లో కంటిన్యూ అవుతున్నాయి. డియస్‌సి పోస్టులకు, ఒబిబి పోస్టులకు సంబంధం లేదు. ఇదంతా తెలియకుండా వాకౌట్ చేశారంటే అది వారి విజ్ఞతకే వదలిపెడుతున్నాను.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, యిది సాంప్రదాయం కాదు. ఇంతకుముందే చెప్పాను. ఒక సభ్యుడు వాకౌట్ చేసిన తరువాత ఆయిస్యూను వదలివేయాలి. ఈ రెండింటికీ సంబంధం వుందా, లేదా అనేది వారి విజ్ఞతకే వదలివేయండి. సభ్యుడు బయటకు పోయిన తరువాత దానికి సంబంధించి ప్రభుత్వం రెస్పాండ్ కావడం తప్పు. అంతకుముందు ప్రభుత్వం యిచ్చిన రెస్పాన్స్‌కు నిరసనగా సభ్యులు వాకౌట్ చేశారు. తరువాత ప్రభుత్వం హౌస్‌ను వాడుకొని, సభ్యుని ఆబ్సెన్స్‌లో మాట్లాడడం తప్పు. ఈ సాంప్రదాయం పార్లమెంట్‌లో లేదు. ఈ అసెంబ్లీలో కూడా యింతకుముందు లేదు.
ఉ. 9.50

శ్రీ కడియం శ్రీహరి: గౌరవసభ్యులు అడిగిన విషయం , ప్రశ్నలో వున్న విషయం పూర్తిగా వేరుగా వున్నాయి. ఒబిబి పోస్టులకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి ఎమవుంట్ తీసుకుంటున్నారని, డియస్సి 2000 ద్వారా రిక్రూట్ చేసిన వారికి అంతకంటే తక్కువ యిస్తున్నారని అన్నారు. వారు చెప్పింది ఆల్‌రెడీ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా రికార్డులలోకి వెళ్లింది. ప్రభుత్వ సమాధానం కూడా ప్రజల్లోకి వెళ్లాలి . ఒబిబి పోస్టులకు, డియస్సి 2000 పోస్టులకు సంబంధం లేదు. డియస్సి 2000 పోస్టులు ఒబిబిలో కవర్ కాలేదు. నర్సింహయ్యగారు చెప్పిన విషయం వాస్తవం కాదు. వారి విజ్ఞతకే వదలివేస్తున్నామని చెబుతున్నాను.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, a submission to the Chair. If you see the question, it is asked by Sri Nomula Narsimhaiah and Sri Sunnam Rajaiah. Both of them have asked the question. Madam Speaker, what the Hon'ble Members do not ask, they raise it here and they protest here and they call the other person names. This is a totally incorrect parliamentary practice.

## వైద్య, దంతవైద్య కళాశాలలకు అవశ్యక ధృవ పత్రాలు

**L.A.Q.No.100(954)**

Sarvasri M.V.Mysura Reddy (Kamalapuram), J.C.Diwakar Reddy (Tadipatri) and Smt.N.Rajya Lakshmi (Venkatagiri) : Will the Minister for Medical and Health be pleased to state:

(a) the number of essentiality certificates that have been issued to the institutions for starting Medical and Dental Colleges in the State;

(b) if so, whether these institutions have started the said Colleges; and

(c) if not, the action taken in this regard?

**DR.S.ARUNA**

(a) Essentiality Certifiates were issued for starting (11) Medical Colleges and (11) Dental Colleges.

(b) (4) Medical Colleges and (1) Dental College started functioning.

(c) State Government is periodically reviewing establishment of Private Medical/Dental Colleges to whom Essentiality Cwertificates were granted.

యం . వి. మైసూరారెడ్డి: మేడమ్ స్పీకర్, ఈ ప్రశ్నకు సమాధానం ఎలా వుందంటే '' మొదటి దేవుడికే పూజలు లేవు. అనంతరాయుడికి తెప్ప తిరణాల' అన్నట్లు వుంది. ప్రభుత్వ కళాశాలలలోనే బోధనా సిబ్బంది లేరని బాధపడుతూ వుంటే, ప్రభుత్వం కూడా అనాటమీ , ఫిజియాలజీ బోధనా సిబ్బందికి సంబంధించి ఏమీ చేయలేమని చేతులు ఎత్తేసింది. అదనంగా ప్రైవేట్ కాలేజెస్ మంజూరు చేస్తూ వుంటే , వాటిలో బోధనా సిబ్బంది విషయం, విద్యార్థుల గతి ఏమిటో అర్థం కావడం లేదు. స్పీకర్ గారేమో సింగిల్ సప్లిమెంటరీ అంటారు. ఇది ఏడాది క్రిందటి ప్రశ్న. ప్రైవేటు కాలేజెస్‌కు అనుమతి యివ్వడం కోసం ఎస్సెన్షియాలిటీ సర్టిఫికేట్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. మారుతి కమిషన్‌ను నియమించారు. మారుతి కమిషన్ వారు ఒక నోటిఫికేషన్ చేశారు. 30. 4. 98 నాడు వారు ఒక నోటిఫికేషన్ యిచ్చారు. ఐదు జిల్లాలలో, నిజామాబాద్, నెల్లూరు, అదిలాబాదు, మహబూబ్‌నగర్,పశ్చిమగోదావరి జిల్లాలోని ఏలూరు వీటికి సంబంధించి నోటిఫికేషన్ యిచ్చారు అధ్యక్షా. నల్గొండ జిల్లాకు సంబంధించి మాత్రం నోటిఫికేషన్ యిస్యూ చేయలేదు. నోటిఫికేషన్ యిస్యూ చేయని దాన్ని ఛాలెంజ్ చేయడానికి ప్రభుత్వానికి ఏమి అర్హత వుంది? అక్కడ మంజూరు చేయని కాలేజ్‌కు సంబంధించి ప్రభుత్వానికి హక్కులేదని అంటే, మద్రాస్ హైకోర్టు

జడ్జిమెంట్‌ను కోట్ చేస్తూ  హైకోర్టులో రిట్ పిటిషన్ ఫైల్ చేశారు.  దానిమీద కేవలం ఈ అప్లికేషన్ కూడా కన్సిడర్ చేయండి అని హైకోర్టు ఇంటీరియం ఆర్డర్ యిచ్చింది.  అప్లికేషన్‌ను రికమండ్ చేయండి అని యింటీరియం ఆర్డర్‌లో ఎక్కడా లేదు. లేకపోయినా నల్గొండ జిల్లాకు సంబంధించి నోటిఫికేషన్ చేయకపోయినా కేవలం హైకోర్టు యింటీరియం ఆర్డర్ మేలిముసుగులో ఒక కాలేజ్ అక్కడ యిచ్చారు.  అప్పీలు చేయవచ్చు కదా.  కౌంటర్ అఫిడవిట్ కూడా ఆ రిట్ పిటిషన్‌కు సంబంధించి ఫైల్ చేయలేదు.  హైకోర్ట్ యింటీరియం ఆర్డర్ మేలి ముసుగులో, దాన్ని వేదికగా చేసుకొని ఈ వ్యవహారం అంతా జరిగింది.  నల్గొండ జిల్లాలోని నార్కెట్‌పల్లిలో  కామినేని హాస్పిటల్స్ వారికి ఒక కాలేజ్ రికమండ్ చేశారు.  రెండు సంవత్సరాలయింది, అది స్టార్ట్ కూడా అయింది.  మరొక ఘోరమైన విషయం ఏమంటే ప్రభుత్వం నోటిఫికేషన్ యివ్వడానికి అర్హత లేదంటే, రిట్ పిటిషన్ విత్‌డ్రా చేశారు.  విత్‌డ్రా చేసిన తరువాత నల్గొండలో నోటిఫికేషన్ యివ్వలేదు కాబట్టి  అఫిడవిట్ ఫైల్ చేయలేదు.  ఈ కాలేజ్ ఏవిధంగా చెల్లుబాటు అవుతుంది?  ఇది కేవలం ముఖ్యమంత్రి గారి బంధువులకు సంబంధించిన  యిన్‌స్టిట్యూషన్ కాబట్టి వారికి ఏ అర్హతలు లేకుండా యిచ్చారు అధ్యక్షా.  మారుతి కమిషన్‌ను నియమించి, నిబంధనలను తుంగలో తొక్కి , హైకోర్టును వేదికగా ఉపయోగించుకొని, ముఖ్యమంత్రి తన బంధువులకు మెడికల్ కాలేజ్  ధారాదత్తం చేశారు.  మెడికల్, డెంటల్ కాలేజెస్ ఏవిధంగా యిచ్చారు?  ఒక ఉదాహరణ చెబుతాను.  గతంలో మెడికల్  కాలేజెస్ యిచ్చినప్పుడు దివంగత రామారావు గారు చెప్పిన ఒక మాట చెబుతాను. '' చదువు కోసం యితర రాష్ట్రాలకు వెళ్లి  చదువుకుంటున్న వారు కనబడుతున్నారు తప్ప ఆ డబ్బు  ఎక్కడికి పోతోందో గమనించారా?  ఈ రాష్ట్రంలో వుండే ప్రభుత్వానికి పోవడం లేదు.  అక్కడ వుండే దగాకోర్లకు , విద్యను అమ్ముకోవడం వ్యాపారంగా పెట్టుకున్న  వారి జేబులు నింపడానికి  పోతోందని సవినయంగా మనవి చేసుకుంటున్నాను'' అని యన్. టి. రామారావు గారు శాసనసభలో ప్రకటించారు.  ఇప్పుడు 11 మెడికల్  కాలేజెస్, 11 డెంటల్ కాలేజెస్  ఈ ప్రభుత్వం ఎలా యిచ్చింది?  ఇవి కూడా దగాకోరు యిన్‌స్టిట్యూషన్స్‌యేనా అని అడుగుతున్నాను.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఇప్పుడే యింద్రసేనారెడ్డి గారు అడిగారు.  ఇప్పటికీ కొంతమంది విద్యార్థులు యితర రాష్ట్రాలకు వెళ్లి చదువుకుంటున్నారు.  అందువల్ల మెడికల్ కాలేజెస్ యివ్వాలనే వుద్దేశంతో  డిస్కస్ చేయడం, డిస్కస్ చేసిన తరువాత గవర్నమెంట్  చేయాలంటే చేయలేము గనుక ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి అనంతపూర్‌లో కాలేజ్ పెడితే, ట్రస్ట్ కాలేజ్ పోయి గవర్నమెంట్ కాలేజ్ అయింది.  రెండు సంవత్సరాలు యితరత్రా క్రిటిసిజం రావడం వల్ల కాలయాపన చేశాము.  తరువాత నిర్ణయం తీసుకొని మారుతి కమిషన్ వేయడం జరిగింది.

(ఇంటరప్షన్స్)

ఉ.10.00

మీరు వినాలి.  చెప్పింది వినండి.  మీరడిగిన దానికి సమాధానం చెబుతాను.  It's all right.  That is the policy of the Govenment, I say.

(అంతరాయం)

( కాంగ్రెసు పక్షానికి చెందిన పలువురు గౌరవ సభ్యులు లేచి  మాట్లాడటానికి ప్రయత్నించారు. )

ప్లీజ్.  సభ్యులు కూర్చోవాలి.  నేను చాలాసార్లు పదే పదే చెప్పాను.  హయ్యర్ ఎడ్యుకేషనులో కూడా ఈ సంవత్సరం పోలసీ పెట్టాము.  ప్రైవేటు ఇన్‌వెస్టుమెంటుని హయ్యర్ ఎడ్యుకేషనులో ప్రమోట్ చేస్తున్నాము.  32 ఇంజనీరింగ్ కాలేజీలుంటే తర్వాత 72

ఇంజనీరింగ్ కాలేజీలు ఇచ్చాము. ఈ సంవత్సరం మరో 40 కాలేజీలు ఇస్తున్నాము. ఇవి కూడా చాలవు. ఇంకా ఇవ్వబోతున్నాము. ఎవరు వస్తే వారికి ఆ విధంగా ఇస్తున్నాము. అంతే కాకుండా, ఈ కాలేజీల విషయం క్యాబినెట్‌లో డిస్‌కస్ చేసి, ఆ జిల్లా ఎమ్మెల్యే లందరూ అడిగేక నోటిఫికేషను ఇచ్చి, మారుతీ కమిటీకి పంపితే, మారుతీ కమిటీ రికమెండు చేశారు తప్ప గవర్నమెంటు కాదని తెలియజేస్తున్నాను. మీరు ఆలోచిస్తే, కామినేని హాస్పటల్ వంటి రెప్యూటెడ్ హాస్పటల్ వారు అడిగితే మేము ఇస్తున్నాము. ఇటువంటి ఆసుపత్రుల వారు ఎవరైనా కాలేజీలు పెట్టుకోగలిగితే ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. అనవసరంగా బంధువుల పేర్లు పెట్టి రాజకీయ లబ్ధితో పోవాలనుకోవడం మంచిది కాదు. మీ ప్రభుత్వ హయాములో కమిటీ కూడా లేకుండా వేస్తే, మేము ధైర్యంగా జడ్జీని వేశాము. వారు నిర్ణయించిన ప్రకారం ఎసెన్షియాలిటీ సర్టిఫికెట్ పంపిస్తున్నాము. వచ్చిన కాలేజీలలో కొన్ని మంచివి వచ్చాయి. అందుకు గర్వపడుతున్నాను. ఇంకా రావలసిన అవసరం ఉంది. తప్పకుండా వాటిని కూడా ఇచ్చితీరతాము.

MADAM SPEAKER: Question Hour is over. Single supplemenaries...

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- స్పీకర్ మేడమ్. నేనడుగుతున్నాను. సింగిల్ సప్లిమెంటరీ అంటే, విద్యాధరరావు గారు మాట్లాడుతున్నారు, నిబంధనలు పక్కన పెట్టి అడ్జర్నుమెంటు మోషను అడ్మిట్ చేయమని మెడికల్ కాలేజీల మీద పెద్ద గ్రంథం నడిచింది. ఇది శాసనసభలోని ప్రొసీడింగ్సు. వీటిని ఎవరమూ కాదనము. హైకోర్టులో ఏం రిట్‌పిటిషను ఫైలు చేశారు? నోటిఫికేషను చేయడానికి ప్రభుత్వానికి ఏం హక్కుంది? అవి బయట పెట్టండి. ఇతరులు కూడా కోర్టుకు వెడితే వారికెందుకు ఇవ్వలేదు? కేర్ హాస్పటల్ వారు అడిగితే వారికి 2 సంవత్సరాల తర్వాత ఇచ్చారు. మెడ్విన్ వాళ్లు వెళ్లారు. వారు అప్లికేషను పెడితే రూ.10 వేలు కట్టలేదని 2 సంవత్సరాలు పెండింగు పెట్టారు. పారదర్శకత ఎవరికి? మనకి కాదు. ఆనాడు కాలేజీలు వచ్చినపుడు ఎందుకు వ్యతిరేకించారు? ఇదే మాట నేనిక్కడ ఉచ్చరించాను. డబ్బంతా దగాకోర్లకు పోతోంది. ప్రైవేటు కాలేజీలు మంజూరు చేయవద్దని చెప్పారు. కమిటీ పెట్టారు. 78 కాలేజీలు ఇచ్చారు. ఇన్నూరు ఇస్తామంటున్నారు. ఆరోజు అసెంబ్లీ ప్రొసీడింగ్సు చూడండి. గతంలో ఉన్నవి తీసి చూడండి. గతంలో టి.వి. ఉంటే, కెమేరాలు ఉంటే మీ పారదర్శకత తెలిసేది. ఆ దినం ప్రతిపక్షంలో ఉండి ఏం మాట్లాడేరు, ఈ దినం ప్రభుత్వంలో ఉండి ఏం మాట్లాడుతున్నారనేది ప్రజలకు తెలుసు.

( డా.ఎన్. జనార్ధనరెడ్డి నుంచి అంతరాయం)

ఏం మాట్లాడుతున్నారు? తమరే ఉన్నారు ఆ రోజు. ఆ దినం ప్రైవేటు మెడికల్ కాలేజీలు వద్దన్న పార్టీ ప్రతిపక్షంలో ఉన్నపుడు రాష్ట్రంలో ధర్నాలు నిర్వహించారు. ఈ దినం ఎందుకు ప్రైవేటు మెడికల్ కాలేజీలు మంజూరు చేస్తున్నారు? ఆ దినం ఎందుకు వద్దన్నారు? హైకోర్టుకు జి.పి. ఎందుకు అటెండ్ కాలేదు? రిట్‌పిటిషను ఏం వేశారు? అది కోర్టులో విత్‌డ్రా చేసుకున్నపుడు, ఇంటెరిమ్ ఆర్డరు మీద ఇచ్చిన ఇ.సి. సర్టిఫికెట్ ఎట్లా చెల్లదు? జి.పి. అటెండ్ కాకపోతే ఆయన మీద ఎందుకు చర్యలు తీసుకోలేదు? తర్వాత హైకోర్టులో రిట్ పిటిషను వేశాక, ఇంటెరిమ్ ఆర్డరు మీద వచ్చిన ఫైల్ ఏది? ఆ ఫైల్ మీద వచ్చిన కాలేజీ ఏమవుతుంది? దీని మీద బంధు ప్రీతి అంటున్నాను తప్ప మరొకటి కాదు. అయినా ప్రైవేటు మెడికల్ కాలేజీలను వ్యతిరేకించిన వారు ఈ దినం ఎట్లా ఇస్తున్నారు? ఈ దినం ఆ దినం పరిస్థితి ఏమిటి? అధికారంలోకి రాకముందు ఒక రకం, అధికారం ఉంటే ఒక రకం. నేనడుగుతున్నాను, ఈ దినం మీరు ఏదయినా మాట్లాడవచ్చు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, ఈ విషయంలో ఇప్పుడున్న సభ్యులు ఆ శాసనసభలో లేరు. మైసూరారెడ్డి గారు లేరు. ఫ్లోర్ లీడర్సును పిలిపించాము. దివాకరరెడ్డి గారు చాలా మీటింగ్సుకు వచ్చారు. ఆ రోజు కూడా ఇదే మాదిరిగా మాట్లాడేరు. ఒకటే చెప్పాను, నాకు మెడికల్ కాలేజీలు కావాలి. అదే మాదిరిగా ఇంజనీరింగు కాలేజీలు కావాలి. అంతకు ముందు 12 కాలేజీలు ఆ మాదిరిగా గైడ్‌లైన్సు లేకుండా ఇచ్చినపుడు హైకోర్టు కూడా కొట్టేశారు. దీనిని ఒక పద్ధతి ప్రకారం

ఇవ్వాలనుకుంటున్నాము. ప్రైవేటులో ఇవ్వకూడదని నన్ను రెండేళ్లు ఇవ్వకుండా చేశారు. అనంతపురం మెడికల్ కాలేజీ కావాలంటే ట్రస్టు ఏర్పాటు చేసి ఇచ్చాము. బిగినింగ్‌లో ఒక్క పైసా లేకుండా, మళ్లీ గవర్నమెంటే టేకప్ చేసే పరిస్థితి వచ్చింది. తర్వాత ఇది ట్రస్టులో ఉంది కాబట్టి కలెక్టర్లు బాధ్యత తీసుకోవడం లేదు. మన రాష్ట్రం నుంచి లక్షలాది మంది, వేలాది మంది కర్ణాటకకు పోతున్నారు. మహరాష్ట్రకు పోతున్నారు. తమిళనాడుకు పోతున్నారు. ఎన్నో ఇబ్బందుల పాలవుతున్నారు. మన రాష్ట్రం అభివృద్ధి కావాలనే ఉద్దేశంతో నేను నిర్ణయం తీసుకుని, ప్రైవేటు కాలేజీలు ఇవ్వాలని, మారుతీ కమిటీ పెట్టాము. ట్రాన్స్‌పరెంట్‌గా చేస్తున్నాము. ఇంజనీరింగ్ కాలేజీలకు కమిటీ పెట్టాము. సిటింగ్ జడ్జిని పెట్టి, వారి రికమెండ్ చేశాక, ఈరోజు కాలేజీలు ఇస్తే మళ్లీ అదే మాట్లాడుతున్నారు కాలేజీలు రాకూడదనే ఉద్దేశంతో. ఈరాష్ట్రం అభివృద్ధి చెందుతూ వుంటే చూసి ఓర్వలేకుండా ఉన్నారు. అడ్డం పెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. ఎవరైతే ఇంజనీరింగ్ కాలేజీలలో చదువుతున్నారో వారికి ఉద్యోగాలు వస్తున్నాయి. ఇక్కడ చదువుకుని కర్ణాటక, తమిళనాడులకు, విదేశాలకు పోయే పరిస్థితి వచ్చింది. ఇక్కడ నుంచి అక్కడ చదువుకుని, విదేశాలకు పోయే పరిస్థితి వచ్చింది. ఈ కాలేజీల వల్ల బి.సి. రిజర్వేషను, ఎస్ .సి .రిజర్వేషన్సు వస్తున్నాయి. అదే మాదిరిగా డెవలప్ అయ్యే అవకాశం ఉంది. చాలా ట్రాన్స్‌పరెంట్‌గా చేశాము. ఇక ఈ విషయాన్ని కూడా క్రిటిసైజ్ చేసే పరిస్థితి వస్తే మీ పరిస్థితి అర్థమవుతోంది. మీరేమీ చేయలేరు. ఎన్ని క్రిటిసైజ్ చేసినప్పటికీ ప్రజల కోసం తప్పకుండా చేసి తీరతాము.

MADAM SPEAKER: Question Hour is over. Now let us go to Short Notice Question. Single supplementaries. No I will not alow anybody.

**(INTERRUPTIONS)**

How can I allow? మనం ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. కావాలంటే పోస్టుపోన్ చేసి వుండేదానిని. లేదూ అంటే వేరే ఫాంలో రండి. సింగిల్ సప్లిమెంటరీ అన్నాక ఎవరైతే ఫస్టు సిగ్నేచర్స్ ఉంటారో వారికి అవకాశం ఇవ్వడం జరుగుతుంది. నిబంధనలు ఉల్లంఘించి మాట్లాడితే ఎట్లా? నేను మనవి చేసేది, ఎక్కువ ఇన్‌ఫర్మేషను కావాలంటే వేరే ఫాంలో రండి. I will definitely allow you to disscus the matter ఎప్పుడు చూసినా ఈ విధంగా వెడితే ఎట్లాగండి? సభాసాంప్రదాయాన్ని ఉల్లంఘిస్తే ఎట్లా?

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- స్పీకరు గారూ, దయచేసి Please appreciate on point of view also అధ్యక్షా, 1992వ సంవత్సరంలో ఇటువంటి సమస్య వచ్చినపుడు ..

( అంతరాయం)

మేము మాట్లాడుతున్నపుడు మీరు కోఆపరేట్ చేయకపోతే, మీరు మాట్లాడేటప్పుడు మా కోఆపరేషన్ ఎట్లావుంటుంది?
ఉ . 10.10

Please appreciate our point of view. 1992 సంవత్సరంలోనే ఇక్కడనుండి విపరీతంగా విద్యార్థులు, సీట్లు లేక కర్ణాటక, మరో రాష్ట్రానికి పోతున్నారు కాబట్టి ఆరోజు కాలేజీలు ఇవ్వాలని ప్రయత్నం చేస్తే దానిని గురించి ఆనాటి ప్రతిపక్షనాయకులు యన్‌టి రామారావుగారు 'సరస్వతీ వ్యభిచారం ' అ న్నారు . ఆయన స్వంతమాటలలో ' సరైన చదువుల కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లి చదువుకుంటున్నవారు కనపడుతున్నారు తప్ప డబ్బు ఎక్కడకు పోతుందో గమనించారా ? రాష్ట్రంలో ఉండే ప్రభుత్వానికి పోవడంలేదు . అక్కడి ప్రజాస్వామ్యానికి పోవడంలేదు అన్నారు అదేమిటో . దగాకోరులకు, విద్యను వ్యాపారంగా పెట్టుకున్నవారి జేబులు నింపడానికి పోయిందని సవినయంగా మనవిచేస్తున్నాను ' . ఇది యన్‌టి రామారావుగారు 24 ఆగస్టు, 1992 లో ప్రైవేటు, వైద్య దంత కళాశాలలకు సంబంధించిన షార్ట్ డిస్కషన్‌లో

మాట్లాడారు . ఆ రోజు ఇక్కడ కూర్చున్న చాలామంది సభ్యులు రామారావుగారి ప్రసంగాన్ని సమర్థించారు . ఆ రోజు ప్రైవేటు కళాశాలలు ఇచ్చే విషయంలో పూర్తిగా వ్యతిరేకించారు . ఈరోజు ఇప్పుడు కూడా ఇంకా ఇతర రాష్ట్రాలకు వెళ్లి విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారంటే ఆ పాపం నూటికి నూరు పాళ్లు రాష్ట్రానికి సంబంధించిన టిడిపిదని సవినయంగా మనవిచేస్తున్నాను . ఇది మరొకరిది కాదు . ఇప్పుడున్న సమస్య ప్రైవేటైజేషన్‌ను మేము ఎప్పుడూ వ్యతిరేకించలేదు, ఇప్పుడు కూడా వ్యతిరేకించడంలేదు . ప్రైవేటైజేషన్ జరిగే పద్ధతిలో ఎంత అన్యాయమైన పరిస్థితి కనిపిస్తున్నదో ఒకసారి గమనించాలి . మీరు అధికారంలో వున్నప్పుడు ఒకరకమైన మాటలు మాట్లాడుతున్నారు . ప్రతిపక్షంలో వున్నప్పుడు మరొకమాట మాట్లాడుతున్నారు . ఇది డబుల్ స్టాండర్డ్, ద్వందనీతి కాదా అని అడుగుతున్నాను . ఇక ప్రైవేటు కళాశాలలు ఎక్కడెక్కడ కావాలనే విషయంలో ఒక కమిటీ వేసి, కూలంకషంగా చర్చించిన తరువాత ఆ నింబధనలమేరకు వ్యవహరిస్తున్నారా ? ఆ కమిటీని పూర్తిగా ★★* కమిటీని చేశారు . ఆ కమిటీ ఇచ్చిన రికమండేషన్స్‌కు పూర్తిగా తిలోదకాలు ఇచ్చారు .

( అంతరాయం )

అయ్యా, దేవేందర్ గౌడ్‌గారూ, మీ సభ్యులు రౌడీయిజంగా ప్రవర్తిస్తున్నారు . మీ మంత్రులను కంట్రోల్ చేస్తున్నారా ? మీ మంత్రులు నూటికి నూరుపాళ్లు రౌడీలుగా వ్యవహరిస్తున్నారు . దేవెందర్ గౌడ్‌గారూ, మీ సభ్యులు ఏవిధంగా వ్యవహరిస్తున్నారో గమనించండి . మాకా చదువు చెప్పేది ? మీ సభ్యులకు చెప్పకోండి చదువులు .

SRI Y.RAMAKRISHNUDU: Point of order, madam.

MADAM SPEAKER: What is your point of order?

శ్రీ వై రామకృష్ణుడు : గౌరవ ప్రతిపక్షనాయకులు మాట్లాడే విధానం చూస్తే బహుశా రిపోర్టులో వుండేది ఒకటి . మొట్టమొదట సరస్వతీ వ్యభిచారం అన్నారు . ఆ మాట ఎప్పుడూ రామారావుగారు యూజ్ చేయలేదు . ఆయన చదివింది వేరు, చెప్పింది వేరు . నిన్న బ్యూరోక్రాట్స్ గురించి కలక్టర్ల గురించి చాలా దారుణంగా మాట్లాడడం జరిగింది . ఈరోజు ప్రైవేటు కాలేజీల శాంక్షన్‌కు అప్లికేషన్లు స్క్రూటిని చేసేందుకు రిటైర్డ్ హైకోర్టు జడ్జిలు, సిట్టింగ్ జడ్జిలు కొంతమందితో కమిటీ వేయడం జరిగింది . వారు దానిపై యాస్పర్షన్స్ చేయడం మంచి సంప్రదాయం కాదు . ప్రతిపక్ష నాయకులు మాట్లాడేప్పుడు ఎవరి గురించి మాట్లాడుతున్నామో, ఏ విధంగా మాట్లాడుతునామో అనేది నాలుగయిదు సార్లు అనుకుని మాట్లాడితే బాగుంటుంది . ఈ విధంగా మాట్లాడడం తగదని మనవి చేస్తున్నాను .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : నేను పాయింటాఫ్ ఆర్డర్ అడిగితే రూల్ చెప్పండి, బుక్ చెప్పండి అనేవారు, ఆయనగారి దీర్ఘోపన్యాసం ఆపలేదు . అధ్యక్షా, మాకు ఒక చట్టం, అక్కడ ఒక చట్టం ఉండకూడదని మనవిచేస్తున్నాను . There is absolutely no point of order.

(Interruptions)

I am not yielding at all.

మేడమ్ స్పీకర్ : మీకు ఒకరకంగా, వారికి ఒకరకంగా నాకు అభిప్రాయం ఉంటే ......

* Expunged as ordered by the Chair

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : వారు మాటిమాటికి ఎందుకు లేస్తారండీ ?

MADAM SPEAKER: Please listen. మీకు స్పీకర్ అంటే గౌరవం లేదు .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : మేము అడిగితే పాయింటాఫ్ ఆర్డర్ ఏమిటి ? రూల్ ఏమిటి కథ ఏమిటి అని మాట్లాడుతారు, ఆయనకు ఒక చట్టం మాకు ఒక చట్టం గా వ్యవహరిస్తున్నారు .

మేడమ్ స్పీకర్ : ముందు స్పీకర్‌ను గౌరవించడం నేర్చుకోండి . మీరు అపోజిషన్ లీడర్ ఈ విధంగా మాట్లాడడం భావ్యం కాదు . స్పీకర్‌ను గౌరవించడం నేర్చుకోండి .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : మా వంక చూస్తే మీకు ఎందుకు ఇంత కోపం ?

మేడమ్ స్పీకర్ : వారికే అవకాశం ఇవ్వాలి,మీకు ఇవ్వకూడదనే భిన్నాభిప్రాయం నాకుంటే సింగిల్ సప్లిమెంటరీ పైన 9 . 30 వరకు అనుకున్న తరువాత మొదటి సిగ్నేటరీకి అవకాశం ఇవ్వడం జరిగింది . ఆవిధంగా మైసూరా రెడ్డిగారికి ఇచ్చిన తరువాత క్వశ్చన్ అవర్ క్లోజ్ చేయాలి . ఆ విధంగా కాకుండా ఏదో లీడరాఫ్ అపోజిషన్ లేచారు కాబట్టి అవకాశం ఇచ్చాను . మీరు అవకాశం తీసుకుని కూడా మళ్లీ నాపై మోటివ్ యాట్రిబ్యూట్ చేస్తే ఎట్లా ?

డా. వై ఎస్ రాజశేఖర రెడ్డి : అవకాశం ఇచ్చినపుడు హౌస్‌ను ప్రాపర్‌గా కండక్ట్ చేయవలసి ఉంటుంది . మాటి మాటికి ఆయన లేస్తారు ఎందుకు ? మేము మాట్లాడవద్దా ? మాటి మాటికి పాయింటాఫ్ ఆర్డర్ అంటారు . ఇది కరక్టు కాదు .

MADAM SPEAKER: Please listen. As Leader of Opposition I have given you opportunity.

SRI Y.RAMAKRISHNUDU: They are saying that it is not a point of order. I want to assert once again that it is a point of order because they are deviating from the procedure, they are violating the traditions. A Member has every right but he should not speak as he likes, he should not misquote the proceedings. బుక్ చూపించి ఒకటి చెబుతారు, బుక్ చూడకుండా ఇంకొకటి చెబుతారు . Is it not deviation from the records? జుడీషియల్ మీద యాస్పర్షన్స్ యాట్రిబ్యూట్ చేయడం is it not a point of order? సిట్టింగ్ జడ్జిలకు ఒక జాబ్ ఇస్తే వారు ఆ కార్యక్రమం చేస్తుంటే, స్క్రూటినీ చేస్తుంటే, ఇష్టం వచ్చినట్లు ఎలిగేషన్స్ చేసేవిధంగా హౌస్‌లో మాట్లాడడం అంటే it is against the Constitution. So, that was my point of order.

మేడమ్ స్పీకర్ : రాజశేఖర రెడ్డిగారు జడ్జెస్ పైన ఏదయితే చెప్పారో ఆ కమిటీ గురించి కామెంట్ చేశారో అది I am expunging from the records.

డా . ఎం. వి మైసూరా రెడ్డి : లెజిస్లేటివ్ ఎఫయిర్స్ మంత్రిగారు మాగురించి మాట్లాడడం జరిగింది . బుక్ గురించి ఒకటి చూపించారు, వేరే ఇంకొకటి కోట్ చేస్తున్నారంటే శాసనసభ రికార్డులను మాత్రమే కోట్ చేశాము . షార్ట్ డిస్కషన్ మీద ఎన్‌టి రామారావుగారు ప్రైవేటు మెడికల్, డెంటల్ కాలేజీలకు సంబంధించి వారు మాట్లాడిన ప్రసంగం నుండి వచ్చిన మాటలు ఉదహరించారు . అంత మాత్రాన బుక్ ఒకటి చూపించి వే రే మాట్లాడుతున్నారు అంటే ప్రజలు

ఏమనుకుంటారు ?  మాపార్టీ మీద ఎలిగేషన్స్ చేశారు కాబట్టి it is a clear point of order. One has to be replied for that point of order. ఎలిగేషన్ కాక ఏమిటండీ ?  బుక్ కాదు, శాసనసభ  రికార్డులంటే విలువ లేదంటే ఎట్లా ?
ఉ.10.20

It is not a point of order. One has to be replied for that point of order.

SRI Y.RAMAKRISHNUDU: I have raised a point of order on the Floor of the House, with the permission of the Chair and under the provisions of the Constitution. Please see the Article 211 of the Indian Constitution wherein it was clearly mentioned that " Restrictions on Discussions in the Legislature -- No discussion shall take place in the Legislature of a State with respect to the conduct of a Judge of a Supreme Court or of a High Court in the discharge of his duties ". This is my point of order. We are supposed to know as to what we have to discuss and how to behave in the House.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, మారుతి కమిటీ ★★ అనే దానిని రికార్డుల నుంచి తొలగించామని అన్నారు, ఫైన్.

MADAM SPEAKER: That word will not go into the records. I am expunging it from the records.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, అంతకంటె ముందు నేను అన్నాను, రామారావు గారు 'ప్రైవటైజేషన్ ఆఫ్ ఎడ్యుకేషన్' గురించి మాట్లాడుతూ, 'సరస్వతీ వ్యభిచారం' అని అన్నారని అన్నాను. నేను మళ్లీ రెండవసారి రెపీట్ చేస్తూ, 'సరస్వతీ వ్యభిచారం' అని అన్నారని కూడా అన్నాను. తరువాత నేను రికార్డులను కోట్ చేస్తూ, 24-8-1992 నాడు, ఇదే హౌజ్‌లో జరిగిన 'షార్ట్ డిస్కషన్ ఆన్ డెంటల్ అండ్ మెడికల్ ఎడ్యుకేషన్' సబ్జక్ట్ మీద జరిగిన చర్చలో రామారావుగారు మాట్లాడుతూ, ''చదువు కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లి చదువుకుంటున్న వారు కనపడుతున్నారు తప్ప, ఆ డబ్బు ఎక్కడకు పోతోందో గమనించారా, ఆ రాష్ట్రంలో వుండే ప్రభుత్వానికి పోవడం లేదు, అక్కడ ప్రజాస్వామ్యానికి పోవడం లేదు'' – అంటే ఏమిటో నాకు అర్థం కావడం లేదు – ''అక్కడ వుండే దగాకోరులకు, విద్యను అమ్ముకోవడమే వ్యాపారంగా పెట్టుకున్న వారి జేబులు నింపడానికే పోతోందని సవినయంగా మనవి చేస్తున్నాను'' అని అన్నారు.

ఇది రికార్డ్ కాదని అంటే, మీరే వెరిఫై చేసుకోండి. మేము దీనిని ఎందుకు కోట్ చేయవలసి వచ్చిందంటే, ఈ రోజుకు కూడా ఈ రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు స్టూడెంట్స్ వెళ్లి, విద్య కోసం డబ్బు చెల్లించుకుంటూ, క్యాపిటేషన్ ఫీజులు కట్టుకుంటున్నారంటే, దానికి కారణం అలనాటి తెలుగుదేశం పార్టీ అవలంభించిన విధానమేనని నేను సవినయంగా మనవి చేస్తున్నాను.

(బెల్)

అధ్యక్షా, నేను ఇంకా కంప్లీట్ చేయలేదు. మారుతి కమిటీ గొప్ప కమిటీ అని అనుకుందాము. ఆ మారుతి కమిటీ నోటిఫికేషన్‌లో నల్గొండ జిల్లా వుందా అని స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. మారుతీ కమిటీ 4, 5 జిల్లాలలో మెడికల్ కాలేజీలు పెట్టమని చెప్పిన ప్రదేశాలలో నల్గొండ జిల్లా కూడా వుందా? కేవలం కామినేని హాస్పిటల్స్ మేనేజ్‌మెంట్ వారు హైకోర్టుకు వెళితే, 'దిస్ అప్లికేషన్ ఆల్‌సో మే బి కన్‌సిడర్డ్' అన్న ఒకే ఒక్క కోర్టు మాటతో, ఏదో ఒక విధంగా మొత్తం మారుతీ కమిటీని మీరు పనిచేయకుండా చేసారు. నోటిఫికేషన్ లేకుండా ఇచ్చారు. ఆ హైకోర్ట్ డైరక్షన్ మీద మీరు ఎందుకు అపీల్ చేయలేదని అడిగితే, దానికి జవాబు లేదు. కనీసం కోర్టులో కేసు వచ్చినపుడు, గవర్నమెంట్ ప్లీడర్ అక్కడ ఎందుకు లేదు అంటే, దానికీ జవాబు లేదు.

నేను అందుకే అంటున్నాను, మీకు సంబంధించిన వారున్నారు. ఇందులో ఆశ్రిత పక్షపాతం, బంధు ప్రీతి నూటికి నూరు శాతం నెలకొని వుందని అంటున్నాను. ఇది కాదంటే చెప్పండి. కోర్టును అడ్డం పెట్టుకుని మీకు కావలసిన విధంగా మీరు వాడుకున్నారు అనే విషయాన్ని చెప్పాను తప్ప ఇంకొకటి కాదు. మీరు కోర్టు తీర్పు ఇచ్చినపుడు అపీల్ చేయకపోవడానికి గల కారణమేమిటి, కోర్టులోకేసు వచ్చినపుడు గవర్నమెంట్ ప్లీడర్ అక్కడ ఎందుకు లేడు, ఈ రెండు విషయాలూ చెబుతారా? మారుతీ కమిటీ గొప్ప కమిటీ అయినపుడు, అసలు నల్గొండ జిల్లా నోటిఫికేషన్‌లోనే లేనపుడు, దానికి ఎందుకు ఇచ్చారో చెప్పండి. మీరు దానిని ★★ చేసారా, లేక మేము ★★ చేసామా అనేది చెప్పండి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఇప్పుడు మాట్లాడిన మైసూరా రెడ్డిగారూ, రాజశేఖర రెడ్డిగారూ పోయిన అసెంబ్లీలో లేరు. అంతకు ముందు 1989-94 అసెంబ్లీలో చేసిన స్పీచ్‌ను రిఫర్ చేస్తున్నారు. ఈ విషయంలో నేను మెడికల్ కాలేజీలు రావాలి, ఇంజనీరింగ్ కాలేజీలు రావాలి అని .......

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు) : అప్పుడు మేము చేసింది కూడా అదే

(అంతరాయం)

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : ఇవన్నీ కావాలన్నపుడు, ఆలోచించి డిస్కస్ చేసాము. మా నాయకుడి యొక్క స్పీచ్‌ను వారు రిఫర్ చేసారు.

డా. జి.చిన్నారెడ్డి : ఇంకెక్కడి నాయకుడు, మీరు మోసం చేస్తే.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : మరి మీరెందుకు రిఫర్ చేసారో చెప్పండి. మీకు దేనిమీదా అవగాహన లేదు, ఏమి మాట్లాడుతున్నారో తెలియదు, ఏమి మాట్లాడతారో తెలియదు, ఎప్పుడు ఎలా ప్రవర్తిస్తారో మీకే తెలియదు. మిమ్మల్ని నేను ఒక్కటే అడుగుతున్నాను. మీ నాయకుడు లీడర్ ఆఫ్ ది అపోజిషన్ ఇక్కడ మాట్లాడారు. ఆ రోజున మీరు 12 మెడికల్ కాలేజీలు, 8 డెంటల్ కాలేజీలు ఇచ్చారు. ఇచ్చిన వెంటనే అది అసెంబ్లీకి వచ్చింది. తరువాత కోర్టుకు వెళ్లింది. కోర్టు స్ట్రిక్చర్స్ పాస్ చేసి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు, ఎక్విప్‌మెంట్ లేదు, ఎటువంటి ఫెసిలిటీస్ లేవని అన్నీ క్యాన్సిల్ చేసారు. ఈ రోజు ఇక్కడ మాట్లాడుతున్నారు కాలేజీల గురించి. ఇక్కడ ఈనాడు వున్న ప్రతిపక్ష నాయకుడే దానిని ఆ రోజు తప్పు పట్టి పెద్దగా లెటర్స్ వ్రాసి కండెమ్ చేసిన మాట వాస్తవం అవునా కాదా అని అడుగుతున్నాను.

ఆ రోజు మెడికల్ కాలేజీలను ఇచ్చిన చీఫ్ మినిస్టర్‌గారిని దించడం కోసం, దీనిని ఒక ఆయుధంగా వాడుకుని, ఈ రోజు మొసలి కన్నీరు కారుస్తూ మాట్లాడుతున్నారు. మీరు 'సెల్ ఫోన్స్' పట్టుకుని కూర్చున్నారు తప్ప, మీకు ఒక కన్‌సిస్టెన్సీ లేదు, ఒక పద్ధతి లేదు. కాంగ్రెస్ శాసన సభ్యులకు తెలియకపోతే, ఆ రోజు కాలేజీలను ఇచ్చిన ముఖ్యమంత్రిగారిని వెళ్లి అడగండి, ఆయనే చెబుతారు. అందులో రాజశేఖర రెడ్డిగారి రోల్‌ను కూడా ఆయనే కన్‌ఫమ్ చేస్తారు. ఇన్ని వాస్తవాలు పెట్టుకుని, అనవసరంగా మాట్లాడడం కాదు. మనకందరికీ నోళ్లున్నాయని, మైకులున్నాయని, ఇష్టప్రకారంగా మాట్లాడడం కాదు. నిన్న ఇదే హౌజ్‌లో ప్రతిపక్ష నాయకుడు మాట్లాడుతూ, 'కలెక్టర్లు కాలి క్రింది చెప్పు' అని, 'చెప్పు క్రింది పురుగు' అని ఎంత నీచంగా మాట్లాడారంటే, నాకు ఏమి మాట్లాడాలో అర్థం కావడం లేదు.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

నిన్న మీరే అన్నారు. 'ఇట్ ఈజ్ ఆన్ రికార్డ్'. మీకు మైకు ఇవ్వకపోతే, మైకు ఇవ్వలేదంటారు, ఈ రోజు మళ్లీ మాట్లాడుతూ, మారుతీ కమిటీని ★★ అంటున్నారు. మీకు ఎలక్షన్ కమిషన్ అంటే గౌరవం లేదు, జుడిషియరీ అంటే గౌరవం లేదు, ప్రజాస్వామ్యమంటే నమ్మకం లేదు, అధికారులంటే నమ్మకం లేదు, స్పీకర్ అంటే గౌరవం లేదు. నోటికివచ్చినట్లుగా మాట్లాడడమే తప్ప, ఇంకొక అలవాటు లేకుండా పోతే ఏమి చెప్పాలో నాకు అర్థం కావడం లేదు. కనీసం శాసన సభా సాంప్రదాయాలను పాటించండి, హుందాగా వుండండి. మీరు ఈ విధంగా మాట్లాడితే మీకు గౌరవం వస్తుందని అనుకుంటున్నారు కాని, మీకు గౌరవం రాదు.

ఈ కాలేజీల గురించి చాలా స్పష్టంగా డిస్కస్ చేసాము. ఆ రోజు 4, 5 సార్లు మీటింగ్స్ పెట్టుకున్నపుడు దివాకర రెడ్డిగారూ, జనార్ధన రెడ్డిగారూ వచ్చారు, డిస్కస్ చేసాము. ఆ రోజు నేను ఒకటే చెప్పాను. ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు, మన వారు నష్టపోతున్నారు, 'ఎంసెట్'లో 38 మంది అటెండ్ అయితే, ఒక్కరికి సీట్ వస్తోంది. అదే విధంగా ఒక కాలేజ్ వస్తే, 500 బెడెడ్ హాస్పిటల్ వస్తుంది. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం, 30% పేషంట్లకు ఫ్రీగా ట్రీట్‌మెంట్ ఇచ్చే అవకాశం వుంది, 50% సీట్లు ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు వచ్చే అవకాశాలు వున్నాయని చర్చించి, నేను కాంగ్రెస్ పార్టీ సభ్యులను అడిగాను, ఏమి చేద్దామని. ఒక మీటింగ్ కాదు, సెరీస్ ఆఫ్ మీటింగ్స్ పెట్టాము. ఇంతకు ముందు ఈ విధంగా జరిగింది, అటువంటివి పునరావృతం కాకుండా వుండాలంటే, ప్రైవేటు కాలేజీలకు ఒప్పుకోమని వారు అన్నారు. కలెక్టర్సును ఛైర్ పర్సన్స్‌గా పెట్టి, 'ట్రస్ట్ కాలేజీలను' ఏర్పాటు చేసి, డబ్బులు కలెక్ట్ చేసి, సెల్ఫ్ సపోర్టింగ్‌తో కాలేజీలను రన్ చేద్దామనే ఒక ఆలోచన చేసాము. దానికి సంబంధించి 5, 6 జిల్లాల కలెక్టర్లకు లెటర్స్ వ్రాసాము. వారు ఒకటే చెప్పారు, 'ఇది ప్రైవేటు మేనేజ్‌మెంట్ అంటున్నారు, రేపు అకౌంట్స్ వుంటాయి, ఎవరికైనా సీట్ ఇస్తే, ఆ అకౌంట్‌లో తీసుకోవాలి, చాలా మంది ఇవ్వరు, ఎక్కడా లేని ఆరోపణలు వస్తాయి, మేము సిద్ధంగా లేమని చాలా మంది కలెక్టర్లు వెనుకకు పోయారు.

ఉ.10.30

పోయిన తరువాత, అనంతపురంలో కాలేజ్ ఇస్తామని ప్రామిస్ చేస్తే, ఇదే కాన్సర్ట్ క్రింద ఆ కలెక్టర్ వెనక్కుపోతే, ఇక్కడుండే ఈహౌజ్‌లోని యం .ఎల్.ఏలు మేము డబ్బులు వసూలు చేస్తాము. ఎంత కావాలంటే అంత ఇస్తామనిచెప్పి కాలేజ్ అనౌన్స్ చేసిన తరువాత అప్పుడు దివాకరరెడ్డిగారూ ఉన్నారు. అనంతపురం యం .ఎల్.ఏలు ఉన్నారు. వారు ఏమయినా రన్ చేయగలిగారాఅని అడుగుతున్నాను. ఈనాడు ప్రభుత్వం అనౌన్స్ చేసింది. ఒక్క మాటకే కట్టుబడ్డాము. కాబట్టి రు.30 కోట్లయినా, రు.40 కోట్లయినాసరే, ఆ కాలేజ్ రావాలని చెప్పి ఈనాడు ఆ కాలేజ్ తెరిపించాము. దీని తరువాత ఏ కాలేజ్ రాలేదు. మేము చాలా బాధ పడ్డాము. తరువాత ఆలోచిం చి ప్రైవేట్ కాలేజ్ రావాలన్నప్పుడు మళ్లీ వారు అడిగారు. ఒక కమిటి వేస్తామంటే, వారు వద్దన్నాసరే, ఒక హైకోర్ట్ జడ్జ్‌ని, చీఫ్ జస్టిస్‌ని అడిగి ఒక కమిటిని వేశాము. అసెంబ్లీలో కూడా చెప్పాము. అనౌన్స్ చేశాము. ప్రొసీజర్ చెప్పాము.

ఈ రోజు కాలేజీలు ఇప్పిస్తూ, పాలసీలన్నీ స్పష్టంగా ఉంటే, ఎన్.టి.రామారావుగారు ఆ రోజు మాట్లాడారు కాబట్టి ఇప్పుడు మీరేమి చెబుతారుఅని, 4 సంవత్సరాల తరువాత వీరికి కనువిప్పు కలిగిందంటే చాలా ఆశ్చర్యంగా ఉంది. దీనినిబట్టి చూస్తే, వీరికి కాలేజీలు అవసరం లేదనిపిస్తుంది. అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్నారు. చిన్నారెడ్డిగారు మాట్లాడుతున్నారు. ఈ రోజు మహబుబ్‌నగర్ జిల్లాలో ప్రత్యేకంగా కాలేజ్ వచ్చింది. 500 పడకల ఆసుపత్రి వచ్చింది. అది చూసి వారు బాధ పడితే నేనేమీ చెప్పలేను. ఇంకోటి కాదు. అదే విధంగా కామినేని ఆసుపత్రి గురించి మాట్లాడారు. చాలా స్పష్టంగా కోర్ట్ ఆర్డర్ పంపిస్తే, క్యాబినెట్‌లో చర్చించాము. మళ్లీ కాలేజ్ కోసం అక్కడ నోటిఫై చేసి క్యాబినెట్ కమిటికి పంపించాము. అన్ని అప్లికేషన్స్

చూసుకున్నాక వారే రెకమెండ్ చేశారుతప్ప ప్రభుత్వం చేసింది కాదు. ఈ రోజు కావాలనిచెప్పి ఏదో ఒక విధంగా నన్ను, ఈ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలనే ఉద్దేశ్యం తప్ప వారిలో ఇంకేమీ కనబడడం లేదు. దాని కోసమే వస్తున్నారు.

నేను ఒక్కటే చెప్పదలచాను. మెడికల్ కాలేజీలు, ఇంజనీరింగ్ కాలేజీల విషయంలో చాలా ట్రాన్సపరెంట్‌గా పోతున్నాము. ఇంకా చాలా కాలేజీలు అవసరం . చాలా మంది అనుకున్నవారు రావడం లేదు. అనుకున్న సమయంలో కాలేజీలు ప్రారంభం కావడం లేదు. ఇంకా ఎవరయినా మంచి వారు వస్తే, వారిని కూడా ప్రోత్సహించమనండి. కాలేజీలు ఇచ్చి తీరుతామని తెలియచేస్తున్నాను. ఈ కాలేజీల కోసం, ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం వారు కావాలని అలా మాట్లాడితే అది మంచిది కాదు. వారి పిల్లలు మాత్రం మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీలలో చదువుకోవాలి. పేదవారు మాత్రం చదువుకోరాదు. వారి చదువులు డిలే చేయడం కోసం వీరిదంతా చేస్తున్నారు. మరొకటి కాదు. ఎంతో మంది వారి పిల్లలు ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలలో చదువుకుంటున్నారు. ఒవైసీగారు ఇక్కడే ఉన్నారు. వారిలో ఎంతో మంది ఒవైసీ దగ్గరకువెళ్లి సీట్ల కోసం అడుగుతున్నారు ఆ విషయం నాకు తెలుసు. ఇటువంటి ప్రకటనలు వద్దు. దయచేసి సహ కరించమనండి. రాష్ట్ర అభివృద్ధి కోసం ముందుకు పోదాము.

( అంతరాయం )

అధ్యక్షా, మనం తుమ్మితే మన ముందే పడుతుంది. మనం ఎదుటివారి మీద ఉమ్మితే అది ఒకోసారి మన మీదే పడుతుంది. ఈ విషయం ఆలోచించవలసిన అవసరం ఉంది. జూలై 13 నుండి జనంలోకి అసమ్మతి, ప్రైవేట్ కాలేజీలలో కోటాలు, అవినీతి దుర్గంధం – డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి ( పేపర్ కటింగ్స్ చదవసాగారు ) . ఆనాడు జనార్ధనరెడ్డిగారి పిరియడ్‌లో చూసినట్లయితే, 26.1.1992 రాష్ట్రపతి ఎన్నిక జూలై 13వ తేదీన ముగియగానే, తాము ప్రజలలో వెళతామని అసమ్మతి వర్గ నాయకుడు, పార్లమెంట్ సభ్యుడుఅయిన రాజశేఖరరెడ్డిగారు గురువారం విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. రాష్ట్రపతి ఎన్నిక పూర్తి అయ్యేవరకూ ఓపికతో సహకరించాలని పార్టీ అధిష్టానవర్గం ఆదేశించిందనీ, అందుకే తాను ప్రస్తుతం సహనం వహించానని ఆయన వెల్లడించారు. రాష్ట్రపతి ఎన్నిక పూర్తి అయిన తరువాత తన కార్యక్రమం ప్రారంభిస్తానని ఆయన తెలిపారు. ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు నూతన ఆర్థిక పారిశ్రామిక విధానం సాధించిన అభివృద్ధి గురించి రాష్ట్ర ప్రజలకు వివరిస్తామని చెప్పారు. రాష్ట ప్రభుత్వ కార్యక్రమాల గురించి వివరించరాఅని ప్రశ్నించగా, రాష్ట్ర ప్రభుత్వ మంచి చెడ్డలను ప్రజల ముందు పెడదామని రాజశేఖరరెడ్డి సమాధానం చెప్పారు. నరసింహారావు పిలుపు ఇచ్చిన విధంగా, దేశ్ బచావోఅనే నినాదాన్ని ప్రజల వద్దకు తీసుకువెళతామని అన్నారు. రాష్ట్రంలో రాష్ట్ర బచావో కాదాఅని విలేఖరులు ప్రశ్నించగా, అన్ని విషయాలు ప్రజల ముందు పెడతామని వారు అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ మంచి చెడ్డల వివరాలను వెల్లడిస్తారాఅని ప్రశ్నించగా, వాటి వివరాలు రాష్ట్రపతి ఎన్నిక తరువాత తెలియచేస్తామని అన్నారు. అవినీతి దుర్గంధం ప్రైవేట్ రంగంలో పాత మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీలతోబాటు కొత్తగా ప్రారంభించే మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీలలో 50 శాతం సీట్లను యాజమాన్యానికి కేటాయించాలనే రాష్ట్ర ప్రభుత్వ అవినీతి చర్య, అవినీతి దుర్గంధం వస్తోందని రాజశేఖరరెడ్డిగారు ఆరోపించారు. ప్రైవేట్ రంగంలో మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీలు ప్రారంభిస్తున్నట్లు తాను ఎప్పుడూ చెప్పలేదని అన్నారు. వాణిజ్యపరంగా ఆలోచిస్తే, డబ్బు సంపాదించే ఆలోచనకే వారికి మెడికల్, ఇంజినీరింగ్ కాలేజీలు ఇచ్చారు. దానిని నేను వ్యతిరేకిస్తున్నాను. ప్రభుత్వ అధినేతలు ఏమి చేసినా, ప్రజల ప్రయోజనాలను దృష్టి లో పెట్టుకొని చేయాలి, అయితే, ఇప్పుడు దీనికి విరుద్ధంగా జరుగుతోందని ఆయన ఆరోపించారు.

ప్రభుత్వాధినేతలు ప్రతిరోజూ ప్రజల ప్రయోజనాలు దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని రాజశేఖరరెడ్డిగారు విమర్శించారు. ప్రైవేట్ రంగంలో ఇప్పుడున్న మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీలలో 50 శాతం సీట్లు యాజమాన్యం చూస్తే, ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఇందుకు తాజా ఉదాహరణఅని వారు అన్నారు. కొత్తగా ప్రైవేట్‌ఫరంగా కొత్త కాలేజీలు ప్రారంభించేందుకు జరుగుతున్న ప్రయత్నాల గురించి ప్రశ్న వేస్తే, కొత్త కాలేజీలలో డొనేషన్స్ ద్వారా వసూలు చేసే డబ్బు దుర్వినియోగం కాకుండా చేసేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమయిన చర్యలు తీసుకోవాలని అనుకున్నారు. ఈ విధంగా మొత్తం అవినీతి ఉందని వారే పోరాడి, ఈ రోజు ఎందుకు ఆ రోజు అపోజ్ చేశారని మాట్లాడుతూ ఉంటే, దీనికన్నా ఉదాహరణ లేదు.

రాజశేఖరరెడ్డిగారు అపోజిషన్ లీడర్‌గా ఆలోచించాలి. నేను చెప్పాను. ఈ రోజూ చెబుతున్నాను. వారు ఒక్కటే గుర్తు పెట్టుకోవాలి. తమ ద్వారా వారందరిని కోరుతున్నాను. ....

శ్రీ జె.సి. దివాకరరెడ్డిః అధ్యక్షా, నా పేరు ఎత్తారు.....

మెడమ్ స్పీకర్ః మీరు ఒక నోటీస్ ఇవ్వండి......

Dr. M.V.MYSOORA REDDY: Point of Order, Madam.

MADAM SPEAKER: No. I will not allow anybody.

Dr. M.V.MYSOORA REDDY: During the course of his reply, my name is mentioned. కోర్టుల మీదా, ఇతర కమిటీల మీదా మైసూరారెడ్డిగారికి లేకపోతే, మాకుందిఅని అన్నారు. నేను చెప్పదలచుకున్నదేమంటే, కామినేని ఇన్స్‌ట్యూషన్స్ వారు రిట్ ఏమని ఫైల్ చేశారు. నాకు ఊకదంపుడు ఉపన్యాసం వద్దు. పేదవారికి సీట్లు ఇస్తారని ఎక్కడయినా ఉన్నదా? కామినేని ఇన్స్‌ట్యూషన్స్ వారు వేసిన రిట్ ఏమిటి? ఒరిజినల్‌గా 30.4.98న మారుతి కమిటి ఒక నోటిఫికేషన్ ఇష్యూ చేసింది. అందులో 5 స్థలాలు నేనే చెప్పాను. ప్రభుత్వం ఇంతవరకూ చెప్పలేదు. 5 చోట్ల మెడికల్ కాలేజీలు ప్రారంభించాలని నోటిఫికేషన్ ఇష్యూ చేశారు. దానిలో నల్గొండ జిల్లా ఉన్నదా, లేదా?

ఆ తరువాత రిట్ పిటీషన్ ఏమని వేశారు, ఏమని ఇంటరీమ్ డైరెక్షన్ వచ్చింది. ప్రభుత్వం ఎందుకు కౌంటర్ అఫడవిట్ ఫైల్ చేయలేదు. రిట్ ఫైల్ చేసిన తరువాత ఇంటరీమ్ ఆర్డర్ ముందు కోర్ట్‌కి ఎందుకు హాజరు కాలేదు. ఎందుకు కౌంటర్ అఫడవిట్ చేయలేదు. వారి మీద ఏమయినా చర్యలు తీసుకున్నారా? తీసుకోకపోతే, ఎందుకు హైకోర్ట్‌కి అప్పీల్ చేయలేదు. ఆ అప్పీల్ చేయకుండా క్యాబినెట్ పెట్టుకొని మారుతి కమిటికి డైరెక్షన్ పంపించి నోటిఫికేషన్ ఇష్యూ చేయమని తరువాత ప్రభుత్వం చేసిందని ముఖ్యమంత్రిగారు ఈ సభలో ఇప్పుడు చెప్పారు. అంటే, కోర్ట్‌కి వెళ్లిన తరువాత, ఇంటరీమ్ డైరెక్షన్ ఇచ్చిన తరువాత క్యాబినెట్ డిసకషన్ తరువాత మారుతి కమిటిని నోటిఫై చేయమన్నారు. Does it not amount to interfering with Maruthi Committee? That's why I would tell that it is a ★★ committee. జవాబు చెప్పమనండి. పేద ప్రజలకు ఇస్తున్నామని బుకాయించి వీరు చేయలేదా?

(INTERRUPTIONS)

I am not yielding. Let reply be given to my questions. 30.4.98న మారుతి కమిటి నోటిఫికేషన్ ఇష్యూ చేసింది. 5 స్థలాలలో మెడికల్ కాలేజీలు స్థాపించడానికిఅని అన్నారు. అందులో నల్గొండ జిల్లా లేదు. జిల్లా కేంద్రంలో ఇచ్చారా అంటే కాదు.

నార్కెట్ పల్లిలో ఇచ్చారు. కానీ జిల్లా కేంద్రంలో కాకుండా అక్కడ ఇవ్వవలసిన అవసరం ఏముంది? హైకోర్ట్‌లో ఏమని రిట్ ఫైల్ చేశారు.

ఉ.10.40

SRI K. VIDHYADHARA RAO: You have given me opportunity. He is giving continuous speech. I am on point of order.

MADAM SPEAKER: What is your point of order?

SRI D. NAGENDER: He is mis-leading by quoting. What is this?

MADAM SPEAKER: Not yet quoted. He wants to quote.

SRI K. VIDHYADHARA RAO: Without quoting anything why is he getting excited.

(INTERRUPTIONS)

The Article 211 of the Constitution clearly says that we cannot discuss the character of any judge or question the ruling of the judge or finding of the judge/sitting judge. If he goes on repeating, leave it to the integrity and knowledge of Mysoora Reddy. I though that he is an educated person and he knows his purview. We should not question the ruling of the judge or the finding of the sitting judge. If he continues to hold that the Committee's Chairman is ★★ I think Dr.Mysoora Reddy will be gracious enough for withdrawing the allegation.

డా. ఎమ్.వి.మైసూరారెడ్డి :- అధ్యక్షా, ప్రభుత్వం నోటిఫికేషన్ ఇస్యూ చేసినప్పుడు హైకోర్టులో అప్పీల్ చేసినప్పుడు రిట్ పిటీషన్ ఏమిటి ? ఏమి ఆర్డర్ ఇచ్చారు. ఎందుకు అప్పీల్ చేయలేదు. అపీల్ చేయకుండా ఉన్నప్పుడు క్యాబినెట్‌లో మీటింగ్ పెట్టి క్యాబినెట్‌కి నోటిఫై చేయాలని మారుతీ కమిటీకి చెప్పారంటే ప్రభుత్వం మారుతీ కమిటీ లో జోక్యం చేసుకొన్నట్లా కాదా ? జోక్యం చేసుకొన్నప్పుడు ఆ కమిటీని ఏమనాలో చెప్పండి. Do you know the direction? అప్లికేషన్ కన్సిడర్ చేయమన్నారు, కానీ రికమెండ్ చేయమన్నారా ? హై కోర్టు డెసిషన్ ఏమి వచ్చిందో శాసనసభలో పెట్టమనండి.

మేడమ్ స్పీకర్:- మనకు ఒక రాజ్యాంగం ఉంది. దానిని గౌరవించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. ఆర్టికల్ 211లో క్లియర్‌గా చెప్పారు.

డా. ఎమ్.వి.మైసూరారెడ్డి :- ఏమి చెప్పారు మేడమ్.

మేడమ్ స్పీకర్:- మీరు చదవండి. పేజీ నెం. 87లో ఆర్టికల్ 211గురించి క్లియర్ గా చెప్పారు. సుప్రీమ్ కోర్టు జడ్జీ కానీ, హై కోర్టు జడ్జీ కానీ, వారు డిస్‌ఛార్జ్ చేసే విధుల్లో వారిపైన ఎటువంటి కామెంట్స్ చేయరాదని ఉంది. It is not advisable. జుడీషియరీని అవమానించడం ఎందుకండీ ?

Dr. M.V.MYSOORA REDDY: Madam, no discussion shall take place in the Legislature of a State with respect to the conduct of any judge of the Supreme Court or High Court in the discharge of his duties. That is there in the Constitution. She is a retired judge. It is the Committee appointed by the Government. I am pointing out that the Cabinet took a decision to notify to the Maruthi Committee. Does it not mean that the Government is not interfering?

మేడమ్ స్పీకర్ : హై కోర్టు జడ్జీ రిటైర్డ్ అయిన వెంటనే ఆయన్ని అవమానించడం ఎంతవరకు సమంజసం. Judge is the judge. They cannot be questioned.

డా. ఎమ్.వి.మైసూరారెడ్డి :- అధ్యక్షా, రాజ్యాంగాన్ని అడ్డు పెట్టుకొని ఆ ముసుగులో మా నోరు నొక్కవద్దు. ఇందులో ఏమీ లేదు. నాకైతే న్యాయ వ్యవస్థపైన , కమిటీల పైన ,శాసనసభ పైన గౌరవం ఉంది. నిబంధనల ముసుగులో మా నోరు మాత్రం నొక్కవద్దు. ప్రభుత్వం నోటిఫికేషన్ ఇస్యూ చేయలేదని, మారుతీ కమిటీ డైరెక్షన్ ఇచ్చిందని ముఖ్యమంత్రి గారు చెప్పారు.

SRI Y. RAMAKRISHNUDU: I want to clarify to the House. By the time the process was taken up regarding medical colleges she was the sitting Judge. So, this Article 211 is applicable in strict sense. మనం ఒక విషయం మాట్లాడిన తరువాత, రాజ్యాంగం ఇట్లా ఉంది అట్లా ఉందని మాట్లాడడం తప్పు. మాట్లాడినా తప్పు ఉన్నదానివైపు వెళ్లకూడదు. సబ్జెక్టు పైన వెళ్లి సమర్థించుకోవడం మరింత తప్పని తెలియజేస్తున్నాను.

డా. ఎమ్.వి.మైసూరారెడ్డి :- నేను జడ్జీ పై మోటీవ్స్ అట్రిబ్యూట్ చేయలేదు. నేను చేస్తే తప్పు అవుతుంది. ప్రభుత్వం క్యాబినెట్ సమావేశములో ఈ విషయం డిస్కస్ చేసి నల్గొండలో కూడా నోటిఫై చేయాలని చెప్పామని అన్నారు. అంటే మారుతీ కమిటీ విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకొన్నట్లా కాదా ? It cannot be said that I am attributing motive to Maruthi Committee.

మేడమ్ స్పీకర్ :- మీరు మాట్లాడుతూ అబౌట్ హై కోర్టు జడ్జి ఇన్‌సిస్ట్ చేయలేదా ? తిరిగి రెఫరెన్స్ చేస్తూ, ★★ అనలేదా ? ఆమె హై కోర్టు జస్టిస్. జుడీషియరీ గురించి మాట్లాడడానికి ఏమాత్రం హక్కు మనకుందండి.

డా. ఎమ్.వి.మైసూరారెడ్డి :- శాసనసభలో ★★ అంటే తప్పు ఎట్లా ఔతుంది. నేను ఏమైనా మోటీవ్ అట్రిబ్యూట్ చేశానా ? ఎందుకు క్యాబినెట్‌లో డెసిషన్ తీసుకోవాల్సి వచ్చింది. హై కోర్టు ఇంటీరియమ్ డైరెక్షన్ ఏమిచ్చిందో చెప్పమనండి.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- మైసూరారెడ్డి గారు ఆ రోజు ఏమి జరిగిందని అన్నారు. క్యాబినెట్‌లో డిస్కస్ చేసిన తరువాత మారుతీ కమిటీకి రెఫర్ చేశాము అది తప్పా. హై కోర్టు డైరెక్షన్ ఇచ్చింది. దానిని బేస్ చేసుకొని క్యాబినెట్‌లో చర్చించాము. నల్గొండ జిల్లాలో లేదని మా మంత్రులు చెప్పారు. మారుతి కమీషన్‌కి రెఫర్ చేయమని ఈ అప్లికేషన్‌పై వారు డైరెక్షన్ ఇచ్చారు. వారు ఏ డెసిషన్ తీసుకొంటే దానికి అబైడౌతామంటే మారుతీ కమిషన్‌కి రెఫర్ చేశామే తప్ప we did not take any action. అదే రికార్డుల్లో ఉంది. ఈ విషయంలో రికమండ్ చేయడం కానీ, నోటిఫై చేయడం కానీ చేయలేదు. కేవలం రెఫర్ చేశాము. అదీ తప్పంటే మేము ఏమీ చేయలేము. నేను రెఫర్ చేసిన మాట వాస్తవం. అనవసరంగా ఒక ఇస్యూని లేవనెత్తి దాన్ని లేనిపోని ఇస్యూగా తయారుచేయడం మంచిదికాదని తెలియజేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- అధ్యక్ష, నన్ను మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

MADAM SPEAKER: I called Rajasekhar Reddy garu. మీరు మాట్లాడండి. తరువాత ఆయనకు అవకాశం ఇస్తాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అంటే నేను మాట్లాడిన తరువాత ఆయనకు (జె.సి. దివాకరరెడ్డి) అవకాశం ఇస్తారా ?

మేడమ్ స్పీకర్ :- ఇస్తాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అమ్మా, thanks to the Information Department of the Chief Minister. మీరు నేను 1992వ సంవత్సరంలో ఆ రోజు ముఖ్యమంత్రిగా ఉన్న జనార్ధనరెడ్డి గారిపై చేసిన క్రిటిసిజం వ్యాఖ్యలపై చెప్పారు. ముఖ్యమంత్రి గారు దయచేసి వినాలి. ఇన్‌ఫ్యాక్ట్, నేను ఆ రోజు గానీ, ఈ రోజు గానీ అధికారంలో ఏ పార్టీ వారున్నా, ఎవరున్నా నాకు న్యాయం అని తోచింది నిర్భయంగా చెపుతాను. అందుకు నన్ను అసమ్మతి వాది గా ముద్ర పడ్డా, ఏ మాత్రం లెఖ్ఖపెట్టక ప్రజలకు ఎప్పుడు ఏ రకమైన ఇబ్బంది వచ్చినా, ఆ ఇబ్బంది పట్ల స్పందిస్తాను. దీంట్లో ఏమాత్రం తేడా లేదు. ఆ రోజు ప్రయివేటు మెడికల్ కాలేజీల విషయంలో వ్యతిరేకించలేదు, కానీ పారదర్శకత నూటికి నూరు పాళ్లు ఉండాలని చెప్పాను. I am committed to that even today. మీరు చెస్తున్న పనుల్లో కూడా నూటికి నూరు పాళ్లు ట్రాన్స్‌పరెన్సీగా ఉండాలని చెపుతున్నాను. నేను చాలా సులభంగా మోసపోతానని నిన్న మీరు నా గురించి చెప్పారు.

**ఉ.10.50**

అవును నేను చాలా చోట్ల మోసపోయాను గానీ, ఎవరినీ మోసం చేయలేదు. ఇంతకు ముందు మీ నాయకుడు రామారావు గురించి మాట్లాడుతూ మా నాయకుడు రామారావు గారు అన్నారు. ఆయనకు మా నాయకుడు రామారావు అనే నైతిక అర్హత వుందా? 'జామాత దశమ గ్రహ ' అన్నట్లుగా రామారావు గారు రిలీజ్ చేసిన టేప్ మీరు విన్నారా లేదాని అడుగుతున్నాను. మొత్తం ఈ భూ ప్రపంచంలో చంద్రబాబు నాయుడి కంటే మించిన రాజకీయ తార్పుడుగాడు యింకొకడు లేడనే విషయాన్ని మరచిపోయారాని అడుగుతున్నాను. అటువంటిది మీరు రామారావు గారి గురించి మాట్లాడతారా? ఒక్క విషయమండీ, పాపం రామా రావు గారు ఎక్కడ వున్నారో గానీ, మీరు ఆయనను తమ నాయకుడు అంటే ఆయన ఆత్మ క్షోభిస్తుంది.

మేము అడుగుతున్నది కొంతమంది కరెప్టెడ్ అయిన అధికారుల గురించి, కేవలం కొంతమంది కలెక్టర్స్ గురించి మాత్రమే. వాళ్లు 'మీ కాళ్ల క్రింద చెప్పులు, చెప్పు క్రింద పురుగులా ' అంటే ,మొత్తం ఐ.ఏ.ఎస్. ఆఫీసర్లను అన్నట్లు మీరు వ్యవహరిస్తున్నారు. మేమన్నది కేవలం కొంతమంది మీ అడుగులకు మడుగులొత్తే వారిని మాత్రమే మీ కాళ్ల క్రింద చెప్పులా, చెప్పు క్రింద పురుగులా అనడం జరిగింది . ఉదాహరణకు, కడప, కరీంనగర్ కలెక్టర్లను గురించి మాట్లాడామే తప్ప వేరే ఎవరిని గురించి మాట్లాడ లేదు.

( అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం )

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, యిప్పుడు కూడా అపోజిషన్ పార్టీ వారిని అడుగుతున్నాను. ప్రతిపక్ష పార్టీ ఫ్లోర్ లీడర్స్ వున్నారు, యితర పార్టీల వారి లీడర్స్ వున్నారు. ఈవిధంగా మాట్లాడటం సభ్యతా అని అడుగుతున్నాను. ఒక ఆఫీసరును పట్టుకుని కాలి కింద చెప్పు, చెప్పు కింద పురుగు అన్న మాటనే పరిస్థితి వస్తే ఈ అడ్మినిస్ట్రేషన్ ఎక్కడికి పోతున్నదని నేనడుగు తున్నాను? ఇప్పుడు కూడా వారు ఇల్‌ట్రీట్ చేస్తున్నారు. కనుక ఆయన వెంటనే అపాలజీ చెప్పి తీరాలి. లేకపోతే ఈ హౌస్ రన్ చేయడానికి వీలు లేదు. భగవంతుడు నోరిచ్చాడు కదాని, ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం కాదు. వాళ్లకు డిఫెండు చేసుకునే అవకాశం లేదు. అధికార యంత్రాంగం కనుక, వారు డ్యూటీ చేస్తారు. మీరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే,

ఆ అధికార యంత్రాంగం డిఫెండు చేసుకునే అవకాశం లేదు. హౌస్‌కు చెప్పుకునేందుకు గానీ, పేపర్లలో స్టేట్‌మెంట్ యివ్వడానికి గానీ వారికి అవకాశం లేదు. అలాంటి వారిని పట్టుకుని బెదిరించడం, బ్లాక్‌మెయిల్ చేయడం మంచి పద్ధతి కాదు.
ఈ లీడరు వల్ల మీకు నష్టము వస్తున్నది. ఈ లీడర్ దిగితేనే మీ పార్టీ సర్వైవ్ అవుతుంది. మీకు ఆలోచించుకోమని సజషను యిచ్చే పరిస్థితికి వచ్చానంటే, ఇప్పటికైనా సరే మీరు ఆత్మ విమర్శ చేసుకోవాలి. మీ నాయకుడు ఈ విధంగా మాట్లాడితే రేపు రాబోయే ఎన్నికలలో కూడా ఆయన తిరిగి గెలిచే అవకాశం లేదు.

(అంతరాయం )

ఆఫీసర్లను ఇరిట్రేట్ చేశారు .కనుక తప్పక ముందు ఆయన అప్పాలజీ చెప్పే తీరాలి. అంతవరకు హౌస్ నడవడానికి వీలు లేదు.

(అంతరాయం )

మేడమ్ స్పీకర్ :- దయచేసి వినండి, అడ్మినిస్ట్రేటివ్ సర్వీసులో వున్నటువంటి ఐ.ఏ.ఎస్. అధికారులను ,'కాలి క్రింద చెప్పు , చెప్పు క్రింద పురుగు ' అని మాట్లాడటం భావ్యం కాదు. మీరు లీడర్ ఆఫ్ ది అపొజిషన్ కాబట్టి యిలా చేయడం మంచిది కాదు.

(అంతరాయం )

ఉ.11.00

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఈ అగస్టు హౌస్ ఏ విధంగా జరుగుతుందో ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నారు. దయచేసి గమనించమని నేను కోరుతున్నాను. నేను మాట్లాడుతున్నప్పుడు వెంటనే బాక్సలో నుంచి ముఖ్యమంత్రికి అఫిషియల్ వర్షన్ మరొకటి అయితే వాకు ఏ విధంగా ను అభ్యంతరం లేదు. మా ఇంటర్నల్ మ్యాటర్సు కూడా
యాక్టివ్‌గా ఇన్‌ఫర్మేషన్ డిపార్టుమెంటుకు సంబంధించిన అధికారులు నిముషాలపైన సాస్ చేస్తున్నారు. ఫైన్, ఇది పద్ద తి అంటారా అని నేను అడుగుతున్నాను. ఆ విధంగా పనిచేయడం మంచిదా? నాకు ఐ.ఎ.ఎస్ ఇన్‌స్టూ్యషనే కాదు సాధారణ ప్రభుత్వ అధికారి to the level of VAO, to the level of attender and to the level of lowest of the lowest ప్రతిఒక్కరిపైన అపారమైన గౌరవం ఉన్నది. ముఖ్యమంత్రిగారు టెలికాన్ఫరెన్సులో కాని టూరు వెళ్లినప్పుడు కాని నీచాతినీచంగా అధికారులను చొక్కాపట్టుకొని నిలతీయండి అని అనడం అది సబబుబేనా దయచేసి చెప్పాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు ఏలూరు టూరుకు వెళ్లినప్పుడు ఇరిగేషన్ డిపార్టుమెంటుకు సంబంధించిన సూపరింటెండెంటు ఇంజనీరును నోటికి ఇష్టం వచ్చినట్టు విమర్శిస్తే, తిడితే ఆ సూపరింటెండెంటు ఇంజనీరు గుండె ఆగి చచ్చిపోయారు.

(అధికార పక్ష సభ్యుల నుంచి అభ్యంతరం)
(అంతరాయం)

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు: అధ్యక్షా, అడ్మినిస్ట్రేషన్ చేయడం కోసం మేము చెప్పాము. ఖీజిజీటు జీటు ఝ్పుజ్పు ర్పీడ నేను అడ్మినిస్ట్రేషన్ చేయాలి. వీళ్లు అపోజిషన్ పార్టీలో ఉన్నారు. ప్రతిపక్ష పార్టీకి, రూలింగ్ పార్టీకి హద్దులు ఉన్నాయి. అధికార పార్టీ అడ్మినిస్ట్రేషన్ చేస్తుంది. ప్రతిపక్ష పార్టీ మాయొక్క విధానాలను విమర్శిసుంది తప్ప they cannot talk like that and they cannot threaten us. నేను ఆరోజు బండ మాటలు ఎక్కడా మాట్లాడలేదు . గట్టిగా పనిచేయించడం కోసమే అధికార

యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్నాము. ఆ అధికారం మాకు ఉన్నది. అది మార్చి మాట్లాడడం కరక్టు కాదు. దె కెనాట్ బ్లాక్‌మెయిల్ .

(సర్వశ్రీ డి.నాగేందర్, కోమటి వెంకటరెడ్డి, వరదరాజుల రెడ్డి, వనమా వెంకటేశ్వరరావు మొదలైన వారు స్పీకర్ పోడియం వద్దకు వచ్చారు.)

మేడమ్ స్పీకర్:రండి, రోజా రండి పోడియం దగ్గరకు, వెంకటరెడ్డిగారు ఒక ప్రశ్నకు సప్లిమెంటరీ అడగడంరాలేదు. పోడియం దగ్గరకు మాత్రం వచ్చారు. పోడియం దగ్గరకు మాత్రం తొందరగా వస్తారు. అందుకే సబ్జెక్టు చదువుకొని రండి, పోడియం దగ్గరకు రావడం మాత్రం బాగా తెలుసు. నాగేందర్ సీనియర్ సభ్యులై ఉండి పోడియం దగ్గరకు వచ్చేది. రోజు పోడియం దగ్గరకు వచ్చేది ఇది పద్ధతేనా అండీ. మీకు బిజినెస్ ఇంకా ఏమీ అక్కర లేదా?

( పోడియం దగ్గరకు వచ్చిన కాంగ్రెస్ శాసన సభ్యులందురు తమ తమ స్థానాలకు వెళ్లి కూర్చొన్నారు.)

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అద్యక్షా, కొంచెము ప్రొసీజర్ గురించి ఆలోచించండి.

మేడమ్ స్పీకర్: ఐనో ప్రొసీజర్, మీరు రికార్డు తీయండి, ఎన్ని రోజులు ఈ అసెంబ్లీ జరుగుతావుందో డేస్‌లో 80 శాతం మీరు ఎప్పుడు కూడా ఎంత అవకాశం ఇచ్చినా సరే స్పీకరికి ఏదో మీకు ఓపిక లేదు, మీకు ఓపిక లేదు అంటూ వుంటారు. నాకు ఓపిక ఉంది కాబట్టే నేను మీకు అనేకసార్లు అవకాశం ఇస్తున్నాను. ప్రతి రోజు స్పీకర్‌కి మోటివ్స్ అట్రిబ్యూట్ చేస్తే ఎట్లా? ప్రతిరోజు ఒకరోజు అయితే దేరీజ్ సమ్ రీజన్.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, మీ మీద గౌరవం వుంది. మీ మీద ప్రత్యేకమైన గౌరవం వుంది.

మేడమ్ స్పీకర్: చాలా థ్యాంక్స్ అండీ.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, కొంచెము ప్రొసీజర్ చూడమని చెబుతున్నాను. నేను మాట్లాడతావుంటే అవతల ముఖ్యమంత్రి లేచిన ఇతర మంత్రులు లేచినా నా మైక్ ఎందుకు కట్ అవుతుంది? కారణం చెప్పాలి కదా?

మేడమ్ స్పీకర్: నేను ఎవరిని ఎలా చేస్తే వారికే మైక్ వస్తుంది.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, నాకు మీరు మైక్ ఇచ్చినపుడు నేను మాట్లాడడం పూర్తి కాకుండా నే అవతల ఎవరు లేచినా నా మైక్ కట్ అవడం ఇది ఎక్కడ సాంప్రదాయం అని అడుగుతున్నాను. దీనికి జవాబు చెప్పండి. కారణం ఏమిటో చెప్పండి.

మేడమ్ స్పీకర్: కూర్చొండి నేను చెబుతాను. ఒక్కొక సందర్భంలో మంత్రులు ఎవరైనా సమాధానం ఇచ్చేటప్పుడు లేకపోతే మంత్రులు ఎవరన్నా అడిగినప్పుడు, మీరు ఎప్పుడైనా క్లారిఫికేషన్ అడిగితే మీకు కూడా మైక్ ఇవ్వడం జరుగుతోంది. అలాగే మీరు కూడా మాట్లాడుతూవుంటే ప్రభుత్వం తరుపున లేచి నిలబడ్డప్పుడు వారికి అవకాశం వస్తుంది. ఇలా రుగుతోంది.

నేను ఎవరికి అవకాశం ఇస్తే వారికే మైక్ వస్తుందని తెలియచేస్తున్నాను. Question Hour is over. Now I am going to Short Notice Questions.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, మొత్తం మీద మటుకు మాకు వాళ్లు సమాధానం ఇస్తారో లేదో కాని అక్కడ ప్రజలు కూడా చూస్తున్నారు, గమనించమని కోరుతున్నాను. మైక్ వాల్యూమ్‌లో కూడా మాకు , వాళ్లకు తేడాలు ఉన్నాయని అంటున్నారు. రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. దయచేసి కొంచెము ఆలోచించమని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు చాలా సార్లు మాట్లాడుతూ పనిచేయని అధికారులను నిలదీయండి అని అన్నారు. ముఖ్యమంత్రిగారు టూర్లో ఒక వి.ఏ.ఓను, అంగనవాడీ వర్కర్నో ఎవర్నిబడితే వారిని సస్పెండు చేస్తున్నారు.

మేడమ్ స్పీకర్: సబ్జెక్టు మీదకు రండి.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి:అధ్యక్షా, ఏలూరులో సంవత్సరం క్రితం ఇరిగేషన్ డిపార్టుమెంటుకు సంబంధించిన ఎస్.ఇ.ని ముఖ్యమంత్రిగారు విమర్శిస్తే, తిడితే ఆ ఎస్.ఇ. గుండె ఆగి చచ్చిపోయాడు. మళ్లీ ఆ ఎస్.ఇ. గారి కొడుకుకు ఉద్యోగం ఇస్తామని చెప్పారు. గడచిన సంవత్సరం నుంచి ఆ అబ్బాయి పాపం కొత్తపల్లి సుబ్బారాయుడు చుట్టూ, చిక్కాల రామచంద్రరావు చుట్టూ, అంతో ఇంతో మా జెక్కంపూడి రామమోహనరావు చుట్టూ ఉద్యోగమో, ఉద్యోగమో అని తిరుగుతున్నాడు. తండ్రిని చంపి కొడుకుకు ఉద్యోగం ఇవ్వలేకుండా ఈ ప్రభుత్వం ఉన్నది. ఇరిగేషన్ డిపార్టుమెంటు అంతా ఆ జిల్లాలో స్ట్రైక్ చేస్తే ముఖ్యమంత్రిగారు స్వయంగా వెళ్లి మీ కొడుక్కి ఉద్యోగం ఇస్తామని చెప్పారు. ఉద్యోగం ఇవ్వలేదు పాపం వాళ్లు తిరుగుతున్నారు. నేను ఇంతకు ముందే చెప్పినట్టు ఉద్యోగస్థులు ప్రతి ఒక్కరి మీద పూర్తిగా గౌరవం నాకు ఉన్నది. ఇందులో ఏ మాత్రం తేడా లేదు. కాని నా బాధ అల్లా కొంతమంది అధికారులు పూర్తిగా పక్షపాతంగా వ్యవహరిస్తూవుంటే , ఒంటెద్దు పోకడగా వ్యవహరిస్తూవుంటే, నూటికి నూరు శాతం పచ్చచొక్కాలు వేసుకొన్నట్టుగా వ్యవహరిస్తూవుంటే , వాళ్ల తీరు అలావుంటే నేను విమర్శించాను తప్ప మరొకటి కానేకాదు చెప్పి మనవిచేస్తున్నాను. అటువంటి పక్షపాతం అధికారుల గురించి
కాళ్ల క్రింద చెప్పులా, చెప్పుల క్రింద పురుగుల్లా ముఖ్యమంత్రిగారు వ్యవహరిస్తున్నారు అంటే. దానికి నన్ను ముఖ్యమంత్రిగారు క్షమాపణ చెప్పమని అంటున్నారు. క్షమాపణ చెప్పనంతవరకు హౌస్‌ని జరగనివ్వమని అంటున్నారు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులనుంచి 'షేమ్, షేమ్' )

ఉ.11.10

ముఖ్యమంత్రిగారు చైర్‌ను త్రెటెన్ చేస్తున్నారు. ఈ హౌస్‌ను త్రెటెన్ చేస్తున్నారు. He is holding the House to a ransom. Is it not a shame on his part? Does this behaviour deserves the Chief Minister? This is absolutely not good. He should not take the House to a ransom.

(At that juncture, Congress legislators raised slogans "shame, shame")
చీఫ్ మినిస్టర్ ఈ హౌస్‌ను జరగనీయటంలేదు. వారు ఒక రౌడీలాగా వ్యవహరిస్తున్నారో, ముఖ్యమంత్రిలా వ్యవహరిస్తున్నారో మీరే చెప్పాలని కోరుతున్నాను.
(ఈ దశలో కాంగ్రెస్ సభ్యుల నుంచి "షేమ్, షేమ్" )
ఈ హౌస్‌లో రౌడీలాగా వ్యవహరించకూడదు. ముఖ్యమంత్రిగారూ, ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నారు.

SRI Y.RAMAKRISHNUDU: I have a point of order.

MADAM SPEAKER: Under which Rule?

SRI Y.RAMAKRISHNUDU: Rule 50 says that prima facie it is a question hour. మనం బి.ఎ.సి.లో తీసుకున్న డెసిషన్ ప్రకారం ఉ.9.30 అయిన తరువాత క్వశ్చన్ అవర్‌లో సింగిల్ సప్లిమెంటరీస్ అడగాలని అనుకున్నాము. ఈరోజు వరకు మనం అదే విధానాన్ని పాటించాము. ఈ రోజు చివర వచ్చిన క్వశ్చన్ ఇంపార్టెంట్ అని మైసూరారెడ్డిగారు పేర్కొన్న మీదట రెండు, మూడు సప్లిమెంటరీస్‌కు మీరు పర్మిషన్ ఇచ్చారు. వాటికి ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పారు. No discussion shall be permitted during the time for questions under Rule 38 in respect of any question or of any answer given to a question. అందుచేత క్వశ్చన్ అవర్‌లో ఎప్పుడూ కూడా డిస్కషన్‌కు స్కోప్ ఉండదు. ఎవరైనా క్వశ్చన్ అడిగినట్లయితే ప్రభుత్వం సమాధానం చెబుతుంది. రాజశేఖర్‌రెడ్డిగారు వేసిన క్వశ్చన్ మర్చిపోయి ఏదేదో విషయాలు చెప్పుకుంటూ ఆఫీసర్స్‌ను తిట్టి, ఇంకొకరిని తిట్టి, ఈరకంగా చేస్తే ఇది ఎక్కడకు పోతుందో అర్థంచేసుకోవాలి. judiciary ని ఎబ్యూజ్ చేస్తున్నారు, ఆఫీసర్స్‌ను ఎబ్యూజ్ చేస్తున్నారు, హౌస్‌లో ఫాలో అయ్యే ప్రొసీజర్‌ను ఎబ్యూజ్ చేస్తున్నారు. అసలు క్వశ్చన్ అవర్ ఎందుకో అర్థంచేసుకోవాలి. దీని తరువాత ఇంపార్టెంట్ 304 ఉన్నది, బడ్జెట్ ఉన్నది. పర్సనల్ ఎలిగేషన్స్ మనసులో ఉంచుకుని పర్సనల్‌గా డిస్కస్ చేస్తే ఈ హౌస్ టైమ్ సంవత్సరాల తరబడి వాడుకున్నా సరిపోదు. I request the Hon'ble Speaker to put a fullstop to this matter and switch on to some other issue.

SRI D.NAGENDER: I am on a point of order.

MADAM SPEAKER: What is your point of order?

SRI D.NAGENDER: Rule 50 says that no discussion shall be permitted during the time of the question hour under Rule 38. ఇంత పెద్ద lengthy discussion జరిగిన తరువాత ఈయనకు ఇప్పుడు జ్ఞాపకం వచ్చిందా అధ్యక్షా. Is he not aware of this Rule being the Minister for Legislative Affairs? Lengthy discussion has taken place. After the lengthy discussion, he is now raising a point of order. What is this? He should have raised the point of order before the discussion had taken place.

MADAM SPEAKER: From the beginning, I am telling. 9.30 అయిన తరువాత నేను సింగిల్ సప్లిమెంటరీకి, అదీ ఫస్ట్ సిగ్నిటరీకి అవకాశం ఇస్తానని చెప్పటం జరిగింది. చివర ప్రశ్నపై మైసూరారెడ్డిగారు మాట్లాడారు. దానిపై మెడికల్ అండ్ హెల్త్ మినిస్టర్ ఆన్సర్ ఇచ్చారు. అప్పటినుండి సబ్జక్ట్ డీవియేట్ అవుతూనే ఉన్నారు. పదేపదే నేను చెబుతున్నప్పటికీ ఇక్కడ ఎవరు వింటున్నారు? బి.ఎ.సి.లో మనం మాట్లాడుకున్నాము. ఇక్కడకు వచ్చిన తరువాత మనం ఆవిధంగా బిహేవ్ చేస్తున్నామా? ఇప్పటికైనా దీనికి ఇంతటితో ఫుల్‌స్టాప్ పెట్టేయండి.

శ్రీ డి. నాగేందర్: ఆ మాట ముందు చెబితే ఈ సమస్యే వచ్చి ఉండేది కాదు కదా?

మేడమ్ స్పీకర్: నేను చెబుతూనే ఉన్నాను. ఎవరు వింటున్నారు? మీకు రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ అవసరం లేదు, ఇస్యూస్ అవసరం లేదు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: సబ్జక్ట్‌లోకి వెళదాం.

MADAM SPEAKER: Now please conclude.

(INTERRUPTIONS)

No, I am not allowing anybody. The Question Hour is over.

(INTERRUPTIONS)

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ఇంతకుముందు చెప్పినట్లు నాకు ఐ.ఎ.ఎస్. ఆఫీసర్స్ వ్యవస్థ అంటే మరీ ఎక్కువ రిగార్డ్ ఉంది. అధ్యక్షా, మంచి ఐ.ఎ.ఎస్. ఆఫీసర్స్.............

(At this stage, mike has been disconnected.)

(INTERRUPTIONS)

MADAM SPEAKER: If you speak on the subject, I will allow. Otherwise, I will take up the other matter. మీరు ఏదైనా సప్లిమెంటరీస్ అడగాలనుకుంటే క్వశ్చన్‌కు సంబంధించి అడగండి. వేరే మేటర్‌లోకి ఎందుకు వెళతారండీ?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (మడకశిర) : న్యూస్‌పేపర్స్ తెచ్చి చదివారు.

మేడమ్ స్పీకర్: మీరు తెచ్చి చదివారు, వారు తెచ్చి చదివారు. సబ్జక్ట్‌పైన మాట్లాడండి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: నాకు లాయర్స్ వ్యవస్థ, అట్లాగే ఐ.ఎ.ఎస్. ఆఫీసర్స్ వ్యవస్థ అంటే చాలా ఎక్కువ గౌరవం ఉన్నది. అందులో ఏమాత్రం తేడాలేదు. Very honest I.A.S officers, జయప్రకాశ్ నారాయణ వంటి ఐ.ఎ.ఎస్. ఆఫీసర్స్ ఈ ప్రభుత్వ విధానాలను...........

( అంతరాయం)

మేడమ్ స్పీకర్: సబ్జక్ట్‌లోకి వెళ్లమని ఎన్నిసార్లు చెప్పాలండీ?

SRI Y.RAMAKRISHNUDU: Hon'ble Members have every right to speak on a particular issue or any issue pertaining to the fate of the people. Members have got full privileges and fundamental rights but only restriction under the Constitution is that he should not hurt anybody else. He should not violate any fundamental right of any particular person. ఆఫీసర్స్‌గురించి మాట్లాడారు. సబ్జక్ట్ డీవియేట్ అయి ఎక్కడెక్కడకో పోతున్నారు కాబట్టి I want to move a Motion under Rule 289. Rule 289 says that a brief discussion should not go unendingly. I want to move a Closure Motion and I may be permitted to move the Closure Motion.

మేడమ్ స్పీకర్: రాజశేఖరరెడ్డిగారు, మీరు సబ్జక్ట్ మాట్లాడతానంటే, క్వశ్చన్‌గురించి మాట్లాడతానంటే ఎలౌ చేస్తాను. ప్రశ్న అడగండి.

(తెలుగుదేశం సభ్యులనుండి అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అసలు మాకు అనుమానం వస్తోంది, గవర్నమెంట్ మీదా, మాదా? హౌస్ నడపాల్సిన బాధ్యత మీదా, మాదా? హౌస్‌ను జరగనీయమని ముఖ్యమంత్రిగారు అంటున్నారు. నాకు నిజంగా అనుమానం వస్తోంది, అసలు ఈ హౌస్‌ను నడపాల్సిన బాధ్యత మీదా, మాదా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: మీరు చెప్పినదానిపై ఒక క్లారిఫికేషన్ చెప్పదలచాను. ఈరోజు హౌస్‌లో ఏమి జరుగుతుందో చూస్తున్నాము. లాస్ట్ క్వశ్చన్‌పై సింగిల్ సప్లిమెంటరీ మాత్రమే అయినప్పటికీ మీరు అవకాశం ఇచ్చారు. వారు అడిగిన ప్రశ్నలకు మేము సమాధానం చెప్పాము. అపోజిషన్ పార్టీలవారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాము. దీనిని అన్‌ఎండింగ్ తీసుకుపోతూ మాట్లాడటం సరైనది కాదు. వారు మాట్లాడుతూ అధికారపార్టీ బాధ్యత హౌస్‌ను రన్‌చేయటం, మా బాధ్యత గొడవచేయటం అంటున్నారు. 24 గంటలూ హౌస్‌ను జరగనీయకుండా చేస్తాము, మీరు గమ్మున కూర్చోండనే పద్ధతి మంచిది కాదు, హుందాతనం కాదు. వేరే పార్టీలు కూడా ఇక్కడ ఉన్నాయి. వారిని కూడా మీరు అడిగారు. ఓవైసీగారైతే వెళ్లిపోయారు. ఈ హౌస్‌లో ఏమి లాభంలేదు, ఏదీ చర్చకు రాదని వారు వెళ్లిపోయారు. ఇప్పుడు బి.జె.పి. వారు కూడా వెళ్లిపోయే పరిస్థితికి వస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ 24 గంటలూ ఏదో ఒక సమస్య తీసుకువస్తూ వ్యక్తిగత ప్రయోజనాల కోసం, రాజకీయ ప్రయోజనాల కోసం సభను ఉపయోగించుకోవటం సరికాదు. ఇదెప్పుడో జరిగింది, క్లారిటీ ఇచ్చాము. ఇక దీనిని మరలా ఓపెన్ చేయకుండా వేరే ఎజెండా తీసుకోమని మిమ్మల్ని కోరుతున్నాను. అధ్యక్షా, ఇంతటితో దీనిని స్టాప్ చేసి వేరే అజెండా తీసుకోమని నేను కోరుతున్నాను.

ఉ.11.20

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, రూల్ 284 క్రింద పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకోవలసి వచ్చింది కాబట్టి మీ పర్మిషన్‌తో ఇచ్చాను. అది కూడా ఎందుకొచ్చిందంటే ముఖ్య మంత్రి గారు ఎప్పుడో పది సంవత్సరాల క్రిందటివి నాకు సంబంధించిన ప్రెస్ కటింగ్స్ ను ఈ హౌస్‌లో పెట్టినందువల్ల నేను దానికి సమాధానంగా పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకోవలసి వచ్చింది తప్ప మరొకటి కాదు.ఎప్పుడైనా గవర్నమెంటు డిఫెన్స్‌లో పడ్డప్పుడు ఇస్యూను డైవర్ట్ చేయడానికి ప్రయత్నిస్తుంది . అది తప్పు.హౌస్‌ను ప్రాపర్‌గా నడిపించుకోవలసిన బాధ్యత పాలకపక్షానిది అధ్యక్షా.

**మేడమ్ స్పీకర్ః** అందరిదీ కూడా.

**డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః** ఇక సబ్జెక్టులోకి పోతే అధ్యక్షా, రెండే రెండు ఇస్యూస్ ఉన్నాయి. కోర్టు it also may be considered అని గవ ర్నమెంటుకు ఇంటీరియమ్ ఆర్డర్ ఇచ్చినప్పుడు ఆ కేసులో గవ ర్న మెంటు ప్లీడర్ ఎందుకు అపియర్ కాలేదు? ఓ.కె. ఒకవేళ అపియర్ కాకపోయినా ఇంటీరియమ్ డైరెక్షన్ మీద దానికి వ్యతిరేకంగా ఎందుకు అపీల్ చేయలేదు? ఇది కేవలం బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతం అవునా, కాదా అనేదే సమస్య.మరొక విషయమేమంటే మారుతీ కమీషన్ అంటే మాకు హయ్యస్ట్ రిగార్డ్ ఉంది. దానిలో ఏ మాత్రం తేడా లేదు. మా బాధల్లా అటువంటి కమీషన్‌ను మీరు నీరు కార్చారే అని. దానిని ★★ మార్చారే? మీ ప్రభుత్వం చేసింది చాలా తప్పు అంటున్నాము తప్ప మరొకటి కాదు. ఈ రెండు విషయాలే నేను చెప్పవలసి వస్తున్నది.

అధ్యక్షా, దివాకర్ రెడ్డి గారు కూడా ఇంతకుముందే 284 క్రింద ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వడానికి అఆవకాశమిస్తామని చెప్పారు వారికి కూడా ఇవ్వండి అధ్యక్షా.

**శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః** అధ్యక్షా, నేను ఇంతకుమునుపే చెప్పాను.ఈ రోజు పేపర్లలో వచ్చింది మళ్లీ దాని పై మాట్లాడారు.గవర్నమెంటు పాలసీ మాట్లాడేటప్పుడు ఒక నాయకుడు ఎప్పుడు ఏ స్టాండ్ తీసుకున్నారో చెప్పడంలో తప్పు లేదు.

ఇక్కడ గవర్నమెంటు ఇన్ఫర్మేషన్ ఇవ్వడం కాదు. మా టీడీఎల్పీ చాలా సమర్థవంతంగా ఉంది. వాళ్లు ఇమ్మీడియట్‌గా ఇన్ఫర్మేషన్ తెచ్చి ఇచ్చారు. ఒకవేళ మాకు ఇన్ఫర్మేషన్ కావాలంటే గవర్నమెంట్‌తెచ్చి ఇచ్చినా తప్పులేదు. టీడీఎల్పీ నుండి వచ్చింది కాబట్టి నేను క్లారిఫై చేశాను తప్ప ఇంకొకటి కాదు.పాలసీ పైన వారు ఏవిధంగా మాట్లాడతారో అందరికీ తెలుసు. వారికి ఒకటే డైరెక్షన్ ఉంది. ఆ డైరెక్షన్ ప్రకారమే పోతున్నారు. ఆ డైరెక్షన్ వారికే తెలుసు, నేను చెప్పక్కర లేదు.

**మేడమ్ స్పీకర్:** క్లారిఫై చేయండి .

**శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు:** రెండవది అధ్యక్షా, వారడిగిన దానికి సమాధానం చెప్పవలసి వచ్చింది కాబట్టి, మీరడిగారు కాబట్టి చెప్పాను.

**(కాంగ్రెస్ సభ్యుల నుండి అంతరాయం )**

అధ్యక్షా, కామినేని హాస్పిటల్ వారు హైకోర్టుకు వెళ్లితే ఒక డైరెక్షన్ ఇచ్చారు. వారి అప్లికేషన్ కన్సిడర్ చేయమని,ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి ఇన్‌స్పెక్షన్ చేసి రిపోర్ట్ చేయమని కూడా డైరెక్షన్ ఇచ్చారు. అదేవిధంగా నార్కెట్ పల్లి మె డికల్ కాలేజీ కొరకు కామినేని సొసైటీ వారి అప్లికేషన్ గురించి ఇన్స్పెక్ట్ చేయమని ఎమ్సీఐ వారికి కూడా డైరెక్షన్ ఇచ్చారు. ఇది గవర్నమెంటాఫ్ ఇండియా వారు కూడా రెకమెండ్ చేశారు, ఇది కరెక్ట్‌గా ఉంది, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా ఉంది, ఇక్కడ కాలేజీ ఇవ్వవచ్చని రెకమెండ్ చేశారు.గవర్నమెంటుకు వచ్చిన అప్లికేషన్లన్నీ మారుతీ కమీషన్ ముందుంచాం . దానిపై వారు ఇవ్వవచ్చని రెకమెండ్ చేశారు.అది వాస్తవం. దానిని పట్టుకొని ఈరోజు అసెంబ్లీని డీవియేట్ చేస్తున్నారు. నేను దానిపై చాలా స్పష్టమైన క్లారిటీ ఇచ్చిన తరువాత ఇకనైనా దీనిని స్టాప్ చేసి వేరే అజెండాకు వెళ్లాలని కోరుతున్నాను.

**MADAM SPEAKER**: The Question Hour is over. Short Notice Questions, matters posted under Rule 74 and Rule 304 are postponed. Now it is a tea break for fifteen minutes.

**(Then the House adjourned at 11.25 a.m. for tea break.)**

....

( టీ విరామం అనంతరం సభ తిరిగి మధ్యాహ్నం గం .11.46 ని. లకు ప్రారంభమైనది.)
( డా. ఎం..వి.కృష్ణారావు అధ్యక్ష స్థానంలో వున్నారు.)
..................

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డిః అధ్యక్షా, టీ బ్రేక్‌కు ముందు ఈ రాష్ట్రంలో ఎన్ని మెడికల్ కాలేజీలు ఇచ్చారనే విషయంపై చర్చ జరిగింది. ఆ సందర్భంలో ముఖ్యమంత్రిగారు నాపేరు మెన్షన్ చేయడం జరిగింది. నేను ఆ సందర్భంగా స్పీకర్ గారితో, అమ్మా, ముఖ్యమంత్రిగారు నాపేరు మెన్షన్ చేశారు, నేను మాట్లాడవలసిన అవసరం వుందని మనవి చేశాను. వారు కూడా మీకు మాట్లాడడానికి ఛాన్స్ ఇస్తానని పదేపదే చెప్పడం జరిగింది. కాని అంతలోనే సభను వాయిదా వేసి వారు వెళ్లిపోయారు. కాబట్టి ఇప్పుడు నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని సవినయంగా వేడుకుంటున్నాను.

CHAIRMAN: If there is any allegation made against you then you may give clarification. But, making counter-allegations may lead to further clarifications.

శ్రీ జె.సి .దివాకర్‌రెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, మెడికల్ కాలేజీల విషయం మాట్లాడేటపుడు జనార్ధన్‌రెడ్డిగారు, దివాకర్‌రెడ్డిగారు కూడా వచ్చి కూర్చున్నారని అన్నారు. కాబట్టి ఆవిషయం గురించి చెప్పవలసిన బాధ్యత నామీద వుంది. నేను ఒక్కటే మనవి చేస్తున్నాను, మేము ప్రైవేటు మెడికల్ కాలేజీల ఏర్పాటుకు వ్యతిరేకం కాదు.

( అధికార పార్టీ వారి వైపు నుంచి అంతరాయం)

వారే(తెలుగుదేశం పార్టీ సభ్యులనుద్దేశించి) సభను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ సభను తప్పుదోవ పట్టించడానికి, కాలహరణ చేయడానికి ఎవరు కారణమంటే ఈ సభలో అశోక్‌గజపతిరాజు గారు తప్ప మరొకరు కాదు.

శ్రీ పి.అశోక్‌గజపతిరాజుః అధ్యక్షా, ఒకసారి రూల్ 284 చూస్తే, "A Member may with the permission of the Speaker make personal explanation although there is no question before the House but in this case no debatable matter may be brought forward and no debate shall arise." Now, what is it that the Chief Minister has said? He has called for a meeting where the Hon'ble Member was there along with some other persons. Was the Member not there? If he were not there he can say that the Hon'ble Chief Minister is wrong and he was not there. If he were there he can say that he was there and if the Chief Minister has said one thing at that meeting he dis-agreed with that.
ఉ. 11.50

If he disagreed, it is O.K. If he had agreed with the Chief Minister, he can say "No, I agreed that this Government should give Medical Colleges". He can say so. Instead of that he is going on a big speech. He can give a personal explanation. Nobody made any allegations against the member. It is only a reference, so that explanation can come.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డిః ఇప్పుడు అక్కడ ముఖ్యమంత్రిగారు చెప్పింది చూస్తే కామినేని మెడికల్ కాలేజీకి పర్మిషన్........

CHAIRMAN: Kindly listen to me. Very rightly the Hon'ble Minister has pointed out to rule 284. You may mention the fact whether you agreed or not. But if you go on debating the issue and making further allegations, it will go on for ever. That is not the way we are going to conduct the House.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డిః ఇటీజ్ నాట్ ఎ డిబేట్. ముఖ్యమంత్రిగారు చెప్పింది చూస్తే కామినేని మెడికల్ కాలేజికి పర్మిషన్ ఇవ్వడానికి మేము ఒప్పుకున్నామని, ఈ రకంగా రూల్సును వాయిలేట్ చేసి నోటిఫికేషన్ లేకుండా ఇవ్వడానికి ఒప్పుకున్నామని అన్నారు. దానికి వివరణ చెప్పవలసిన అవసరం ఉంది.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Sir, I am on a point of order. Again I draw your attention to rule 284, according to which a member may with the permission of the Speaker make a personal explanation although there is no question before the House, but no debatable matter may be brought forward and no debate shall arise.

Sir, the point as far as Sri Diwakara Reddy is concerned is very simple. The Chief Minister has said that he was present at a particular meeting. If he was present, he was present. If he was not present, he was not present. The Chief Minister said that he did not agree with the Chief Minister. He need not go on a big explanation and say that he did not agree with the Chief Minister. If the Chief Minister explained it wrong to the House, then he can say "I agreed with the Chief Minister." If he did not agree with the Chief Minister that he attended the meeting, it does not make a sense even to raise it under this rule which he has asked for.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డిః ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ప్రజలకు పోయే మెసేజ్ ఏమిటంటే, ఆ మీటింగులో జనార్ధన్ రెడ్డిగారు, వాటీజ్ దిస్...

(అంతరాయం)

What is this? Is it your own House? It pertains to all. అధ్యక్షా, నేను వారితో మనవి చేసేది, మమ్ములను పిలిచిన మాట వాస్తవము. అయితే మేము ఎక్కడ కూడా కామినేని మెడికల్ కాలేజి ఇవ్వాలని చెప్పలేదు. ఏ రకంగా రూల్సు, రెగ్యులేషన్సు వాయిలేట్ చేశారని చెప్పవలసిన అవసరం ఉంది. Yes, I agreed for the private colleges. But we never encouraged violation of the rules. అందుకని మనవి చేసేది ఏమిటంటే, వినండి...............

(అంతరాయం)

CHAIRMAN: Whatever it is... Please listen to me.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డిః ప్రభుత్వం ఎంత పక్షపాతం చూపించిందో, ఏమి చేసిందో చెప్పవలసిన అవసరం ఉంది.

CHAIRMAN: I cannot allow you. Please listen to me. I am not partial.

శ్రీ పి.అశోక్ గజపతి రాజుఃఅధ్యక్షా 302ను అనుసరించి, పాయింట్ ఆఫ్ ఆర్డర్‌గా ఒక పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వాలని గౌరవ ప్రతిపక్ష నాయకులు 284 క్రింద దివాకర్ రెడ్డిగారికి ఇవ్వమన్నారు. 284 క్రింద అనుమతించారు. మాట్లడడానికి అవకాశం ఇచ్చారు. ఎక్స్‌ప్లనేషన్‌గా ఉండాలని రూల్‌లో క్లియర్‌గా ఉంది. అంతేకాకుండా డిబేటబుల్ మాటర్ తీసుకోరాదని కూడా ఉంది. It is clear. What is the point now? Chief Minister has said that you attended a meeting. That you have disagreed. మీరు అగ్రీ అయితే రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు పెడతారని ఎవరూ కూడా అనుకోరు. It is a different

matter. That is a debatable subject. What is that you are to explain here if you have disagreed or if you were present? There is nothing to explain. దాని గురించి ఇంత ఉపోద్ఘాతం ఇస్తే, మా సమయం నష్టం చేయడం తప్ప ఇంకేమి ఉంటుంది. Therefore Sir, it becomes necessary for you to direct him to discontinue. This is my point of order, Sir.

CHAIRMAN: Chief Minister said that you were there in the meeting. If you have agreed with him, it is all right. If you have not agreed, then also it is all right. Then if you want to make a statement going into the subject matter again, I cannot allow you. If you want to make any other statement, you may make it. But if you want to go to subject matter, I will expunge it.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డిః ముఖ్యమంత్రిగారు ఆ మీటింగులో దివాకర్ రెడ్డి ఉన్నాడు, జనార్ధన్ రెడ్డి ఉన్నాడన్న మాటతో ప్రజలకు వెళ్లిన మెసేజ్ ఏమిటంటే, ఈ కాలేజీలు ఇవ్వడానికి వీరు కూడా ఒప్పుకున్నారన్నమాట చాలా స్పష్టంగా పోతుంది. కాబట్టి మేము అలా ఒప్పుకోలేదు. అదెలా అవుతుంది? ఈనాటికి కూడా కామినేని కాలేజీకి హైకోర్టు డైరెక్షన్ ఇచ్చిన తరువాత ఇప్పటికి నోటిఫికేషన్ లేనే లేదు. మేనేజ్‌మెంట్ వారు హైకోర్టులో ఉన్న రిట్ పిటిషన్‌ను విత్‌డ్రా చేసిన తరువాత ఈ కాలేజీకి ఎగ్జిస్టెన్స్ లేదు. ఈ ప్రభుత్వం నూటికి నూరు పాళ్లు ఆశ్రిత పక్షపాతంతో ఈ కాలేజీ ఇవ్వడం జరిగింది. మారుతి కమీషన్ నోటిఫై చేయలేదు. అక్కడ కాలేజీ నడపడానికి నోటిఫికేషన్ ఇవ్వలేదు. ఇది పక్షపాతంతో చేస్తున్న కార్యక్రమం. తన బంధువుల కోసం చేస్తున్న కార్యక్రమం . కాబట్టి స్టూడెంట్సు కూడా ఇబ్బంది పడతారు కాబట్టి , ఇది ధర్మం కాదు. ఇది న్యాయం కాదు. ఈ ప్రభుత్వం ప్రజలకు క్షమాపణ చెప్పవలసిన అవసరం ఉంది. స్టూడెంట్సుకు కూడా క్షమాపణ చెప్పాలి. జిపి ఎందుకు అప్పీల్ చేయలేదు? మారుతి కమీషన్ నోటిఫై చేసిందా? ఈ కాలేజీ కోసం ఎంతమంది నల్గొండ జిల్లాలో అప్లై చేశారు? ఆ వివరాలన్నీ బయటకు రావాలి. ఈ రకంగా సభను వాయిదా వేయడం మంచి పద్ధతి కాదు. అయినా ప్రభుత్వం ఈ విధంగా చెప్పేటప్పుడు అర్ధాంతరంగా వాయిదా వేయడం పద్ధతి కాదని మనవి చేస్తున్నాను. ఇంత అన్యాయం జరుగుతుంటే, ఎవరు చూస్తూ ఊరుకుంటారు? ............

ఈ విధంగా మైకు పోతే ఎలా?

మ. 12.00

(గౌ. సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు.)

శ్రీ పి. అశోక్ గజపతిరాజుః మేడమ్ స్పీకర్, ......

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః నేను మనవి చేసేది, మాకు అవకాశం ఇస్తామని చెప్పారు...

మేడమ్ స్పీకర్ః మీరు పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చారు కదా?

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః ఇప్పుడే వచ్చారు కదా అమ్మా మీరు?

మేడమ్ స్పీకర్ః చెప్పవలసింది చెప్పారు కదా?

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః ప్రభుత్వం నుంచి సమాధానం రావలసిన అవసరం ఉంది. అన్యాయంగా, అక్రమంగా, బంధువులకు ముఖ్యమంత్రిగారు కట్టబెట్టారన్న మాట చాలా స్పష్టంగా ఉంది. ఆ విద్యార్ధుల భవిష్యత్తు ఏమిటి? ఆలోచించాలి.

మారుతీ కమిషన్  చెప్పలేదు. నోటిఫై చెయ్యలేదు. ఇది ఎంత వరకూ సబబు? ప్రభుత్వం చెప్పాలి. కోర్టులో కేసును కామినేని వారు విత్‌డ్రా చేసుకున్నారు. కనుక దానికి ఎగ్జిస్టెన్స్ లేనట్లే. ప్రభుత్వం చెప్పాల్సిన అవసరం ఉంది.

మేడమ్ స్పీకర్ః మంత్రిగారు, ఏమయినా చెబుతారా?

డా. ఎస్. అరుణః అన్ని కాలేజెస్‌కు ఇచ్చినట్లే మారుతీ కమిషన్ చెప్పిన వారికే ఇచ్చాము. ఇంకా చాలా మెడికల్ కాలేజెస్ పెట్టవలసిన అవసరం ఉంది. కానీ రు. 5 కోట్లు డిపాజిట్ చెయ్యాలి, 300 బెడ్స్ ఉండాలి, అంత స్థోమత లేదని పెట్టడం కష్టమని అంటున్నారు. గౌరవ సభ్యులు ఎవరయినా ప్రారంభిస్తామంటే ఇప్పుడయినా రెడీనే వారికి పర్మిషన్ ఇవ్వడానికి.

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః నోటిఫై చేశారా? స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. చేసి ఉంటే, అప్లికేషన్స్ ఎన్ని వచ్చాయి?

మేడమ్ స్పీకర్ః నేను ఎవరినీ ఎలవ్ చెయ్యడం లేదు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః మేడమ్ స్పీకర్, ప్రొటెస్ట్ చేస్తున్నాము.  రెండు గంటల డిబేట్, చర్చ తరువాత క్లియర్‌గా ఎస్టాబ్లిష్ అయింది, గవర్నమెంట్ వద్ద ప్రాపర్ ఆన్సర్ లేదని అని  తెలిసింది. కోర్టులో ఈ ఇష్యూ వస్తే, అడ్వకేట్ జనరల్ అప్పియర్ కాకపోవడం ఒకటి, రెండవది కోర్టు డైరెక్షన్ మీద ఏ మాత్రం అప్పీలుకు పోకుండా ఉండడం, ఈ రోజుకీ నల్గొండ కాలేజీని నోటిఫై చెయ్యకుండా, కామినేని వారికి ఇచ్చారు.  ఇందుకు కారణం క్లియర్‌గా ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతి అనడానికి ఏ మాత్రం వెనుకంజ వెయ్యడం లేదు. ఇప్పటికీ గవర్నమెంట్‌కు సొల్యూషన్ లేక, '' మీరు కూడా అప్లయ్ చేసుకోండి, ఇస్తాము'' అనడం ఎంత వరకూ న్యాయం? కేవలం వారికి కావలసిన వారికి కాలేజీలను కట్టబెట్టడానికి సరస్వతి వ్యభిచారానికి అవకాశం ఇస్తున్నందుకు, మా నిరసన ప్రకటిస్తూ, కాంగ్రెస్ట్ పార్టీ తరఫున మేము వాకవుట్ చేస్తున్నాము.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు వాకవుట్ చేశారు.)

శ్రీ నోముల నర్సింహయ్యః మేడమ్, ముఖ్యమంత్రిగారు చాలా విషయాలు చెప్పారు కానీ చట్ట పరిధిలో గవర్నమెంట్‌ను డిఫెన్స్ చేసే విషయంలో జరిగిన వైఫల్యాన్ని గురించి చెప్పడం లేదు. ముఖ్యమంత్రిగారు చెప్పారు కానీ వాస్తవాలను ప్రక్కకు పెట్టి ఒక వైపున మాట్లాడుతున్నారు, మరొక వైపున సభా సమయం వృధా చేస్తున్నారు. నేను లెటర్ వ్రాశాను. దానికి సమాధానం రాలేదు.

(అధికార పక్షం నుండి అంతరాయం)

ఇందుకు నిరసనగా మా పార్టీ తరఫున వాకవుట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ (ఎం) పార్టీ సభ్యులు వాకవుట్ చేసారు.)

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః మేడమ్ స్పీకర్, రాష్ట్రంలో ఈ మెడికల్ కాలేజీలు కానీ ఇంజనీరింగ్ కాలేజీల మీద కానీ ముఖ్యమంత్రిగారు చాలా వివరణ ఇచ్చారు. ఇక్కడ మీరు ఒకసారి ఆలోచిస్తే, స్పెసిఫిక్ కాలేజీ కామినేని హాస్పటల్ క్రింద కాలేజీ గత 2 సంవత్సరాలుగా ఉంది. ఒక ప్రొసీజర్ ప్రకారమే అందరికీ ఇచ్చినట్లు, వారికీ ఇచ్చాము. రెండు బ్యాచెస్ వచ్చిన తరువాత, రెండు సంవత్సరాల తరువాత ఇప్పుడు ఆ కాలేజీ గురించి ప్రస్తావిస్తున్నారు. 5 కాలేజీల కోసం నోటిఫై చేశారు. కామినేని వారు కాలేజీని పెడతామని అప్లికేషన్ పెడితే, గవర్నమెంట్ 5 ప్లేసెస్‌లో నోటిఫై చేసింది. ఎక్కడ పెట్టాలనేది చెప్పింది. కోర్టు డైరెక్షన్ ఇచ్చినా, గవర్నమెంట్ వద్ద పెండింగ్ ఉండగా కూడా మారుతీ కమిషన్ వారు వారి అప్లికేషన్‌ను కన్సిడర్ చెయ్యాలని డైరెక్ట్ చేస్తే, కమిషన్ రిపోర్టు ఇస్తే, ఎలిజిబిలిటీ ఉందని, ఎం.సి.ఐ సాటిస్ఫై అయిందని, అదీ కాక అది బ్యాక్‌వర్డ్ ఏరియా, అక్కడ ఇచ్చినా ఫరవాలేదని చెప్పి, ఆ డైరెక్షన్ ప్రకారం ఇచ్చారు తప్ప మరొకటి కాదు. దానిని ఇప్పుడు రాజకీయం చేస్తే ఏమనాలి? ఇప్పటికి కూడా గవర్నమెంట్ కన్సిడర్ చేస్తుంది. ఇంకా కాలేజీలు, హాస్పటల్స్ రావాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంది. ఉదయం ఒక ప్రశ్నలో కూడా గౌరవ సభ్యులు అడిగారు, డాక్టర్స్ తక్కువగా ఉన్నారు, కాలేజీలలో సీట్లు పెంచాలి అని అడిగారు. ఇప్పుడు కాలేజీలు ఇస్తే, ఆశ్రిత పక్షపాతమని, రాజకీయ దురుద్దేశంతో మాట్లాడుతున్నారు తప్ప మరొకటి లేదు. పొరపాటు జరగలేదు. దానికి అవకాశమే లేదని తెలియచేస్తున్నాను.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, I want to make a submission. Yesterday and today, both the days we have lost lot of time. Issues in Assembly can be raised. But there is a method of raising them. That is the only thing. Yesterday, they could have easily given a no-confidence motion. But they have chosen not to do it. That is a different matter. Today also they raised certain issues in Question Hour. Rule 50 is very clear. Supplementary becomes a speech and then a speech leads to something else. When a political party which claims to be a national party and claims to have struggled for the independence of the country and won it, does not observe rules, it becomes extremely difficult to run the House. Even personal explanation has turned into a debatable matter. Our rights are there. We have lost Question Hour. We have lost Zero Hour. We have lost opportunity to discuss matters under rules 74 and 304. We are losing so much of business. Madam, a method has to be found out how to make these people parliamentarians in practice and this House more responsible and responsive.

## ప్రకటన

MADAM SPEAKER: I am to announce to the House that a working lunch has been arranged from 1.00 p.m today, i.e., on 28th February,2001, in the lobbies of the Assembly building for the members.

Press is also invited.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

MADAM SPEAKER: All the papers are deemed to have been laid on the Table of the House.

1. A copy of the 13th Annual Report of A.P.Technology Services Limited for the year 1998-99, in compliance with Section 619-A(36) of the Companaies Act, 1956,

2. A copy of the Appropriation Accounts and Finance Accounts of Government of Andhra Pradesh for the year 1999-2000, as required under Clause(2) of Article 151 of the Constitution of India, and

3. A copy of the G.O.Ms.No.63, Education (SE.Ser.II) Dept., dated 17-6-2000, with which amendments issued to A.P.School Educational Subordinate Service Rules, as required under Section 99(3) of A.P.Education Act,1982.

మ. 12.10

## 2001 - 2002 సం. నకు వార్షిక ఆదాయ వ్యయ (బడ్జెట్)

## సాధారణ చర్చ - ఆరవ మరియు ఆఖరి రోజు

శ్రీమతి బి. శోభానాగిరెడ్డి: మేడమ్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడుగారు ప్రవేశపెట్టిన 2001-2002 సంవత్సరానికి సంబంధించిన బడ్జెటు మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెటులో క్రొత్త పన్నుల ప్రతిపాదన లేనందుకు ఆర్థిక మంత్రిగారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈ రాష్ట్ర వార్షిక ప్రణాళికను ఒకసారి గమనిస్తే, గత సంవత్సరం కంటే కూడా ఈ సారి 9.27 శాతం పెరుగుదలతో రు. 8991.2 కోట్లు కేటాయించి, ఈ రాష్ట్రాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకుపోతూ, సగటు మనిషిని దృష్టిలో పెట్టుకుని, విద్యుత్, సాగునీరు, రవాణా, విద్యా రంగాలకు ప్రాధాన్యత ఇచ్చినందుకు అభినందనలు. ప్రస్తుత బడ్జెటులో 25.91 శాతం విద్యుత్‌కు, 21.4 శాతం సామాజిక సేవలకు, 19.27 శాతం సాగునీరుకు, 15.7 శాతం రవాణాకు, 18.84 శాతం ఆరోగ్య వసతులకు, గ్రామీణ నీటిసరఫరాకు రు. 2,312.62 కోట్లు కేటాయించారు. మన రాష్ట్రం పూర్తిగా వ్యవసాయం మీదనే ఆధారపడిన రాష్ట్రం. రాష్ట్ర జనాభాలో 70 శాతం ప్రజలు వ్యవసాయాన్ని వృత్తిగా పెట్టుకుని జీవిస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలయినా కూడా అన్ని రంగాలకు పాలసీ ఉంది కానీ వ్యవసాయానికి ఇంత వరకూ కూడా ఏ ప్రభుత్వం పాలసీని తీసుకురాలేదు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి తరువాత వ్యవసాయానికి ఒక పాలసీని తెచ్చిన సంగతి సభ దృష్టికి తెస్తున్నాను. ఏ ప్రభుత్వం కూడా చేపట్టని విధంగా రాష్ట్రంలో నీటి వినియోగదారుల సంఘాలను ఏర్పాటు చెయ్యడం జరిగింది. ప్రాజెక్టులను నిర్మాణం చేసినప్పటికీ, ఈ నాటికీ మరమ్మత్తులకు నోచుకోని ఎన్నో కాలువలను మరమ్మత్తులు చేయడం వల్ల కాలువ చివరి భూములకు నీరు ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కింది. ఎన్నడూ లేని విధంగా, గత సంవత్సరం 140 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయడం జరిగింది. డబ్ల్యు.టి.ఓ గురించి ఈ రోజున మాట్లాడుతున్నారు. దీని మీద సంతకాలు చేసినది ఏ ప్రభుత్వం అని అడుగుతున్నాను. కాంగ్రెస్ పార్టీనే. 1994లో పి.వి. నరసింహారావుగారు ప్రధాన మంత్రిగా ఉండగా, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగానే, పార్లమెంట్ అనుమతి లేకుండానే, రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించకుండానే, ఆ రోజున డబ్ల్యు.టి.ఓ మీద సంతకం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే. దాని వల్ల ఈ రోజున దిగుమతులు పెరిగి, రైతాంగానికి గిట్టుబాటు ధర లేని పరిస్థితి ఎదుర్కొనవలసి వస్తున్నది. ఈ పరిస్థితులను అధిగమించాలంటే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, ఇంపోర్ట్ డ్యూటీని గ్రౌండ్ లెవెల్‌లో తీసుకుయి, కంట్రోల్ చెయ్యకపోతే, దేశంలోని రైతాంగం పూర్తిగా చతికిలబడిపోయే ప్రమాదం ఉంటుంది. ఈ సంవత్సరం వర్షాలు సకాలంలో పడ్డాయి. ధాన్యం అధికంగా ఉత్పత్తి కావడం వల్ల గిట్టుబాటు ధర రాలేకపోతోంది. దీనిలో భాగంగా రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున పార్లమెంట్‌లో కూడా పోరాడి, ఎఫ్.సి.ఐ ద్వారా మండల కేంద్రాల ద్వారా, విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతులకు తాత్కాలికంగా ఉపశమనం కలిగించడం జరిగింది. 110 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయించింది. రైతుల ప్రయోజనాలను కాపాడడానికి తోడ్పడాలంటే, రైతులను ఎడ్యుకేట్ చెయ్యవలసిన

అవసరం ఉంది. కెమికల్ ఎరువుల వాడకం లేకుండా, దాని ద్వారా పెట్టుబడులను తగ్గించి, సామాన్యమైన పంటలను కాకుండా డిమాండ్‌కు సరిపడా పంటలను వేసుకునే విధంగా రైతులను ఎడ్యుకేట్ చెయ్యవలసిన అవసరం ఉంది. రైతులను గురించి మాట్లాడుతున్నారు. ఇదే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా రైతులు ధర్నాలు చేస్తే, చిలకలూరిపేటలో, ఇంకొల్లులో మరి కొన్ని ప్రాంతాలలో రైతుల మీద కాల్పులు, లాఠీ చార్జీలు జరిపిన ఘనత వారికే దక్కుతుంది. ఆ సంఘటనలను రాష్ట్ర రైతాంగం ఇంకా మరచిపోలేదు. ఆ రోజు ఉప ఎన్నికలలో ముఖ్యమంత్రిగా కె.విజయభాస్కరరెడ్డిగారు రైతాంగానికి వ్యతిరేకంగా వ్యవహరించినందునే ఓడిపోయామని ఒప్పుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కృష్ణా, గోదావరి జలాలను పూర్తిగా వినియోగించుకునే ప్రయత్నంలో, ఇర్రిగేషన్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తూ, రు. 3294 కోట్లు కేటాయించడం జరిగింది. దీనిలో భాగంగానే కృష్ణా జలాల వినియోగానికి హంద్రీ-నీవా, గాలేరు-నగరి, వెలుగోడు, తెలుగుగంగ, నెట్టెంపాడు, మాధవరెడ్డి కెనాల్, కల్వకుర్తిలకు కేటాయించింది. ముఖ్యంగా మా రాయలసీమలో హంద్రీ-నీవా, గాలేరు-నగరి, తెలుగుగంగ చాలా ముఖ్యమైన నదులు. రాయలసీమ పూర్తిగా వెనుకబడింది. ఈ రైతాంగాన్ని ఆదుకోవాలంటే అధికంగా నిధులను కేటాయించి, పనులు త్వరితంగా పూర్తి చేసే విధంగా బాధ్యత తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ రోజు వెనుకబడిన ప్రాంతాలలో భూగర్భ జలాలను పెంచడానికి రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న చెక్‌డ్యామ్స్, సి.ఐ వెల్స్, లిఫ్ట్ ఇర్రిగేషన్ ద్వారా నీటి పరిరక్షణ కోసం చైతన్యం తీసుకువస్తున్నందుకు ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను.

విద్యా రంగానికి ప్రభుత్వం పెద్ద పీట వేసింది. రు. 4,024 కోట్లను కేటాయించి, సాంకేతిక విద్యకు ప్రాధాన్యత ఇచ్చింది. ఎం.సి.ఎ, బి.సి.ఎ కోర్సులకు అధిక సంఖ్యలో కాలేజీలను ఇచ్చింది. 450 కాలేజీలను ఎం.సి.ఎకు ఏర్పాటు చేసింది. ఇంజనీరింగ్ కాలేజీలు, 107 కాలేజీలను నడుపుతోంది. 2000-2001లో 45 ఇంజనీరింగ్ కాలేజీలను మంజూరు చేసి, రాష్ట్రం నలుమూలలా ఏర్పాటు చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది. గతంలో ఇంజనీరింగ్ కాలేజీలు తగిన సంఖ్యలో లేకపోవడం వల్ల ఇతర రాష్ట్రాలకు మన విద్యార్థులు వెళ్ళి చదువుకోవలసి వచ్చేది. దాని వల్ల మన రాష్ట్రం డబ్బు ఇతర రాష్ట్రాలకు పోవడం జరిగేది.

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత, మహిళలలో ఒక గొప్ప చైతన్యం వచ్చింది. వారిలో ఒక ఆత్మవిశ్వాసాన్ని నింపి ముందుకు తీసుకుపోతున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం స్త్రీలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్ కల్పించిన విషయం తెలిసిందే. అదే కాకుండా చట్ట సభలలో 33 శాతం రిజర్వేషన్ రాకున్నా కానీ, అధిక సంఖ్యలో స్త్రీలకు సీట్లను కేటాయించిన విషయం మనకు తెలిసిందే. డ్వాక్రా పథకం ద్వారా గ్రామీణ మహిళలలో వెలుగును నింపుతోంది. మన రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా పొదుపు లక్ష్మి పథకం, డ్వాక్రా పథకాలను ఆధారంగా చేసుకుని, ఇతర రాష్ట్రాలలోనే కాకుండా, ఇతర దేశాలలో కూడా వాటిని అనుసరిస్తున్నారు. మన రాష్ట్రంలో కాకుండా, దేశం మొత్తం మీద 2,10,000 మంది డ్వాక్రా మహిళల గ్రూప్స్ ఉంటే, మన రాష్ట్రంలో మాత్రమే 3,38,000 గ్రూప్స్ ఉన్నాయి. 1 కోటి మంది పొదుపు లక్ష్మి మహిళా సభ్యులు ఉంటే, మన రాష్ట్రంలోనే 50 లక్షల మంది సభ్యులు ఉన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కల్పించిన ఒక నమ్మకం వలనే ఇంత చైతన్యం వారిలో వచ్చి, పొదుపు సంఘాలు ఎక్కువ సంఖ్యలో ఏర్పడినాయి. వారంతా పొదుపు చేసుకుని సుమారు రు. 400 కోట్లు పెట్టుకుంటే, ప్రభుత్వ సహాయం రు. 250 కోట్లు జత అయి రెండూ కలిపి రు. 650 కోట్ల వరకూ అయిన సంగతి మనకు తెలిసిందే. ప్రతి జిల్లాలోను ట్రెయినింగ్ సెంటర్స్ ఏర్పాటు చేసి, డ్వాక్రా బజార్లను అన్ని కేంద్రాలలోను ఏర్పాటు చేసి, వారు తయారు చేసిన వస్తువులకు మార్కెటింగ్ కల్పించడం జరిగింది. ఈ ట్రెయినింగ్ ప్రోగ్రామ్స్‌ను జిల్లా స్థాయిలోనే కాకుండా తాలూకా స్థాయిలో , మండల స్థాయిలో కూడా తీసుకువస్తే మహిళలకు మరింత ఉపయోగంగా ఉంటుందని విజ్ఞప్తి చేస్తున్నాను. వారు తయారు చేసే వస్తువులను విక్రయించుకునే అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను. దీపం పథకం ప్రభుత్వం ప్రవేశపెట్టింది. డ్వాక్రా మహిళలకు కేవలం మన రాష్ట్రంలోనే వారి మీద అభిమానంతో ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టారు. దీపం పథకం ద్వారా 9,26,000 గ్యాస్ కనెక్షన్స్‌ను పంపిణీ చేశారు. ఈ సంవత్సరం ఇందుకు గాను రు. 40 కోట్లను కేటాయించడం జరిగింది.

అతి ముఖ్యమైన ఆరోగ్యానికి గాను రాష్ట్రప్రభుత్వం పెద్ద పీట వేసి, ప్రపంచ బ్యాంకు సహాయంతో దాదాపు 627 పి.హెచ్.సిలను నిర్మించడం మాత్రమే కాకుండా 712 సెంటర్స్ మరమ్మత్తులను చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది. ఇంత వరకూ పెద్ద సంఖ్యలో పి.హెచ్.సిలను పెట్టాము.

ము 12.20

వరల్డ్ బ్యాంక్ సహాయంతో ఈరోజు ప్రతి తాలూకా హెడ్ క్వార్టర్స్ లో పడకల సంఖ్యను పెంచడం జరిగింది. అంతే కాదు శాంతి భద్రతల విషయం కూడా ఈ రోజు రాష్ట్రంలో ప్రధానంగా మనం అందరమూ ఎదుర్కొంటున్న సమస్య నక్సలిజం, దాని తరువాత ఫ్యాక్షనిజం. ఈ రెండిటిని పూర్తిగా అదుపులో పెట్టడమే కాకుండా పరిపాలనలో ఒక నూతన విధానం తీసుకు వచ్చిన ఘనత కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కింది. ఈరోజు ప్రజల వద్దకు పాలన ఏర్పాటు చేసి ప్రజలకు, ప్రభుత్వానికి, ప్రజా నాయకులకు కూడా సన్నిహిత సంబంధాలు ఏర్పాటు చేసి ఒక మంచి సంప్రదాయానికి రూపకల్పన చేసిన ఘనత కూడా ఈ తెలుగు దేశం ప్రభుత్వానికే దక్కింది అని తెలియజేసుకుంటున్నాను. స్వతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలు అయినా కూడా ఎన్నో ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాయి కాని ఏ ప్రభుత్వం కూడా ఒక లక్ష్యం లేకుండా పరిపాలన చేయడం జరిగింది. కాని ఈ ప్రభుత్వం ఒక లక్ష్యంతో కార్యాచరణ ప్రణాళికతో వెళుతున్నది. ఈ సంవత్సరం ఏర్పాటు చేసుకున్న విజన్ 2020 దానిలో భాగంగానే ఉంది. ఈ విజన్ 2020 మన రాష్ట్రమే కాకుండా కేంద్ర ప్రభుత్వం కూడా మనను ఆదర్శంగా తీసుకుని విజన్ 2020 పెట్టి ముందుకు వెళుతున్నది అని తెలియజేస్తున్నాను. ఈ రోజు ప్రస్తుతం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, పథకాలు, ఆర్థిక ప్రగతిని సాధించి రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి ప్రజలకు మెరుగైన సేవ అందించి దీర్ఘకాలిక ప్రయోజనాలు సాధించగలిగింది. మనం అనుకున్న లక్ష్యం నెరవేరుతుంది. ప్రజలను దానిలో భాగస్వాములను చేస్తే రాజకీయాలకు అతీతంగా స్వర్ణాంధ్ర ప్రదేశ్‌ను సాధిస్తాము. మనం అందరమూ కూడా దానికి కలసి కృషి చేయాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. చంద్రమోహన రెడ్డి:- అధ్యక్షా, రాష్ట్ర ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన 2001-2002 సంవత్సర బడ్జెటును నేను బలపరుస్తున్నాను.

ఈ ఆర్థిక సంవత్సరం ప్రణాళికా అంచనా రు.8991 కోట్లతో పన్నులు లేని, పన్ను పోటు లేని ఈ బడ్జెటును ప్రజా బడ్జెటుగా వర్ణిస్తున్నాను. ఈ బడ్జెటులో ప్రాధాన్యతా రంగాలైన వ్యవసాయం, విద్య, నీటిపారుదల లకు అధిక ప్రాధాన్యత లభించడం హర్షనీయం. అభివృద్ధి సంక్షేమానికి సమతుల్యం పాటిస్తూ, రూపొందించిన బడ్జెటు ఇది.

ప్రపంచంలో అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉండడం సహజం. అయితే ఈ దేశాన్ని ఈ రాష్ట్రాన్ని 40 సంవత్సరాల పాటు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ కనీస అవసరాలు కాని, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కాని లిటరసీ కాని, మెడికల్ ఫెసిలిటీస్ కాని ఏమీ క్రియేట్ చేయలేకుండా వదిలిపెట్టి వేసింది. ఫ్యాక్షనిజం, టెర్రరిజం అనేక కారణాల వల్ల ఈ రాష్ట్రం అనుకున్నంతగా అభివృద్ధి చెందని మాట వాస్తవం. మనం ఒకటి ఆలోచిస్తే ఈ క్యాపిటల్ రీసోర్సెస్ మొబిలైజేషన్ ఇండస్ట్రీస్, ఇంకో రంగం అనే కాకుండా హ్యూమన్ రీసోర్సెస్ డెవలప్‌మెంట్ కూడా అవసరం అని కేరళ రాష్ట్రాన్ని చూస్తే మనకు అర్థం అవుతుంది. కేరళ రాష్ట్రం పారిశ్రామికంగా వెనుకబడి ఉన్నా 98 శాతం లిటరసీ రేటు సంపాదించింది. పంజాబు రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందినా కూడా పర్ క్యాపిటా చూసుకుంటే కేరళ రాష్ట్ర ప్రజానీకానిదే ఎక్కువ. కనుక హ్యూమన్ రీసోర్సెస్ డెవలప్‌మెంట్ కూడా అవసరం అని దీని ద్వారా ఈ రోజు మనకు అర్థం అవుతున్నది. ఈ రోజు అప్పులు చేస్తున్నారు, అప్పులు చేస్తున్నారు అని పదే పదే ప్రతిపక్షం మాట్లాడుతున్నారు. ఈ రాష్ట్రమే కాదు అనేకంగా అభివృద్ధి చెందిన దేశాలు కూడా అప్పులు

చేయక తప్పదు అన్న మాట వాస్తవం. ఆఖరికి నిన్న కూడా ఫైనాన్స్ మినిస్టర్ గారు కూడా సమాధానం చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లో 2000–2001 కి రు.40 వేల కోట్లు అప్పులు చేసి వారు కూడా ఈ ప్రభుత్వాన్ని విమర్శించే పరిస్థితిలో ఉన్నారు అని నేను మనవి చేస్తున్నాను. నీటిపారుదల రంగానికి రు.3294 కోట్లు, విద్యుత్ రంగానికి రు.2845 కోట్లు, విద్యా రంగానికి రు.40844 కోట్లు , వైద్య, ఆరోగ్యానికి రు.147 కోట్లు, మహిళా సంక్షేమానికి రు.313 కోట్లు, పేదల పక్కా గృహ నిర్మాణ పథకానికి సబ్సిడీ రు.523 కోట్లు, దీపం పథకానికి రు.43 కోట్లు కేటాయించిన ఈ బడ్జెటును ప్రజలు ఆమోదిస్తారని నేను మనవి చేస్తున్నాను. ఈ రోజు ఒక విషయం ఆలోచిస్తే ఈ రాష్ట్రంలో తెలుగు దేశం అధికారంలోకి వచ్చిన తరువాత 1983 సంవత్సరం తరువాతనే పేద ప్రజానీకానికి,మహిళలకు అన్ని వర్గాల వారికి అవసరమైన కార్యక్రమాలకు స్వీకారం చుట్టబడింది అన్న మాట వాస్తవం. పరిపాలనా సౌలభ్యం కోసం ఆనాడు అన్న ఎన్.టి.రామారావు గారు మాండలీక వ్యవస్థను చేపట్టిన విషయం మీ దృష్టికి తెస్తున్నాను. అంతేకాకుండా సింగిల్ విండో సిస్టం కూడా. ఆనాడు పేద ప్రజానీకానికి ఒక పూటైనా కడుపు నిండా అన్నం పెట్టాలనే ఉద్దేశంతో సబ్సిడీ బియ్యం పథకం భారత దేశంలో మొట్టమొదటి సారిగా ఈ ఆంధ్ర రాష్ట్రంలోనే చేపట్టింది. 1983 నుంచి ఇప్పటి వరకు దాదాపు ఈ సంవత్సరంతో కూడా కలిపి రు. 10 వేల కోట్లు పేద ప్రజానీకానికి సబ్సిడీ బియ్యం అందించడానికి ఖర్చు పెట్టింది భారత దేశంలో ఈ రాష్ట్ర ప్రభుత్వమే అని మనవి చేస్తున్నాను. అంతే కాకుండా పక్కా గృహనిర్మాణ పథకం తీసుకున్నా కూడా మొట్టమొదటి సారిగా ప్రోగ్రాం చేసింది 1983 లో అన్న ఎన్.టి. రామారావు గారి ప్రభుత్వం అని మనవి చేస్తున్నాను. పేద ప్రజానీకానికి కూడు, గూడు, గుడ్డ ఇవ్వాలని ఎన్‌టిఆర్ గారు ఆలోచించారు. అందుకని ఈ రోజు భారత దేశంలో ఫస్ట్‌ప్లేస్‌లో ఉంది. పేద ప్రజలకు పక్కా గృహ నిర్మాణం పథకంలో 52,31,000 ఇళ్లు నిర్మించగలిగిన రాష్ట్రం భారత దేశంలో ఒకే ఒక రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రం అని మనవి చేస్తున్నాను.

అంతే కాదు మహిళలకు ఆస్థి హక్కు, మహిళలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్స్ కల్పించిన ఘనత కూడా తెలుగు దేశం పార్టీదేనని చెప్పి మనవి చేస్తున్నాను. అంతే కాదు ఈ ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమానికి స్వీకారం చుట్టింది. గ్రామాలలో కనీస అవసరాల కోసం వారు కోరుకున్న పనులు, వారికి అవసరమైన పనుల కోసం వారే చేపట్టే విధానం శాంక్షన్ చేసే అవకాశం కల్పించిన మహత్తర కార్యక్రమం ఈ జన్మభూమి కార్యక్రమం. దీనికి రు.1900 కోట్లు ఖర్చు పెట్టిన విషయం మీ దృష్టికి తెస్తున్నాను. ఇక్కడ ఉన్న ప్రతి పక్ష నాయకులు తమ స్పీచ్‌లో చెప్పారు. పచ్చ చొక్కాల వారి జేబులు నిండుతున్నాయి. సైకిల్స్ ఉన్న వారు మోటారు సైకిల్స్ పైన, మోటారు సైకిల్స్ ఉన్న వారు కార్ల పైన తిరిగారు. ఈ జన్మభూమి కార్యక్రమంలో రు.1900 కోట్లు దుర్వినియోగం అయ్యాయి అన్నారు. ఇంత కంటే ఘోరం మరొకటి లేదు అని మనవి చేస్తున్నాను. ఎందుకంటే గతంలో ఇక్కడ కూర్చున్న శాసన సభ్యులు కాని, ఇప్పుడు ఉన్న శాసన సభ్యులు కాని సురేష్ రెడ్డి గారు, కోదండ రెడ్డి గారు, గాదె వెంకట రెడ్డి గారు ఒవైసీ గారు అనేక మంది పోటీలు పడి కోట్ల రూపాయలు పనులు ఈ జన్మభూమి కార్యక్రమంలో చేసుకున్నారు. ప్రతిపక్ష నాయకుల తల్లి గారు పులివెందుల సర్పంచ్‌గా ఉండి జన్మభూమి కార్యక్రమంలో అనేక పనులు చేశారు. ఇవన్నీ కూడా పచ్చ చొక్కాల జేబులలోకి పోయాయా? లేకపోతే వారి నియోజక వర్గంలో దుర్వినియోగం అయ్యాయా? సద్వినియోగం అయ్యాయా చెప్పాలని మనవి చేస్తున్నాను. ప్రతిపక్ష నాయకులు తాను అధికారంలోకి వస్తే వారి హయాములో జన్మభూమి కార్యక్రమాలు రద్దు చేస్తామని అన్నారు. తెలుగు ప్రజలు తీర్పు ఇచ్చి వారిని అక్కడ కూర్చోబెట్టారు. మమ్ములను ఇక్కడ కూర్చోబెట్టిన విషయం మీ దృష్టికి తెస్తున్నాను. ఇటువంటి జన్మభూమి కార్యక్రమం --------

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి:- అధ్యక్షా, నేను చంద్రమోహన రెడ్డి గారు సమాధానం అడిగారు కాబట్టి చెబుతున్నాను. జన్మభూమి కార్యక్రమాలు ఇంట్రడ్యూస్ చేసినప్పుడు we welcomed it. అందుకోసం ఆరోజు మా శాసన సభ్యులం పాల్గొనడం జరిగింది. ఆనాడు నేను జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా ఉండి వెల్‌కమ్ చేశాను. దానిలో రెండవ ఆలోచన లేదు. కాని చాలా దురదృష్టకరమైన విషయం ఏమంటే దానికి ఆడిట్ లేకుండా పోయింది. సురేష్ రెడ్డి గారు, రాజశేఖర రెడ్డి గారి తల్లిగారు సర్పంచ్‌గా ఉండి అక్కడ సద్వినియోగం చేయడానికి శాయశక్తులా కష్టపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎక్కడ చేసినా సద్వినియోగం

అయింది. మీ పార్టీ వారు చేసిన చోట్ల చాలా దుర్వినియోగం అయింది. రు.10 లకు 20 లు ఎస్టిమేట్ చేసి రు.5 ల పని కూడా చేయకుండా దిగమింగేశారు. మేము అనేక సందర్భాలలో అడిగాము. The burden of proof lies on you. కాబట్టి దానిని చెప్పండి. ఆడిట్ ఎక్కడ ఉన్నదో మాకు సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. మేము కాదు సమాధానం చెప్పవలసింది. గవర్నమెంట్‌లో మీరు ఉన్నారు. కాబట్టి మీరు సమాధానం చెప్పాలి.

(అంతరాయం)

వారికి చిత్తశుద్ధి ఉంటే ఆడిట్ చేయమనండి. నేను చంద్రమోహన రెడ్డి గారికి చెబుతున్నాను.

మ. 12.30

చాలా డబ్బులు దిగమింగారు. చిత్తశుద్ధి ఉంటే చంద్రమోహన్ రెడ్డిగారు నేను చెబుతున్నాను వినండి, నన్ను పూర్తి చేయనివ్వండి.

(అంతరాయం)

శ్రీ ఎస్.చంద్రమోహన్ రెడ్డి: అధ్యక్షా, కాంగ్రెస్ హయాంలో రు.10ల పనిని 200 శాతం, 300శాతం ఎక్సెస్ టెండర్స్ ఇచ్చి చేయించారు. మా ప్రభుత్వం రు.10ల పనిని రు.7లలో చేశారు. మేము రు.30ల కంట్రిబ్యూషన్‌తో చేయించిన పనిని మీరు రు.70లతో చేయించారు. ఎక్కడైనా దుర్వినియోగం జరిగితే అక్కడే యాక్షన్ తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబుగారు అన్నారు. ఆ విధంగా జరిగితే ఉపేక్షించే ప్రసక్తే లేదని అన్నారు. ఆఖరికి సూమోటోగా సుబ్బరామిరెడ్డిగారిని అపాయింట్ చేసి సూపర్‌వైజ్ చేసి తప్పు జరిగితే యాక్షన్ తీసుకోమని అన్న ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కింది. ఈ విధంగా ఏ ప్రతిపక్ష పార్టీ అయినా అపాయింట్ చేసిందా? ఈ విషయాలన్నీ మీ దృష్టికి తెస్తున్నాను. ఒక్కరు కూడా లేరు.

క్లీన్ అండ్ గ్రీన్ , పచ్చదనం-పరిశుభ్రం కార్యక్రమంలో కాలుష్య నివారణ కోసం చేపట్టిన విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాను. ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ కోసం చేశారు. ఈ విషయంలో హైదరాబాదు గతంలో ఎలా ఉందో, ఇప్పుడెలా ఉందో ఒకసారి చూడాలి. కోట్లాది మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో . 18,11,000 ఇండివిడ్యువల్ శానిటరీ లెట్రిన్స్ శాంక్షన్ చేయడమే కాకుండా 13,50,000 ఇండివిడ్యువల్ శానిటరీ లెట్రిన్స్ కూడా కంప్లీట్ చేసింది. నీరు-మీరు కార్యక్రమంలో ఈరోజు డీసిల్టింగ్ చేశారు. చెరువులలో పూడికలు తీశారు, గ్రౌండ్ వాటర్ పెరగడానికి కాలువలు, గుంటలు మరమ్మత్తులు చేయడానికి ఈ కార్యక్రమం జరిగింది. దీనిలో కోట్లాది రూపాయలు శాంక్షన్ చేసింది ఈ ప్రభుత్వం . దీపం కార్యక్రమానికి వస్తే లేదు, లేదు అని ఫైనాన్సు మినిస్టరు బడ్జెట్ ఉపన్యాసంలో ప్రతిపక్షాలు కేకలు వేస్తే విన్నాము. కళ్లు ఉండి కూడా కనిపించలేదని ప్రవర్తించే వారిని మనం ఏమి చేయలేము. రూరల్ ప్రాంతంలో పొదుపు లక్ష్మి సభ్యులకు పదిలక్షల మందికి గ్యాస్ కనెక్షన్‌లు శాంక్షన్ ,అర్బన్ ఏరియాలో ఐదు లక్షల మందికి శాంక్షన్ చేసింది. వీటికి దాదాపు 80 శాతం ఇంప్లిమెంట్ చేసి గ్రౌండ్ చేసిన మాట వాస్తవము. ఈ ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది. దీపం వెలిగించాలంటే కష్టం కాని తగలపెట్టాలంటే చాలా తేలిక. ఈ రోజు దీపం కార్యక్రమం వెలుగుతున్నమాట వాస్తవము. అందుకే ఈ రోజు బడ్జెట్‌లో దీపం కార్యక్రమానికి రు.40కోట్లు కేటాయించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కింది. రైతుబజారులో రు.50లక్షలు పెట్టి పక్కా నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టడమే కాకుండా అనేకమంది చిన్న సన్నకారు రైతులు పండించుకున్న పంట నేరుగా మధ్యదళారులు లేకుండా వినియోగదారులకు అందుబాటులోకి వచ్చే కార్యక్రమం ఇది. డ్వాక్రా పొదుపు లక్ష్మి క్రింద ఈ రాష్ట్రంలో ఎక్కువ గ్రూపులున్నాయి. మొత్తం భారత దేశంలో ఏడు లక్షల మంది పొదుపు లక్ష్మి గ్రూపులుంటే ఆంధ్రరాష్ట్రంలో మూడు లక్షల ముప్పై రెండు వేలు అంటే యాభై శాతం ఆంధ్రరాష్ట్రంలోనే ఉన్నాయి. దీనిలో 48లక్షలమంది సభ్యులున్నారు. కార్పస్ ఫండ్, సేవింగ్స్ కలిపితే రు.809కోట్లు ఉన్న మాట వాస్తవము. ఇది చిన్న విషయం కాదు. ఆంధ్రరాష్ట్రంలో ఉన్న పొదుపు లక్ష్మి మహిళలు మొత్తం భారతదేశానికే ఆదర్శంగా ఉన్నారు. వాటర్

యూజర్స్ అసోసియేషన్సు ద్వారా ఈ రాష్ట్రంలో ఉండే నీటి వినియోగదారుల చట్టాన్ని ఇతర రాష్ట్రాల వారు అనుసరించేపరిస్థితి వచ్చింది. మొట్టమొదటిసారిగా వాటర్‌సెస్ కడుతున్నారు. రైతాంగం చెరువుల, మరమ్మత్తుల కోసం వారి భవిష్యత్తు కోసం వాటర్ సెస్ కడుతున్నారు. అధికారులు, రాజకీయ నాయకులు, కాంట్రాక్టర్ల పెత్తనం లేకుండా రైతు ప్రతినిధులకే చట్టం రూపొందించి, వారికి హక్కు కల్పించిన ఘనత ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వానిదేనని మనవి చేస్తున్నాను. ఎకరా ఆయకట్టుకు వంద రూపాయలు ఇచ్చి డెవలప్ చేశాము. వంద రూపాయలలో ముందు రు.75లు ఇచ్చాము. ఈ రోజు రు.25 లు ఇస్తున్నాము. ఆ విధంగా డెవలప్ చేశాము. ఈ రోజు వారు స్ట్రక్చర్స్ , షట్టర్సు, కట్టల రిపేరు, కాలువల రిపేరు కాని చేసుకునే పరిస్థితి రైతాంగానికి కల్పించాము. దీనికి సంబంధించి వాటర్ యూజర్స్ అసోసియేషన్‌ను చట్టాన్ని అభినందిస్తున్నాను. విలేజ్ ఎడ్యుకేషన్ కమిటీ గ్రామాలలో పేద పిల్లల చదువు కోసం కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నది.గతంలో టీచర్సు లక్షల రూపాయల శాలరీస్ తీసుకొని బడికి వచ్చేది లేనిది తెలియని పరిస్థితి వుండేది . గ్రామీణ విద్యా కమిటీలు ఏర్పాటు చేసిన తరువాత, పేద పిల్లల తల్లిదండ్రులతో కమిటీ ఏర్పాటు చేసిన తరువాత అనేక రకాలుగా పరిస్థితులు చక్కబడ్డాయి. ఈ రోజు కోట్లాది రూపాయలతో అనేక స్కూల్ బిల్డింగ్సు నిర్మాణం జరుగుతూ ఉంది. డిపెప్ పథకం క్రింద ముప్పై వేల స్కూల్ బిల్డింగ్సు నిర్మాణం జరుగుతున్నాయి. ఎస్ఎఫ్‌సి ద్వారా వేలాది స్కూల్ బిల్డింగ్సు నిర్మాణం జరుగుతూ ఉంటే, కాంట్రాక్టర్ల వ్యవస్థ దగ్గరకు రాకుండా విలేజ్ కమిటీల ద్వారా నిర్మాణం పూర్తి చేసే పద్ధతి మొట్టమొదటిసారిగి ఈ ప్రభుత్వం కల్పించింది. దీనిని వికేంద్రీకరణ అంటారు. డీసెంట్రలైజేషన్ ఆఫ్ పవర్ అంటారు. ఇంతకంటే ఇంకేమి కావాలి? లబ్ధిదారులకు పవర్సు ఇచ్చిన ప్రభుత్వం మొట్టమొదటిసారిగా చంద్రబాబు ప్రభుత్వమేనని మనవి చేస్తున్నాను.

వాటర్ షెడ్సు 1995లో ప్రారంభం అయితే ఈ రోజు ఏ ఏరియాలో వాటర్ షెడ్ ఏర్పాటు అయిందో దాని పరిధిలో ఉన్న గ్రామాలకు 20లక్షలు శాంక్షన్ చేసింది. చెక్‌డ్యామ్స్ , పెర్క్యులేషన్ ట్యాంక్స్‌కాని వాటర్ హార్వెస్ట్ స్ట్రక్చర్స్, కెనాల్స్ డీసిల్టింగ్ వాటర్ షెడ్ కార్యక్రమంలో మొక్కలు నాటడం జరుగుతున్నాయి. దీని వల్ల అనేక ఫలితాలు వస్తున్నాయి. అదేవిధంగా సిఎమ్‌ఇవై కూడా ఈ రాష్ట్రంలోని యువత కోసం రు.300కోట్లు ఖర్చు పెట్టిన ప్రభుత్వం చంద్రబాబుగారి ప్రభుత్వానిదేనని మనవి చేస్తున్నాను. తల్లుల కమిటీలు ఐసిడిఎస్ ప్రాజెక్టు క్రింద పేద పిల్లలు పౌష్టికాహారం కోసం అంగన్‌వాడీ బిల్డింగ్సు నిర్మాణం కోసం , పిల్లల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్న మాట వాస్తవము. తల్లుల కమిటీలు ఈ బిల్డింగ్సు నిర్మాణం చేసే పరిస్థితి కల్పించింది. ఎక్కడైనా, ఏదైనా పొరపాటు జరిగితే కాని యాక్షన్ తీసుకోవడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించడం హర్షణీయం . వనసంరక్షణ సమితులకు వస్తే లక్షలాది హెక్టార్ల భూమి బీడు భూములుగా ఉంటే ఫారెస్టు డిపార్ట్‌మెంట్ మెయింటెయిన్ చేయలేక పోతే, సాగు చేసుకోలేక బీడుగా ఉన్న భూములకు రూపకల్పన కల్పించింది. 6,575 వనసంరక్షణ సమితులు ఈ రాష్ట్రంలో ఉన్నాయి. ఈ వనసంరక్షణ సమితుల ద్వారా జాయింట్ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్ చేస్తున్నాయి. వీటిలో 16లక్షల 52వేల హెక్టార్ల భూమి కవర్ అయింది. డీగ్రేడెడ్ ఫారెస్ట్ 5లక్షల 28వేల హెక్టార్ల భూమి కవర్ అయింది. మొత్తం 21లక్షల 70వేల హెక్టార్ల భూమి వనసంరక్షణ సమితుల క్రింద సాగులోకి తెచ్చి, ప్రభుత్వం మొక్కలు, విత్తనాలు ఇచ్చి వాటికి కావాలసిన కల్టివేషన్ చేయడానికి మ్యాన్యూర్ ఇచ్చి, అక్కడ పనిచేసే సభ్యులకు కూలి ఇచ్చి, నూరు శాతం లబ్ధిదారులకు పంచిపెట్టే పరిస్థితి ఆంధ్రరాష్ట్రంలో ఉంది. ఇతర రాష్ట్రాలలో కేవలం ఆ ఫలితాలు 25 శాతం మాత్రమే ఇస్తుంది. ఈ రోజు మన రాష్ట్రంలో 13లక్షల మంది బెనిఫిషరీస్ ఈ పథకంలో లబ్ధి పొందుతున్నారు. దీనిలో ఆరు లక్షల మంది మహిళలున్నారు.

మ. 12.40

దీనిలో 50 శాతం కంపల్సరీ మహిళల ఎన్‌రోల్‌మెంట్ అవసరమని ఆ విధంగా రూపొందించడం జరిగింది. స్వాతంత్ర్యం వచ్చి 53 సంవత్సరాలు గడిచినా మనం యింకా 47 శాతం అక్షరాశ్యతలోనే వున్నాము. దాన్ని అధిగమించడం కోసం ఈ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది. బడ్జెట్‌లో రు. 4080 కోట్లు కేటాయించిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందని మనవి చేస్తున్నాను. డిపెప్ ఫేజ్ వన్ అండ్ టు క్రింద 28,278 స్కూల్ బిల్డింగ్స్ శాంక్షన్ కాగా అందులో 18,873 బిల్డింగ్స్ నిర్మాణం పూర్తయింది.

యస్‌యఫ్‌సి, ఇఎయస్, జన్మభూమి ద్వారా వేలాది స్కూల్ బిల్డింగ్స్ నిర్మాణం చేయడం జరిగింది. గతంలో స్కూల్ బిల్డింగ్స్ లేక పేదవారు పశువుల పాకల్లో, చెట్ల క్రింద, పుట్టల క్రింద పాఠాలు చెప్పించుకునే పరిస్థితి వుండేది. 30 వేల స్కూల్ బిల్డింగ్స్ నిర్మాణం చేసే పరిస్థితికి ఈ ప్రభుత్వం వచ్చింది. డిపెప్ క్రింద ఐదుసంవత్సరాల కాలంలో రు. 740 కోట్లు ఖర్చు చేసే పరిస్థితి వుంది. టీచర్స్ విషయానికి వస్తే ఐదు సంవత్సరాల కాలంలో ఒక లక్షా 5 వేలమంది టీచర్స్‌ను ఈ ప్రభుత్వం ఫిలప్ చేసిందని మనవి చేస్తున్నాను. గతంలో టీచర్స్ లేక విద్యార్థులు యిబ్బందులు పడేవారు. డబ్బు వున్నవారు హైదరాబాదులోనో, మద్రాసులోనో, బెంగుళూరులోనో వారి పిల్లలను చదివించుకుంటారు. డబ్బు లేని వారు ప్రభుత్వ పాఠశాలలకు పంపుతే టీచర్స్ వుండేవారు కాదు. ఆ పరిస్థితి నుండి బయటపడేందుకు ఒకలక్షా 5వేలమంది టీచర్స్‌ను రిక్రూట్ చేయడం జరిగింది. 50 వేలమంది విద్యా వాలంటీర్స్‌ను ఎపాయింట్ చేసుకునే హక్కును విలేజ్ ఎడ్యుకేషన్ కమిటీస్‌కు యివ్వడం జరిగింది.

పంచాయతీరాజ్ రోడ్స్ విషయానికి వచ్చినప్పుడు గ్రామీణ మారుమూల ప్రాంతాలకు కూడా రోడ్స్ వేయడం జరుగుతోంది. మంచినీటి కోసం 2000 - 2001 సంవత్సరంలో ఈ ప్రభుత్వం రు. 1541 కోట్లు ఖర్చు చేసిందని తెలియజేస్తున్నాను. యస్‌యఫ్‌సి క్రింద క్రొత్త స్కూల్ బిల్డింగ్స్ కొరకు రు. 60 కోట్లు యివ్వడమే కాకుండా రిపెయిర్స్ కోసం రు. 59 కోట్లు ఈ ప్రభుత్వం ఖర్చు చేసింది. 2001 - 2002 సంవత్సరంలో , రోడ్స్, డ్రింకింగ్ వాటర్ కోసం రు. 1200 కోట్లు ఖర్చు పెట్టబోతున్న మాట వాస్తవమని మనవిచేస్తున్నాను. నాబార్డ్‌లో ఆర్ఐడియఫ్ టు టు సిక్స్ వరకు రు. 435 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ప్రపంచబ్యాంకు నిధులతో మూడు జిల్లాలలో రు. 400 కోట్లతో 409 పనులు చేపడుతున్నారని మనవిచేస్తున్నాను. అదే విధంగా ఆర్ అండ్ బి ద్వారా అనేక రోడ్లు వేస్తున్నారు. అవసరం లేకుండా ఎక్కువ ఖర్చు చేస్తున్నారని వారన్నారు. యిన్‌ఫ్రాస్ట్రక్చర్ వుంటే పారిశ్రామికాభివృద్ధి జరుగుతుంది అని మనవి చేస్తున్నాను. స్టేట్ హైవే ప్రాజెక్ట్స్ కోసం ఎపి హజార్డ్ మిటిగేషన్ ప్రాజెక్ట్ క్రింద రు . 230 కోట్లు, ఎపిఇఆర్‌పి క్రింద రు. 369 కోట్లు, వివిధ పథకాల క్రింద మొత్తం రు. 2380 కోట్లు రోడ్స్ అండ్ బిల్డింగ్స్‌కు నాలుగైదు సంవత్సరాల్లో ప్రభుత్వం ఖర్చు చేస్తుంది.

ఆరోగ్యానికి సంబంధించి పేద ప్రజానీకం కోసం, వారికి ఆరోగ్య సేవలు అందించడం కోసం హెల్త్ సెంటర్స్, రిఫరల్ హాస్పిటల్స్ కొరకు బిల్డింగ్స్ తెలుగుదేశం ప్రభుత్వం శాంక్షన్ చేసిందనే విషయం మనవి చేస్తున్నాను. 650 ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌కు బిల్డింగ్స్ నిర్మాణం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. 6000 మది మెడికల్ ఆఫీసర్స్ మరియు పారా మెడికల్ స్టాఫ్‌ను శాంక్షన్ చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది. పేద ప్రజలకు ఆరోగ్యం, పక్కా గృహ నిర్మాణం, విద్య, వారికి ఒక పూట అయినా అన్నం పెట్టడం కోసం అనేక సబ్సిడీలు, యిన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు ఈ ప్రభుత్వం చేసింది. పేద ప్రజల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం పాటుపడుతోందని మనవి చేస్తున్నాను.

**( డా. ఎం..వి.కృష్ణారావు అధ్యక్ష స్థానంలో వున్నారు.)**

అపోజిషన్ లీడర్ గారు ఒకమాట చెప్పారు. కాంగ్రెస్ వారు అప్పు తెచ్చి నాగార్జునసాగర్, శ్రీశైలం డ్యాములను కడితే, ఈ తెలుగు దేశం ప్రభుత్వం వారు అప్పులు తెచ్చి స్నో, పౌడర్‌లకు ఖర్చు చేశారని వారన్నారు. అంతకంటే ఘోరం మరొకటి లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు ప్రపంచ బ్యాంకు నిధులను తెచ్చి, ఎస్టిమేషన్ కాస్ట్ కంటే రెండు వందలు శాతం ఎక్కువకు కాంట్రాక్టర్స్‌కు శాంక్షన్ చేసే వారు. ఈ రకంగా వేల కోట్ల ప్రజాధనాన్ని కాంట్రాక్టర్లకు కాంగ్రెస్ ప్రభుత్వాలు కట్టబెట్టాయని మనవి చేస్తున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం ప్రపంచబ్యాంకు నుండి కానీయండి , ఎక్స్‌టర్నల్ ఏజన్సీస్ నుండి కానీయండి, నాబార్డ్ నిధులు కానీయండి ఏ నిధులు తెచ్చినప్పటికీ కాంట్రాక్టర్స్‌కు 15 శాతం కంటే ఎక్సెస్ యివ్వడానికి వీలు లేదని రిస్ట్రిక్షన్స్ పెట్టడం జరిగింది. దీన్ని బట్టి ప్రజాధనం స్నో పౌడర్స్‌కు ఎవరు దుర్వినియోగం చేశారనేది విదితమవుతుందని తెలియజేస్తున్నాను. సైకిల్ మీద తిరిగే వారు బెంజ్ కారు మీద తిరుగుతోంది కాంగ్రెస్ వారు కాదా అని అడుగుతున్నాను.

బేస్‌లెస్‌గా ఆరోపణలు చేయడం న్యాయం కాదు. రఘువీరారెడ్డిగారూ, మీరు ఎంత మాట్లాడినా మీ ప్రభుత్వ హయాంలో వరల్డ్ బ్యాంక్ నిధులకు సంబంధించి 200 శాతం ఎక్సెస్ టెండర్స్ ఎలౌ చేసింది వాస్తవం . మా ప్రభుత్వంలో 15 శాతం కంటే ఎక్కువ ఎక్సెస్ ఎలౌ చేయని మాట వాస్తవమని మనవి చేస్తున్నాను.

లక్డావాలా రిపోర్ట్, 11 వ ఫైనాన్స్ కమిషన్ రిపోర్టు ఒకసారి చూడండి.

శ్రీ యన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, ఒక్క నిముషం అవకాశం యివ్వండి . వారు నా పేరు ప్రస్తావించారు.

ఛైర్మన్: చంద్రమోహన్ రెడ్డిగారు మాట్లాడిన తరువాత యిస్తాను.

శ్రీ యస్. చంద్రమోహన్ రెడ్డి: అధ్యక్షా, ఐదు నిముషాల్లో ముగిస్తాను. ఈ ప్రభుత్వం సబ్సిడీ బియ్యం కోసం, పేదలకు పక్కా గృహాల కోసం కోట్లాది రూపాయలను ఖర్చు చేసింది. లక్డావాలా రిపోర్ట్, 11వ ఫైనాన్స్ కమిషన్ రిపోర్టులను పరిశీలించినట్లయితే, ఈ రాష్ట్రంలో పేద ప్రజల జీవనప్రమాణాలు పెరిగిన విషయం అర్థం అవుతుంది. అందువల్లనే కేంద్రం నుండి ఎలకేషన్స్ తగ్గాయి. 11 వ ఫైనాన్స్ కమిషన్ రిపోర్ట్ కారణంగా ఈ రాష్ట్రానికి రావలసిన నిధులలో రు. 750 కోట్లు మనం కోల్పోయాము. కేంద్రం ఈ విషయంలో పునరాలోచించవలసిన అవసరం వుంది. పెర్‌ఫార్మెన్స్ బాగా వున్న స్టేట్స్‌కు ఎలకేషన్స్ తగ్గించి పీనలైజ్ చేయడం న్యాయం కాదు. దీన్ని పునరాలోచన చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. సోదరీమణి మాట్లాడుతూ శాంతిభద్రతలకు సంబంధించి టెర్రరిస్ట్ యాక్టివిటీస్, ఫ్యాక్షనిజం గురించి చెప్పారు. నేను ఒక విషయం మనవి చేస్తున్నాను. ఇంకా కొంతమంది ఫ్యాక్షనిజాన్ని నమ్ముకొని రాజకీయాల్లో కొనసాగుతున్నారు. వారు మనసు మార్చుకోవలసిన అవసరం వుంది. ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మతసామరస్యాన్ని కాపాడుకోగలిగాము. మతసామరస్యం నూటికి నూరుపాళ్లు ఈ రాష్ట్రంలో వర్ధిల్లుతోంది.

ప్రతిపక్ష నాయకులు తమ బడ్జెట్ స్పీచ్‌లో వందమంది దేశాధినేతలను ఈ రాష్ట్రానికి తీసుకువచ్చినా ఫలితం శూన్యం అని అన్నారు. నిన్నగాక మొన్న జరిగిన పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌కు 50 దేశాల ప్రతినిధులు వస్తే దాన్ని కూడా విమర్శించారు ప్రతిపక్షాల వారు అని మనవి చేస్తున్నాను. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మన రాష్ట్రానికి, మన రాష్ట్ర ముఖ్యమంత్రికి ఖ్యాతి వుంది కాబట్టే యితర దేశాల నుండి మన రాష్ట్రానికి యితరదేశాల అధినేతలు వచ్చే పరిస్థితి వుందని మనవి చేస్తున్నాను. గతంలో 40 సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనను పరిశీలిస్తే తెలుగువారున్నారని,వ ఆంధ్రప్రదేశ్ వుందని పొరుగు రాష్ట్రాలకు కూడా తెలియని పరిస్థితి వుండేది. నార్త్‌కు పోతే మద్రాసీలు అనే పరిస్థితి అప్పట్లో వుండేది. ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం వుందని, ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు వున్నారని మనకు గుర్తింపు వచ్చింది. ఇది ఆంధ్ర ప్రజలకు గర్వకారణమని మనవి చేస్తున్నాను.

కేంద్రప్రభుత్వ పథకాల విషయానికి వచ్చినప్పుడు అనేక కార్యక్రమాలను కేంద్రం ప్రకటించడం జరుగుతోంది. అంత్యోదయ అనే కార్యక్రమాన్ని పెట్టింది. 1991 జనాభా లెక్కలను తీసుకొని ప్రతి వెయ్యిమంది జనాభాకు 10 కార్డుల చొప్పున అంత్యోదయ పథకం క్రింద మూడున్నర రూపాయలకు కిలో బియ్యం యివ్వడానికి కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు జనాభా పెరిగింది. 1991 జనాభా లెక్కల ప్రకారం వెయ్యిమందికి పది కార్డులు అంటే, వందమందికి ఒక కార్డు చొప్పున కిలో బియ్యం మూడున్నర రూపాయలకు యిస్తే అది పేదలకు ఎంతవరకు ఉపయోగపడుతుంది అని అడుగుతున్నాను. నూటికి 40 నుండి 50 మంది పేదరికానికి దిగువన వుంటే ఒక శాతం పేదలకు కార్డులను యివ్వడం వల్ల ఉపయోగం వుండదు. అలాగే అన్నపూర్ణ పథకం పెట్టారు. ఈపథకం క్రింద పది కిలోల బియ్యం నెలకు చొప్పున ఉచితంగా యిస్తామని ఒక శాతం మందికి

కార్డ్సు యివ్వడం జరిగింది. కొంతకాలం ఆ రకంగా యిచ్చి ఆపివేశారు. మరలా యిస్తామని అంటున్నారు. అంత్యోదయ, అన్నపూర్ణ, ఈ రకంగా అనేక రకాల పథకాలు పెట్టే బదులు రాష్ట్ర ప్రభుత్వంతో ఆలోచన చేసి , వారి సలహాలు తీసుకొని పేదప్రజానీకం కోసం కాంప్రెహెన్సివ్ స్కీమ్స్ ఒకటో , రెండో పెడితే సరిపోతుంది. దీనికి సంబంధించి కేంద్రప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం వుంది.

మ. 12.50

ఈరోజు అవినీతి గురించి అనేక రకాలుగా మాట్లాడుతున్నారు. బడ్జెటు స్పీచిలో ప్రతిపక్షనాయకులు మాట్లాడేరు అవినీతి గురించి. వాళ్ల పార్టీ అధికారంలో ఉన్నపుడు వారిచ్చిన స్టేట్‌మెంట్సు, వాళ్ల నాయకులు, ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రుల గురించి ప్రజలు మరచిపోలేరు. ఈరోజు ఒక విషయం తెలియజేస్తున్నాను. ఎన్‌టి రామారావు గారి వారసుడు ఈనాడు చంద్రబాబునాయుడు గారు. ఆనాడు సినిమా ప్రపంచంలో ఎదురులేకుండా హీరోగా ఉన్న ఆయన ఒక గంట నటించి లక్షలాది, కోట్లాది రూపాయలు వచ్చే ఆదాయాన్ని కాలదన్నుకుని వారొచ్చారు. రాజకీయాలలోకి కోట్లాది రూపాయలు కాదనుకుని రామారావు గారు వచ్చారు. ఈరోజు ఎన్టీ రామారావు గారి వారసుడు చంద్రబాబునాయుడు గారు. ఈరోజు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించగలిగే సత్తా కలిగి ఉన్నవాడు. మీ నాయకులు, ముఖ్యమంత్రులు, దేశానికి ప్రధానమంత్రులుగా వారిని పంపిస్తే, నంద్యాలలో పోటీ లేకుండా చూసి పంపిస్తే, చివరికి కోర్టుల చుట్టూ తిరిగి, జైళ్ల నుంచి బెయిల్సు గురించి తిరిగే పరిస్థితి వచ్చింది. ఆయన వారసుడైన ఆయన కుమారుడు అధికారంలో లేకపోయినా ప్రజాధనం కొల్లగొట్టే అవకాశం లేకపోయినా, ఏదో విధంగా డబ్బు సంపాదించాలనే ఆశతో రాఘవేంద్రస్వామి పేరు చెప్పి రూ.2 కోట్లు సంపాదించి, బెయిలుకోసం కోర్టుల చుట్టూ తిరిగే వారసత్వాన్ని సంపాదించుకున్నారు. మీ వారసత్వం అది, మా వారసత్వం ఇది. తేడా ఇది.

అందుకే, డబ్ల్యు.టి.ఓ. వరల్డు ట్రేడ్ ఆర్గనైజేషను 'గేట్' మీద సంతకం పెట్టింది కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు. ప్రతిపక్షనాయకులు మాట్లాడుతూ డబ్ల్యు.టి.ఓ. అగ్రిమెంటు కాన్సిల్ చేసుకోమని అన్నారు. సంతకం పెట్టి, ప్రపంచ దేశాల ఒప్పందం ప్రకారం వీళ్లు చేశారు. కాన్సిల్ చేసేది ఈ ప్రభుత్వమా? ప్రధానమంత్రులు మారితే ఒప్పందాలు మారిపోతాయా? ముందు చూపు లేకుండా నిర్ణయాలు తీసుకున్నారు. అభివృద్ధి చెందిన దేశాలైన జపాన్, సౌత్ కొరియా, కొలంబియా, చైనా వంటి దేశాలలో 25 శాతం నుంచి 75 శాతం వరకూ సబ్సిడీ ఉంటే, ఈరోజు డబ్ల్యుటిఓ ప్రకారం డెవలప్డ్ కంట్రీస్ 5 శాతం తగ్గించాలి. డెవలప్డ్ కంట్రీస్ 10 శాతం సబ్సిడీ ఇవ్వలేని విధంగా కండిషన్. మన ఇండియాలో 3 శాతం కూడా పరిస్థితి ఇచ్చే పరిస్థితి లేదు. వాళ్లకున్న టెక్నాలజీ, ఫెసిలిటీస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మనకు లేదు. ఏమీ లేకుండా ఈ ఒప్పందం మీద సంతకం పెట్టిన ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెసు ఈ రోజు దీనికి బాధ్యత వహించాలి. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని గురించి సీరియస్‌గా ఆలోచించాలి. నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు చేయాలి. మన రాష్ట్రం ఉత్పత్తి చేసే ఉత్పత్తులను ఎవరైనా దిగుమతి చేసుకోవాలంటే టాక్సెస్ పెంచాలి. దీని విషయం సీరియస్‌గా ఆలోచించాలి. కొన్ని పుకార్లు పుట్టేయి, చైనా బియ్యం వచ్చేశాయి, 1.25 బ్యాటరీ సెల్సు వచ్చేశాయి అంటూ పుకార్లు వచ్చేశాయి. దీని వల్ల ఉత్పత్తిదారులైన 70 శాతం రైతాంగం ఆందోళనకు గురవుతున్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే తగు చర్యలు తీసుకోవడం అత్యవసరం.

ఇకపోతే, ఎనర్జీ. ఎనర్జీ విషయంలో పది రాష్ట్రాలు హౌస్ కమిటీతో తిరిగాము. ఎక్కడా ఏ రాష్ట్రమూ వేలాది రూపాయలు సబ్సిడీ ఇచ్చే పరిస్థితి లేదు. రూ.2,800 కోట్లు బడ్జెటులో కేటాయించాము. ఇంతకు ముందే చెప్పారు, కాంగ్రెసు పార్టీ స్పోక్స్‌మన్, ఆంధ్రప్రదేశ్‌లో ఎనర్జీ అల్లకల్లోలం గా తయారవుతోందని. వెస్టుబెంగాల్‌లో 35 నుంచి 45 శాతం, ఒరిస్సాలో 50 శాతం, గుజరాత్‌లో 34 శాతం, ఏ అగ్రికల్చర్ కనెక్షనూ లేకుండా కేవలం కమర్షియల్ కనెక్షన్సు కలిగిన ఢిల్లీలో 50 శాతం నష్టాలున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 36 శాతం నుంచి 37 శాతం వరకూ ఉన్నాయి. దేశవ్యాప్తంగా ఎనర్జీ విషయంలో క్రైసిస్ వస్తే, అన్ని రాష్ట్రాలూ

చూస్తున్నాము, కేంద్రప్రభుత్వం కూడా ఫేస్ చేస్తున్నది. దాదాపు లక్ష మెగావాట్లు అదనంగా ఉత్పత్తి పెంచవలసిన అవసరం ఉందని, దేశంలో ఒక పోలసీ ఎవాల్వ్ చేయాలని ప్రధానమంత్రి స్వయంగా ప్రకటన చేశారు. ఈరోజు పరిస్థితులు ఈ విధంగా ఉంటే ఉచితంగా కరెంటు ఇస్తామని కాంగ్రెసు నాయకులు వాగ్దానం చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెసు ప్రభుత్వం ఉంది, కర్ణాటకలో, మధ్యప్రదేశ్‌లో, ఢిల్లీలో వారి నాయకులను ఒప్పించి, కావాలంటే కరెంటు అక్కడ ఉచితంగా ఇవ్వవచ్చును. కాని ఇక్కడ వాగ్దానాలు చేయడం కరెక్టు కాదు.

వారి స్పోక్స్‌మన్ రోజూ మాట్లాడతారు. జుట్టూ జుట్టూ ముడి వేసే కెపాసిటీ వారికుంది ఆయనకు మాత్రం నెత్తి మీద జుట్టు లేకపోయినా. ఇటువంటి వారిని స్పోక్స్‌మన్‌గా పెట్టుకుంటారు.

ఈ బడ్జెట్‌లో పన్నులు అధికంగా రాబట్టుకోడానికి ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించాలి. సర్వీస్ సెక్టారులో రిసోర్సెస్ మొబిలైజు చేసుకునే అవకాశాలు ఎక్కడున్నాయో వాటిని పరిశీలించాలని మనవి చేస్తున్నాను.

కార్పొరేట్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్స్‌గాని, అలాగే మెడికల్ ఇనిస్టిట్యూషన్స్, ఐ.టి. ఇనిస్టిట్యూషన్సు గాని ఇంకా ప్రభుత్వానికి ఆదాయం రావడానికి అవకాశాలు ఎక్కడున్నాయో ఆలోచించాలి. పారిశ్రామికవేత్తలు, ఇన్ఫోసిస్ నారాయణమూర్తి గారు ఈ విధంగా సలహా ఇచ్చారు.

1983 నుంచి ఈ రాష్ట్రంలో 5 సార్లు ఎన్నికలు జరిగితే అందులో 4 సార్లు ప్రజలు తెలుగుదేశానికి పట్టం కట్టారు. ఒకసారి పొరబాటున కాంగ్రెసుకు అవకాశం ఇచ్చారు. మరొకసారి అవకాశం ఇవ్వకుండా వారికి మీ సత్తా చూపించారు. ఈరోజు, భవిష్యత్తులో కూడా తెలుగుదేశం పార్టీకి ప్రజలు మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. 1994లో ఈ ప్రతిపక్షనాయకులు ఆనాడు పార్లమెంటు సభ్యులుగా ఉండి స్వయంగా స్టేట్‌మెంటిచ్చారు, రాష్ట్రంలో కాంగ్రెసు ప్రతిష్ట దిగజారిపోయిందని, స్వయంగా స్టేట్‌మెంటిచ్చారు. 1994లో, 1999లో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టారు ప్రజలు. భవిష్యత్తులో మీ మీద నమ్మకం పెట్టుకుని ప్రతిష్ట దిగజారిపోకుండా ఉండడానికి తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టారు. ఈరోజు ఈ రాష్ట్రం అనేక రకాలుగా అభివృద్ధి చెందుతోంది. పేద ప్రజానీకం జీవనప్రమాణం పెరిగింది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, దిగుబడి, లిటరసీ పెంచి, అక్షర సంక్రాంతి వంటి కార్య క్రమాలు ఏర్పాటు చేస్తున్నాము. వీటన్నింటినీ ప్రజలే ఒప్పుకున్నారు. రాష్ట్రం అభివృద్ధిని చూసి, పాజిటివ్ ఓటు ఇచ్చి రెండవ సారి కూడా ఈ నాయకుడే కావాలని కోరుకుంటున్నారు. ఇతర రాష్ట్రాల కాంగ్రెసు నాయకులు, కేంద్రస్థాయి నాయకులు చంద్రబాబునాయుడు గారిని' హార్డు వర్కింగ్ సిఎం' అని, సి.ఇ.ఓ. అని పొగుడుతున్నారు. ఇతర దేశాల నాయకులు కూడా ఈ రాష్ట్రాన్ని గుర్తించే పరిస్థితి వచ్చింది. కాని కాంగ్రెసు నాయకులకు మాత్రం కనిపించలేదు. వారి కళ్లు తెరిపించాలంటే భగవంతుడే చేయాలి. మంచి నిర్మాణాత్మకమైన ప్రతిపక్ష పాత్రను పోషించే మార్పును తేవాలని కోరుకుంటూ ఈ బడ్జెటు పట్ల హర్షం వెలిబుచ్చుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :– అధ్యక్షా, I really pity ఎందుకంటే పాపం ఆయన ఎంతో కష్టపడి పనిచేస్తున్నాడు, ఆయనకు మంత్రి పదవి ఇవ్వకుండా కోట్లాది రూపాయల డబ్బిచ్చినవారికి మంత్రి పదవులిచ్చారు. దయచేసి ఆలోచించండి. వరల్డు బ్యాంకులో ..

CHAIRMAN: No, you have already made an allegation.

మ.1 .00

శ్రీ ఎస్. చంద్రమోహన్ రెడ్డి : టిడిపి లో డబ్బులకు స్థానం లేదు . పర్మెనెంట్‌గా మంత్రులు ఒకరే వుండాలని రాసి

పెట్టలేదు .  డబ్బులు  వున్నంత మాత్రాన మంత్రిపదవి  రావాలనీ  లేదు .  కాంగ్రెస్‌పార్టీలో  90  శాతం  డబ్బులు  ఉన్నవారికే మంత్రిపదవి  వస్తుంది .   టిడిపి లో  అటువంటి  పరిస్థితి  లేదని  తెలియజేస్తున్నాను .

శ్రీ ఎస్. చంద్రమోహన్ రెడ్డి  :  టిడిపి లో  డబ్బులకు స్థానం  లేదు .   పర్మినెంట్‌గా మంత్రులు  ఒకరే  వుండాలని  రాసి పెట్టలేదు .   డబ్బులు  వున్నంత మాత్రాన మంత్రిపదవి  రావాలనీ  లేదు .  కాంగ్రెస్‌పార్టీలో  90  శాతం  డబ్బులు  ఉన్నవారికే మంత్రిపదవి  వస్తుంది .   టిడిపి లో  అటువంటి  పరిస్థితి  లేదని  తెలియజేస్తున్నాను .

శ్రీ  ఎన్  రఘువీరా రెడ్డి  :    వరల్డ్ బ్యాంకుకు సంబంధించి  ఒక మాట  చెప్పారు .   మేము వచ్చినప్పుడు  10 శాతానికి  తెచ్చాము .  వారు వచ్చిన  తరువాత  30 . 5 శాతానికి  తెస్తున్నారు .

శ్రీ ధర్మాన  ప్రసాద రావు  (నరసన్నపేట) :    ధన్యవాదాలు  అధ్యక్షా,  ఈరోజు  బడ్జెట్ మీద  జరుగుతున్న  జనరల్ డిస్కషన్ మీద,  అపోజిషన్  నుండి  వైండప్ చేసేదానికి   తమరు  నాకు  అవకాశం  ఇచ్చినందుకు  ధన్యవాదాలు తెలియజేస్తూ, గతంలో  ఎవరో  ఒక కవి  ' ధనమేరా  అన్నిటికీ  మూలం '  అని  రాశారు .  చాలా పాప్యులర్  అయింది  అది .  గ్రామగ్రామానికి అనుకుంటూ  వుండేవారు .   అది  ఈనాడు  ' రుణమేరా   అన్నిటికీ మూలం  ' అంటున్నారు  మన ముఖ్యమంత్రిగారు బడ్జెట్  మొత్తం  చదివిన తరువాత    అప్పు   దీనికి  కారణం  అని  తప్ప  ప్రత్యేకంగా  ఈ  బడ్జెట్‌మీద  మాట్లాడడానికి  ఏమీ లేదు .  ఈ  పరిస్థితిలో  ఈ బడ్జెట్‌మీద  మాట్లాడే   అవకాశం  నాకు  కలిగినందుకు  చింతిస్తున్నాను .    బడ్జెట్  ఒకసారి చూచిన  తరువాత  పాలు, నీళ్లు  బాగా  కలిసిపోతాయి .    రాష్ట్రంలో  పోలీసులు,  టిడిపి  కార్యకర్తలు బాగా  కలిసిపోయారు . బడ్జెట్‌లోని  ˇ  ఫిగర్స్ , అబద్ధాలు      ఈ విధంగానే కలిసిపోయి,  విడదీయలేని  బంధంగా  ఏర్పడింది .   ఈ శాసనసభలో ఈనాడు  ప్రవేశపెట్టబడిన  బడ్జెట్,  ఆర్థిక శాఖ మంత్రిగారికి  చాలా  చెడ్డపేరు తెచ్చేదిగాను, చిరస్థాయిగా అవమానకరమైన బడ్జెట్‌ను  ప్రవేశపెట్టిన  వ్యక్తిగా,  గౌరవ  ఆర్థిక శాఖమంత్రిగారు మిగిలిపోతారని  నా అభిప్రాయం .   ' అప్పుచేసి  పప్పుకూడు 'వంటి  సామెతలు  పూర్వం ఉండేవి .    ' అప్పుల  అప్పారావు  ' అనే  సినిమా  రిలీజ్  అయింది .  ఒకవేళ  అది  ఇప్పుడు రిలీజయితే,  ఈ  బడ్జెట్ నుండి  ఆ సినిమాకు   చక్కని  ప్రచారం లభించి  ఉండేది .    ఏది  ఏమైనా    ఈ బడ్జెట్‌కు సంబంధించి  పత్రికలలో చదివి,  గౌరవసభ్యులు  ప్రసంగాలు  విన్న  తరువాత   రాష్ట్రంలో  ఉండే  ప్రజానీకం  ఎవరూ  సంతోషించే అవకాశం  లేదు .    రాష్ట్రప్రభుత్వానికి  అప్పులు  ఇచ్చే  సంస్థలు  తప్ప  అభినందించేవారు,  ఒక్కరూ  రాష్ట్రంలో  ఉండరనే విషయం గట్టిగా చెప్పదలచుకున్నాను .

విజన్  2020 ని దృష్టిలో  పెట్టుకుని  గత సంవత్సరం   బడ్జెట్  ప్రొజెక్షన్‌ను  మన ముందు  పెట్టారు .   మాట్లాడితే అధికారపార్టీకి   సంబంధించిన   గౌరవ  మంత్రులుగానీ,   శాసనసభ్యులు   గానీ ముఖ్యమంత్రిగారు   2020   విజన్‌కు అనుగుణంగా  రాష్ట్ర పరిపాలన కార్యక్రమాలు  ప్రణాళిక  ఉన్నాయని చెబుతున్నారు .   నాకయితే  ఎక్కడా  కనిపించడంలేదు . ఏ  పరిస్థితిలో  చూచినా  విజన్ 2020లో  పెట్టుకున్న  లక్ష్యాలు  కేవలం  10  శాతానికి  కూడా  చేరే  అవకాశం  కనిపించడంలేదు .  దీంట్లో  ఈ  సంవత్సరం  బ్రహ్మాండంగా  చెబుతున్నారు .  ప్లాన్ ఔట్‌లే రు . 8248 కోట్లు,  రాష్ట్ర స్వంత వనరుల నుండి  రు 400 కోట్ల చిల్లర  దీనికి  జోడించి  రు  8900 కోట్లు   ప్లాన్ ఔట్‌లే పెడతామని  అంటున్నారు .   దీనిపై  డిస్కస్  చేయడానికి కూడా  మనసురావడంలేదంటే,  గత సంవత్సరం  చూశాము .   ఏ సందర్భంలో  కూడా   బడ్జెటఫిగర్ మీద  ఒక్కసారి  కూడా ప్రభుత్వం  ప్లాన్  ఔట్‌లే  ఇచ్చిన  తరువాత  దానిమీద  నిలబడి  ఉందని  చెప్పలేకపోతున్నాను .  అప్రూవ్  చేసిన  ఫిగర్స్  ఏ విధంగానూ  అచీవ్  కాలేదు .   ఏ విధంగా  ఈ  ఫిగర్స్‌ను  నమ్మాలి  ?  ప్రజానీకం  ఎట్లా నమ్ముతారు  ?  1999 –2000 సంవత్సరానికి  రు  5490 కోట్లు చూపించి  సుమారు  రు  900 కోట్లు  అందులో  తక్కువ ఖర్చుచేసి  సంవత్సరం  గడిపారు . బడ్జెట్ ముందు  ప్రతిపక్షాలు  సలహా చేసిన  తరువాత,  సూచనలు  ఇచ్చిన  తరువాత  ముఖ్యమంత్రిగారు,  ఆర్థిక మంత్రిగారు

బ్రహ్మాండంగా చెప్పారు . ఎవరికీ అమలుచేయడం తెలియదు మీరు చేసి చూపుతామని చెప్పారు . సంవత్సరం గడిచింది . రు 900 కోట్లు లోటు చూపి మీరు ఈనాడు ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను ఏవిధంగా నమ్మాలి ? ఆర్థిక పరిస్థితిలో అంతకంటే కూడా దివాళా తీశారు . దౌర్భాగ్యస్థితికి చేరి ప్లాన్‌లో 90 శాతం అప్పుల మీద ఆధారపడ్డారు . అప్పు ఎవరు ఇస్తారు ? ఇంకా ఇచ్చే పరిస్థితి రాష్ట్రానికి ఉందా ? ఇష్టానుసారం అప్పులు తెచ్చిన తరువాత, బ్యాంక్రప్ట్ అయిన తరువాత , గ్రామాలలో చిన్నరోడ్డు కంట్రాక్టుకు ఇస్తే, ఆ కంట్రాక్టరు మంత్రిగారు బ్రతిమిలాడినా, జిల్లా కలక్టరు బ్రతిమిలాడినా, ఇంజనీరింగ్ అధికారులు బ్రతిమిలాడినా చేసే పరిస్థితి లేదు . ఎందుకంటే ప్రభుత్వం అతనికి పేమెంట్ చేసే పరిస్థితి లేదు కనుక . రు 30 వేల కోట్లు ఇప్పటికే అప్పు తెచ్చిన తరువాత ఇంత పెద్దమొత్తం బయటనుండి తెస్తారనే నమ్మకం లేదు .

తరువాత అన్నింటికంటే ప్రధానమయిన బడ్జెట్ శాంక్టిటీ గురించి ఒక విషయం ప్రస్తావన చేయాలని అనుకుంటున్నాను.ఆంధ్రప్రదేశ ప్రభుత్వం ఇచ్చిన ఎకౌంట్స్ ప్రకారం, ఇక్కడ ఒక ఉదాహరణ చెబుతాను . ఇందులో 1999-2000 సంవత్సరానికి అగ్రికల్చర్‌కు ఇచ్చిన మొత్తం రు 372 కోట్ల 89 లక్షలు ఉంది . ఖర్చుచేసిన యాక్చుయల్ ఎక్స్‌పెండిచర్ రు 249 కోట్ల 59 లక్షలు ఉంది . సుమారు రు 123 కోట్లు మిగిల్చారు . ప్రభుత్వం కొన్ని సందర్భాలలో ఆటుపోట్లు వచ్చినపుడు చేయవచ్చు . 200 మంది శాసనసభ్యులు ఒక సభలో కూర్చుని సుదీర్ఘంగా ఇన్ని గంటలు చర్చించి, ప్రతి నిముషానికి రు 5 వేలు ఖర్చవుతోందని లెక్కలు చెబుతున్న మీరు అంత సమాచారం తీసుకున్న తరువాత , ఒక అభిప్రాయానికి వచ్చిన తరువాత కూడా డిపార్ట్‌మెంటల్ హెడ్స్‌ను ఒకదాని నుండి ఇంకొకదానికి మారుస్తున్నారు . మరి ఎందుకు శాంక్షన్ చేసినట్లు ? దీనిని మీరు అమలు చేస్తారనే నమ్మకం ఏమిటి ? ఒకటి కాదు, మీరు ఇచ్చిన ఎమౌంట్లు, ప్రతి డిపార్ట్‌మెంట్‌లో కూడా మీరు చేస్తున్న చర్యలు రాష్ట్రప్రజానీకాన్ని, శాసనసభను అవమానించినట్లు కాదా అని అడుగుతున్నాను . ప్రతి సందర్భంలో ఏదయితే ఫిగర్స్ చూపి, ఇని వందల కోట్ల రూపాయలు అంటే ప్రజలు ఉబ్బి తబ్బిబ్బు అవుతున్నారు . ఇప్పుడు 6 సంవత్సరాత తరువాత వారికి తెలిసింది . ఇవన్నీ కూడా బిల్లుల క్రింద మారుతుంది తప్ప ఏనాడూ ప్రజానీకానికి ఎస్టాబ్లిష్ కాలేదు . అప్పుల గురించి మొన్న మా నాయకులు స్పష్టంగా చెప్పారు . గతంలో వున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అప్పు చేసింది . రాష్ట్రప్రభుత్వం రీపే చేయదలచుకున్నప్పుడు అందులో తెచ్చిన అప్పు ప్రొడక్టివిటీ వున్న యాక్టివిటీ మీద పెట్టుబడి పెట్టడానికి అప్పు తేవాలని దేశంలోని అని రాష్ట్రాలు పనిచేస్తున్నాయి . శాసనసభలో మీకు చెబుతున్నాము, ప్రజానికానికి కూడా తెలియజేయదలచుకున్నాము . మీరు తెచ్చిన అప్పులు 40 వేల కోట్ల రూపాయలలో మీరు క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ మీద పెట్టింది ఎంత ? దీనికి ప్రభుత్వం నుండి సరైన జవాబు రాలేదు . మీరు ఇచ్చిన ఎకౌంట్స్ చూస్తే 1995 నుండి ఇప్పుడు మీరు ప్రాజెక్ట్ చేసిన ఫిగర్‌తో కలిపి చూస్తే క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ కేవలం 51 శాతం మాత్రమే వచ్చింది .

మ.1.10

నిజంగా ఇది పెట్టినప్పటికీ కూడా క్యాపిటల్ ఎక్స్‌పిండచర్ 51%కు వచ్చింది అంటే, మిగతా 51% కేవలం అధికారం నిలబెట్టుకోవడానికి అవసరమైన కార్యక్రమాలే. దుర్వినియోగం చేసారని, ఇది క్షమించరాని పాపమని, భవిష్యత్ తరాల వారు, ఈ రాష్ట్రాన్ని ముందు ముందు పరిపాలించేవారు, ఈ ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను అనుభవించేవారు మిమ్మల్ని క్షమించగలరా అని అడుగుతున్నాను. దానికి సమాధానం స్పష్టంగా చెప్పకుండా, తమిళనాడులో అప్పులు తెచ్చారు, వెస్ట్‌బెంగాల్‌లో అప్పులు తెచ్చారు, ఇంకా ఇతర రాష్ట్రాలలో ఈ విధంగా అప్పులు తెచ్చారని ముఖ్యమంత్రిగారు చెబుతారు. వారు తెచ్చిన అప్పులకు క్యాపిటల్ ఎక్స్‌పిండిచర్‌ను చూడండి, మన క్యాపిటల్ ఎక్స్‌పిండిచర్ చూడండి. ఇంత ఘోరమైన పరిస్థితి దేశంలో ఏ రాష్ట్రానికీ ఎప్పుడూ లేదని, ఎప్పుడూ రాదని, ఈ ప్రభుత్వం క్షమించరాని నేరం చేసిందని స్పష్టంగా తెలియజేస్తున్నాను.

ఇక అసెట్స్ లయబిలిటీస్ రేషియోను ఒకసారి చూస్తే ఈ ఫిగర్స్ ఎవరికైనా ఆధారం. కాంగ్రెస్ ప్రభుత్వం వున్నపుడు ఈ ఫిగర్స్‌ను చూస్తే, 1.01: 1.0 రేషియోలో వున్నటువంటిది ఈనాడు అది 0.45: 1.0 రేషియోకి దిగజారింది. ఇది చాలా ఘోరమైన దిగజారుడుతనం. దీనికి సంబంధించి ఆర్థిక మంత్రిగారు తరువాత సెలవిస్తారని ఆశిస్తున్నాను. పాత అప్పుల పర్సంటేజ్ ఒకసారి చూసినట్లయితే, మనకు వున్న సమాచారం ప్రకారం ఇప్పటి వరకు వడ్డీ 17.49% వుంటే, ఈసారి 19.64% పెరుగుదలకు వచ్చిందని అంటున్నాము. ఎవరైనా ఇల్లీగల్‌గా వడ్డీ వ్యాపారం చేసే వడ్డీ వ్యాపారస్తుల దగ్గర మనం ఆ రేటులో అప్పులు తీసుకునస్తాం. కాని ఫ్యూచర్ గురించి ఎంతో గొప్పగా ఆలోచనలు చేస్తున్న ముఖ్యమంత్రిని కలిగిన ఈ రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న దానికీ ఈ వడ్డీలు సమంజసమా అని నేను అడుగుతున్నాను. ఇది దివాళాకోరుతనం అవునా, కాదా, దీని వెనుక వున్న మతలబు ఏమిటని అడుగుతున్నాను. దీనిని క్లారిఫై చేయమంటే, విషయాన్ని పక్కదోవ పట్టించి, ప్రజలకు కాని, మాకు కాని, అయోమయం సృష్టించడం తప్పు కాదా అని అడుగుతున్నాను. చాలా సందర్భాలలో అప్పుల గురించి ప్రతిపక్ష పార్టీలు ఇస్తున్న సలహాల గురించి ముఖ్యమంత్రిగారు చాలా సింపుల్‌గా చెబుతారు. అప్పులు మాకు చాతనైనవి మేము తెస్తున్నాము, ఇంతకంటె తక్కువ వడ్డీకు అప్పులు ఇచ్చే సంస్థలు వుంటే మీరు తెండి అని చెబుతారు.

ముఖ్యమంత్రిగారిని నేను అడుగుతున్నాను. మీరు ఒక పని చేయండి. ఇటీవలి కాలంలో శ్రీకాకుళం జిల్లాలో ఒక పత్రిక ప్రకటించింది. ఆ పత్రిక 'ఈనాడు'. చాలా మంది ''తెలుగుదేశానికి సంబంధించిన మంత్రులూ, పార్లమెంటు సభ్యులూ, శాసన సభ్యులూ 0.50% వడ్డీకి అప్పులు ఇస్తారు, సంపాదించిన డబ్బులు ఎక్కడ పెట్టాలో తెలియక'' అని వ్రాసింది. సహజంగానే 'ఈనాడు' పత్రికను మీరు అఫిషియల్ గెజెట్ క్రింద ట్రీట్ చేస్తున్నారని ప్రజలందరూ అనుకుంటున్నారు. మన రాష్ట్రానికి సంబంధించి, రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి, గౌరవనీయులైన రామోజీరావుగారు చాలా మంచి సలహాలు ఇదివరకు ఇచ్చారు కాబట్టి దయచేసి మీరు ఆ జాబితాను ఒకసారి అడగండి. ఎవరివద్ద అయితే కోట్లాది రూపాయల నిధులు రు.0.50%కు దొరుకుతాయో, వారిని అడగండి.

మేము సూచన చేస్తున్నాము. ఈనాడు ప్రపంచ బ్యాంకుకు వెళ్లి 'ఉల్ఫెన్‌సన్'ను అడగవలసిన అవసరం లేదు, తెలుగు 'ఉల్ఫెన్‌సన్'లు మన రాష్ట్రంలో వచ్చారు. రు.40,000/- కోట్లు ఎక్కడకి పోయాయి, ఎక్కడకు పోయాయని అందరూ అనుకుంటుంటే, ఈనాడు మనకు అర్థమవుతోంది. అర్థ రూపాయికి అప్పు ఇవ్వడానికి తెలుగుదేశం ఉల్ఫెన్‌సన్‌లు రాష్ట్రంలో తయారయ్యారని అర్థమవుతోంది. దయచేసి ముఖ్యమంత్రిగారూ, ఆ జాబితాను చూసి, వారి దగ్గరకు అప్పుకు వెళ్లండి. ఎందుకంటే, మేము దర్యాప్తు చేయించమంటే చేయించరు, సి.బి.ఐ. ఎంక్వైరీ వేయించమంటే అందుకు ఒప్పుకోరు. ఆ విషయాన్ని తప్పు దారి పట్టిస్తారు. కనీసం రాష్ట్ర ప్రభుత్వానికి అర్థ రూపాయి వడ్డీతో అప్పులు వచ్చినట్లయితే, కొంత ప్రయోజనం కలుగుతుంది కాబట్టి ఆ తెలుగు ఉల్ఫెన్‌సన్‌లను పట్టుకోవాలని మనవి చేస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం)

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ప్రధానమైనటువంటిది రాష్ట్ర ఆర్థిక పరిస్థితే కాదు, 70% మంది ప్రజలు బ్రతుకుతున్న వ్యవసాయ రంగం. ఈ రంగాన్ని ఎన్ని విధాలుగా నాశనం చేసారంటే, చెప్పలేని పరిస్థితులున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి కంప్యూటర్ మీద వున్న ప్రేమ ఒక్క రైతు మీద కూడా లేదు. చివరకు మొన్న మా సభ్యులు జీవన్‌రెడ్డిగారు, రైతులకు నకిలీ పురుగుమందులు, విత్తనాలను సప్లయ్ చేయడం వల్ల దెబ్బ తిన్న రైతుల గురించి ప్రస్తావించినపుడు ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీని మరొకసారి గుర్తు చేసినపుడు ముఖ్యమంత్రిగారు ప్రవర్తించిన తీరును రాష్ట్ర ప్రజలు గమనించారు. ఆ ప్రశ్నకు సరియైన సమాధానం చెప్పకుండా కల్తీ విత్తనాల వల్ల, ఎరువుల వల్ల రైతులు పడుతున్న కష్టాలను ప్రస్తావిస్తున్న సభ్యుని మైకు యొక్క స్క్రూలు జారిపోయాయి అన్న విషయాన్ని ప్రస్తావించారే తప్ప, ఆవేదనతో, రైతుల పట్ల వున్న ప్రేమతో వారి కన్నీటి గాథను కళ్లారా

చూసిన ఒక సభ్యుడు ఎక్స్‌ప్రెస్ చేస్తున్న ఆవేదనను ముఖ్యమంత్రిగారు మరచిపోయారు. లక్షలాది మంది, కోట్లాది మంది రైతుల యొక్క సమస్యలు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి పట్టలేదని చెప్పడానికి ఇది ఒక నిదర్శనం.

ఆయన ఇష్టానుసారంగా ప్రవర్తించవచ్చు. కాని ఈ రాష్ట్రం యొక్క పునాది అంతా రైతాంగం మీద, వారి కష్టంతో వచ్చిన ఆదాయం మీద ఆధారపడి వుంది. రైతాంగం వున్న పరిస్థితిని చూస్తే, వారిని ఇన్ని రకాలుగా పీల్చి పిప్పి చేసారే కాని, ఇన్ని సందర్భాలలో రైతులకు మేలు చేసే కార్యక్రమం ఒక్కటి కూడా చేసారా అని అడుగుతున్నాను. ఈనాడు విచిత్రమైన పరిస్థితి ఏమిటంటే, ఎవరిమీదైతే మనం బ్రతికి ఒక సౌధాన్ని నిర్మించుకున్నామో, వారికి విద్యుత్ కనెక్షన్స్ ఇచ్చే పరిస్థితి లేదు. విద్యుత్ శాఖా మంత్రిగారికే అవగాహన లేదు, ముఖ్యమంత్రిగారికీ అవగాహన లేదు, ఎవరెవరి మీదో నెట్టేసి, కాలక్షేపం చేస్తున్నారు. ఇది ధర్మమా అని అడుగుతున్నాను. ఎవరి దగ్గరకు పోవాలో చెప్పండి, విద్యుత్ కనెక్షన్లను ఎప్పుడు ఇస్తారో చెప్పండి, ఏ పద్ధతిలో ఇస్తారో చెప్పండి. విద్యుత్ మోటారు ఇస్తే, విద్యుత్ కనెక్షన్ ఇచ్చే పరిసితి వుందా లేదా అనేది చెప్పండి.

శ్రీ ఎస్.చంద్రమోహన్ రెడ్డి : రైతులకు సంబంధించి, ఒకటైనా నిర్ణయం తీసుకున్నారా అని వారు అడిగారు అధ్యక్షా. రు.2,000.00 కోట్ల పైచిలుకు క్రాస్ సబ్సిడీ కాని, డైరక్ట్ సబ్సిడీ కాని, విద్యుచ్ఛక్తి మీద రైతాంగానికి ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం భారత దేశం మొత్తం మీద ఆంధ్ర ప్రదేశ్ తప్ప మరే ఇతర రాష్ట్రమూ కాదనే విషయం వాస్తవం అవునా, కాదా అనేది వారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : ముఖ్యమంత్రిగారి మీద ఈ రాష్ట్ర ప్రజలకు నమ్మకం పోయింది, ముఖ్యంగా వ్యవసాయదారులలో. ముఖ్యమంత్రిగారు సహజంగా వ్యాపారస్థుడు. ఆయనకు రైతుల కష్టం తెలియదు. రైతు గురించి నేను ఒకటి చెప్పదలచుకున్నాను. రైతు కుటుంబంలో ఒక పద్ధతి వుంది. తాను పండించిన గింజలలో మంచి గింజలను .....

శ్రీ కాగిత వెంకట్రావు : ధర్మాన ప్రసాదరావు గారు ముఖ్యమంత్రిగారి మీద ప్రజలలో విశ్వాసం పోయిందని అన్నారు. బద్వేలు, గిద్దలూరుల నుంచి గెలిచిన వారు స్వయంగా మన ముందే వున్నారు. ప్రజలు వారిని మంచి మాన్‌డేట్‌తో గెలిపించారని గుర్తుంచుకోవాలి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : సహజంగానే వ్యవసాయదారుడైన ముఖ్యమంత్రి, వ్యవసాయం జోలికి ఎప్పుడూ పోలేదు. వ్యవసాయం జోలికి పోకుండా, ఆయన వ్యాపారం మీద కాన్‌సంట్రేట్ చేసారు. ఏ పద్ధతిలో మీకు అధికారం వచ్చిందో మీకందరికీ తెలుసు, నేను చెప్పనక్కర లేదు. ఆయనే చెప్పారు, చిన్న వయసులోనే అవకాశం వచ్చిందని. ఆ అవకాశంతో రైతులను నేలమట్టం చేసేసారు. నేను సాధారణ రైతుల గురించి చెబుతున్నాను. బ్లాక్ మనీతో ఏర్పాటు చేసుకున్న ఫార్మ్స్ గురించి చెప్పడం లేదు. సాధారణ రైతుయొక్క కష్టాల గురించి చెబుతున్నాను.

తాను పండించిన గింజలలో మేలు రకమైన గింజలను మన లాంటి వారికి చ్చి, పుచ్చిన గింజలు, చచ్చిన గింజలు, పురుగులు పట్టిన గింజలను తిని కాలక్షేపం చేసే పరిస్థితి ఈ రాష్ట్రంలో రైతాంగానికి వుంది. అటువంటి రైతాంగాన్ని ఈనాడు మనం పెడుతున్న బాధలు చూసినట్లయితే, రు.85/- వుండే నీటి తీరువను రు.385/- చేసాము. విద్యుత్ టారిఫ్‌ను బ్రహ్మాండంగా పెంచి, ఈనాడు విద్యుత్‌ను అసలు వినియోగించుకోలేని పరిస్థితిని తెచ్చాము. స్తోమత వున్న రైతు న్యూ కనెక్షన్ అడిగితే, ఇచ్చే పరిస్థితి లేదు. కల్తీ మందులు, కల్తీ ఎరువులు, దొంగ విత్తనాలు, అమ్మే వారందరికీ కొమ్ము కాస్తూ, రైతుల బ్రతుకులను నాశనం చేస్తున్నారు. వారు గోల పెడుతున్నారు, కళ్ల వెంట నీళ్లుపెట్టుకుని, పంటలు వేసుకుంటున్నారు. మరీ

దిగజారిన రైతు భార్య తాళి అమ్మి పెట్టుబడి పెట్టుకుంటున్నారు. 450 మంది రైతులు ఈ రాష్ట్రంలో చనిపోయినపుడు ఈ ప్రభుత్వం స్పందించలేదు. ఈ సంవత్సరం 177 మంది చనిపోయినపుడు కూడా ప్రభుత్వం స్పందించలేదు.
ను.1.20

నేను రైతు కుటుంబం నుండి వచ్చాను కాబట్టి చెబుతున్నాను. అనేక విషయాలలో వారు శ్రద్ధ తీసుకోవడం లేదు. ఇది ఘోరమయిన విషయము. చివరకు 'జూ'పార్క్‌లో పులి చనిపోతే, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం అంతా కదిలింది. గడచిన సంవత్సరాలలో చనిపోయిన 600 మంది రైతు ప్రాణాల విషయంలో స్పందన కలగలేకపోయింది. దీనికి కారణం ఏమిటి? వారు వ్యాపారస్థులు అనడానికి ఇంతకన్నా ఉదాహరణ ఏమిటి? ఈనాడు రాష్ట్ర సంపద రైతులు సృష్టించినదే. వీరంతా కష్టపడినదే అదంతా. ఈ విషయం గురించి ఏనాడూ సరయిన సమాధానం చెప్పడం లేదు. 70 శాతం మంది శాసనసభ్యులు వ్యవసాయ రంగం నుండి వచ్చినవారే ఉన్నప్పుడు, ఈ వ్యవసాయ రంగానికి న్యాయం చేయని పరిస్థితి ఉంది. కాబట్టి రైతులు అధికారంలో ఉన్న వారినందరిని తిట్టుకుంటూ, ఉసూరుమంటూ తమ పిల్లలను, భార్యను, తమ కుటుంబ సభ్యులను గౌరవంగా బ్రతికించుకోలేక ఆత్మహత్యలకు పాల్పడడం జరుగుతోంది. ఒకవేళ వ్యాపారస్థుడు దివాళా తీస్తే, ఆ ప్రాంతాన్ని వదిలి పారిపోతాడు. అదే ఆత్మాభిమానం ఉన్న రైతు పారిపోడు, మరణమే శరణమని అనుకుంటాడు. ఇందుకుగాను వారు చేసిన కార్యక్రమాలు ఏమిటి? ఎన్నో రకాలుగా వారిని హింసించడం, చివరకు ధాన్యం విషయంలో కూడా అలాగే జరిగింది.

మా జిల్లాకు ముఖ్యమంత్రిగారు వచ్చారు. ధాన్యాలు మంచిగా అమ్మకాలు జరిగే రోజు. ఎక్కడో ఒక దగ్గర జన్మభూమి ఏర్పాటు చేస్తున్నారు. జన్మభూమి జరిగేది ఎక్కడంటే, ఇతర పార్టీలకు సంబంధించిన ప్రజలుకానీ, పార్టీలకు సంబంధంలేని రైతులగాని విజ్ఞప్తి చేసుకోవడానికి అవకాశం లేని ప్రాంతాన్ని ఐడెంటిఫై చేసి పోలీస్ పహారా పెట్టడం, ఎక్కడయినా సభల్లో మాట్లాడే రైతు ఉంటే, వారి ఇంటి వద్ద తుపాకితో ఉండే పోలీస్ నిలబడి ఉండడం ఇటువంటి పరిస్థితి ఉంది. ముఖ్యమంత్రిగారు వచ్చారంటే మేము ఆశించింది ఏమంటే, వారు ఏదయినా మాట్లాడుతారు, ఇప్పించడానికి ప్రయత్నం చేస్తారు, దానితో ఈ సమస్య పరిష్కారం అవుతుందని ఆశ పడిన రైతాంగానికి నీరుకారినట్లయ్యింది. సంవత్సరం పొడుగూ కాయకష్టం చేసి పండించిన ధాన్యానికి కనీసం మద్ధతుధర వస్తుందని ఆశ పడిన రైతాంగానికి ముఖ్యమంత్రిగారు హడావిడిగా హెలికాప్టర్‌లో వచ్చారు. హడావిడి చేశారు. ఒకరిద్దరు చిన్నపిల్లలతో గ్రామ సభలో ఆడుకున్నారు. అందరిని నవ్వించి వెళ్లిపోయారు. హైదరాబాద్ నుండి రు.10 లక్షల హెలికాప్టర్‌లో వచ్చి ఒక ఉపయోగం కల్పించే మాటగాని, రైతులకు ప్రయోజనం చేకూర్చే ఒక చర్యగాని తీసుకోకుండా ఎందుకు శ్రీకాకుళం వచ్చారు. ఇదే విధంగా రాష్ట్రంలో అన్ని చోట్లా తిరుగుతూ కొట్లాది రూపాయలు హెలికాప్టర్‌కి ఖర్చు పెట్టినా, ఆశించిన ప్రయోజనాలు ఆ వర్గాలకు చేరకుండా వారికి సరయిన సమాధానం చెప్పకుండా కాలక్షేపం చేసే పద్ధతి ని మేము అంగీకరించబోము.

ఈ రోజు రాష్ట్రంలో ఉన్న ధాన్యం ఎంతకు కొన్నారో , 80 లక్షల టన్నుల ధాన్యం పండించడం జరిగిందని మన రికార్డ్స్ చెబుతున్నాయి. వారు ఊరూరా దండోరా వేయించారు. యం .ఆర్.వోలను , కలెక్టర్లను కదిలించామని చెప్పారు. కొనుగోలు కేంద్రాలు ఎక్కడ కావాలంటే అక్కడే తెరిపించామని చెప్పారు. మార్కెట్ యార్డ్‌లు ఉన్నాయనీ చెప్పారు. ఎంత ధాన్యం కొన్నారు? మన రాష్ట్రంలో అందమయిన అగ్రికల్చర్ మినిస్టర్ ఉన్నారు. వారు నవ్వుతూ ఉంటారు. ప్రాణాలు పోతున్న రైతాంగం ఉన్నా వారిలో చలనం రాదు. వారు ఇచ్చిన ప్రసంగంలో కేవలం 99 లక్షల టన్నుల ధాన్యం కొన్నారని అన్నారు. ముఖ్యమంత్రిగారు టి.విలో చెప్పిన మాట చూస్తే, ఆ జిల్లాలో వ్యాపారులకు ఉన్న ధాన్యం ఏ ధర అయినా ప్రభుత్వమే కొన్నట్లుగా ప్రకటన చేశారు. కాని చివరకు సమస్య పరిష్కారం కాలేదు. సమస్య ఎక్కడికి పోయిందంటే, ఉన్నకాడికే అమ్ముకున్న రైతాంగం ఉన్నారు. ఈనాడు రైతాంగంలో ఒక్కసారి రైతు మొహం చూడమని చెబుతున్నాను. వారి మొఖాలు పీక్కుపోయి, జీవం లేని మనుషులుగా ఈ రోజు వారు సమాజంలో ఎవరి సహకారమూ లేకుండా, దీనావస్థలో ఉన్నారు. ఈ రాష్ట్రంలో రైతుకు బ్రతుకు లేదు. ముఖ్యమంత్రిగారు చివరకు

ఒక మాట చెప్పారు. ఒక బహిరంగ సభలోనే చెప్పారు. వ్యవసాయం వల్ల మనకు ప్రయోజనం లేదని చెప్పారు. ఈ మాటతో రైతులకు ఉన్న ఆశ కూడా పోయింది. ఏదో ఒకటి, రెండు సంవత్సరాలకు పరిమితమయ్యే విషయం కాదు. ఇతను ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలమూ రాష్ట్రంలో ఎలా బ్రతకాలని రైతు అనుకుంటున్నాడు. తన మాటలలో తనే ఒప్పుకున్నారని ఈ సందర్భంగా చెబుతున్నాను. ఈ సంవత్సరం రు.372 కోట్ల ప్రొడక్షన్ చూపించారు...

శ్రీ గద్దె బాబూరావు: గౌరవ శాసనసభ్యులు చాలా ఉద్రేకంగా చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ఉన్నప్పుడు రైతులు గిట్టుబాటు ధర అడిగినప్పుడు చిలకలూరిపేటలో కాల్పించి చంపించారు. ఇంతకన్నా దురదృష్టం ఉందా? వాస్తవాలు చెప్పమనండి అవాస్తవాలు చెప్పొద్దనండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: చిన్నగంజాం, కాల్దారిలో ఎంతో మంది రైతులు తుపాకి గుండ్లకు చనిపోయారు. ఈ సంవత్సరం కేటాయింపు రు.372 కోట్లు. గత సంవత్సరం చూసినట్లయితే, ఈ డబ్బు ఇప్పుడు ఖర్చు పెడతారో లేదో తెలియదు. ఇంత పెద్ద రైతాంగం ఉన్న ఈ రాష్ట్రంలో ఈ కేటాయింపు చాలా తక్కువ. అందరూ అంగీకరిస్తారు. 2000-01 ఎకనామిక్ సర్వే రిపోర్ట్‌లో 1993-94 అప్పటి నుండి ఇప్పటి వరకూ ఉన్న ప్రొడక్షన్ 122.54 లక్షల టన్నుల నుండి 140.27 లక్షల టన్నుల వరకు పెరిగింది. ఇది రెండు శాతం మన సగటు. జాతీయ సగటులో 4 శాతం . విజన్ లక్ష్యం తీసుకుంటే, 5.7 శాతం ఉంది. ఒకప్పుడు రాష్ట్ర ఉత్పత్తి మన దేశంలో 8 శాతం ఉండేది. ఇప్పుడు ఎక్కడకు పోయామో తెలియదు. 5, 6 శాతానికి పడిపోయింది. ఉన్నది నిలబడాలనే పరిస్థితిలో ఉన్నాము. వారు అబద్ధాలు చెప్పినా, ఖండించినా, రేపు వాస్తవాలు ప్రజానీకానికి తెలుస్తాయి. ఇంత పెద్ద రైతు సంఖ్య ఉన్న ఈ రాష్ట్రంలో వారు ఏమి చేయబోతారో?

భూమి తీసుకున్నట్లయితే, 98-99-2000 సంవత్సరాల మధ్య కాలంలో, 110.77లక్షల హెక్టార్ల నుండి 107.5 లక్షల హెక్టార్లకు తగ్గింది. పంట సాగు చేయడానికి పనికిరాని భూమి 1997-98లో కేవలం 23.33 లక్షల హెక్టార్లయితే, 99-2000 ల సంవత్సరానికి 27 లక్షల హెక్టార్లకు పెరిగింది. ఎందుకు పెరిగింది. ఇన్ని ప్రాజెక్టులు, రకరకాల అత్యాధునిక పరికరాల ఉనాసయని అంటున్నారు. అయితే ఎందుకు ఇలా అయ్యింది. వారు ప్రకటించిన ఎకనామిక్ సర్వే రిపోర్ట్‌లో ఉన్నవి ఎక్కడివో తెలియదు. వారు ఇచ్చిన రిపోర్ట్స్‌లోని ఫిగర్స్ ప్రకారంగా చూసినట్లయితే, రాష్ట్రంలో 2000-01 సంవత్స రానికిగాను 162 లక్షల టన్నులయితే, ఈనాడు సాధించింది కేవలం 140.27 లక్షల టన్నులు. ఈ ఫిగర్స్ వారు చెప్పినవే. ప్రభుత్వం ఆలోచన, ముఖ్యమంత్రిగారికి వ్యవసాయం మీద ఉన్న భావన స్పష్టంగా తెలుస్తుంది. ఇంతకన్నా వ్యవసాయదారులకు అన్యాయం లేదు. వ్యవసాయదారులను నిర్మూలించే కార్యక్రమం వారు చెబుతున్నారుతప్ప, వ్యవసాయ రంగాన్ని ఒక కార్పొరేట్ రంగంగా చేసి కొంత మందికే వారు పరిమితం చేస్తున్నారు. వ్యవసాయ కూలీలందరూ దెబ్బతిన్నారని మరొకసారి గుర్తుచేస్తున్నాను. రైతుకు జీవకళ వచ్చే పరిస్థితి వారి ప్రయత్నాల వల్ల రాదని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. జన్మభూమికి ఈ రాష్ట్రంలో జరిగిన ప్రచారం చూస్తే ఎలా ఉందంటే, చివరకు బస్స్టాండ్‌లలో కూడా ముఖ్యమంత్రి బొమ్మతో హోర్డింగ్స్, బానర్స్, కటౌట్స్, గోడల మీద వ్రాయడం, హెలికాప్టర్లలో వెళ్లడం, బస్సులలో వెళ్లి పరుగులు తీయడం, ఇలా తిరుగుతూ మొత్తం 14 జన్మభూమి కార్యక్రమాలు జరిగాయి. ఇది జరుగుతున్నప్పుడు వివిధ వర్గాల ప్రజల మధ్య ఒకటే చర్చ. ఈ జన్మభూమి గొప్ప కార్యక్రమం . ఇది ముఖ్యమంత్రిగారి మెదడులో పుట్టిన ఆలోచన. దీనికి ఎక్కడి నుండో నిధులు వచ్చి పడుతున్నాయి.
మ. 1.30

తీరా, ముఖ్యమంత్రి గారు 14వ జన్మభూమి ముగింపు సందర్భముగా, ఈ జన్మ భూమి కార్యక్రమం ఫెయిల్ అయ్యిందని అన్నారు. దీంట్లో కాంట్రాక్టర్లు దళారీలు వచ్చారని ఒప్పుకొన్నారు. అంటే రూ. 1900 కోట్ల ప్రజాధనం తెలుగుదేశం పార్టీ

కార్యకర్తల జేబుల్లోకి వెళ్లింది. గత శతాబ్ద కాలంగా ఈ రాష్ట్రములోని రాజకీయ పార్టీలకు సబంధించిన కార్యకర్తలకు ఒక సాంప్రదాయం ఉంది. కమ్యూనిస్ట్ పార్టీ కానీ, కాంగ్రేస్ పార్టీ కానీ, ఇతర పార్టీలు కానీ మంచి స్వభావం ఉండే కార్యకర్తలు ఈ రాష్ట్రములో ఉండే వారు. వారు, వారు నివసిస్తున్న ప్రాంతాల్లో, ప్రజలకు ప్రభుత్వ శాఖలకు మధ్యవర్తులుగా, సహాయం చేసే సామాజిక కార్యక్రమాలు చేపట్టి సేవ చేసే కార్యకర్తలుగా ఉండేవారు. మన ముఖ్యమంత్రి గారు అధికార పగ్గాలు చేపట్టినప్పటి నుండి, గత వంద సంవత్సరాల నుండి వస్తున్న సాంప్రదాయాలను తెలుగుదేశం కార్యకర్తలు ఎట్లా దిగజార్చారంటే, ఆర్.టి.సి. బస్ స్టాండ్ దగ్గర టికెట్స్ అమ్మే వారి లాగా, ఆర్.టి.ఓ. ఆఫీసు వద్ద మధ్యదళారులుగా పనిచేసే వారిగా, గ్రామాల్లో ఉండే టి.డి.పి. కార్యకర్తలు తయారైనారు. ఈ ఆఫీసుల వద్ద ఉన్న కార్యకర్తలను '' బ్రోకర్స్ '' అంటాము. తెలుగుదేశం కార్యకర్తలు ఆ బ్రోకర్ల బాధ్యతను తీసుకొన్నారు.

శ్రీకడియం శ్రీహరి :- అధ్యక్షా, స్వాతంత్ర్యానికి ముందు, తరువాత ఈ దేశంలో రాజకీయవ్యవస్థను ఎవరు నడిపించారో సభ్యులు ప్రసాదరావు గార్కి తెలుసు. ఈ దేశములో, రాష్ట్రములో ఏ రకమైన రాజకీయ వ్యవస్థ ఉంది, నైతిక విలువలు ఎట్లా అడుగంటి పోయాయో, రాజకీయ విలువలకు ఎవరు చమర గీతం పాడారో, అక్రమాలకు అన్యాయాలకు, అవినీతికి, ఆశ్రిత పక్షపాతాన్ని ఏవరు పెంచి పోషించారో అందరికీ తెలుసు. ఎవరి ఇళ్లల్లో కోట్లాది రూపాయలు దొరికాయి, ఎవరెవరిపై చీటింగ్ కేసులు నమోదై కోర్టుల చుట్టూ, జైళ్ల చుట్టూ తిరుగుతున్నారన్న విషయాలను మర్చేపోయి, దయ్యాలు వేదాలను వల్లిస్తున్నాయన్న విధంగా కాంగ్రేస్ పార్టీ వారు పునీతులనీ, సచ్చీలురని, చక్కని చరిత్ర కలిగిన వారని చెప్పుకొంటూ, తెలుగుదేశం పార్టీ వారు మాత్రమే దొంగలనే విధంగా చిత్రీకరించడానికి ప్రయత్నం చేయడం విచారకరమైన విషయమని తెలియజేస్తున్నాను. ఈనాడు ఒక నూతన రాజకీయ వ్యవస్థకి శ్రీకారం చుట్టింది తెలుగుదేశం ప్రభుత్వం. సేవ అనే పదానికి నిర్వచనం ఇచ్చింది తెలుగుదేశం ప్రభుత్వం. కార్యకర్తలు ఆర్థిక పరమైన, ఇతర రకాలైన ఇబ్బందులను ఎదుర్కొంటూ, ఈ రాజకీయ వ్యవస్థకే ఒక నూతన నిర్వచనాన్ని చెప్పడానికి మెము ప్రయత్నం చేస్తున్నాము. గత చరిత్రను వారు మర్చేపోయి, క్రొత్త చరిత్ర వ్రాస్తున్న తెలుగుదేశం పార్టీ వారిని నిందించి విమర్శించే నైతిక హక్కు కాంగ్రేస్ పార్టీ వారికి లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు :- అధ్యక్షా, మేము గ్రామాల్లోకి వెళ్లి కార్యకర్తలను కొన్ని ప్రశ్నలు వేసినప్పుడు వారు చాలా విషయాలు చెప్పారు. టి.డి.పి. లో ఫలానా అప్పారావు కార్యకర్తగా ఉండి ఇల్లు కట్టుకొన్నాడనీ, బ్యాంకు బ్యాలెన్సు దాదాపు నాలుగు లక్షల రూపాయల వరకు ఉంటుందని మంచి హీరో హోండా మోటారు సైకిలు కొనుకొన్నాడని చెపుతూ, నలభై సంవత్సరాల నుండి కాంగ్రేసు పార్టీలో కార్యకర్తగా పనిచేస్తున్న కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలకు సైకిలు కూడా కొనుక్కునే అవకాశం రాలేదని అన్నారు. అందువల్ల టి.డి.పి. లోకి వెళ్లి చేరితే బాగుంటుందని అనుకొంటున్నారు. ముఖ్యమంత్రి గారు మొన్న మాట్లాడుతూ, రూ. 5 కోట్లు మా సభ్యుల నుండి సభ్యత్వ రుసుము వసూలు చేయగా వచ్చిందని దానితో ఈ కార్యక్రమాలన్ని నడిపిస్తున్నామని అన్నారు. ఇక్కడ ఉన్న శాసనసభ్యులను, మంత్రులను అడగండి.

(అంతరాయం)

ఛైర్మన్ :- మీ స్పీచ్ ఆయిపోయిన తరువాత కాంగ్రేస్ పార్టీ చేతుల్లో నుండి అధికారం ఎట్లా వెళ్లి పోయిందో ఒకసారి చెప్పండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు :- చెపుతాను అధ్యక్షా. ముఖ్యమంత్రి గారు సభ్యత్వ రుసుము ద్వారా రూ.5 కోట్లు వచ్చాయని చెప్పారు. సభ్యత రుసుముని మీరు సభ్యుల నుండి కలెక్ట్ చేశారేమో ఇక్కడ ఉన్న శాసనసభ్యుల గుండెపై చెయ్యి వేసుకొని చెప్పమనండి. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు అందించాల్సిన వారికి అందించకుండా బ్రోకర్స్ గా కొంత మంది

వసూలు చేసిన కొంత మొత్తాన్ని మీ చేతుల్లో పెడితే ఆ 5 కోట్ల రూపాయలు మీ పార్టీ ఫండ్ క్రింద చేరింది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారు గర్వంగా చెప్పుకొంటుంటే వాస్తవాలు తెలిసిన మేము నవ్వాలో, ఏడ్వాలో తెలియని పరిస్థితి ఉంది. ఈ రాష్ట్రములో అనేక పార్టీల వస్తుంటాయి, పోతాయి. ప్రజల కోసం నిస్వార్ధ మైన సభ్యులు కలిగిన రాజకీయ పార్టీ కార్యకర్తల స్వభావాన్ని మార్చిన ఈ పాపం , చిరకాలం ఈ పాపాన్ని ఈ రాష్ట్ర ప్రజానీకానికి ఈ చంద్రబాబునాయుడు అంటగట్టి ఈ రాష్ట్రములోని రాజకీయ వ్యవస్థని నాశనము చేసిన వ్యక్తిగా ఈయన మిగిలిపోతాడని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. ఈ మధ్యవర్తులు లేనటువంటి వ్యవహారం నడిచే పరిస్థితి రాష్ట్రములో లేదు.

(అంతరాయం)

శ్రీ ఇ.దయాకరరావు (వర్ధన్నపేట) :- అధ్యక్షా, ప్రసాదరావు గారు మాట్లాడుతూ తెలుగుదేశం కార్యకర్తలు బాగా సంపాదించుకొంటున్నారని అన్నారు. నేను కొంత మంది కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలను కలిసి ' కాంగ్రేస్ పార్టీ చెడ్డదని అనుకొంటాను, మరి మీరేమో కాంగ్రేస్ పార్టీలోనే ఎందుకు ఉంటున్నారని అడిగితే ఆయన ఏమి చెప్పాడంటే మీ తెలుగుదేశం పార్టీ 20 సంవత్సరాలు అధికారములో ఉన్నా సంపాదించుకోలేరు, మేము అధికారంలోకి వచ్చిన ఒక్క సంవత్సరంలోనే సంపాదిస్తాము అందుకనే కాంగ్రేస్ పార్టీలో ఉన్నామని అన్నాడు. వారి నాయకుల చరిత్ర గురించి ఒకసారి ఆలోచించాలి. ఈ రోజు వారు చీటింగ్ కేసుల్లో జైలు పాలైనారు.

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, డిబేట్ బడ్జటుపై జరుగుతోంది కానీ పొలిటికల్ పార్టీస్ పై కాదు. పొలిటికల్‌గా బయట దెబ్బలాడుకొంటున్నారు. వారికి కావాల్సినదంతా వారే మాట్లాడుకొంటున్నారు. బయట చూసుకోవాల్సిన సందర్భాన్ని ఇక్కడ మాట్లాడుకోవడం మంచిది కాదు. వారి కార్యకర్తలు మా కార్యకర్తలు బయట మాట్లాడుకొంటారు. మనము పొలిటికల్‌గా మాట్లాడుకోదలిస్తే బయట మాట్లాడుకోవాలి. హౌజ్‌లో బయటెక్కడో ఉన్న కార్యకర్తల గురించి మాట్లాడుకోవాల్సిన అవసరం లేదు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు :-అధ్యక్షా, ఎందుకు చెప్పాల్సి వాచ్చిందంటే, ఈనాడు అర కొర నిధులతో ప్రారంభిస్తున్న కార్యక్రమాలు, ఏ వర్గాల గురించి కేటాయింపులు చేసినా వారికి చేరే పరిస్థితి లేదని చెప్పడానికి ఈ వ్యవస్థని మీరే తెచ్చారని, దానిని సరిదిద్దాలని చెపుతున్నాను. ఏ ఫిగర్స్ చూపినా ఈ డబ్బు అక్కడికెళ్లే పరిస్థితి లేదు. నిన్న జరిగిన జన్మభూమి కార్యక్రమం గురించి చెప్పండి 50 శాతం కాంట్రిబ్యూషన్ తో ఆర్భాటంగా అనౌన్స్ చేశారు. రూ. 1900 కోట్ల పనులు 30 శాతం కాంట్రిబ్యూషన్‌తో పూర్వం జరిగాయని చెప్పారు. ఈనాడు 50 శాతం కాంట్రిబ్యూషన్‌తో ఎన్ని పనులు వచ్చాయి ? 'జీరో ' . జీరో అంటే పూర్వం 30 శాతం కాంట్రి బ్యూషన్‌తో జరిగిన పనులు పూర్తిగా మోసపూరితమైనవి. కేవలం కార్యకర్తలు దోచుకొన్నవని రికార్డులు చెపుతూ ఉంటే, ఈ వ్యవస్థకి పునాది వేసిన పద్ధతికి సంబంధాన్ని, భవిష్యత్ తరానికి వచ్చే ప్రమాదాన్ని గురించి చెపుతున్నాను. రేపు ప్రజలకు అందించే సంక్షేమ కార్యక్రమాల గురించి ఇప్పటికైనా కార్యకర్తలను హెచ్చరించి, మందలించి భవిష్యత్ తరాల కోసం మీరు మార్పు చేయకపోతే, ఇక్కడ నుండి ప్రజలకు పంపించే కార్యక్రమాలు వారికి చేరవు. బ్రోకర్స్ సెటప్ అంతా గ్రామాల్లో సెట్ అయి ఉంది. ఈ కార్యక్రమం అమలు గురించి గ్రామానికి వెళ్లిన వెంటనే రాబందుల్లా పడి పీకేస్తారని చెపుతున్నాను.

**మ.1.40**

ఇళ్ల కార్యక్రమానికి రూ. 5 లక్షలు, 2 లక్షలు అని గతంలో గంభీరంగా వారు చెప్పారు. మేము చాలా సంతోషంగా మా జిల్లాలకు వెళ్లాము. తీరా అక్కడికి వెళితే ఈ ఆర్థిక సంవత్సరానికి యిప్పటి వరకూ ఒక్క యిల్లు కూడా గ్రౌండు చేసే పరిస్థితి లేదు. గత ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన కార్యక్రమాలకు కూడా డబ్బు యిచ్చే పరిస్థితిలేదు. హౌసింగ్ డిపార్ట్‌మెంట్‌లో వున్నటువంటి సూపర్వైజర్స్, మేనేజర్స్ చేస్తున్న పనులు , అప్పుల లెక్కవేయడమే. అక్కడ వారు ఈగలు తోలుతున్నారు. రూ. 5 లక్షలు రూరల్‌లోనూ, రూ. 2 లక్షలు అర్బనుకు అంటూ బ్రహ్మాండమైన ప్రకటన చేశారు. ఇల్లు పొందడం అనేది, ఈ రాష్ట్రంలోని పేదవాడికి సాధ్యమయ్యేది కాదు. మీరు నిజంగా నిధులు తెచ్చి ఈ పద్ధతిలో ఇళ్లు కట్టాలని ప్రయత్నం చేసినప్పటికీ కేవలం రూ.17,500 లు పర్మినెంట్ హౌస్‌కు యిస్తున్నారు. దానితో ఇల్లు కట్టడం సాధ్యం కాదు. ఎందుకంటే సిమెంటు ధరలు బాగా పెరిగాయి . మీ పరిపాలనో లేకపోతే మీ అండర్ స్టాండింగో లేదా వెనుక జరిగిన కుట్రో గానీ పేద వాడికి ఇల్లు అందే పరిస్థితిలేదు. ప్రక్కనున్న ప్రాంతం నుంచి సిమెంటు చాలా చీప్‌గా దొరుకుతున్నప్పటికీ, మీరు ఒరిస్సా నుంచి వారిని తెచ్చుకోనివ్వరు. ఈ విషయాలు మీకూ తెలుసు. ఎందుకంటే మీ నియోజకి వర్గానికి ప్రక్కనే ఆ ప్రాంతం వుంది. మరి మనకీ దౌర్భాగ్యం ఏమిటి?

సమర్థవంతమైన ముఖ్యమంత్రి అని చెప్పుకున్నటువంటి మీరు నాలుగు నెలలుగా రాష్ట్రంలో వున్న బిల్డర్స్ గగ్గోలు పెడుతూ వుంటే, ఈ విషయమై మీరు తీసుకున్న చర్యలేమిటి? ఈ రోజు ఇల్లు కట్టాలంటే కాస్ట్ బాగా పెరిగి పోయింది మీరిచ్చే రూ.17,500 లకు మరో 20 వేలను చేర్చితే తప్ప ఇల్లు రాదు. మీరు కల్పించిన పథకం మూలంగా పేదవాడు ఇల్లు కట్టుకునే పరిస్థితి లేదు. కనుక నిజంగా ఇల్లు అవసరమైన పేద లబ్ధిదారుడు ఈ పథకం జోలికి రావడం లేదు. మీరు జాబితాలు రూపొందిస్తున్నారు. ఆ జాబితాలన్నీ ధనవంతులకే వెళుతున్నాయి. పేదవాడికి కాదు. మీరు రూ.35 లక్షలతో ఇళ్లు కట్టినా, మరొక కోటి రూపాయలతో ఇళ్లు కట్టినా, అందుకోసం రూ. 40 కోట్లు తెచ్చినా, రాష్ట్రంలోని పేదవాడు ఇల్లు కట్టే కార్యక్రమం యిలాగే కొనసాగుతుందని మనవి చేస్తున్నాను. దయచేసి మీరు స్పష్టంగా ఇంటికయ్యే ఖర్చు ఎంతో , పెరిగిన రేట్ల ఆధారంగా అంచనా వేయండి. ఎన్ని ఇళ్లు యిచ్చామన్నది ముఖ్యం కాదు. అది పేద వాడికి చెందుతున్నదా లేదాన్నది ముఖ్యం . ఎన్నో కోట్ల రూపాయల అప్పులు మీరు తెస్తున్నారు. వాటిని తీర్చేందుకు భవిష్యత్తులో అనేక తంటాలు పడవలసిన పరిస్థితిని మనం ఊహించుకోవాలి. కనుక ఈ విషయమై నేను తమరిని ప్రశ్నిస్తున్నాను.

అసలీ బడ్జెటులో చూసినప్పుడే , సేమ్ లెవల్ ప్రోగ్రామ్ అన్నప్పుడు నా గుండెలు ఝల్లు మన్నాయి. అంటే ఈ సంవత్సరం వున్న విధానమే వచ్చే సంవత్సరం వుంటుందన్నది అర్థం చేసుకున్నాను. అందుకు ఒక దండం . మీరు యిచ్చిన అంకెలతో గతంలోలా మేము సంతోషంగా నియోజక వర్గాలకు వెళ్లే పరిస్థితి లేదు. రూ.200 కోట్ల చిల్లర ముందుగా దీనికి అప్పు ఎవరు యిస్తారో, ఎలా ఈ బ్యాక్ లాగ్‌ని పూర్తి చేస్తారో ఎవరికీ అర్థం కాని పరిస్థితి. ఎవరూ దీనిని విశ్వసించరు, పూర్తిగా మోస పోతామని అర్థమైందని తెలియజేస్తున్నాను. నాకు చాలా విచిత్రంగా అనిపిస్తున్న విషయమేమిటంటే , ఈ రాష్ట్ర ముఖ్య మంత్రి గారు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, అతని వందిమాగధులు గొప్పగా డప్పులు కొట్టుకునే పరిస్థితి యిక్కడ వుంది. ఇది టి.వి.లోను మరో దానిలోనూ పేలి పోతున్నది.

ఫిగర్స్ చూసినట్లయితే ఫారిన్ డైరెక్టర్స్ ఇన్వెస్ట్‌మెంట్ ఈ రాష్ట్రంలోకి వచ్చింది. ముఖ్యమంత్రి గారు రకరకాల ప్రయత్నాలు చేసి, ఇతర దేశాల నుంచి వారు డబ్బు గుప్పించి వేస్తారనే భావన కలిగించారు. అమాయకులయిన ప్రజలు మంచి ముఖ్య మంత్రి, గొప్ప ముఖ్య మంత్రి అని అనుకుంటున్నారు. వారు చేసిన ప్రయత్నాల వలన ఫారిన్ ఇన్వెస్ట్‌మెంట్ ఏ మాత్రం ఈ రాష్ట్రానికి వచ్చిందో ఈ ఫిగర్స్‌ను చూసినట్లయితే తెలుస్తుంది. 1995 వ సంవత్సరంలో రూ.56 కోట్లు, 1996 లో రూ.725 కోట్లు, 1997 లో రూ.242 కోట్లు, 1998 లో రూ.188 కోట్లు, 1999 లో రూ. 389 కోట్లు, మొత్తం రూ.1600 ల కోట్లు. ఈ ఆరు సంవత్సరాల నుంచీ జరిగిన కార్యక్రమమిది . దీనిని పర్సెంటేజ్ తీసుకుంటే మనం రాష్ట్రాన్ని దేనితో

పోల్చుకోవాలి? మరి ఈ ముఖ్య మంత్రి ఎఫిషియంట్ అనీ, దేశంలోనే యిటువంటి ముఖ్య మంత్రి లేరనీ ఈ రాష్ట్ర ప్రజలు నమ్ముతున్నారు. మీరు కేవలం తెచ్చిన ఇన్వెస్ట్‌మెంట్ నేషన్‌తో పోల్చుకుంటే , కేవలం 3.59 శాతం మాత్రమే ఫారిన్ డైరెక్టర్స్ ఇన్వెస్ట్‌మెంట్ యట్రాక్ట్ చేయగలిగింది. మరి యిందుకు గాను ముఖ్యమంత్రి తిరిగిన ఖర్చులు, వారితో వున్న భజన బృందాల రకరకాల ఖర్చులు తీసుకుంటే ఆడబ్బు యించుమించు దీనికి ఖర్చు పెట్టి వుంటారని నాకు అనుమానం కలుగుతున్నది. ఈ ఫిగర్స్ నాకు ఆశ్చర్యం కలుగజేస్తున్నాయి. మీకు చ క్కని ఆపర్ట్యూనిటీ వచ్చింది అన్నారు. రాష్ట్రాన్ని ఎందుకు తగల పెడుతున్నారు? ఎందుకు దివాలా తీయిస్తున్నారు? మీరు పోతే కాదు, మీ తరువాత వచ్చిన వాళ్లు కూడా జవాబు చెప్పలేని విధంగాను, తరువాత తరాల వారి అవసరాలు తీర్చలేని విధంగాను , అధ్వానమైన స్థితికి ఈ రాష్ట్రాన్ని తీసుకు వెళ్లారని ఈ లెక్కలు తెలియజేస్తున్నాయి.

నాకు ఒక సంఘటన జ్ఞాపకం వచ్చింది. మా ప్రాంతంలో ఒక తండ్రికి ఇద్దరు కొడుకులు వున్నారు. వారిని తండ్రి పిలిచి పనీ పాటలు లేవు కనుక, 'ఒరే మీరు బాగుపడండి, దానితో నాకు కూడా మేలు చేయండి ' అని చెప్పాడు. అందుకు గాను వారిద్దరికీ తాను కొన్ని కండిషన్స్ పెట్టాడు. చేతికి చెరో రూపాయి యిచ్చాడు. ఇద్దిరికీ ఒకడికి ఒక పళ్లెంలో బోండాలు పెట్టిచ్చాడు. రెండో వాడికి మరో పళ్లెంలో బజ్జీలు పెట్టిచ్చాడు. అంతేకాకుండా వారిని వాటిని తీసుకు పోయి మార్కెటులో, అరువు బేరం లేకుండా, మొత్తం అదే రోజున వస్తువులను అమ్ముకు రమ్మని చెప్పాడు. ఆ పళ్లేలలోని వస్తువులను వారు స్వాహా చేయకుండా ఇద్దరికీ చెరో రూపాయినీ యివ్వడం జరిగిందని చెప్పాడు. వారిద్దరూ మార్కెటుకు వెళ్లారు తండ్రి చెప్పిన మాటకు డీవియేట్ కాకూడదని నిర్ణయించుకున్నారు. అయితే కొన్ని గంటలు మార్కెటులో తిరిగినప్పటికీ వారికి వస్తువులు అమ్ముడు పోలేదు. ఈ లోపు ఒకడికి ఆకలి వేసింది, వెంటనే తండ్రి మాట గుర్తుకి వచ్చింది. అందువల్ల అతడు , తండ్రి మాటను జవదాట కూడదు కనుక తన వద్ద వున్న ఒక రూపాయిని రెండో వాడికి యిచ్చి బజ్జీని తిన్నాడు. కాసేపటికి రెండవ వాడికి ఆకలి వేసింది. వాడు కూడా తండ్రి మాట ప్రకారం తన వద్ద గల రూపాయిని బొండాల వాడికి యిచ్చి తన ఆకలిని తీర్చుకున్నాడు. ఈ విధంగా ఒకరి తరువాత ఒకరు తమ వద్ద గల రూపాయిలను మార్చు కుంటూ తమ వద్ద గల సరకునంతా పూర్తి చేశారు. చివరకు యిల్లు చేరారు. తండ్రితో ఆయన చెప్పినట్లుగానే ఎవరికీ అరువు యివ్వకుండా సరుకు అమ్మినట్లుగా చెప్పారు. ఏవిధంగా అమ్మిందీ తెలియజేశారు. అది విన్న తండ్రి వెంటనే కొడుకులను 'ఓరి లుబ్ధ గాడిదల్లారా ' యిలా చేశారా? కండిషన్స్ నెరవేరడం కాదు కావలసింది , అల్టిమేట్‌గా లక్ష్యం నెరవేరలేదు 'అన్నాడు. నాకు ఈ కథ మన ప్రభుత్వానికి వర్తిస్తుందని అనిపిస్తున్నది . ఈ రాష్ట్ర ప్రజానీకం తండ్రిగాను, ఇద్దరు కొడుకులలో, ఒక కొడుకు ముఖ్య మంత్రిగాను, ఇంకో కొడుకు మన ఆర్థిక మంత్రిగాను కనిపిస్తున్నారు. మరి సభ్యులు ఎవరెవరికి ఈ పాత్రలు అన్వయిస్తారో చెప్పాలి. ఆవిధంగా ఈనాడు మన ఆర్థిక పరిస్థితి తగ్గిపోయింది. భవిష్యత్తులో ఏమీ కాకుండా పోయింది. ఈ విధంగా మీరు చెప్పిన వాటిని రాష్ట్ర ప్రజానీకం నమ్ముతారా అని వారికి తెలియజేస్తున్నాను.

మంచి ప్రభుత్వం అని బడ్జెటులో చెప్పారు. మంచి ప్రభుత్వం అంటే ఏమిటో తలపగుల కొట్టుకున్నా నాకు అర్థం కాలేదు. ఈరోజు గ్రామానికి వెళితే ఒక్క పనీ జరిగే పరిస్థితి లేదు. పొద్దు పోయి కరెంటు వాడుదామంటే, ప్రభుత్వం చెప్పినట్లు కరెంటు 8 గంటలు కాదు 10 గంటలకు కూడా రాత్రి పూట లైటు వేస్తే లైటు వెలుగదు. కరెంటు వుండదు.

శ్రీ వై.రామకృష్ణుడు :- ధర్మాన ప్రసాదరావు చెప్పే కథలు వినడానికి మేము సిద్ధంగా లేము. బహుశా దాదాపు 47 సంవత్సరాలు ఈ దేశంలో వున్నటువంటి ప్రజలకు వారు కథలు చెప్పి అధికారంలో కూర్చున్నారు. ఇక్కడ కథలు చెపితే వినే ప్రజలు ఎవరూ లేరు. అందుచేత సబ్జెక్ట్ మీద మాట్లాడితే బాగుంటుంది.

శ్రీ ధర్మాన ధర్మారావు :– మంచి ప్రభుత్వం అన్నది నాకు అర్థం కాలేదు. ఈ నాడు గ్రామాలలోకి పోతే కరెంటు వుండదు. కరెంటు బల్బ్ వెలుగదు. లో ఓల్టేజ్ వుంటుంది. దానితో మోటారు తిరుగదు. ప్రభుత్వం చెప్పిన కార్యక్రమం ఏదీ అమలు అవదు. నిర్జీవమైన పరిస్థితి యిప్పుడు నెలకొని వుంది. నేను ఏదో కక్కుర్తిపడి , బడ్జెటు గురించి మాట్లాడుతున్నానని, నా నియోజక వర్గ ప్రజలను చూడండని ఫోను చేస్తే వారు యిప్పుడు కరెంటు లేదన్నారు.
మ.1.50

ఇక్కడ ఎ.సి. లో కూర్చొని రాష్ట్రం అంతా ఇలాగే ఉందని భ్రమలోవుంటే మేము చేయవలసింది ఏమీ లేదు. ప్రధానమైనటువంటి వచ్చిన సూచనలు తీసుకోవలసింది పాజిటివ్ యాంగిల్‌లో మీరు ఆలోచన చేయండి. బడ్జెట్ ప్రసంగం మీద ఇంతమంది ప్రతిపక్ష సభ్యులు చెప్పిన తరువాత మీరు ఒకే ఒక కామెంటు చేయడం గత రెండు సంవత్సరాల నుంచి చూస్తున్నాను. మళ్లీ నేను ఇప్పుడే చెప్పదల్చుకున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, కాంగ్రేస్ పార్టీ వాళ్లు ఉలిక్కి పడవలసిన అవసరం లేదు. ఈ రాష్ట్ర ప్రజలు మొన్నటి ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ స్థానం ఏమిటో, కాంగ్రేస్ పార్టీ స్థానం ఏమిటో చాలా స్పష్టంగా నిర్వచించారు. ఫలితాలు వచ్చాయి. 91 మంది శాసన సభ్యులు కాంగ్రేస్ పార్టీలో ఎన్నికైయ్యారు. చాలా బ్రహ్మాండగా ఒక పరిణీత చెందిన ప్రతిపక్షంగా ఉంటారని ఈ రాష్ట్ర ప్రజలు ఆశించారు. కాని పోయిన సారి బడ్జెట్ సెషన్ చూసి ఈ బడ్జెట్ సెషన్‌లో కాంగ్రేస్ పార్టీ వారు వ్యవహరిస్తున్న తీరును , పోషిస్తున్న ప్రతిపక్ష పార్టీ పాత్రను చూసిన ప్రజలు ప్రసాదరావు అన్నట్టుగా ఎలక్ట్రిక్ మీడియాకు సంబంధించిన వాళ్ల యొక్క టి.విలు అన్నీ క్లోజ్ చేసుకొని పెట్టుకున్నారు. వీళ్లయొక్క పద్దతి గమనించాక అది తెలుసుకొని ప్రసాదరావుగారు నానా అవస్తపడుతున్నారు, చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు అని మీ ద్వారా తెలియచేస్తు న్నాను.

శ్రీ ధర్మానప్రసాదరావు: అధ్యక్షా, ప్రజలు ఇచ్చినటువంటి ప్రతిపక్ష బాధ్యతను నిర్వర్తించడానికి నూటికి నూరు పాళ్లు మేము అంగీకరించి మనస్పూర్తిగా ప్రజల ప్రయోజనాలను రక్షించడానికి మేము చేయాల్సిన ప్రయత్నం అంతా చేస్తాము. డెమోక్రటిక్ సిస్టమ్‌లో ఎవరి బాధ్యతలు వారికి ఉన్నాయి. మీరు చేస్తునటువంటి పొరపాట్లు చెబితే మీకు ఖఠినంగా అనిపిస్తావుందని నాకు తెలుసు. అందుచేత పాజీటీవ్‌ను రిసివ్ చేసుకోక పోతే ఈ గతి మీకు పడుతుందని మీకు మనవి చేస్తున్నాను. సేమ్ పరిస్థితే మీకు వస్తుంది. దయచేసి నేను చెప్పింది సాంతంగా విని ఇందులో తీసుకోవలసింది తీసుకోవాలని కోరుతున్నాను.

ముఖ్యమంత్రిగారు, ఆర్థిక మంత్రిగారు ఇచ్చినటువంటి బడ్జెట్ పుస్తకాలలో ప్రజలు త్యాగాలు చేయాలని చెప్పారు. ఈ పుస్తకాలు చూసిన కొంతమంది త్రాగుబోతులు సమావేశమై మనం కూడా త్యాగాలు చేద్దామని చంకలు కొట్టుకున్నారు. ఈ రాష్ట్ర అభివృద్దిలో మనం పాలుపంచుకోబోతున్నట్లు వాళ్లకి సంతోషం వచ్చింది. అందులో తెలివైన త్రాగుబోతు దీంట్లో త్యాగం అంటే ఏమిటో చెప్పాడు ? తమిళనాడులో లేని రేటుకు మధ్యం బుడ్డీ కొని ఆ యొక్క డబ్బు రాష్ట్రానికి ఇస్తున్నాము. కర్నాటకలోని ఖరీదుకు ఇక్కడ మధ్యం కొని ఆ డబ్బు రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తునాను. ఒరిస్సాలో లేని రేటుకు ఇక్కడ మధ్యం కొని రాష్ట్రానికి అందిస్తున్నాను. మహారాష్ట్రలో లేని రేటుకు ఇక్కడ మధ్యం కొని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అందచేస్తున్నాను ఇది త్యాగం కాదా? ఏ రాష్ట్రంలో లేని రేటు పెట్టి మద్యం కొంటున్నాము ఆ డబ్బు అంతా రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి వెళుతుంది. ఈ ఆదాయంవల్ల రాష్ట్ర ప్రభుత్వం మంచి కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని అతని త్యాగం గురించి చెప్పుకున్నాడు.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అధ్యక్షా, ప్రసాదరావు కథలు రాను రాను వినడానికి వినసొంపుగా ఉండే కథలు కూడా లేవు .

వాళ్లకి ఇబ్బందులు వచ్చే కథలు వస్తున్నాయి. ఒకసారి పెరిఫై చేసుకొని రేట్లు ఫిక్స్ చేసింది ఎవరు? త్రాగేది ఎవరు? త్రాగేటప్పుడు మాట్లాడుకొంది ఎవరు? మాట్లాడితే విన్నది ఎవరు? అవి అన్నీ కొద్దిగా మాట్లాడితే మంచిది. ఖీజ్జి జీట ఝ్టా ఛౌటట్చుఛ్టి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, ఈ రాష్ట్రంలో చేనేత పరిశ్రామ పెద్ద రంగం . చేనేత కార్మికులు సాదుస్వభావం కల్గినటువంటి వాళ్లు . ప్రభుత్వానికి వీళ్ల మీద కోపం ఏమంటే కాంగ్రేస్‌కు ఖద్దర ముద్దర వుంది కనుక వీళ్లను సఫాచేద్దామని కోరిక వుందని నేను అనుకుంటున్నాను. ఈ ఖద్దరు మాకే వాళ్లు తయారు చేసే పరిస్థితిలో లేరు మీరు పచ్చచొక్కాలు కుట్టించుకోండి వాళ్ల దగ్గర . వాళ్లకి ఆ విధంగానైనా బ్రతుకుతెరువు వస్తుంది. ఆప్కో 40 కోట్ల రూపాయలు చేనేత సంఘాలు సప్లయి చేసినటువంటి సరుకులు తీసుకొని ఇప్పటికి 18 నెలలు అయినా వారికి పేమెంటు ఇచ్చేటటువంటి పరిస్థితిలో లేరు. ఈ మంత్రి వర్గంలో చేనేత శాఖ మంత్రి మంచి వాడు, మెత్తని వాడు , ఇంత మొండి ఘటమైన ముఖ్యమంత్రి దగ్గర ఈ చేనేత ప్రజలను ఎలా రక్షిస్తారో నాకు అయితే అర్థం కాదు. ఆ దేవుడికే తెలియాలి. ఆ సంఘాలు ఉత్పత్తి చేసిన ఉత్పత్తులు ఆప్కోకు వెళితే వారు ఇవ్వకపోతే సంఘాలు వారు అక్కడఉన్నటువంటి కోపరేటివ్ సంఘాలు ,ఫైనాన్షియల్ ఇన్‌స్ట్యూషన్సు, ఇతర సంస్థల నుంచి అప్పు తెస్తే , 18 మాసాలుగా వారు ఇంటరెస్టు కడతావుంటే మీ ఆప్కో ఇచ్చేటటువంటి ఇంటరెస్టుతో కాకుండా మొత్తమే 18 నెలల తరువాత ఇవ్వదలిస్తే ఆ సంఘాలు ఎలా బ్రతుకు తాయని నేను అడుగుతున్నాను.

ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి చేనేత పరిశ్రమ అనేటటువంటిది పారిశ్రామికంగా వస్తునటువంటి ఉత్పత్తులవల్ల కొంత దివాలా అయినది నేను అంగీకరిస్తున్నాను. ప్రభుత్వం కల్పించినటువంటి ఆర్టిఫిషయల్ క్రైసెస్ ఒకటి. ఈ నాడు చేనేత రంగ పరిశ్రమను ప్రభుత్వం పూర్తిగా దివాల తీయించిందని మీకు మనవిచేస్తున్నాను. అమ్మాపెట్టనివ్వదు, అడుక్కోనీయదు. కేంద్ర ప్రభుత్వం అన్నీ రాష్ట్రాలకు ఇచ్చినట్లుగా ఈ రాష్ట్రానికి యూనిఫార్మంగా కొన్ని పథకాలు ఇచ్చింది. ప్రాజెక్టు ప్యాకేజి అనేటటువంటి స్కీమ్ పెడితే దాని క్రింద వచ్చినటువంటి 25 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ప్రచార కార్యక్రమాలకు ఖర్చు పెట్టుకొని ఆ ప్రోగ్రాము అమలు కాకుండా అడ్డుపడ్డారు. నూలు ఏమో 500 రూపాయల వరకు పెరిగి పోయింది. చేనేత కార్మికులు ఎలా బ్రతుకుతారో చెప్పండి. ఈ రంగంలో ఉన్నటువంటి వాళ్లు జీవత్సాలుగా ఉన్నారు మగ్గం క్రింద మగ్గిపోతున్నారు.

వాళ్లది పెద్ద కమ్యూనిటీ కాదు సున్నితమైనటువంటి కమ్యునిటీ, వారి తరుపున సభలో చర్చించే వారు ఎవరు లేరు. ఉన్నా గాని అవగాహన ఉన్నటువంటి వాళ్లు చాలా తక్కువ. ఇలాంటి బలహీనులను అందరిని సఫా చేస్తున్నారు. ఆప్కో దగ్గర ఉన్నటువంటి బట్టలకు ప్రభుత్వం డబ్బు ఇవ్వకపోతే వారు జీవత్సావాలుగా గ్రామాల్లో వుంటే ప్రభుత్వం బాధ్యత కాదా అని నేను అడుగుతున్నాను. ప్రతి సందర్భంలోను ఏదో ఒక విధంగా తప్పించుకుంటూ పోతున్నారు. ముఖ్యమంత్రిగారు చేనేత పరిశ్రమకు రోజులు లేవు అనేటటువంటి మైండ్‌కు వచ్చారు. ఈ బడ్జెట్‌లో వాళ్లకు ఏమైనా కేటాయిస్తున్నారా ఏ కార్యక్రమాలు అయినా చేపడుతున్నారా? ఈ బడ్జెట్‌లో ఎక్కడా ప్రస్తావించలేదు. 30 లక్షల మంది చేనేత కార్మికులు పని లేకుండా ఉన్నారు. ఇంకా పని విడచి పెట్టి పారిపోయే వారు 30 లక్షల మంది ఉన్నారు ఈ 60 లక్షల మంది గురించి ప్రభుత్వంపట్టించు కోరా ? ప్రభుత్వం వారికి ఏమి ఇవ్వడం లేదని రుజువు చేస్తావుంది కనీసం వారు బ్రతకడానికి గత ప్రభుత్వాలు చేసిన కార్యక్రమాలు మీరు చేసి నిలబెట్టండి. ఈనాడు తిండి లేక చస్తున్నారు. గంజి కేంద్రాల కోసం బారులు తీస్తున్నారు. ఆ కార్యక్రమాలను వాళ్లనే చేసుకోనీయండి. వాళ్ల సంస్థలను మిగల్చనీయండి ఈ పరిస్థితి మంచిది కాదు . ఏదో ఒకరోజు కడుపు మండి తిరుగుబాటు చేస్తారు. వాళ్ల ఉసురు మీకు తగలక మానదు. వారు తిరుగుబాటు వెనుక మీరు నలికిపోక తప్పదు. ముఖ్యమంత్రిగారు ఒక సందర్భంలో ఈ రాష్ట్రంలో ఇక ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించే అవకాశం లేదని చెప్పారు. ఒక్కసారి రాష్ట్రంలో ఉన్నటువంటి యువకులు అంతా హతుశులైపోయారు. ఈ విషయం వారికి తెలిసిన తరువాత గుండె బాదుకున్నారు. ఈ రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు వస్తాయని ఎన్నో పెట్టుబడులు వచ్చి మా అందరికి ఉద్యోగాలు వస్తాయని యువకులు ఎదురు చూస్తున్నారు.

మ.2.00

రాజ్యాంగ ప్రకారం ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు, ఇతర మైనారిటీలకు, మహిళలకు రిజర్వేషన్ ఇవ్వాలని మనం నిర్ణయించుకున్నాము. ఈ ప్రక్రియలో భాగంగా 1971 నుండి ఇప్పటివరకు అనేక రకాలుగా కృషిచేస్తున్నాము. పబ్లిక్‌సెక్టార్‌లో ఉన్న పబ్లిక్ ఎంటర్‌ప్రైజస్ అన్నీ మీరు మూసివేసి రాష్ట్ర ప్రభుత్వంలో ఉద్యోగాలు లేవని ఖరాఖండిగా చెప్పిన మీరు ఈ వర్గాలకు ఎటువంటి న్యాయం చేయబోతున్నారు? పరిశ్రమలు లేకపోతే ఏదైనా ప్రైవేటు రంగంలో వీరికి ఉద్యోగాలు ఇప్పిస్తారా? ఒక ఎస్.సి., ఎస్.టి.కిగాని, ఒక మహిళకుగాని, వెనుకబడిన తరగతులవారికిగాని, మైనారిటీలకుగాని ఏ పరిశ్రమలోనైనా ఒక ఎగ్జిక్యూటివ్ పోస్ట్ ఇచ్చే పరిస్థితి లేదు. ఫ్యాక్టరీలు, పరిశ్రమలకు అవసరమైన సంపద మొత్తం ఈ రాష్ట్ర ప్రజానీకానిది. కాని ఫ్యాక్టరీలు, పరిశ్రమల్లో వారివారి బంధువులో, కుటుంబ సభ్యులో ఎగ్జిక్యూటివ్ పోస్ట్స్ అన్నీ ఎంజాయ్‌చేస్తున్నారు. కాని అందుకు కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నీరు, రోడ్లు, లోన్స్ ఇచ్చే సంస్థలు మనందరివి. ప్రజలందరికీ సంబంధించిన సంపాదనతో వారు ఫ్యాక్టరీలు పెట్టుకుని ఈ వర్గాలవారిని కట్‌చేస్తే వారు సహించరు. ఏదో ఒక రోజున ఉద్యమం వస్తుంది. దానికి నేడు పునాదులు పడుతున్నాయి. గత సెషన్‌లో అడిగినప్పుడు దేవేందర్‌గౌడ్‌గారు ఇది చిన్న విషయంగా తీసివేశారు. ప్రైవేట్ సెక్టార్‌ను ఎంకరేజ్ చేస్తామని చెబుతున్నారు. ప్రైవేట్ సెక్టార్‌లో కూడా ఈ వర్గాలకు రిజర్వేషన్ కల్పించేందుకు ప్రయత్నించాలి. దీనిపై ఆల్‌పార్టీస్ మీటింగ్‌కు పిలిపించి మాట్లాడతారా చెప్పండి. అది చేయాలి. ఆవిధంగా చేయనట్లయితే రాష్ట్రంలో కొద్దిమంది చేతుల్లోకే సంపాదన మొత్తం వెళ్లిపోయి, ఆ సంపాదన వారికి అందటానికి పరోక్షంగా కారణభూతమౌతున్న 90% మంది ప్రజలు జీవచ్ఛవాలుగా మిగిలిపోయే పరిస్థితి ఏర్పడుతుంది.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: ధర్మాన ప్రసాదరావుగారు ఏ సందర్భంలో ఈ సమస్యను లేపారో నేను ఎప్పుడు రియాక్ట్ అయ్యానో నాకు తెలియదు. పేదవర్గాలవారికి చేయాల్సింది చాలా ఉంది. దాంట్లో రెండవ ఓపీనియన్ ఏమీలేదు. దీనిపైన మనకు ఒక క్లియర్ పాలసీ ఒకటి కావాలి. ఈ విషయాన్ని నేను హౌస్‌లోపలేకాకుండా బయట కూడా చెప్పటం జరిగింది. ఇందుకోసం భారతదేశంలో ఒక పాలసీ ఏర్పాటుచేయాలి. పేదవర్గాలవారికి సరైన స్థానం మారుతున్న ఎకానమీకి అనుగుణంగా కల్పించాలనేది నా నిశ్చితమైన అభిప్రాయం. దీనిగురించి ఖచ్చితంగా అందరూ ఆలోచించాలి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, ఈ విషయంలో నేను దేవేందర్‌గౌడ్‌గారిని ఏమీ తప్పుపట్టడంలేదు. స్పెషల్ మెన్షన్‌లో నేను ఈ విషయం ప్రస్తావించాను. దానిగురించి ఆలోచన చేద్దాం అని ఆరోజు వారు అన్నారు. సబ్జెక్ట్‌లోకి వస్తే రాష్ట్రంలో ఒక ప్రమాదకరమైన పరిస్థితి నెలకొని ఉన్నది. కొన్ని వర్గాలవారిని అడుక్కి త్రొక్కివేసే కుట్ర ఈ రాష్ట్రంలో జరుగుతోంది. సమర్థవంతమైన పరిపాలనా నిర్ణయాలు తీసుకోనందున ఊబిలోకి కూరుకుపోయే పరిస్థితి రాష్ట్రంలో ఉంది. యువకులు, ముఖ్యంగా ఎస్.సి., ఎస్.టి.,లు మరియు మహిళలు ఆందోళన చెందుతున్నారు. దీని వెనుక ఉన్న కుట్ర మనకు స్పష్టంగా అర్థమౌతోంది. వారు తిరగబడే పరిస్థితి రాకముందే జాగ్రత్తపడాలి. మన ప్రభుత్వం దేశంలో అన్ని రాష్ట్రాలకంటే ముందుంది. అనేక విషయాల్లో మనం ముందు ఉన్నాము. దీనిని కూడా మనమే ఇనిషియేటివ్ తీసుకుని చేద్దాం. వారికి ఆత్మవిశ్వాసం కలిగిద్దాం. రాబోయే రోజుల్లో ఈ సంస్థల్లో మాకు కూడా భాగస్వామ్యం ఉందనే భావన వారికి కలుగుతుంది. ఆవిధమైన భావన కలిగించటానికి ప్రయత్నిద్దాం.

ఒక విషయం నాకు అర్థంకావటంలేదు. ''మంచి ప్రభుత్వం'' అని డబ్బా కొట్టుకుంటున్నారు. మాదే మంచి ప్రభుత్వం, మాదే మంచి ప్రభుత్వం అని చెబితే ఎట్లా? ఈ మంచి ప్రభుత్వం అంటే ఏమిటో నాకు అర్థంకావటంలేదు. గతంలో ముఖ్యమంత్రిగారు ఈ రాష్ట్రంలో ఉన్నవారిని నిద్రపోనివ్వను, ఉద్యోగులను నిద్రపోనివ్వను, నేను నిద్రపోను, ప్రజలను నిద్రపోనివ్వనని అనేక సందర్భాల్లో చెప్పారు. ఆనాడు ''నిద్రపోనివ్వకపోవటం'' అంటే ఏమిటో మాకు అర్థంకాలేదు, అవగాహన కాలే

దు. ఈనాడు చూసినప్పుడు నాకు అర్థమైనది ఏమంటే కరెంట్ బిల్లులు చెల్లించలేక చాలా ఇండ్లలో ప్రజలు నిద్రపోకుండా ఉండటం చూశాము. ఉద్యోగాలు రానందువలన సుమారు 30 లక్షల మంది నిరుద్యోగ యువకులకు ఈ రాష్ట్రంలో నిద్రపట్టడంలేదు. వారెవ్వరూ నిద్రపోవటంలేదు. తెగుళ్లు, కల్తీ విత్తనాలు, కల్తీ ఎరువులు, కల్తీ పురుగుమందులు వాడటంవల్ల 560 మంది రైతులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఈ ప్రభుత్వం తాలూకూ చర్యలు చూస్తున్న మిగిలిన రైతులకు నిద్రపట్టడంలేదు. రిక్రూట్‌మెంట్‌కు మంగళం పాడేశారు. నష్టం వస్తే ఏ సంస్థ అయినా మూసేస్తున్నారు, లాభం వస్తే ఎంతో కొంత పుచ్చుకుని అమ్మేస్తున్నారు. ఇవన్నీ చూస్తున్న ఈ సంస్థలలోని ఉద్యోగులు ఎవరికీ నిద్రపట్టడంలేదు. అమ్మేస్తున్నారని తెలిసిన తరువాత, మూసేస్తున్నారని తెలిసిన తరువాత వారెవరికీ నిద్రపట్టడంలే దు. విచిత్రమేమంటే అవినీతిలో మునిగిపోయిన మంత్రులకు ఒక 6 మాసాలు టైమ్ ఇచ్చారు. వారికి కూడా నిద్రపట్టడంలేదు. బిల్ క్లింటన్‌గారు వచ్చారు. వారు వచ్చినప్పుడు హైదరాబాదు, సికింద్రాబాదులలో ఉన్న బిచ్చగాళ్లను వెంటపడి కొట్టారు. వారికి కూడా ఇప్పుడు నిద్రపట్టడంలే దు. చివరకు హైదరాబాదు జూపార్క్‌లో ఉన్న ఒక మంచి పులి 'సాకీ'ని చంపేశారు. ఇంతపెద్ద పట్టణంలో ఇంతమంది పోలీసు అధికారులు ఉన్నప్పటికీ, సమర్థవంతమైన ముఖ్యమంత్రి, హోంమంత్రిగారు ఉన్నారని పదేపదే చెప్పే ప్రభుత్వం ఈ హత్యను నిరోధించలేకపోయింది. ఇది జరిగిననాటినుండి జూలోని మిగతా జంతువులు వేటికీ నిద్రపట్టడంలే దు. ''నిద్రపోనివ్వను'' అని ముఖ్యమంత్రిగారు అన్న పదానికి ఇప్పటికి మాకు అర్థం తెలిసింది. దీంట్లో ఇంత తతంగం ఉందని, ఇంత పెద్ద ప్రమాదం ఉందని రాష్ట్ర ప్రజానీకం అంతా నేడు తెలుసుకున్నారు.

ఇక్కడ ఒక విషయం చెప్పాలి. మేము అధికారంలో ఉన్న రోజుల్లో ఆనాటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని మా ముఖ్యమంత్రులు కఠినమైన నిర్ణయాలు చేసినప్పుడు, కఠినమైన చట్టాలు తెచ్చినప్పుడు మా నాయకులు కొన్ని సందర్భాల్లో విమర్శించారు. అవసరమైతే నిలదీస్తారు, హై కమాండ్‌కు కంప్లైంట్ చేసేవారు. ఆ పద్ధతిని మీరు విమర్శిస్తున్నారు. నేను ఇక్కడ ఒక్కటి చెప్పదలచాను. మా పార్టీలో ఇంటర్నల్ డెమొక్రసీ ఉంది. ఒక కఠినమైన నిర్ణయం తీసుకున్నప్పుడు మాలో మేము చర్చించుకుని నిలదీసుకునే సాంప్రదాయం ఉన్నది. ఈవిధంగా నిలదీసుకునే సాంప్రదాయం ఉండే పద్ధతికి మేము గర్వపడుతున్నాము. ఈనాడు ఇన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోవటానికి కారణం ఏమిటో మీకు తెలుసా? చాలామందికి తెలుసు. గంగిరెద్దులుగా ప్రవర్తిస్తున్న శాసనసభ్యులను, మంత్రులను చూస్తే మాకు జాలివేస్తోంది. మీరు చెబుతున్న క్రమశిక్షణ వె నుక లక్షలాది కోట్ల ప్రజల ధనం ప్రైవేటీకరణ చేయాలనే తలంపు ఉందని మాకు తెలుసు. కొంతమంది లంచగొండివారివల్ల దేశానికే నష్టం వాటిల్లుతోంది. మీరు తిరుగుబాటు చేయండి. తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే నిలదీయండి. అటువంటి సంప్రదాయం డెమొక్రసీకి అవసరం. బియ్యం ధర పెంచితే అందరూ చప్పట్లు కొట్టారు. కరెంట్ ధర పెంచితే అందరూ చప్పట్లు కొట్టారు. ఇది సంతోషమా? గ్రామాల్లో ప్రజానీకం నిలదీస్తున్నారు. వారికి ఒక మాట చెప్పి, ఇక్కడకు వచ్చి చప్పట్లు కొడుతున్నారు. మా సంప్రదాయాలను మేము నమ్ముతున్నాము. ఒకవేళ కఠినమైన నిర్ణయాలు జరిగితే దానిని ప్రశ్నించే సంప్రదాయాన్ని మేము గౌరవిస్తాము. ఇదే సంప్రదాయాన్ని కొనసాగిస్తాము. దానిని మీరు క్రమశిక్షణారాహిత్యమని చెబుతున్నారు. క్రమశిక్షణారాహిత్యం కాదు, డెమొక్రటిక్ సిస్టమ్.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, ధర్మాన ప్రసాదరావుగారు సంప్రదాయాలగురించి మాట్లాడుతున్నారు. కాంగ్రెస్‌పార్టీనుండి సంప్రదాయాలు నేర్చుకోవలసిన దుస్థితి తెలుగుదేశం పార్టీకి కలుగలేదు. అయితే కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంప్రదాయాలు ఉన్నాయో మనందరకు తెలుసు. ఆ పార్టీ దేశంలో మరియు రాష్ట్రంలో ఎటువంటి రాజకీయ వ్యవస్థ నెలకొల్పిందో రెండు, మూడు ఉదాహరణలు చెబుతాను. ప్రజలు మీకు ఏరకంగా అధికారం ఇచ్చారో, అవకాశం కల్పించారో తెలుసు. ఆ అధికారాన్ని పదికాలాలపాటు కాపాడుకోవాలని ఎమర్జన్సీ విధించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది.

మ. 2.10

ఐదు సంవత్సరాలకు మాత్రమే ప్రజలు ఎన్నుకుంటే, అధికారం చేతిలో వుంది కదా అని సదరు శాసనసభ, లోక్‌సభ కాలాన్ని ఆరు సంవత్సరాలకు పొడిగించుకున్న సాంప్రదాయం వారిది. కొంతమంది ప్రబుద్ధులు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి అనేక రకాలైన అక్రమాలకు పాల్పడినపుడు, ఆరు సంవత్సరాల పాటు ఎన్నికల్లో పోటీ చేయరాదని ఎన్నికల కమిషన్ ఆవిషయంలో నిర్దేశిస్తే, అలాంటి ప్రబుద్ధులకు గవర్నర్ లాంటి పదవులు ఇచ్చారు . అలాంటి దుష్ట సాంప్రదాయాలను మమ్ములను నేర్చుకోమంటారా? అలాంటి సాంద్రాయాలు మాకు వద్దు. అలాంటి సాంప్రదాయాలను ప్రజలు ఆమోదించరు కాబట్టే కాంగ్రెస్‌పార్టీ వారికి నమస్కారం పెట్టి, మీరు అవసరం లేదని చెప్పి అధికారాన్ని మాకు అప్పజెప్పారు. ఇప్పటికైనా కళ్లు తెరచి, ప్రజలు ఏమి కోరుకుంటున్నారో, వారు ఏమి ఆశిస్తున్నారో ఒకసారి ఆలోచించండి. ఆలోచించి సాంప్రదాయాలను మార్చుకుంటేనే కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులు వుంటాయి, మార్చుకోకపోతే పుట్టగతులు వుండమని ఈసందర్భంగా తెలియజేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, నన్ను ఇంటరప్ట్ చేస్తూ, నేను చెప్పవలసిన విషయాలను చెప్పనీయకుండా డైవర్ట్ చేయాలని చూస్తున్నారు. నేను మరొక గంట సేపు మాట్లాడతాను. నేను ప్రధాన ప్రతిపక్షానికి చెందిన సభ్యున్ని, నేను విషయాల గురించి చెప్పవలసిన అవసరం వుంది. నేను ఇస్తున్న సలహాల వల్ల వారికి ప్రయోజనం కలుగుతుంది. మా అభిప్రాయాలను గౌరవిస్తే వారికే మేలు కలుగుతుంది. డెమోక్రటిక్ సిస్టంలో ఇంటర్నల్ డెమోక్రసీ లేకపోతే కఠిన నిర్ణయాలు తీసుకున్నపుడు ప్రమాదం ఏర్పడుతుంది. ముఖ్యమంత్రిగారు చేపట్టిన జన్మభూమి కార్యక్రమం పై విమర్శలు, అదేవిధంగా నిన్న రూ.2వేల కోట్లు దుర్వినియోగం అయ్యాయని పత్రికల్లో వచ్చింది. మీరంతా ఈ విషయాలను ఆనాడే తప్పుబట్టి వుంటే ఇంత డబ్బు వేస్ట్ అయ్యేది కాదని మనవి చేస్తున్నాను. అప్పు తెచ్చి న డబ్బును ఈవిధంగా వేస్ట్ చేయడం మంచిది కాదని ఆనాడే చెప్పి వుంటే ఇదంతా జరిగి వుండేది కాదు. నేను ఇస్తున్న సజెషన్స్ తీసుకుంటే సంతోషిస్తాను, తిరస్కరిస్తే ప్రజలే మీకు గుణపాఠం చెబుతారు.

షెడ్యూల్డ్ క్యాస్ట్స్ వెల్ఫేర్ కోసం ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ.597కోట్లు పెట్టారు, ట్రైబల్ వెల్ఫేర్ కోసం రూ. 320కోట్లు పెట్టారు, బి.సి.వెల్ఫేర్ కోసం రూ.292కోట్లు పెట్టారు, అదేవిధంగా మైనారిటీస్ కోసం రూ. 34 కోట్లు పెట్టారు. వుమెన్ అండ్ ఛైల్డ్ వెల్ఫేర్ కోసం సుమారుగా రూ .313కోట్లు పెట్టారు. ఈ వెల్ఫేర్ యాక్టివిటీస్ అన్నీ కూడా గతంలో ఏమయ్యాయి? మీరు తీసుకున్న కార్య క్రమాల్లో ''ఆదరణ'' నిరాదరణకు గురైంది, ''చేయూత''కు ఊతమే లేకుండా పోయింది. మీరు గతంలో పెట్టిన రకరకాల పథకాలు ఏమయ్యాయో ఒకసారి ఆలోచించండి. ఎన్నికల ముందు ఇటువంటి జనాకర్షక పథకాలను ప్రకటించి, పెద్దపెద్ద కేటాయింపులు చేస్తున్నట్లు ఎంతో హడావుడి చేశారు. వీటికి సంబంధించి ఎస్.టి. కార్పోరేషన్ ఉద్యోగులు పాత బకాయిలను వసూలు చేసుకుంటూ కూర్చున్నారు. ఈ పథకాలకు కేటాయించిన మొత్తాలను వేరే వాటికి మళ్లిస్తున్నారు. వెనుకబడిన తరగతులను, ఎస్.సి., ఎస్.టి., మైనారిటీలను చాలా నిర్లక్ష్యం చేస్తున్నారు, ఈ పరిస్థితులను మేము అంగీకరించం . ఎన్నికల ముందు ''దీపం'' పథకాన్ని తెచ్చారు . అప్పుడు చాలామంది పేదవాళ్ల బతుకుల్లో వెలుగు వస్తుందని అనుకున్నారు. కాని కేంద్రంలో మీ స్నేహితులు పెంచిన రేట్ల మూలంగా ఆ దీపాలు వెలగడం లేదు, ఈనాడు అవన్నీ ఆరిపోయాయి. ఈరోజు పేదవాళ్ల ఇళ్లల్లో మీరు ఇచ్చిన స్టౌవులు లేవు. ఈరాష్ట్రంలో బిలో పావర్టీ లైన్ క్రిందకు వచ్చే ప్రతి ఇంటికి, ప్రతి కుటుంబానికి రెండు సంవత్సరాల కాలంలో గ్యాస్ కనెక్షన్, స్టౌవ్ ఇస్తామని చెప్పారు. 1999-2000 సంవత్సరానికి గాను పది లక్షల కనెక్షన్స్ ఇస్తామని చెప్పారు. ఇపుడు మీరిచ్చిన బడ్జెట్ బుక్‌లో ఈనాటికి 9.60లక్షల కనెక్షన్స్ పంపిణీ చేశామని చెప్పడం జరిగింది. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి, ఆ కోలాహలం ప్రారంభం కాగానే మళ్లీ '' దీపం'' పథకాన్ని ముందేసుకుని ప్రజల వద్దకు వస్తారు. లారీల మీద దీపం బొమ్మలు వేసుకుని , మీకు కనెక్షన్స్ ఇస్తామని చెబుతూ ప్రజలను తప్పుదారి పట్టిస్తారు. ఇంత మోసపూరితమైన ఆలోచన ఎందుకు? మీ ఒర్జినల్ ప్రోగ్రాం ప్రకారం రెండు సంవత్సరాల కాలంలో పది లక్షల కనెక్షన్స్ ఇచ్చివున్నట్లయితే, పావర్టీ లైన్ క్రింద కనెక్షన్ లేని వారంటూ ఎవ్వరూ లేకుండా వుండాలి. ఈనాడు మళ్లీ దీని కొరకు రూ.40కోట్లు పెట్టారు, కోర్టు చెప్పింది కాబట్టి ఎన్నికలు పెట్టడం జరుగుతుంది, అధికారులందరినీ తీసుకుని దీపాలను చూపిస్తూ

ఓట్ల కోసం పెడతారు. దీపం ఉండగానే ఇళ్లను చక్కబెట్టుకోవాలని అంటారు, అది కాదు కాని, మీరు మాత్రం ఓట్లను చక్కబెట్టుకుంటున్నారు. ఇది ఎంత ఘోరమైన పద్ధతి, ఈ విధంగా ప్రజలను మోసం చేయడం మంచి పద్ధతి కాదు.

అధ్యక్షా, ఎలక్ట్రిసిటీ గురించి చంద్రమోహన్‌రెడ్డిగారు మాట్లాడుతూ, ప్రభుత్వంవారు ఏమేమో చేశారని చెప్పారు. ఎగ్జాక్ట్‌గా గ్రామాల్లో ఏమి జరుగుతోందో ఒకసారి చూడండి. ప్రజలు టారిఫ్‌ను కట్టలేని పరిస్థితిని సృష్టించారు. ఈవిషయంపై ఉద్యమం వచ్చినపుడు అడిగిన వారందరికీ ఎలక్ట్రిసిటీ ఇవ్వాలనే ఆలోచన ముఖ్యమంత్రిగారికి వచ్చింది. ఆ సమయంలో ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోలేదు. ఉద్యమాన్ని ఆపుజేయడం కోసం, వెనుకబడిన తరగతుల వారి బలహీనతలను సొమ్ము చేసుకోవడానికిప్రయత్నం చేశారు. టెక్నికల్ పీపుల్ సలహాలను తీసుకోకుండా, ట్రాన్స్‌ఫార్మర్స్ లోడ్‌ను ఎలా చేస్తాయా? లేదా, నెట్‌వర్క్ వుందా, లేదా? ఫీడర్ కెపాసిటీ వుందా, లేదా? అనే విషయాలపై టెక్నికల్ పీపుల్‌ను సంప్రదించకుండా, ఉద్యమం పెద్ద ఎత్తున సాగుతున్న రోజుల్లో, ముఖ్యమంత్రిగారు ఎ.సి. రూములో కూర్చుని అడిగిన వారందరికీ కనెక్షన్ ఇవ్వమని చెప్పారు. మీ ఎం .డి. లు తమ క్రింద వుండే ఎస్.ఇ.లకు, ఎస్.ఇలు, సి.ఇ.లకు , సి.ఇ.లు డి.ఇ.లకు, డి.ఇ.లు , ఎ .ఇ .లకు కనెక్షన్స్ ఇవ్వమని ఈవిధంగా తమ క్రింది వారికి ఓరల్‌గా మాత్రమే చెప్పారు గాని రిటెన్‌గా మాత్రం చెప్పలేదు. ఎందుకంటె టెక్నికల్ పీపుల్ రిటెన్‌గా చెప్పలేరు. ఈ రాష్ట్రంలో విద్యుత్‌కు సంబంధించి నెట్‌వర్క్‌లో పనులు చేయడానికి ఫీజిబిలిటీ లేదు. ఆవిషయం తెలుసుకోకుండానే ఏదో విధంగా ప్రజలను మభ్యపెట్టడానికి, ఉద్యమాన్ని అణిచివేయాలని చెప్పి, అడిగిన వారందరికీ కనెక్షన్ ఇవ్వాలని నిర్ణయించారు. ఎంత అప్రజాస్వామికంగా, స్వార్థపూరితమైన నిర్ణయం తీసుకున్నారో ఒకసారి ఆలోచించండి.

గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి ఏవిధంగా వుందో తెలుసుకోవాలని కోరుతున్నాను. రాత్రి 9గంటలు, 10 గంటలకు గాని బల్బు వెలగని పరిస్థితి వుంది. కొన్ని గ్రామాలకైతే కరెంట్ పోయే పరిస్థితి కూడా లేదు. కరెంట్ ఆఫీసుకెళ్లి కండక్టర్ లేకపోతే కొత్త మీటర్, చివరికి నట్, బోల్ట్‌లు ఇవ్వమని అడిగినా ఇవ్వలేని పరిస్థితి వుంది. ఎప్పటికపుడు డిఫెక్ట్స్‌ను రెక్టిఫై చేసే పరిస్థితి లేదు. ఇక ట్రాన్స్‌ఫార్మర్స్ సంగతైతే ఆ దేవుడికే తెలుసు . టెక్నికల్‌గా డెసిషన్ తీసుకోకుండా , మీ స్వార్థం కోసం, ఉద్యమాన్ని అణచివేయాలనే దురుద్దేశ్యంతో మీరు తీసుకున్న అనాలోచిత నిర్ణయం వల్ల ఈనాడు పేదవారి ఇళ్లల్లో బల్బు వెలగని పరిస్థితి నెలకొని వుంది. కోస్తా ప్రాంతంలోని మారుమూల ప్రాంతంలో రాత్రి 9గంటల తర్వాత కూడా కరెంట్ రాకపోతే నిద్రపోతారు. ఎప్పుడు కరెంటు వస్తుందో, ఎప్పుడు బల్బు వేసుకోవాలో తెలియని దుస్థితి. విద్యుత్‌కు సంబంధించి రెండు వందలు, రెండువందల యాభై కోట్ల రూపాయలు పెట్టామని అన్నారు. నిజానికి గ్రామీణ ప్రాంతాల్లో ఏమి జరుగుతోందో మీకు తెలుసా? అని అడుగుతున్నాను. ప్రతిరోజూ కంప్యూటర్స్ గురించి మాట్లాడుతున్నారు, గ్రామాలకు ఇంటర్‌నెట్ సదుపాయం కల్పిస్తామని చెబుతున్నారు, కరెంట్ లేకుంటే ఇంటర్‌నెట్ పని చేస్తుందా? కరెంట్ లేక గ్రామీణ ప్రాంత ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. మీరు ఇంతవరకు ఎన్ని కాలనీలు కొత్తగా కట్టారు? చెప్పండి . కట్టిన కాలనీలు కూడా ఎలక్ట్రిసిటీ కోసం ఎదురుచూస్తున్నాయి. అత్యంత అవసరమైన వాటిని పట్టించుకోకుండా, క్రింది స్థాయిలో వున్నటువంటి పరిస్థితులను గురించి ఆలోచించకుండా ఏవేవో గొప్పలు చెప్పుకుంటున్నారు. 2000 వేల సంవత్సరంలో కూడా కొన్ని గ్రామాలకు కరెంట్ లేనటువంటి పరిస్థితి వల్ల ఈ ప్రభుత్వానికి సిగ్గు వేయడం లేదా? అని అడుగుతున్నాను. కనీసం ఇప్పుడైనా గ్రామీణ ప్రాంతాలకు కరెంటు ఇచ్చే ఆలోచన చేయండి. తర్వాత వేరే విషయాల గురించి ఆలోచించండి. ఈ సంవత్సరంలో నైనా గ్రామాలన్నింటికీ కరెంటు ఇవ్వడానికి అవకాశం వుందా? ఇది ఎంతో ఘోరమైన విషయమని మనవి చేసుకుంటున్నాను.

ఇకపోతే రైతుల గురించి చెబుతున్నారు. మీ కుట్ర మాకు అర్థం అవుతోంది. రైతులు ఎవ్వరూ చెల్లించలేని విధంగా ఫీజులను నిర్ణయించి కనెక్షన్స్ ఇవ్వకుండా చేయడానికి మీరు ప్రయత్నం చేస్తున్నారు.
మ. 2.20

ఈనాడు రైతుకు సంబంధించి మీరు చేయబోతుంది ఏమిటంటే రైతు చెల్లించలేని మొత్తాన్ని ఎలక్ట్రిసిటీ బోర్డు చేత ఫీజలు నిర్ణయించి కొత్త కనెక్షన్సుకు మీరు నిర్ణయించి ఆ కొత్త కనెక్షను ఎగగొట్టాలని చూస్తున్నారు. అది ద్రోహం అని మనవి చెస్తున్నాను. ఈ రాష్ట్ర ప్రజానీకానికి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రయోజనం కల్పించిన వ్యవసాయ రంగాన్ని మీ మాయమాటలతో ఈ రోజు అధికారాన్ని ఇచ్చిన వారి గొంతు కోయకండి. రకరకాల చట్టాలు తెస్తామంటున్నారు. వారి గురించి ఆలోచన చేయండి. గ్రౌండ్ వాటర్ గురించి చట్టం తేవాలనుకుంటున్నారు. రైతుల పిల్లలకు ఎవరూ పిల్లలనివ్వని పరిస్థితి ఏర్పడింది. పూర్వం బడ్డీకొట్టు అంటే చాలా నీచంగా ఉండేది. కాని ఇప్పుడు వారి పిల్లలను బడ్డీ కొట్టు పెట్టుకున్న వాడికైనా పిల్లనిస్తాను కాని 25 ఎకరాలు భూమి ఉన్న వ్యవసాయదారుడికి మాత్రం పిల్లను ఇవ్వననే స్థితికి రైతు తయారయ్యాడు. మనందరిని పెంచి పోషించే రైతు , సిరిసంపదలు ఇచ్చిన రైతుకు ఏ స్థితి పట్టిందో ఒకసారి మీరు ఆలోచన చేయాలి. దీనికి మాగ్రామంలో ఒక సంఘటన జరిగింది. దానిని చెప్పే సమయం లేదు. కాని అది చెప్పినట్లయితే కొద్దిగాసైనా మీలో స్పందన, జాలి కలుగుతుందనే నమ్మకం ఉంది. అందుచేత రైతుకు సంబంధించి ఈ సెషన్‌లో స్పష్టంగా హామీ ఇవ్వండి.

శ్రీ సి.ముత్యం రెడ్డి (దొమ్మేట) ః అగ్రికల్చర్ కనెక్షన్ ..........

(అంతరాయం)

డా.ఎమ్.వి.మైసూరారెడ్డిః పాయింట్ ఆఫ్ ఆర్డర్......

శ్రీ సి.ముత్యం రెడ్డిః మాకు కూడా టైమ్ దొరికింది. మేము కూడా అడిగాము. ఒక్క నిమిషం కూర్చోండి . ముమ్మలను మాట్లాడనివ్వండి.

(అంతరాయం)

శ్రీ ధర్మాన ప్రసాదరావుః సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పర్ట్స్, సాఫ్ట్‌వేర్, సాఫ్ట్‌వేర్, సాఫ్ట్‌వేర్ రాష్ట్రంలో గత నాలుగైదు సంవత్సరాలుగా ఈ సాఫ్ట్‌వేర్ రంగం గురించి చాలా అర్థం కాని విషయం .

శ్రీ సి.ముత్యం రెడ్డిః ఈ విధంగా అయితే కాన్ఫిడెన్సు పోతుంది. .........

(అంతరాయం)

శ్రీ ధర్మాన ప్రసాదరావుః ఈ సాఫ్ట్‌వేర్ రంగం గురించి అదరగొట్టేశారు. జిల్లాలలో ఉండే ప్రజానీకానికి ఈ విషయ ం తెలియదు. ఏదో అభివృద్ధి జరిగిపోతుంది. కేవలం ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత చంద్రబాబుగారి హయాంలో సాఫ్ట్‌వేర్ రంగంలో ఈ రాష్ట్రం అత్యున్నత స్థానానికి వెళ్లిపోయింది. దేశంలో సాఫ్ట్‌వేర్ రంగం ముందుకు వెళుతుంది. ఈ రాష్ట్రంలో సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్ట్స్ జరిగాయి. దేశంలో ...........

(అంతరాయం)

ఛైర్మన్ః ఏమి రికార్డులోకి పోవడం లేదు. మైసూరారెడ్డి గారు కూర్చోండి. ఆయనకు పర్మిషన్ ఇవ్వలేదు. దయచేసి మీరు కూర్చోండి. ప్రసాద్‌రావుగారు మాట్లాడండి.

శ్రీ సి.ముత్యం రెడ్డిః ఉన్న వాస్తవాలు చెప్పండి.........

(అంతరాయం)

డా.ఎమ్.వి.మైసూరారెడ్డిః స్పీకర్ సర్.............

శ్రీ దర్మాన ప్రసాదరావుః అధ్యక్షా,హౌస్ ఆర్డర్‌లో లేదు. నేను ఏమి చేయను.

ఛైర్మన్ః ఫైనాన్సు మినిస్టరుగారి రిప్లై ఉంది. ప్రసాదరావుగారు మాట్లాడండి.

డా.ఎమ్.వి.మైసూరారెడ్డిః ............

శ్రీ దర్మాన ప్రసాదరావుః ఈ సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పర్ట్స్ దేశంలోనే ఈ రాష్ట్రం ముందుకు సాగిపోతూ ఉంది, ఇది కేవలం డైనమిక్ ముఖ్యమంత్రి వల్ల సాధ్యం అయిందని జిల్లాలలో ఉన్న ప్రజానీకానికి ఉంది. పాపం, కొత్త కుర్రాళ్లు అన్ని రాష్ట్రాల కంటే ముందు ఉందని, చాలా ప్రయోజనాలు జరుగుతాయనుకుంటున్నారు. స్టాటిస్టిక్స్ ఒకసారి చూడండి. లక్షలాది మందికి ఉపాధి కల్పించే కార్యక్రమాలను చిన్న చూపు చూసి దాని పట్ల పూర్తిగా నిర్లక్ష్యం వహించి దీని మీద ఎంతో ప్రయోజనం ఒరిగిపోతుందనే భ్రమ చేశారు. ఇది నిజంగా తెలిసే చేశారో , తెలియక చేశారో తెలియదు. కాని ఫ్యాక్ట్స్ దానికి భిన్నంగా ఉన్నాయి. రాష్ట్రంలో సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పర్ట్స్ లో మనం ఐదవ స్థానంలో ఉన్నాము. మనకంటే బెంగుళూరు ఎక్కడో 43 శాతం నేషనల్ ఎక్స్‌పోర్ట్సు వారి షేర్ ఎక్కడ 43 శాతం అయితే మనది ఆరు శాతం ఉంది. కర్నాటక పరిస్థితి తీసుకుంటే అది కూడా బాగానే ఉంది. గత మూడు సంవత్సరాలుగా ఇది మా ప్రయోజన కార్యక్రమం అని ఆనాడు ప్రజలను నమ్మించారు. దాని తరువాత సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పర్ట్స్‌లో మనకు ఉన్న పరిస్థితి ఏమిటో ఈ ఫిగర్స్ చెబుతున్నాయి. దయచేసి ఆలోచించాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. అందుచేత మీరు ఏది అప్రధానం అని అనుకుంటున్నారో ఈ ఫిగర్స్ చూసిన తరువాత దీనిని ఆధారం చేసుకొని ప్రాధాన్యతా రంగాలను విడిచి పెట్టవద్దని మనవి చేస్తున్నాను. అందుచేత మీ పొజిషన్ ఎక్స్‌పోర్ట్సులో తీసుకుంటే ఐదవ స్థానంలో ఉంది. ఇంతకుముందున్న పరిస్థితికంటే దిగజారిపోయిందన్న విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఎంప్లాయ్‌మెంట్ పొటెన్షియాలిటీ తీసుకుంటే కర్నాటక 17,43,000ల మంది, తమిళనాడులో 23,24,000ల మంది ఉంటే ఇక్కడ మన పరిస్థితి ఈ విధంగా ఉంది. ఉద్యోగులు కూడా రేపు ఉంటారో, ఊడతారో తెలియని పరిస్థితి. ఉన్న సంస్థలను మూయాలని, అమ్మాలనే పరిస్థితి. దీని పరిస్థితి ఏమిటో ఆలోచన చేయాలని కోరుతున్నాను. సంపన్నుల పిల్లలకు వారికి అవసరమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేసి , ఇదంతా చూసి బీదలంతా ఆనందించండని చెప్పే మాట ముఖ్యమంత్రిగారు ఆలోచన చేయాలని కోరుతున్నాను. దీని గురించి పూర్తిగా వివరణ ఇవ్వాలనికోరుతున్నాను. ఎప్పుడైతే ఉద్యోగాలు రావని ఒక వైట్ పేపర్ అనౌన్సు చేసిన తరువాత తేటతెల్లమైందో , అప్పుడు పది లక్షల ఉద్యోగాలు వచ్చే ఐదు సంవత్సరాలలో ఇస్తామన్నారు, యువకులకు కోపం వస్తుందని ఇస్తామన్నారు. దానికి తగ్గ కార్యక్రమం ఏది? దానికి తగ్గ వ్యూహం ఏది? ఇన్ని సంవత్సరాలుగా వచ్చిన ఇన్‌వెస్ట్‌మెంట్ ఎంత? ఎక్కడైనా చెప్పారా? ఇన్ని సంవత్సరాలుగా వచ్చిన ఇన్‌వెస్ట్‌మెంట్ ఎంత? దీని అవుట్‌లే ఇంప్లిమెంట్ చేయడానికి , మొత్తం 90శాతం అప్పు మీద ఆధారపడిన బడ్జెట్‌ను పట్టుకొని పది లక్షల మంది ఉద్యోగాలు కల్పించే ప్రయత్నం ఏవిధంగా చేస్తుందనే విషయాన్ని మీరు ఆలోచన చేయాలి.

శ్రీ జి.అప్పల సూర్యనారాయణః అధ్యక్షా, స్టాండర్డ్ ఆఫ్ లివింగ్ పెరగకపోతే లక్‌డావాలా కమిషన్‌లో గానీ 11వ ఫైనాన్సు కమిషన్ లో కాని ఎందుకు ఈ ఫండ్సు తగ్గాయి? మన డెవలప్‌మెంట్ ఉండడం వల్ల స్టాండర్డ్ ఆఫ్ లివింగ్ పెరగకపోతే ఈనాడు లక్‌డా వాలా 11వ ఫైనాన్సు కమిషన్ కాని రెండింటిలో స్టాండర్డ్ ఆఫ్ లివింగ్ పెరగకపోతే మనకు ఈ రోజు డబ్బు వచ్చేది. 11వ ఫైనాన్సు కమిషన్‌లో రు.870కోట్లు పై చిలుకు లక్‌డావాలా వల్ల డబ్బులు పోయాయి. సెంట్రల్ గవర్నమెంట్ మనం సపోర్టు చేసినప్పటికి కూడా వారు ఈ రోజు ఇవ్వలేకపోతున్నారు. కారణం స్టాండర్డ్ ఆఫ్ లివింగ్ పెరిగిపోవడం వల్ల ఈ రోజు ఇవ్వలేకపోతున్నారనే సంగతి అందరికీ తెలిసిన విషయమని మనవి చేస్తున్నాను. డెఫిసిట్ బడ్జెట్ అనేది చాలా డెవలప్‌మెంట్‌కి సూచన. ఈ రోజువర్ధమాన దేశలలో డెఫిసిట్ బడ్జెట్ ఇన్‌వెటబుల్. ఆయన కాంగ్రెసు తరపున న్యాయవాది. నేను తెలుగుదేశం తరపున న్యాయవాదిని. ఆయన నాకు బావమరిది అవుతారు. ఇద్దరికి కలిపి ఛాన్సు ఇవ్వండి. మీరే స్పీకర్‌గా కూర్చోండి. నేను తెలుగుదేశ ం తరపున, ఆయన కాంగ్రెసు తరపున మాట్లాడుతారు. 1, 2 గంటల టైమ్ ఇస్తే మాట్లాడడానికి అవకాశం ఉంటుందని చెప్పి మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను.
మ.2 .30

డా . ఎమ్.వి. మైసూరారెడ్డి : పాయింటు ఆఫ్ ఆర్డర్ – ఒక సభ్యుడు మాట్లాడుతున్నప్పుడు మరో సభ్యుడు ఇంటంప్టు చేయకూడదు . నియమనిబంధనలు పాఠించవలసిన అవసరం వుందని శుభ్రంగా వ్రాసి వుంది .
కాని, ఇక్క డ పర్మిషన్ ఇచ్చారు మీరు . సభ్యుడు డిబేట్ చేస్తున్నారు . పార్టిసిపేట్‌చేస్తున్నాడు . మీరు ఇచ్చిన సమయంలో డిబేట్ చేస్తున్నారు . అతనికి వుంది శాసనసభ, తెలుగుదేశంకు, కాంగ్రెసుపార్టీకి వుందని కాదు సార్ . శాసనసభ అనేది శాసనసభ్యులు ఎవరి అభిప్రాయాలు వారు వ్యక్తీకరించే అవకాశం వుంది . ఆయన ఆయనకున్న అభిప్రాయాలు చెప్పుతున్నారు . బాధ్యతగా మంత్రిగారు సమాధానం చెప్పాలి . కాని, నియమ నిబంధనలు పాటించకుండా ఇంటరప్టు చేయడం బాగా లేదు . మీ దగ్గర ...

శ్రీ దర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, సహజంగానే కోపం వస్తుంది అధ్యక్షా . ముఖ్యమంత్రిగారి డైనమిక్ ఎఫర్ట్స్ వల్ల , మంత్రి బృంధం డైనమిక్ ఎఫర్ట్స్ వల్ల , శాసనసభ్యుల ఎఫర్ట్స్ వల్ల ఈ రాష్ట్రం చాలా రంగాలలో ఆధిక్యతలో వుందని, ఇప్పుడు నేను చెప్తాను . కొన్ని విషయాలలో మాత్రం ఈ సమిష్టి కృషి వల్ల ముందులో వుంది అధ్యక్షా ఈ రాష్ట్రం . అది ఒక సారి చూస్తే, ఎక్కువ పన్నులు వేయడంలో వుంది . దేశంలో వుండె అన్ని రాష్ట్రాల కంటె, ప్రజలు భరించలేని విధంగా పన్నులు వేసే మొట్టమొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ వుంటుంది . ఎక్కువ మంది పౌరహక్కులను హరించి, అనేక మందిని చంపేటటువంటి కార్యక్రమంలో ఈ రాష్ట్రప్రభుత్వం ముందు వుంది . విద్యుత్ ఛార్జీలు ఎక్కువగా విధించే రాష్ట్రాలలో చూస్తే అంత ఘనకీర్తి మన రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుంది . అత్యాచారాలు, ఆకలిచావులు, ఆత్మహత్యలు ఎక్కువగా చేసుకునేటటువంటి రాష్ట్రం ఎవ్వరికీ చోటు ఇవ్వనటువంటి ఆంధ్రప్రదేశ్‌కు అది దక్కుతుంది . ఎక్కువ ప్రచారంలో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసేటటువంటి రాష్ట్రాలలో కూడా మన రాష్ట్రమే ఫస్టు . చివరకు, ఈ బడ్జెట్ చూసిన తరువాత అప్పులు, అబద్దాలు చెప్పేటటువంటి బడ్జెట్‌ను ప్రవేశపెట్టేటటువంటి ప్రభుత్వం కూడ మనదే . ఆఘనత కూడా – ఆ మెడల్ కూడా మనకే దక్కుతుంది . ఇలా ఇన్ని విషయాలలో మన రాష్ట్రం ముందు వుంది . నిజంగా, ప్రజలకు అవసరమైన, ప్రధాన రంగాలకు సంబంధించి న విషయాలు మాత్రం ఎవరికి ఏమీ తెలియని అయోమయ పరిస్థితి రాష్ట్రంలో వుంది . గత సంవత్సర కాలంలో ఇదే విధంగా కాలక్షేపం చేశారు . చాలా మంది శాసనసభ్యులు నాకు ట్రయిన్‌లో కలిసినప్పుడు వారు శాసనసభలో చెప్పకపోవచ్చు కాని నాతో మాట్లాడినది చెప్పాల్సి వస్తుంది అధ్యక్షా , సంవత్సర కాలంగా ఏమీ లేకుండా డబ్బు కేటాయించకుండా ఎంత కాలం తిరుగుతామని మనస్పూర్తిగా బాధపడుతూ చెప్పారు . మరి నన్ను ఇంటరప్టు చేస్తున్నారు అధ్యక్షా . ఇది ధర్మమా అని అడుగుతున్నాను . ఇక్కడ ఒక మాట అక్కడ ఒక మాట మాట్లాడాలని మనలను పంపించలేదు . అక్కడ ఏమి జరిగిందో అది

మాట్లాడతాము. ఏదైనా సొల్యూషన్ దొరుకుతుంది ఏమో ప్రయత్నం చేస్తాము. కాని, ఇంటరప్టు చేయవద్దని చెప్పండి? ఇంకా ఒక అరగంటలో పూర్తి చేస్తాను. టూరిజంకు సంబంధించి చిన్న సలహా వుంది. కేవలం రాష్ట్రంలో టూరిజం అనేది ఒక ఆదాయం తెచ్చే ఒక సోర్సుగా వుందని మనం ప్రచారం చేస్తున్నాము. చారిత్రకమైనవిషయాలను వివిధ మతాలకు సంబంధించిన వారి నమ్మకాలను ఈ టూరిజం ప్లేసుల్లో త్రవ్వకాలు జరిగినప్పుడు ఇతర ప్రభుత్వేతం సంస్థలకు, ప్రైవేటు సంస్థలకు అప్పచెప్పి డబ్బు సంపాధించాలనే ఏకైక లక్ష్యం తో ప్రయత్నం జరుగుతున్నట్లు కనిపిస్తుంది -- మీ మాటలు చూస్తే.

ఛైర్మన్ : ముగించండి ....

శ్రీ ధర్మాన ప్రసాదరావు : ముఖ్యమంత్రిగారితో కోరుతున్నాను -- మా శ్రీకాకుళంలో - మా జిల్లాలో వుండె మంత్రిగారు - శ్రీ టి. సీతరామ్‌గారు మంచి మిత్రులు. ముఖ్యమంత్రిగారు వారితో ఒప్పుకున్నారు. ఎవరి ఒత్తిడికి భయపడే పరిస్థితి లేదు. ఆయన జడిపిస్తాడు అధ్యక్షా అందరిని. అతను కూడా టూరిజంలో వున్నప్పుడు ఒక ప్రాంతాన్ని ......

డా. ఎం.వి. మైసూరారెడ్డి : నాకు కూడా భయం వేస్తోంది .....

శ్రీ తమ్మినేని సీతారామ్ : అధ్యక్షా, మైసూరారెడ్డిగారు మాట్లాడారు. నాకు భయం ఎక్కువ అని. వారు ఎంత భయపడ్డారో కడప జిల్లా ప్రజలే చెప్పుతారు. ఎంత భయస్థుడో అంటె, గోడమీద బల్లి అరిస్తే ప్రక్కన మనిషి వుంటె, వాటేసుకుంటాడు. అంత భయస్థుడు. ఆయన, మీరు ఆ విధంగా భయపడవద్దు. ధైర్యంగా చెప్పాల్సింది ఏదో అబద్దాలు కాకుండా నిజాలు తప్పకుం డా చెప్పమనండి?

శ్రీ ధర్మాన ప్రసాదరావు : టూరిజంను బ్రాహ్మాండంగా అభివృద్ధి చేస్తామన్నారు. దంతపురం అనే గ్రామం వుంది. అక్కడికి స్వయంగా మంత్రిగారు పోయారు. టూరిజం శాఖతోపాటు వేరేవారు కూడా త్రవ్వకాలు జరిపించారు. టూరిజం గురించి చాలా పెద్ద కార్యక్రమాలు చేస్తున్నారు. తప్పుచేస్తున్నారు అని మీ దృష్టికి తెస్తున్నాను. ఈ టూరిజంకు సంబంధించి దంతపురం త్రవ్వకాలు ప్రారంభించి మూసివేశారు. ఏమి మతలబో తెలియదు. మంత్రితోసహా పథకాలు పారి పోతున్నాయి. ఆ మోజులో పడి డబ్బులు వస్తాయని ఏకాగ్రతతో ఆ ప్రాంతాన్ని చరిత్రను మర్చిపోయి, మిగలనీయకుండా చేసే దుస్థితిని మానుకోవాలని కోరుతున్నాను. ఇది బౌద్దానికి సంబంధించినిది. మోసం చేసినివారం అవుతారు. టూరిజం ఆదాయం అయితే, చరిత్రను కూడా మనం ప్రైవేటికరించేటట్లుగా చరిత్ర .....
మ. 2.40

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : గత 40 ఏళ్లుగా ఈ రాష్ట్రాన్ని, ఈ దేశాన్ని పరిపాలించిన కాంగ్రెసు అనేకరకాలైన అవినీతి ఆరోపణలతో, కోట్లాదిరూపాయల కుంభకోణాలతో, అధర్మాలతో, అక్రమాలతో, అన్యాయాలతో, దౌర్జన్యాలతో, దోపిడీలతో, అస్తవ్యస్థంగా, అవకవతవకలతో, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతం తో పరిపాలించడం వల్ల ఈ వ్యవస్థ కుల్లి, కృంగి, కృషించి, నశించి పోయింది. అటువంటివారు నీతులు మాట్లాడడం - ఇది అంతా ఆంధ్రప్రదేశ్ ప్రజలు టివిల్లో చూస్తే, ఎంత మానసిక క్షోభకు, సంక్షోభానికి గురి అవుతారో ఆలోచించండి? చరిత్ర వినరు, కనరు, కనీసం కలగనరు, ఊహించరు. ఒక ముఖ్యమంత్రిగారు కుగ్రామంకు వెళ్లి పొలాల్లో చేలల్లో, మహిళలను, వృద్ధులను అందరి దగ్గరికి వెళ్లి, మీకు ఏమి కావాలి -

స్కూలు బిల్డింగు కావలి, హాస్పిటల్ బిల్డింగు కావాలా , డ్రయినేజి కావాలా? అని అడగడం ఇంతకంటె చైతన్యం, స్ఫూర్తి, అవగాహన ఏ ప్రభుత్వం ఇస్తున్నది సభా ముఖంగా తెలియచేస్తున్నాను .

డా . ఎం . వి . మైసూరారెడ్డి : మా పార్టీని విమర్శించారు . పార్టీని విమర్శిస్తే, పార్టీ తరఫున చెప్పవచ్చు . రూల్సు అండ్ రెగ్యులేషన్స్ బుక్‌లో వున్నాయి . ఒక సభ్యుడు, కుల్లిపోయింది, కృషించి పోయింది అంటున్నారు . ఆయన లెక్చరరుగా పనిచేశారు . కాబట్టి ఆ పదజాలాన్ని వాడారు . 40 ఏళ్లు పాలించినా, ఇప్పుడు ప్రతిపక్షంలో వున్నాం . వాస్తవమే . కాదు అనడం లేదు – సత్యమే . కాని, వారి తెలుగుదేశం పార్టీ నాయకులు, అంటే ఇప్పున్న నాయకులు 1978 నుండి 1983 వరకు కాంగ్రెసులో మంత్రులుగా వున్నారు . అప్పుడు కుల్లిపోయింది కాదా? 1983 లో కుల్లి పోయిందా? 1983 వరకు కెబినెట్‌లో మంత్రిగా వుంటూ, కాంగ్రెసు పార్టీలో ఒక నాయకుడిగా వున్న వ్యక్తికి, ఈ విధంగా నాయకున్ని పంపించాము కాబట్టి, ఆ కుల్లు, కంపు అంతా ఆ ప్రక్కన చేరిపోయింది .

( అంతరాయం )

శ్రీ తమ్మినేని సీతారామ్ : మా ముఖ్యమంత్రిగారు ఆ విషయం చెప్పారు . అయ్యా, కాంగ్రెసు పార్టీలో గతంలో వున్నాను . ఆ పార్టీలో జరుగుతున్నటువంటి అరాచకాలు, అక్రమాలు, కుల్లు, కంపు భరించలేక బయటకు వచ్చాను అని ఓపెన్‌గా స్టేట్‌మెంటు ఇచ్చారు . అందుకోసం ప్రత్యేకించి చెప్పనక్కరలేదు .

డా . ఎం .వి . మైసూరా రెడ్డి : మామను మోసగించి అధికారాన్ని గుంజుకున్నారు .

శ్రీ ధర్మాన ప్రసాదరావు : శ్రీ రఘునాథరెడ్డిగారూ, వచ్చే మార్చిలో శాసనసభ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి . రావణాసురుని పాత్రను సరిగా పోషించగలరని తెలిస్తుంది . వారికి నా సలహా ఏమిటంటె, ఆ పాత్రను తీసుకు ని దానిలో నటించాలని కోరుతున్నాని . ఎడ్యుకేషన్‌కు సంబంధించి ఈ రాష్ట్రంలో ఒక ఘోరమైన ప్రక్రియ ఎవరికి తెలియకుండా సాగుతున్న విషయం తెలియచేస్తున్నాని . అన్నిటికి ప్రైవేటైజేషన్ చేస్తున్నారు . చదీచప్పుడు లేకుండా మొత్తం ఎడ్యుకేషన్‌ను అంతా ప్రైవేటైజేషన్ చేశారు . పాఠశాల నుంచి యూనివర్సిటీస్ వరకు ప్రైవేటు రంగంలో ఏర్పాటు చేయాలనే ప్రక్రియ ఈ రాష్ట్రంలో కొనసాగుతున్నది . దీని వలన నష్టపోతున్నది , రాబోయే కాలంలో ఎక్కువగా వెనికబడినివారు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ వర్గాల వారు మోసపోతున్నారని మనవి చేస్తున్నాని . ఇప్పటికే ప్రైవేటు వారి చేతుల్లోకి పోయింది . ముఖ్యమంత్రిగారికి సంబంధించిన స్నేహితులకు ఇన్‌స్టిట్యూషన్స్ పోయాయి . డబ్బు దోపిడి చేసే కార్యక్రమం యధాలాపంగా సాగుతోంది . ముఖ్యమంత్రిగారు ప్రజల వద్ద చెపుతున్న సమాధానం ఏమిటంటె, ...... ఎక్కడెక్కడో పర్మిష న్ ఇచ్చారు . కమిటి రెకమండే షన్స్ చేసింది . అస్మదీయులకు, తస్మదీయులకు పర్మిషన్ ఇవ్వడ ం జరిగింది . ఇచ్చినా, ఆ ఏరియాలలో పెట్టకుండా వేరే చోట్ల పెడుతున్నారు . పర్మిషన్ ఇచ్చింది హెడ్‌క్వార్టర్‌లో పెట్టడానికి అయితే, ఆ ఏరియాలో పెట్టకుండా ఎక్కడికో తరలిస్తున్నారు . ఆ పట్టణానికి 15 కి . మీ . దూరంలో వున్న ప్రాంతంలో పెడుతున్నారు . ఇవన్ని విద్యాశాఖకు సంబంధించిన అధికారులుగాని, మంత్రులుగాని తెలిసి జరుగుతున్నాయా అని అడుగుచున్నాను . మీకు సంబంధించిన ఇన్‌స్టిట్యూషన్స్ వున్నాయి . మనం ఇక్కడ ఒక పద్ధతి ప్రకారం కొన్ని ప్రాంతాలకు న్యాయం చేయాలని, వాటిని ఎస్టాబ్లిష్ చేసినటువంటివి పట్టణాలకు, వారు స్వార్థం కోసం వేరే ప్లేసులలో పెట్టే పరిస్థితి వుంది. నా దగ్గర అనేక ఉదాహరణలున్నాయి . ఇవి డివిజన్ – మండల హెడ్‌క్వార్టర్సులో నడిపేటటువంటివి అని అన్నారు . మహబూబునగర్, నారాయణపేట, గద్వాల్, మహబూబ్‌నగర్, డిస్ట్రిక్టు హెడ్ క్వార్టరులలో ఇంజనీరింగు కాలేజీలను శాంక్షన్ చేశాము . సీతంపేటలో వున్న హిందూ ఇంజనీరింగు సొసైటీ 4 కి . మీ . దూరంలో

పెట్టారు. ఎన్‌వోసి రిజెక్టు చేసినా కూడా పెట్టారు. గద్వాల్ ఎడ్యుకేషన్ సొసైటీ ప్రాపర్‌లో పెట్టకుండా ఎక్కడో 15 కి. మీ. దూరంలో పెట్టారు. అక్కడ ఎక్కడో ఎన్‌వోసి ఇచ్చారు. అనేక ఇన్‌స్టిట్యూషన్స్ ఇలా నడుస్తున్నాయి. వీరు తస్మదీయులు, అస్మదీయులు అందువల్ల శాంక్షన్ ఇస్తున్నారు. జూనియర్ కాలేజీలు అన్ని స్థాయిల్లో జరిగాయి. ఈ రాష్ట్రంలో ఎడ్యుకేషన్‌ను అంతా మీరు అమ్మేశారు. బీదలకు ఇంతో, అంతో ఎడ్యుకేషన్ లేకుండా చేశారు. దివాళా తీసే పరిస్థితి వుంది. ఎందుకు తెచ్చారు ఈ పరిస్థితి? ఇది అంతా పెద్దవారి చేతుల్లోకి పోయింది. దీనిని మీరు ఆలోచించాలని కోరుతున్నాను. ఇతర రిజర్వు క్యాటగిరిలకు బాగు చేయడానికి నిస్వార్థమైన ఆలోచన చేయండి? సమర్థవంతమైన ప్రభుత్వ సంస్థలను మూసి వేస్తున్నప్పుడు బీదలకు అందేటట్లు చేయండి? దానిని మీరు ఆలోచించాలి. ఆర్థిక శాఖ మంత్రిగారికి సంబంధించినటువంటిది. యువకులకు సంబంధించి కార్యక్రమాన్ని ఫ్రేమ్ చేసినప్పుడు అందుకు ఓట్లు ఎలా వస్తాయనే ఆలోచన చేశారు. 15 మందితో ఒక టీమ్ ఏర్పాటు చేశారు. ఆ 15 మందికి డబ్బు చూపించారు. వారి పేరు మీద కార్యక్రమం నడిపించాలని కాన్‌సెప్టు పెట్టుకున్నారు. ప్రాక్టికల్‌గా అడుగుతున్నాను. ఎక్కడ అయినా ప్రోత్సాహం జరిగిందా? ఎక్కడైనా 15 మంది యువకులకు ప్రోత్సాహం జరిగిందా అని ఆలోచిస్తే, 14 మంది టీమ్‌లో ఒకరు ఒక యూనిట్‌గా సక్సెస్‌ఫుల్‌గా నడపాలి. ఈ వాస్తవాలు మీ దగ్గర పెట్టుకుని, 15 మందిని తిప్పి తిప్పి తిప్పి వారికి ఇచ్చారు. 30 లక్షల మంది కి ఉపాధి కల్పించామని చెప్పారు. యువకులకు ఉపాధి లేనటువంటి సమయంలో పూర్తిగా ఉపాధి కల్పించామని లెక్కలు చూపించి చేతులు దులుపుకున్నారు.. ఇది వాస్తం గా, ఇలా పార్టీ కార్యకర్తలను ఒక పద్దతి ప్రకారం వాడుకుంటున్నారు. దీన్ని అంగీకరించడం లేదు. ఆలోచన చేయండి? పద్దతి ప్రకా రం జన్యుయన్ నిరుద్యోగులకు ఐడెంటిఫై చేసి మరో కార్యక్రమం చేయాలని కోరుచున్నాను. సెల్పు హెల్పు గ్రూపులు, డ్వాక్రా గ్రూపులు దయనీయ స్థితిలో ఉన్నాయి. అనేక రకాలుగా కఠిన నిర్ణయాలు తీసుకున్నప్పుడు మంత్రులు జిల్లాలలో పోతే వారిని తరిమి తరిమి కొట్టే పరిస్థితులు వున్నాయి. వీరిని, సెల్ఫ్ హెల్పు గ్రూప్ లకు ప్రయోజం కల్పిస్తామని చెప్పి పోలీసు స్టేషన్లో పెట్టడం జరుగుతున్నది. బీద ప్రజలు ఈ సంఘాలలో వుండి, ఆర్థికంగా సంపాదన కలుగుతుందని భావించారు. ప్రయోజనం పొందే అవకాశం వుందని ఆశతో సంతకాలు చేసి ఆరకంగా ఎక్కడికి రమ్మింటే అక్కడికి వస్తున్నారు. తెలుగు దేశం పార్టీ కార్యక్రమాలకు వీరిని అధికారులు మోసుకెళ్లడం , వీరిని అక్కడ కూర్చోబెట్టడం , వారు కూలి చేసుకోకుండా చేయడం జరుగుతోంది. రు. 30 – 50 రూయయలు కూలీ వుంటె, 15 రోజులు పని చేయకుండా, కూలి చేసుకుని బ్రతకకుండా చేస్తున్నారు. వారు పని చేసుకుంటె, వచ్చిన కూలి తో ప్రభుత్వం నుంచి వచ్చిన లోనుకు ఇవ్వాలని చెప్పి వారికి తిప్పి తిప్పి తిప్పి వెయ్యి రూపాయలతో బ్రహ్మాండంగా బాగు పడి పోయారని మతలబుతో కేవలం మీ రాజకీయలకు కాపాడుకోవడం జరుగుతున్నది. అందు నిస్వార్థం గాని ఏమీ లేదని మనవిచేస్తున్నాను. ఇది మానండి? మహిళలను అధికారులతో మోసగించే కార్యక్రమాలను నిలుపండి? కూలి లేకుండా చేసే పరిస్థితి ఎందుకు కల్పిస్తున్నారు. జిల్లాల నుంచి – శ్రీకాకుళం, నర్సారావు పేట, మారుమూల గ్రామాల నుంచి వారిని లారీలలో ఎక్కించాల్సిన అవసర ఏమిటి? సభలో వున్నవారు , నిర్ణయాలు చేసినప్పుడు పాపం ప్రజలకు తెలియచేయాలి. వాస్తవాలు తెలిసిన రోజున మీరు సమీకరించిన మహిళలు మీకు సరైన గుణపాఠం చెప్పే పరిస్థితి వస్తుంది. మహిళలుకు చేశామంటున్నారు. సుమారు మన జిల్లాలలో, మన రాష్ట్రంలో ఇళ్లను నిర్వహించే కార్యక్రమం – ప్రాథమిక అవసరాలు చూసే వారు మహిళలు. బియ్యం గింజలు రు. 3.50 నించి 5. 50 పైసలకు పెంచినా చంకలు ఎగురవేశారు. కరెంటు రేటు పెంచారు. మీరు ఇవి అన్ని పెంచడం వల్ల ఒక్కొక్క కుటుంబానికి రు. 600 – 700 రూపాయలు ఎక్కువ ఖర్చు అవుతున్నది. అంగన్‌వాడి మహిళలు వచ్చినప్పుడు వారి గుండెల మీద గుర్రాలతో తొకించినసంఘటన మహిళల మీద వున్న ప్రేమ ఎంత వుందో అర్థం అయింది. అధికారులను, మహిళలను ఈ రాష్ట్రంలో వున్న మంత్రులు రాజకీయాలకు ఉపయోగించుకుంటున్నారు. ఇలా దిగజార్చుతున్నారని, తిరుగుబాటు చేయకతప్పదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

మ 2.50

డా. జి. ఉమ:- అధ్యక్షా, ప్రభుత్వం మహిళలను ఏ విధంగా గౌరవించిందో, మహిళలు ప్రభుత్వానికి తీర్పు ఏ విధంగా ఇచ్చారో మొన్న జరిగిన ఎన్నికలను కూడా వారు గుర్తుంచుకుంటే బాగుంటుంది. ఇద్దరు మహిళా సభ్యులను ఈ శాసన సభకు పంపించారు. అది గుర్తుంచుకుంటే బాగుంటుంది.

(అంతరాయం)

శ్రీ ధర్మాన ప్రసాదరావు:- అధ్యక్షా, నేను ఒక విషయాన్ని అడగదలచుకున్నాను. ఈ రోజు కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వంతో మాకు పార్టనర్‌షిప్ లేదు అంటున్నారు. ఇంకా ఏవేవో పేర్లు పెట్టారు. ఇటువైపు ఉన్న బిజెపి వారు మేము మిత్రులం అంటున్నారు. వీరేమో మిత్రులం కాదు అంటున్నారు. అది మాకు కన్‌ఫ్యూజన్‌గా ఉంది. మొన్న ఒవైసీ గారు రెయిజ్ చేసిన విషయానికి కూడా ఏదో ఒక విధంగా ఎవరికీ అర్థం కాని భాషలో క్లారిఫై చేశారు. వీరిద్దరిలో ఉన్న సంబంధం అయితే మాకు అర్థం కావడం లేదు.

అనేక సందర్భాలలో ఈ రాష్ట్రంలో ప్రధానమైన రంగాలలో క్రైసిస్ వచ్చినప్పుడు ముఖ్యమంత్రి గారు తీవ్రంగా స్పందిస్తారు. వీరికి ఎలక్ట్రానిక్ మీడియా ముందు ఉన్న టెక్నిక్స్ బాగా తెలుసు. కేంద్ర ప్రభుత్వం మీద టివి ముందు విరుచుకు పడిపోతారు. కేంద్ర ప్రభుత్వం మీద నిరశన వ్యక్తం చేస్తారు. కోపం వ్యక్తం చేస్తారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- అధ్యక్షా, వారు ఇక్కడ హైదరాబాదులో ఉండరు. వారికి ఇక్కడ జరుగుతున్న రాజకీయాలు తెలియదు. హైదరాబాదులో ఎమ్ఐఎమ్ వారు వీరు ఎట్లా చేశారో నేరుగా మేయర్‌ని ఎలా చేశారో వీరికి తెలియదు. తెలిస్తే ఇలా మాట్లాడరు. కేరళలో ఉండే ముస్లిం లీగ్‌తో వారికి ఉన్న సంబంధం ఏమిటో తెలిస్తే ఇలా మాట్లాడరు. అవన్నీ అవగాహన లేకనే వారు ఇక్కడకు వచ్చారు.

శ్రీ ధర్మాన ప్రసాద రావు:- కోపం వచ్చినప్పుడల్లా ముఖ్యమంత్రి గారు వరదలు వచ్చినప్పుడు నిధులు లేక ప్రజలు బాధపడుతుంటే ప్రధాన మంత్రి మీద, కేంద్ర ప్రభుత్వం మీద కోపం వ్యక్తం చేస్తారు. సమస్యను అలా ముగిస్తున్నారు. కరువు వస్తే కరువు నిధులు ఇవ్వాలని గొప్పగా టివి ముందు ముఖ్యమంత్రి గారు యాక్ట్ చేస్తారు. పాపం గ్రామీణ అమాయక ప్రజలు చాలా సందర్భాలలో ముఖ్యమంత్రి గారు కష్టపడి పోతున్నారని అనుకుంటారు. చివరి వరకు పోరాటం ఎందుకు చేయరు? బాల్కోకు సంబంధించి వేలాది కోట్ల రూపాయలు కుంభకోణం జరిగింది అని దేశం అంతా ఘోషిస్తూ ఉంటే పాపం పార్లమెంటు సభ్యులు ముఖ్యమంత్రి ఆలోచన తెలియక అక్కడ తొందర పడి తప్పుడు నిర్ణయం అని, అవినీతి మూటలు మారాయి అని అంటే ముఖ్యమంత్రి గారు వాళ్లను పిలిచి నచ్చచెబుతున్నారు. పాపం మన ముఖ్యమంత్రి గారికి అందులో వాటా చేరింది అని జనం నమ్మే ప్రమాదం ఉంది. కేంద్ర ప్రభుత్వంలో మీరు ఉండి ఈ రాష్ట్రానికి రావలసిన నిధులు తీసుకు రండి. మీరు మనకు నాయకత్వం వహిస్తున్నారు కాబట్టి తెచ్చి ఇవ్వండి. ఇవ్వలేనని మీరే అంగీకరిస్తున్నారు. అందుచేత కేంద్రప్రభుత్వంతో మీరు తెగతెంపులు చేసుకోండి. లేకపోతే మీరు కేంద్రప్రభుత్వంలో చేరండి. కేంద్ర ప్రభుత్వంలో కొంతమంది మంత్రులు చేరితే రేపు మీ అధికార పీఠానికి ఎక్కడ ఎసరు వస్తుందో అని, కొన్ని పవర్ సెంటర్స్ అక్కడ ఏర్పడతాయి అని మీకు భయం. ముఖ్యమంత్రి గారు గొప్ప నిజాయితీగా మాట్లాడతారు. నిన్న మీకు మంచి ఆపర్చ్యునిటీ ఇచ్చాము. ఆరు సంవత్సరాలుగా ఈ రాష్ట్రాన్ని దోచుకు తినేస్తున్నారు అని మెజారిటీ పేపుల్ నమ్ముతున్నారు. 100 కి 49 మంది అవినీతి పరులు అని అనుకుంటున్నారు కదా వారికి కనీసం అనుమానం లేకుండా చేయడానికి మంచి ఆపర్చ్యునిటీ ఇచ్చాము. మాయ మాటలు చెప్పి, మంచి కథలు చెప్పి కబుర్లు

చెప్పి సిబిఐకి అంగీకరించమన్నా అంగీకరించకుండా తప్పించుకు పారిపోయారు. అందుచేత దీని ద్వారా ఆయన పరిస్థితి ఏమిటో దానిని ఒప్పుకోకపోవడం వల్ల తెలుస్తున్నది.

పొత్తుల విషయం వచ్చినప్పుడు ఈ రాష్ట్రంలో వీరు చేసే పని ఎట్లా ఉంటుంది అంటే – మొట్టమొదట కమ్యూనిస్టులతో కలిసి పోటీ చేస్తే కాంగ్రెస్ వారిని ఓడించవచ్చు అనుకుంటూ కమ్యూనిస్టులతో కలసి పోరాటం చేశారు. నేచురల్‌గా కమ్యూనిస్టు పార్టీ వారు కొన్ని సామాజిక కార్యక్రమాలు తీసుకుని అట్టడుగు వర్గాలకు చేసింది. మేము అందరమూ అంగీకరిస్తున్నాము. వీరికి కొద్దిగా పరిస్థితుల ప్రభావం వల్ల ఓట్లు తగ్గాయి. వాజ్‌పాయి గారికి ఓట్లు వచ్చే పరిస్థితి ఉందని బిజెపితో కలసి ఎన్నికలలో కాంగ్రెస్‌ని ఓడించాలని అనుకున్నారు. కాంగ్రెస్‌ని ఓడించారు. మన రాష్ట్రానికి గంధం చెక్కల వీరప్పన్ గారు వచ్చి పార్టీ పెడితే ఒకవేళ ఆయనకు ఓట్లు ఎక్కువ వస్తాయి అనుకుంటే బిజెపి మిత్రులను ఇంద్రసేనా రెడ్డి గారికి వదిలివేసి వీరప్పన్ గారితో ముఖ్యమంత్రి గారు కలసిపోతారు. తద్వారా ప్రభుత్వం వస్తుంది అనుకుంటే గంధం చెక్కల దొంగలే కాదు ఎలాంటి ముఠాలతో అయినా ఇతను కలసి పని చేయడానికి సిద్ధం అయ్యే మనస్తత్వం కలిగిన ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి ప్రయోజనమైన బడ్జెటు ప్రవేశ పెడతారు అని ఎలా భావించమంటారు?

అందుచేత ఇలాంటి దురదృష్టకరమైన నిరాశా నిస్పృహలతో కొట్టుమిట్టాడిన ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి ఏమాత్రం ఆత్మవిశ్వాసం కలిగించలేని బడ్జెటును ప్రవేశ పెడితే దాని మేరకు ప్రసంగించడానికి అవకాశం ప్రధానమైన ప్రతిపక్షం తరపున నాకు లభించనప్పటికి ఇలాంటి బడ్జెటు మీద మాట్లాడే అవకాశం నాకు వచ్చినందుకు చింతిస్తూ, ముఖ్యమంత్రి గారిని ఆర్థిక మంత్రిగారిని, దీనిలో ఉన్న మంచి సూచనలను తీసుకోవాలని కోరుతున్నాను. గతసారి గౌరవ ఆర్థిక మంత్రి గారు వారు ప్రసంగం ప్రారంభిస్తూ చెప్పిన మాట చెబుతున్నాను. ఒక మంచి సూచన చేసి ఉంటే మేము సరిదిద్దేవారము, ఒక్క మంచి సూచన రాకపోతే ఏమి చేస్తాము అన్నారు. అదే మాట ఇప్పుడు కూడా చెప్పడానికి తమ ప్రసంగంలో వ్రాసుకున్నారు. కనుక దయచేసి అలాంటి మాట చెప్పకుండా చూడండి. మంచి సూచనలు ఇచ్చాము. గతంలో లాగ చెబితే మరొకసారి అన్యాయం అయిపోయిన ప్రజానీకాన్ని ఆదుకోవాలి అని కేటాయింపులలో మేము చేసిన సూచనలు తీసుకుని సరిదిద్దుకుంటారని ప్రధానమైన రంగాలకు మళ్లించాలని కోరుతున్నాను. ప్రజలను శిక్షించే కార్యక్రమం మాని రక్షించే కార్యక్రమానికి పయనం చేయాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇతర సూచనలు మళ్లీ బడ్జెటులో మాట్లాడే అవకాశం లేదు కనుక డిమాండ్స్ వచ్చినప్పుడు మా అభిప్రాయాలు తెలియజేస్తాము. నాకు ఈ అవకాశం కలిగించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కాగిత వెంకట్రావు:- అధ్యక్షా, మన చరిత్ర పుటలలో చాలాసార్లు ధర్మరాజు గురించి వినడం జరుగుతూ ఉంటుంది. ధర్మరాజు చాలా నిజాయితే పరుడు, ధర్మానికి కట్టుబడి ఉంటాడు అని మనం చాలా సార్లు వింటూ ఉంటాము. పెద్దలు చెప్పిన విషయాలు ఉన్నాయి. చరిత్ర ఉంది. కాని ఇక్కడ నిండు శాసన సభలో ధర్మాన ప్రసాదరావు గారు ధర్మాన్ని మాట్లాడి, న్యాయాన్ని కాపాడవలసిన పరిస్థితిలో ఈ శాసన సభ ద్వారా అధర్మాన్ని, అన్యాయాన్ని అక్రమాన్ని మాట్లాడుతూ ఈ ప్రభుత్వానికి అబద్ధాలు చెబుతూ ప్రజలను మోసం చేసే విధానంలో స్పీచ్ ఇచ్చారు. భవిష్యత్తులో మళ్లీ ఇటువంటి విషయాలను ప్రస్తావించకుండా యదార్థాన్ని చెప్పవలసిందిగా తమరి ద్వారా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ. 3.00

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా, 2001-2002 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ మీద పెద్దలు రాజశేఖర్‌రెడ్డిగారు, ఇంద్రసేనారెడ్డిగారు, ఓవైసీగారు, నర్సింహయ్యగారు, బుచ్చయ్య చౌదరిగారు, రెడ్యానాయక్‌గారు, డెల్లా గాడ్‌ఫ్రే గారు, శోభానాగిరెడ్డిగారు, చంద్రమోహన్‌రెడ్డిగారు, ధర్మాన ప్రసాద్ గారు మాట్లాడడం జరిగింది. అవకాశం రానివాళ్లు చాలామంది

వున్నారు, వాళ్లకు అవకాశం ఇచ్చివుంటే బహుశా చాలా మంచి సలహాలు ఇచ్చివుండేవారని అనుకుంటున్నాను. ఎందుచేతనంటే, మా అప్పల సూర్యనారాయణగారు మంచి సలహాలు చెప్పాలని ఆతృత పడుతున్నప్పటికీ కూడా సమయం లేక ఆయన చెప్పలేదు. ఏది ఏమైనప్పటికీ కూడా పెద్దలు చాలా విషయాలు చెప్పారు. ప్రధానంగా చూసినట్లయితే విజన్-2020 గురించి, ఇన్వెస్ట్‌మెంట్స్ గురించి, రెవెన్యూ డెఫిసిట్స్, ఫిస్కల్ డెఫిసిట్స్, అలాగే డెట్ గురించి, లా అండ్ ఆర్డర్, కరప్షన్, వరల్డ్ బ్యాంకు, అన్‌ఎంప్లాయిమెంటు, గిట్టుబాటు ధరలు, గోదావరి జలాలు , మైనారిటి వెల్ఫేర్, ఛైల్డ్ వెల్ఫేర్ అదేవిధంగా ఎంఎల్‌ఏ లకు ఎసిడిఎఫ్ ఇవ్వమని, రైతులకు అన్యాయం జరిగిందని, జన్మభూమి, హౌసింగు, ఎడ్యుకేషన్ తదితర విషయాల గురించి మాట్లాడడం జరిగింది. అదేవిధంగా వ్యక్తిగత విమర్శలు కూడా చేయడం జరిగింది. అంతా యాన్యువల్ ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్ కాబట్టి బడ్జెట్ ప్రవేశపెట్టేముందే పధ్నాలుగు స్టాట్యుటరీ పేపర్స్ కూడా ప్రవేశపెట్టడం జరిగింది. రాష్ట్రప్రభుత్వం ప్రధానమైన రంగాల్లో ఏవిధమైన విధాలను అవలంబించపోతోంది, ఏ పరిస్థితి ఈనాడు వున్నది, ఫర్‌దర్‌గా ఏ కార్యక్రమాలు చేయాలి, అనుకున్న లక్ష్యాలను ఏవిధంగా సాధించాలన్న దానిమీద పధ్నాలుగు స్టాట్యుటరీ పేపర్సును ప్రభుత్వం రిలీజ్ చేయడం జరిగింది. దీనిమీద బయటి జిల్లాల్లో వర్క్‌షాప్స్ పెట్టాం . రాష్ట్రంలో కూడా వర్క్ షాప్స్ పెట్టడం, అనేకమంది నిపుణులను పిలిపించి వారి సలహాలను కూడా తీసుకోవడం జరిగింది. ఇంత ఎక్సర్‌సైజ్ చేయడానికి కారణం మన రాష్ట్రంలో వున్న పరిస్థితి ఇంకా మెరుగుపడాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రంలో వుండే రాజకీయ పార్టీలు కాని, నిపుణులు ఎవరైనప్పటికీ కూడా వారు మంచి సలహాలు ఇస్తే, వాటిని తీసుకుని ఫైనల్ పేపర్స్ తయారుచేసి ఒక లక్ష్యంతో ముందుకెళ్లినట్లయితే విజన్-2020 లో ఏవైతే లక్ష్యాలను నిర్ధారించుకున్నామో, వాటిని సాధించడానికి ఉపయోగపడతాయనే ఉద్దేశ్యంతో ఎక్సర్‌సైజ్ చేయడం జరిగింది. ఇంకా చేస్తూనే వున్నాం . ప్రధానమైన ఫోరం మన శాసనసభ కాబట్టి, ఈ సభలో వుండే రాజకీయ పార్టీలను గౌరవించాలనే ఉద్దేశ్యంతోటి, శాసనసభలో ఇది చర్చిస్తే బాగుంటుందని ఈ 14 పేపర్లు ముఖ్యమంత్రిగారు మొదటి రోజున్నే శాసనసభలో ప్రవేశపెట్టడం జరిగింది. వాటి తర్వాత నేను ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టాను.

డా. ఎం .వి. మైసూరారెడ్డిః ఆపేపర్స్ ఇవ్వలేదు.

శ్రీ వై. రామకృష్ణుడుః మైసూరారెడ్డిగారు ఇవ్వలేదంటున్నారు, ముఖ్యమంత్రిగారు ఆ పేపర్స్‌ను హౌస్‌లో లే చేస్తున్నారనే విషయాన్ని ఆరోజు ఎజెండాలో పెట్టి, శాసనసభలో ఉంచడం జరిగింది. హౌస్‌లో పెట్టలేదని అంటున్నారు అంటే వారు ఎంత శ్రద్ధగా శాసనసభలో పని చేస్తున్నారో అర్థం అవుతున్నది. ఏదో ఒక ఇష్యూను రెయిజ్ చేసి, దానిమీద గందరగోళం సృష్టించి బయటకు వెళ్లిపోతే అది పేపర్లో వస్తుందనే ఆలోచన చేస్తున్నారా? ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి, రాష్ట్ర ప్రజల సంక్షేమానికి ఉపయోగపడడానికి, మనం శాసనసభ్యులుగా ఈ శాసనసభ ద్వారా ఏమైనా సేవలు ప్రజలకు చేస్తున్నామా అన్నది ఆలోచించుకోవలసిన అవసరం వున్నది. ఈ రోజు ప్రభుత్వం చాలా కేటగారికల్‌గా ఆ పేపర్లను ఈ శాసనసభలో ప్రవేశపెడితే కనీసం బడ్జెట్ డిస్‌కషన్‌లో నైనా వీటి గురించి ఒక్క వ్యాక్యం గాని, ఒక్క అక్షరం గాని, ప్రతిపక్షసభ్యులు ప్రస్తావించలేదు. అంతేగాకుండా మనం సిన్సియర్‌గా ఏమి పని చేస్తున్నామన్నది ఒక క్వశ్చన్ మార్క్ వేసుకుని చూడాలి? రాష్ట్రప్రభుత్వం యొక్క విధానాన్ని మీకు తెలియపరుస్తున్నాం . భవిష్యత్తులో ఏవిధంగా ఉండాలనుకున్న విషయం గురించి కూడా ఆలోచిస్తున్నాం . దీని మీద మీ అందరి సలహాలు, సూచనలు ఇవ్వమని అడిగితే, కనీసం సలహాలు ఇవ్వకపోగా ఒక్క పేజీ కూడా చూసినట్లు కనిపించడం లేదు. మేము ఇచ్చిన సమాచారాన్ని అథారిటేటివ్‌గా తీసుకుని, ఈ బడ్జెట్ డిస్‌కషన్‌లో పాల్గొని చర్చించకుండా అస్తమానం ఒకరిమీద ఒకరు బురద చల్లుకోవడం సబబు కాదు. మనకుండే సమాచారాన్ని బేస్ చేసుకుని ఎవరు అధికారంలో వున్నప్పటికీ కూడా ఈ రాష్ట్రాన్ని ఏవిధంగా ముందుకు తీసుకెళితే బాగుంటుందని, అదేవిధంగా రాష్ట్ర ప్రజలకు ఏవిధంగా మనం న్యాయం చేయవలసిన అవసరం వున్నదనే విషయంపై ఆలోచన చేయాలి. ప్రతి విషయాన్ని రాజకీయం చేస్తూ, రాజకీయ లబ్ధి పొందాలనుకోవడం మంచిది కాదు. ముఖ్యంగా ఈనాడు రాజకీయ నాయకుల్లో, రాజకీయ పార్టీల్లో మార్పులు రావలసిన అవసరం వున్నది. ఆవిధంగా చేయగలితే రాష్ట్రాన్ని భవిష్యత్తులో ముందుకు తీసుకెళ్లడానికి అవకాశం వుంటుంది. దాని ద్వారా

అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి అవకాశం వుంటుంది. రాజశేఖర్‌రెడ్డిగారు మాట్లాడుతూ, పనికిమాలిన బడ్జెట్ అని, అదేవిధంగా ఓవైసీగారు ఫ్లేటూ ఛ్టట్ఛఫీ ఛుఫీజ్ఞ ఠ్ఫీట్ఛ్ను జీఫీజ్టాజీఛి ఫ్లుటఛిజీట్ఛ అని అన్నారు. శాసనసభలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం మంచిది కాదు. మన భాషను, మనలను, ఇక్కడ వుండే పరిస్థితిని రాష్ట్ర ప్రజలు చూస్తున్నారు. ఒక సబ్జెక్టు మీద మనం ఎంత చక్కగా మాట్లాడితే అంత మెచ్చుకుంటారు. సబ్జెక్టు లేకుండా ఇష్టం వచ్చిన భాషను ప్రయోగించి మాట్లాడడం మంచి సాంప్రదాయం కాదు. వర్డ్ ఉపయోగించాలనుకుంటే డిక్షనరీలో వుండే వర్డ్స్ అన్నీ కూడా ఉపయోగించుకోవచ్చు . బయట బజారులో ఉపయోగించే మాటలను ఈ శాసనసభలో ఉపయోగించడమనేది మంచి సాంప్రదాయం కాదు. భవిష్యత్తులో నైనా ఇటువంటి విధానం పాటించవద్దని గౌరవసభ్యులకు సవినయంగా మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రాన్ని దేవుడే కాపాడాలని రాజశేఖర్‌రెడ్డిగారు అన్నారు. ఈ రాష్ట్రాన్ని, ఈ దేశాన్ని దాదాపు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, 1947వ సంవత్సరం మొదలుకుని 1996 వరకు, మధ్యలో ఒక నాలుగు సంవత్సరాలు జనతా ప్రభుత్వం, నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం పరిపాలించింది తప్ప, మిగత 1996వరకు కాంగ్రెస్ పరిపాలించిన విధానం మనం చూశాం . ఎన్ని రకాలైన తప్పులు చేయాలో అన్ని తప్పులు చేశారు. వాటితో విసిగి వేసారిన ప్రజలు 1996లో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుడ్‌బై చెప్పారు. ఆరోజు నుంచి ఈనాటివరకు అధికారం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ వారికి ప్రజలు ఇవ్వడం లేదు. ఇక్కడ రాష్ట్రంలో 1983వ సంవత్సరంలో ఇటువంటి పరిస్థితే వుంది. 1983 వ సంవత్సరంలో భగవంతుడే రాష్ట్రాన్ని కాంగ్రెస్ చేతుల నుంచి కాపాడిన పరిస్థితి వున్నది. అదేవిధంగా 1996 వ సంవత్సరంలో దేశాన్ని కాంగ్రెస్ పార్టీ నుంచి భగవంతుడే కాపాడడం జరిగిందని ఈసందర్భంగా మనవి చేస్తున్నాను.

ఇక సబ్జెక్ట్‌కు వచ్చినట్లయితే, గత బడ్జెట్ ప్రవేశపెట్టినపుడు, దానిమీద డిస్‌కషన్ వచ్చినపుడు ముఖ్యంగా ప్రధాన ప్రతిపక్షం సభలో లేదు.

**మ. 3. 10**

ఈరోజు వారు వాకౌట్ చేయకుండా ఈ సభలో వున్నందుకు సంతోషం . అదీ చాలా పల్చగా పది, పన్నెండు మంది వున్నారు. దీన్ని బట్టి వారి సీరియస్‌నెస్ ఎంత వుందో అర్థం అవుతుంది. ఏది ఏమయినప్పటికీ వారి బాధ్యతను వారు సక్రమంగా నిర్వర్తిస్తున్నారా లేదా అనేది ప్రజలు చూసుకుంటారు. ఈ సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను ఒక వినూత్న విధానంలో ప్రవేశపెట్టాము. ఈనాడు భారతదేశంలో ఎక్కడా వున్నది వున్నట్లు చెప్పిన సందర్భం లేదు. ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ అన్నా, ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్ అన్నా, బడ్జెట్ అన్నా సీక్రెట్‌గా వుండాలనే విధానంలో భారతదేశంలో వుండేది. వివిధ రాష్ట్రాలలోనే కాదు, భారతదేశంలోనే కాదు, ప్రపంచంలోని అనేక దేశాల్లో ఈ సీక్రెసీనే నడుస్తోంది. చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో ట్రాన్స్‌పరసీ వుండాలనే విధానంతో , మిగతా చోట్ల లాగా కాకుండా, ఫైనాన్షియల్ డిపార్ట్‌మెంట్‌లో బడ్జెట్ తయారు చేయడంలో ట్రాన్స్‌పరసీతో, వున్నది వున్నట్లు చూపించిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. ఇంత సుస్పష్టంగా బడ్జెట్ ఫిగర్స్ యిచ్చి , పరిస్థితి ఈ విధంగా వుందని చెప్పే విధానం మొట్టమొదట తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కిందని మనవి చేస్తున్నాను.

అదే విధంగా విజన్ 2020 డాక్యుమెంట్‌లో చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ప్రతిఒక్కరు విజన్ 2020 గురించి విమర్శిస్తూ వున్నారు . దీని గురించి స్పష్టం చేయవలసిన బాధ్యత నామీద వుంది. విజన్ 2020 డాక్యుమెంట్, ఇది ప్రత్యేకమైనది. వ్యక్తిగతంగా కానీయండి, సంస్థాగతంగా కానీయండి , ప్రభుత్వం కానీయండి ఎవరు చేసినా ఒక నిర్దిష్ట ప్రణాళికతో , దూరదృష్టితో ముందుకు వెళ్లగలుగుతే వారు సక్సెస్ అవుతారు. దూరదృష్టిలేని వారు ఫెయిల్ అయ్యే పరిస్థితి వుంది. అందువల్ల ఈ రాష్ట్ర ప్రభుత్వం విజన్ 2020 డాక్యుమెంట్‌ను తయారు చేసుకొని ఏయే డిపార్ట్‌మెంట్స్‌లో ఏవిధమైన కార్యక్రమాలు సాధించాలి, ఏ రకంగా విజయాలు సాధించాలి, ఏవిధంగా ఇండికేటర్స్ పెట్టుకోవాలి, ఏవిధంగా సాధించాలనే విషయంలో స్పష్టమైన గోల్ పెట్టుకొని,

దాన్ని ఎఛీవ్ చేయడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తూ వివిధ రకాల మార్పులు చేర్పులు చేస్తూ ముందుకు వెడుతోందనే విషయం తెలియజేస్తున్నాను. విజన్ 2020 డాక్యుమెంట్‌లో the policy of the Government is very clear. Our vision of Andhra Pradesh is a state where poverty is totally eradicated, where every man, every woman and child has access to not just basic minimum needs but to all the opportunities to lead a happy and fulfilling life a knowledge and learning society built on the values of hard work, honesty, discipline and collective sense of purpose. ఇది మా విధానం అనే విషయం డాక్యుమెంట్‌లోని ఫస్ట్ పేజ్ లోనే పెట్టాము. రాష్ట్రప్రభుత్వం యొక్క వుద్దేశం ఏమిటో, ఏమి చేయబోతున్నదో, ఈ రాష్ట్రాన్ని ఏవిధంగా తీర్చిదిద్దబోతున్నదో ఇందులో స్పష్టంగా కనబడుతోంది. పేదరికాన్ని నిర్మూలిస్తామని చెప్పాము. విమెన్ వెల్ఫేర్, ఛైల్డ్ వెల్ఫేర్, ఈ రెండు కాకుండా, మినిమం నీడ్స్ మాత్రమే కాకుండా సంతృప్తికరమైన జీవితాన్ని ప్రజలకు అందించాలనే వుద్దేశంతో ఈనాడు రాష్ట్రప్రభుత్వం ముందుకు వెడుతున్నదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

నాలెడ్జ్ అండ్ లెర్నింగ్ సొసైటీ గురించి చెబుతాను. ఈనాడు అమెరికా గురించి గొప్పగా చెప్పుకుంటున్నాము. యూరోప్ గురించి, జపాన్ గురించి అనేక అభివృద్ధి చెందిన దేశాలను గురించి చెప్పుకుంటున్నాము. జపాన్ అభివృద్ధి చెందడానికి కారణం టెక్నాలజీ. అమెరికా అభివృద్ధి చెందడానికి కారణం టెక్నాలజీ. జపాన్ వారు అభివృద్ధి చెందడానికి కారణం నాలెడ్జ్ సొసైటీ, లిటరసీ రేట్ కారణం . హైయెస్ట్ లిటరసీ వున్న జపాన్ నాలెడ్జ్ సొసైటీ యొక్క హ్యూమన్ క్యాపిటల్‌ను, బ్రెయిన్ క్యాపిటల్‌ను ఉపయోగించుకొని అభివృద్ధి చెందడం జరిగింది. టెక్నాలజీ ఎక్కడ వుంటుందో, నాలెడ్జ్ సొసైటీ ఎక్కడ వుంటుందో, దానివల్ల వారు అభివృద్ధి చెందడానికి అవకాశం వుంటుందనే వుద్దేశంతో ఈనాడు మన రాష్ట్రంలో కూడా చక్కటి నాలెడ్జ్ సొసైటీ వుండాలని ఒకవైపు ఇంజనీరింగ్ కాలేజెస్, మరొకవైపు మెడికల్ కాలేజెస్ ఐఐటిలు, బిజినెస్ స్కూల్, ట్రిబుల్ ఐఐటిలు మొదలైనవి పెట్టడమే కాకుండా , ఉన్న యిన్‌స్టిట్యూషన్స్‌ను డెవలప్ చేసి లిటరసీ రేటును పెంచి 2005 సంవత్సరం నాటికి నూటికి నూరు శాతం లిటరసీ రేటును పెంచుకొని, లిటరసీ సొసైటీని పెంచుతే దానివల్ల మనకు లాభాలు ఎక్కువ వుంటాయి. ఆ సొసైటీ వల్ల హ్యూమన్ క్యాపిటల్‌ను ఏర్పాటు చేసుకోవడానిక వీలుంటుంది. దీనివల్ల సమాజానికి, దేశానికి, రాష్ట్రానికి లాభం వుంటుందనే వుద్దేశంతో నాలెడ్జ్ సొసైటీగా తయారు చేయాలనే తాపత్రయం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి వుందని తెలియజేస్తున్నాను. మనం చూస్తున్నాము. ఈనాడు మన దేశంలో డాక్టర్లు బయటకు పోతున్నారు. ఇంజనీర్లు బయటకు పోతున్నారు. వారంతా అక్కడ బ్రహ్మాండంగా పని చేస్తున్నారు. వారు అమెరికా జీడిపి పెరగడానికి సహాయం చేస్తున్నారు. మిగతా దేశాల్లో ఆర్థికాభివృద్ధికి కూడా వారు దోహదపడుతున్నారు. మనం కూడా యిక్కడ యిన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడ్ చేయగలుగుతే వారు తమ కెపాసిటీని మన దగ్గర ఉపయోగిస్తారు. వారి శక్తిని మనం ఉపయోగించుకోగలుగుతే ఆ దేశాలలాగానే మన రాష్ట్రం కూడా మరింత అభివృద్ధి చెందడానికి అవకాశం వుంటుంది. నాలెడ్జ్ అండ్ లెర్నింగ్ సొసైటీని మా విధానంలో భాగంగా పెట్టడం జరిగింది. దానిలో భాగమే యింజనీరింగ్ కాలేజెస్. జిల్లా కేంద్రాలలోనే కాకుండా మారుమూల ప్రాంతాలలో , వెనుకబడిన ప్రాంతాలలో కూడా కావలసిన చోట్ల ఇంజనీరింగ్ కాలేజెస్, హైయర్ ఎడ్యుకేషన్ కాలేజెస్, మెడికల్ కాలేజెస్ యివన్నీ పెట్టాలనే వుద్దేశంతో మనం పెడుతున్నాము. ఈరోజు మేము పాలసీని నిర్ణయించలేదు. విజన్ డాక్యుమెంట్ ఈరోజు తయారయింది కాదు. అందులో అన్ని వివరాలుపెట్టడం జరిగింది. దాన్ని బేస్ చేసుకొని ఈనాడు విధానాలతో ముందుకు తీసుకుపోతోంది ఈ రాష్ట్ర ప్రభుత్వం అని ఈసందర్భంగా మనవి చేస్తున్నాను. అదే విధంగా హార్డ్ వర్క్. హార్డ్ వర్క్ గురించి మనందరికీ తెలుసు. ముఖ్యమంత్రిగారు రోజుకు 18 గంటలు పనిచేస్తారు. మిగతావారు కూడా పనిచేసే విధంగా చేస్తారు. బాగా పనిచేస్తున్నారని వారందరికీ తెలుసు. నిష్పక్షపాతంగా పోతున్నారని తెలుసు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ముందుకు పోతోందని తెలుసు. కానీ రాజకీయ లబ్ది కోసం యిదంతా చేసి లబ్ది పొందాలనే ప్రయత్నం తప్ప మరొకటి కాదు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి వుండే క్రెడిబిలిటీ భారతదేశంలో మరే రాష్ట్రానికి లేకుండా, ఈ రాష్ట్రం ఎస్టాబ్లిష్ చేసుకుందని మనవి చేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

ఈనాడు మనం బయటకు వెళ్లి చూస్తే తెలుస్తుంది. ఇతర రాష్ట్రాల వారు వచ్చి మన ముఖ్యమంత్రితో మాట్లాడతారంటే భయం . మద్రాస్ వారు వచ్చి యిక్కడ చూసి, యిక్కడి విధానం అవలంబించాలనుకుంటే దానికి అడ్డుపడ్డారు. ఇక్కడకు వచ్చి చూసి అక్కడ రైతు బజార్లు పెట్టారు.

మోడ్రన్ టెక్నాలజీని ఉపయోగించుకొని , ఆ టెక్నాలజీతో డెవలప్ చేసుకోవాలనే వుద్దేశంతో మన ముఖ్యమంత్రిగారు అనేక దేశాలకు స్పెషల్ యిన్వయిటీగా వెళ్లి అనేక స్పీచెస్ యివ్వడం మాత్రమే కాకుండా , పెద్ద పెద్ద దేశాధినేతలను కూడా కలుసుకోవడం జరిగింది. 1983కి ముందు ఆంధ్రప్రదేశ్ ఎక్కడ వుందో ఎవరికీ తెలియదు. ఎవరినయినా అడిగితే మద్రాసీలు అనేవారు. 1983లో ఆత్మ విశ్వాసం పేరుతో యన్.టి. రామారావు గారు ప్రజలముందుకు వెడితే దానికి ఓటు వేసిన తరువాత అప్పుడు బయటి ప్రపంచానికి తెలిసింది ఆంధ్రులనేవారు వున్నారని. That is the importance of Telugu Desam Party. భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ వుందని తెలియడమే కాకుండా తెలుగువారు వున్నారని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు వున్నారని, ఆయన ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని బయటి ప్రపంచానికి తెలిసింది.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: ఆర్థిక శాఖ మంత్రిగారు మమ్ములను ఎందుకు యింతగా హింసిస్తున్నారు? ఏమి పాపం చేశామని హింసిస్తున్నారు? బడ్జెట్ రిప్లయ్ యివ్వమంటే యింత కోపమా? సబ్జెక్ట్‌కు రండి. ఆత్మగౌరవం గురించి చెప్పిన రామారావుగారు ఎక్కడికి పోయారు? ఆయనను మీరు ఎక్కడికి పంపించారండీ? బడ్జెట్ గురించి మాట్లాడండి.

శ్రీ వై. రామకృష్ణుడు : నేను ప్రతి పాయింట్‌కు వస్తున్నాను.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: మీరు నిజంగా మమ్ములను బాధపెడుతున్నారు. మా పైన మీకు కోపం ఎందుకు?

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, రాజశేఖరరెడ్డి గారు దాదాపు రెండున్నర గంటలసేపు మాట్లాడారు. వైండింగ్ అప్ సందర్భంగా రెండు గంటలు మాట్లాడడం జరిగింది. నేను చాలా సీరియస్‌గా పాయింట్స్ నోట్ చేసుకుందామంటే దానిలో పాయింట్స్ ఏమీ కనబడలేదు. వారు పొలిటికల్‌గా మాట్లాడారు. నేను పొలిటికల్‌గా ఒకటి రెండు పాయింట్స్ నోట్ చేసుకున్నాను. ఈ ప్రభుత్వం గత ఆరు సంవత్సరాలుగా ఏమి చేసింది అని వారు అడిగారు. రెండింటికీ సమాధానం చెప్పవలసిన బాధ్యత నాకు వుంది.

మ.3.20

సమాధానం చెబుతున్నాను. వారు చెప్పినపుడు రెండున్నర గంటల సేపు నేను రాసుకున్నాను. రూల్సు ప్రకారం ఫైనాన్సు మినిస్టరు రిప్లయికి టైముండదు. కాని సభ్యులకు 30 నిముషాల కంటే ఎక్కువ టైముండదు. అయినప్పటికీ మీరిచ్చిన పర్మిషనుతో మాట్లాడుతున్నాను. రెండున్నర గంటలైనా కూర్చోవాల్సిన అవసరం ఉంది. గతంలో (ప్రధాన ప్రతిపక్షాన్ని ఉద్దేశించి) మీరు పోయారు. ఈసారైనా ఉండాలని కోరుతున్నాను. ఈసారైనా మేము చెప్పాలి. మీరు ఉంటే, వింటే మేము కనీసం 2 గంటలైనా చెబితే, కనీసం ఒక నిముషంలో చెప్పిందైనా వారికి ఎక్కుతుందనే ఆశతో చెబుతున్నాను. ఎక్కుతుందో లేదో నాకు తెలియదు.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి ః– శంభో శంకర.

శ్రీ వై. రామకృష్ణుడు ః– ఆ విధంగా ఈ ప్రభుత్వం హార్డువర్క్ గాని, ఆనెస్టీ గాని, డిసిప్లిన్ గాని, కలెక్టివ్ సెన్స్ ఆఫ్ పర్పస్ గాని – ఇవన్నీ చేయాలనే సిద్ధాంతంతో ముందుకు వెడుతోంది. ఇదే కాకుండా ఒకసారి మనం చూస్తే, 'ప్రజెంట్ ' గురించి చెప్పుకునేటప్పుడు, విజన్ గురించి చెప్పుకునేటప్పుడు, 'పాస్ట్' గురించి కూడా ఆలోచించాలి. ఈ రాష్ట్రంలో గాని, ఈ దేశంలో గాని ఇంత క్లిష్టమైన పరిస్థితులు రావడానికి ఈ దేశాన్ని ఎక్కువ కాలం పరిపాలించినది ఎవరు? ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన వారెవరు? వాళ్లు చెప్పిన పోలసీలలో కన్సిస్టెన్సీ ఉందా? ఏ విధానం అవలంభించారు? దాని వల్ల రిపర్కషన్స్ దేశం, రాష్ట్రం ఎకానమీల మీద ఉందా అనేది మనం చూసుకోవాలి. గత చరిత్ర మరచిపోకూడదు. మరచిపోయి ముందుకు వెళ్లలేము. దానిని బేస్ చేసుకుని చూస్తే, ఈనాడు పరిస్థితులు ఎట్లా ఉన్నాయో మనకర్థం అవుతాయి. అందుచేత, విజన్ గురించి మరొకసారి చెప్పాలనుకుంటూ, ఈ రాష్ట్ర పరిస్థితికి వస్తున్నాను.

ప్రతి స్టూడెంటుకి ఒక విజన్ ఉంటుంది. చిన్నప్పుడు చదువుకునేటప్పుడు డాక్టరు కావాలని, లాయరు కావాలని, లేకపోతే ఐ.టి. ప్రొఫెషనల్ కావాలని, మంచి పొలిటీషియన్ కావాలని విజన్ ఉంటుంది. అదే విధంగా రైతుకి మంచి పంట పండించుకోవాలని, బాగా డబ్బు రావాలని ఉంటుంది. బిజినెస్‌మేన్‌కి బాగా సంపాదించుకోవాలని, బాగా ఎస్టాబ్లిష్ చేసుకోవాలని ఉంటుంది. ఇట్లా ప్రతి వ్యక్తికి విజన్ ఉంటుంది. ఆ విజన్‌తో ముందుకు పోవాలి. బహుశా ఏ విజనూ లేకుండా ఉన్నది కాంగ్రెసు పార్టీయేననుకుంటాను. నాకు విజన్ కనిపించలేదు, విజన్ లేదు, విజన్ ఎందుకు, మీకు ఎందుకుంది – ఇటువంటి ప్రశ్నలు వేస్తే బహుశా విజన్ లేకుండా దాదాపు 47 సంవత్సరాలు ఈ దేశాన్ని పరిపాలించింది మీరే. మొన్న జరిగిన ఎన్నికలలో చూస్తే, ఓటరుకి కూడా విజన్ ఉంటుందని స్పష్టమైంది. దానిని మరిచిపోకూడదు. ఓటరుకు కూడా ఏ విధంగా వెళ్లాలనే ఆలోచన ఉంటుంది. ఓటు వేశాక తనకి కావలసింది ఆలోచించుకుంటాడు. ఏ నాయకుడు తమ కోరికలు తీరుస్తాడో ఆలోచిస్తాడు. ప్రతి ఒక్కరికీ ముందుకు వెడుతున్నపుడు ఆ విధమైన విజన్ ఉంటుంది. రాజశేఖరరెడ్డి గారు విజన్ కనిపించడం లేదంటే రాంగ్ మెసేజ్ పోతుంది. చూపు లేదంటే క్లారిఫై చేసుకోవాలి. విజన్ అంటే దూరదృష్టి, చూపు అని కూడా అర్థం. రెండవదానికి అప్లయి అయితే చాలా ప్రమాదకరమైన పరిస్థితి. ప్రభుత్వానికి విజన్, నిర్దిష్టమైన లక్ష్యాలు ఉన్నాయి కాబట్టే ప్రభుత్వం ముందుకు వెడుతోందని మనవి చేస్తున్నాను.

ఒకసారి గత చరిత్ర చూస్తే, 'మార్కెట్ ఎకానమీ' అన్నారు. రెండవది, 'గరీబీ హటావో' అన్నారు. తర్వాత ' జై జవాన్, జై కిసాన్ 'అన్నారు. ఆ తర్వాత 'టెక్నాలజీ' అన్నారు. పి.వి. నరసింహారావు గారు వచ్చేక 'న్యూ ఎకనమిక్ పోలసీ' అన్నారు. ఒక్కొక్క పీరియడ్‌లో ఒక్కొక్క విధానం ప్రవేశ పెట్టి, ఏ విధమైన కన్సిస్టెన్సీ లేకుండా చేశారో ఆలోచించుకోవాలి. ఆ రోజున్న టెక్నాలజీ గాని, రివల్యూషన్ గాని ఏదీ ఉపయోగించుకోలేదు. ఒక వ్యక్తి వచ్చి అతని ఆలోచన మేరకు ఈ దేశాన్ని పరిపాలించడం జరిగింది. మార్కెట్ ఎకానమి, గరీబీ హటావో, జైజవాన్ జైకిసాన్, న్యూ ఎకనామిక్ పోలసీ అంటూ ఈ విధంగా 1996 వచ్చే సరికి ఈ దేశం యొక్క పరిస్థితి ఎట్లా వుందంటే, నా స్వంత మాటలు చెప్పడం లేదు. అంతా ఎక్స్‌పర్ట్సు, బుక్స్ రాసిన వారు చెప్పిన దానిని చెబుతున్నాను. భారతదేశాన్ని ఏ విధంగా తయారు చేస్తున్నారో, ఇది ఒక ఉదాహరణ.

Ranbir Vohra wrote a book entitled Making of India. అధ్యక్షా, 1996 వచ్చే సరికి అసలు ఈ దేశం యొక్క ఆర్థిక వ్యవస్థ ఎట్లా ఉంది? " When Rao assumed power, the country was in the throwesse of terrible economic crisis, the growth rate of the GDP had all in the previous years. The wholesale price index had more than doubled. Inflation was soaring and industrial production was stagnating. In 1991, India's foreign exchange reserves had been depleted to such a level that the Reserve Bank of India was forced to sell some of its gold stock to keep the country from defaulting on its international debt. India's

fragile economy appeared to be on the verge of total collapse." This is the situation. This is the hierarchy we had in the Parliamentary Democracy.

అందుచేత, ఆ రోజున కాంగ్రెసు ప్రభుత్వం ఉండేటప్పటికి ఈ దేశం యొక్క ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైంది. ఈ రాష్ట్రం యొక్క ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైంది.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, ఆయన చదివిన ప్రకారం, When Rao assumed power in the year 1991. అంతకు ముందున్న 3 - 4 సంవత్సరాలు అధికారంలో ఎవరున్నారు? వి.పి. సింగ్ ( ఎట్సెట్రా ....) ఎవరిని మీరు మోసం చేస్తున్నారు? మీరు సపోర్టు చేసిన గవర్నమెంటు అధికారంలో ఉన్నపుడు బంగారం అమ్ముకున్న ఘన కీర్తి ఎవరిది? తలతిక్కనా? బంగారం అమ్ముకున్నది చంద్రశేఖర్ ప్రధానమంత్రిగా ఉన్నపుడు. When Rao assumed power, this was the state of affairs. తలతిక్క..

శ్రీ వై. రామకృష్ణుడు :- నేను మాట్లాడేటప్పుడు చెప్పాను. 1947 నుంచి 1996 వరకూ రెండు సంవత్సరాలు జనతా పార్టీ, నేషనల్ ఫ్రంట్ తప్ప మిగతా టైము కాంగ్రెసు పార్టీ ఈ దేశంలో అధికారంలో ఉంది. ఈ రాష్ట్రంలో మెజారిటీ పాలన చేసింది. 1991లో పి.వి. నరసింహారావు అధికారంలోకి వచ్చే సరికి ఇటువంటి పరిస్థితి ఏర్పడి వుంది. అందుచేత మన్మోహన్ సింగ్ గారు ఎకనామిక్ రిఫారమ్సు తీసుకురావాలని, న్యూ ఎకనామిక్ పోలసీ తెస్తే, మీరు చేస్తున్నదేమిటి? ప్రణబ్ ముఖర్జీ కమిటీ వేసి, ఆ కమిటీ రికమెండ్ చేసి, న్యూ ఎకనామిక్ పోలసీ గ్లోబల్ లెవెల్లో సిస్టం ఇంప్రూవ్ కావాలంటే మళ్లీ బ్యాక్ టు స్క్వేర్ నిర్ణయాలు చేయడం లేదా అని అడుగుతున్నాను. 1991లో ఉన్న పరిస్థితి కాదు. అంతకు ముందున్న ఈ బుక్‌లో ఉన్నవి అందజేస్తున్నాను. The decline of the Congress from 1985 to 1996.

" To achieve their noble end, ..( what is their noble end, just power, to achieve their noble end) they reduced the sovereignty of the Parliament and the autonomy of the judiciary, made a mockery of the Federal system by reducing State Chief Ministers to a position of surveillity, undermined the institution of law and order and corrupted the bureaucratic system. Worse still, in the name of national unity. They did not hesitate to use State's power to suppress all Opposition resorting even to State violence." This is what the intellectuals are saying about the initial rule of our Congress-I in this country.

ఇంత డీటెయిల్డుగా చెప్పాల్సిన అవసరం లేదనుకుంటాను. అందుచేత ఇటువంటి పరిస్థితులలో ఇది మన హిస్టరీ. దీని నుంచి బయటపడి, అభివృద్ధి చేయాలనుకున్నప్పుడు కొంచెం కష్టమైన పరిస్థితి ఉన్నప్పటికీ నిర్దిష్టమైన ఆలోచన ఉన్న నాయకులు కావలసిన అవసరం ఉంది. అటువంటి నాయకుల అడుగుజాడలలో గాని, పరిపాలనలో గాని రాష్ట్రప్రభుత్వం అనేక రంగాలలో అభివృద్ధి చేసుకోవాలనే ఉద్దేశంతో ముందుకు పోతున్న విషయాన్ని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.
మ . 3.30

ఇంతకుముందే స్ట్రేటజీ పేపర్ల గురించి చెప్పాను . దాని గురించి ఎటువంటి రిప్లయి రాలేదు . ఈనాడు చంద్రబాబు నాయుడుగారికి విజన్ లేదని కొంతమంది మాట్లాడారు . ప్రభుత్వానికి విజన్ లేదని కొంతమంది మాట్లాడారు . రాష్ట్రంలో ప్రజల కాన్ఫిడెన్ ఏవిధంగా ఉందో మనకు అర్థం అయింది . ప్రజల కాన్ఫిడెన్స్ చంద్రబాబు నాయుడుగారి ప్రభుత్వం మీద ఉంది కాబట్టే మొన్న జరిగిన ఎన్నికల్లోను, నిన్న జరిగిన ఉప ఎన్నికల్లోను కూడా గెలవడం జరిగింది . ఇక నేషన్‌వైడ్ చూస్తే పక్క రాష్ట్రాలకు వెళ్లి చూస్తే చంద్రబాబు నాయుడు గారి వంటి నాయకత్వం మనకు ఉంటే బాగుండేదనే ఆలోచనతో ఉన్నారు . కావాలంటే మీ ముఖ్యమంత్రులను అడగండి . మీరు పరిపాలిస్తున్న 1, 2 రాష్ట్రాలకు

వెళ్లి నడుం కట్టుకొని మీకు ఎవరి నాయకత్వం కావాలని అడిగితే మా చీఫ్ మినిస్టరు కంటే మీ చీఫ్ మినిస్టరు మా పరిపాలన చేస్తే బాగుపడతామనే ఆలోచన చెబుతారో లేదో అడగమని చెబుతున్నాను . ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ ఇండియా మ్యాప్‌లోనే సరిగా కనిపించేది కాదు, ఇప్పుడు ప్రపంచమ్యాప్‌లో ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు కనబడడానికి కారణం It is only just because of Chandrababu Naidu. ఈనాడు స్టేట్ లెవెల్లో గాని, నేషనల్ లెవెల్లో గానీ, ఇంటర్నేషనల్ లెవెల్లో గాని స్టేట్‌కు క్రెడిబిలిటి ఉందంటే, అదిస్టేట్ చీఫ్ మినిస్టరు క్రెడిబిలిటి తప్ప వేరే కాదని మనవిచేస్తున్నాను . That is the credibility that this Government has got. స్వామి వివేకానంద అంటారు ' వెలిగే దీపం పది మందికి వెలుగు నివ్వగలదు ' ఆరిపోయిన దీపం ఎవరికి వెలుగునిస్తుంది ? అందువలన వెలుగుతున్న చీఫ్ మినిస్టరు పదిమందికీ వెలుగు చూపించగలరనే విశ్వాసం ప్రజలకు ఉంది . మీకు అటువంటిది 1983 లో లేదు, 1991 లో లేదు, 96 లో లేదు . మళ్లీ వచ్చే అవకాశం కూడా కనబడడం లేదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . రాజశేఖర రెడ్డిగారికి బాగా తెలుసు . బహుశా వారు బైబిల్ చదివే వుంటారు . అందులో చాప్టర్ 29, లైన్ 18 లో Where there is no vision the people will perish. మాకు విజన్ ఉంది కాబట్టి ఫ్లోరిష్ రావడానికి అవకాశం ఉంది, మీకు విజన్ లేకపోతే ఫ్లోరిష్ కావడానికి అవకాశం లేదని బైబిల్‌లో సుస్పష్టంగా చెప్పబడింది . ఇంకొకటి చెప్పాల్సిన అవసరం ఉంది . ఫ్రెడరిక్ ల్యాండ్‌బ్రిడ్జ్ ఈ విధంగా అంటారు He is an intellectual. 'Two men look at through the same bars - one sees the mud and one sees the stars.' దాని గురించి ఎక్స్‌ప్లెయిన్ చేయాల్సిన అవసరం లేదని అనుకుంటున్నాను . ఇద్దరు మనుష్యులు ఒకేచోట నిలబడితే ఒకరికి మట్టి కనిపిస్తుంది, మరొకరికి స్టార్స్ కనిపిస్తాయి . మనం చూచేదానిని బట్టి మన ఆలోచన బట్టి ఫలితం ఉంటుందనే దానిని సందర్భంగా మనవిచేస్తూ, మనం రాష్ట్రంలో ప్రధానమయిన బాధ్యత కలిగిన ప్రజాప్రతినిధులుగా వున్నాము . రాష్ట్రప్రభుత్వం విజన్‌తో ముందుకు వెళుతోంది, మీ అందరి మేధాసంపత్తి ఉపయోగించి చక్కటి సలహాలు ఇవ్వండి, రాష్ట్రప్రభుత్వం ఇబ్బందులలో ఉంది . ఆర్థిక ఇబ్బందుల గురించి మీరు చెప్పనవసరం లేదు . మేము దాని గురించి స్ట్రాటజీ పేపర్ పెట్టడం జరిగింది . బడ్జెట్‌లో కూడా చెప్పాము . ఉన్నదానిని ఏవిధంగా ఉపయోగించుకోవాలి, భవిష్యత్తులో ఏవిధంగా స్ట్రాటజీ వర్కవుట్ చేయాలని చెప్పడం జరిగింది . దానికి సలహాలు ఇస్తే బాగుంటుంది .

విజన్ డాక్యుమెంట్ తయారుచేశాము . దానిప్రకారం చూస్తే, 30 లక్షల కోట్ల రూపాయలు కావలసి ఉంటుంది . ఆ డబ్బు ఈ ప్రభుత్వానికి ఏవిధంగా వస్తుందని శాసనసభలో లేవనెత్తడమే కాకుండా బయటకూడా లేవనెత్తడం జరిగింది . పోయినసారి అప్రాప్రియేషన్ బిల్లుపై మాట్లాడినపుడు దీనిని గురించి కొంతవరకు మాట్లాడాను . మళ్లీ క్లారిఫై చేయాల్సిన అవసరం ఉంది . దీంట్లో మూడు రకాలైన ఇన్వెస్ట్‌మెంట్స్ జరుగుతాయి, ఒకటి ప్రభుత్వపరంగా జరిగే ఇన్వెస్ట్‌మెంట్, రెండ వది గవర్నమెంట్ స్పాన్సర్డ్ ఇన్వె స్ట్‌మెంట్, మూడవది గవర్నమెంట్ ప్రమోటెడ్ ఇన్వెస్ట్‌మెంట్ . దీనిపై గవర్నమెంట్ చేసే ఎక్స్‌పెండిచర్ స్ట్రాటజీ తయారుచేసుకోవడం జరిగింది . ఏదో పారాగ్రాఫ్ చేసి 30 లక్షల కోట్లు ఖర్చవుతుంది కాబట్టి మేము చేస్తామనిచెప్పడం కాదు . దానికి కావలసిన ప్రిపరేషన్ రాష్ట్రప్రభుత్వం చేస్తుంది అని చెప్పడానికి ఈ ప్రయత్నం చేస్తున్నామని చెబుతున్నాను . 98-99 నుండి 2001-2002 వరకు చూస్తే గవర్నమెంట్ ఎక్స్‌పెండిచర్ రు . 52 వేల 44 కోట్లు అవుతుంది . క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ చూస్తే రు 15 వేల 870 కోట్లు ఈ సంవత్సరంతో కలిపితే ఖర్చవుతుంది . టోటల్ ఎక్స్‌పెండిచర్ 98-99 నుండి 2001 -2002 ఎస్టిమెట్ చూస్తే రు 67 వేల 914 కోట్లు . ఇందులో యావరేజ్ గ్రోత్‌రేటు 14 .57 శాతం దాదాపు 15 శాతం 4 సంవత్సరాలలో ఉంది . దానిని ప్రాజెక్ట్ చేసుకోవడం జరిగింది . ప్రతి సంవత్సరం 14 శాతం ఖర్చు చేస్తే విజన్ 2020 మొత్తం ఎక్స్‌పెండిచర్ రు. 18 లక్షల 62 వేల 150 కోట్లు ప్రాజెక్ట్ చేయడం జరిగింది . ఇది గవర్నమెంట్ ఇన్వెస్ట్‌మెంట్ . ఇందులో కొంతవరకు ఇప్పటికే ఖర్చుచేశాము . 2001 -2002 నాటికి 15 శాతం గ్రోత్‌రేటు సాధించడరం దరిగింది . భవిష్యత్తులో ఆవిధంగా

మెయిన్‌టెయిన్ చూస్తే విజన్ 2020 డాక్యుమెంట్ ప్రకారం దాదాపు రు 14 లక్షల కోట్లు ఖర్చుచేసేదానికి అవకాశం ఉంటుందనే ఉద్దేశ్యంతో అంచనాలు తయారుచేసుకోవడం జరిగింది .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : రాష్ట్ర ఆదాయం 15 శాతం పెరుగుతుందని అంటున్నారా ?

SRI Y. RAMAKRISHNUDU: This is development expenditure. డెవలప్‌మెంటుకు రు 30 లక్షల కోట్లు ఎక్కడనుండి తెస్తారని మీరు అడిగినదానికి సమాధానం చెబుతున్నాను . This is not receipt and this is expenditure. I am talking of development expenditure. I told about revenue expenditure and capital expenditure, both put together. I am not talking about receipts and I will come to the receipts later. ఏదయితే రాష్ట్రప్రభుత్వం దాదాపు 14 లక్షల కోట్ల రూపాయలు 2020 నాటికి ఖర్చుచేయాలని అనుకున్నామో ఆ డాక్యుమెంటు ప్రకారం 15 శాతం గ్రోత్‌రేటు మెయిన్‌టెయిన్ చేయగలిగితే 2010-2011 నాటికి రు 73,534 కోట్లకు చేరతాము . 2019-2020 నాటికి రు 2,58,684 కోట్లకు చేరతాము . ఆ గ్రోత్‌రేట్ మెయిన్‌టెయిన్ చేస్తే 2020 నాటికి రు 18,67,151 కోట్లు ఖర్చుచేయడానికి అవకాశం ఉంటుందని అంచనా వేయడం జరిగింది . దీంట్లో కొంతభాగం ఇప్పటివరకు ఖర్చుచేయడం జరిగింది . This is the main point. దీనిని బట్టి చూస్తే ఇంకా 4 లక్షల కోట్లు అధికంగా ఖర్చుచేయడానికి ప్రాజెక్ట్ చేసి పెట్టుకోవడం జరిగిందని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను . This is what I want to clarify on the floor of the House to everybody. My clarifications should have to go to the people and to the Members of this House. This is against Rs.14 lakh crores which is stipulated in Vision 2020 document.

మ. 3.40

This is only Government investment. గవర్నమెంటు స్పాన్సర్డ్ ఇన్‌వెస్టుమెంట్ అని మనవి చేస్తున్నాను. అదే విధంగా గవర్నమెంట్ ప్రమోటెడ్ ఇన్‌వెస్ట్‌మెంట్ ఇండస్ట్రీ ఉంది, ఐ.టి. ఉంది, టూరిజం ఉంది. అది గాక సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ఉన్నాయి. ప్రైవేట్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ ఉన్నాయి. వాటికి కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సౌకర్యాలు సమకూర్చగలిగితే ప్రైవేట్ పీపుల్ ఇన్‌వెస్టుమెంట్ కూడా ఎక్కువ ఉంటుంది. దానిని కూడా ఎస్టిమేట్ చేసుకోవడం జరిగింది. ఆ విధంగా దాదాపు రూ.16 లక్షల కోట్లు వరకు ప్రైవేట్ ఇన్‌వెస్టుమెంట్సు ఈ రాష్ట్రానికి రావాలనుకుంటున్నాము. దానిని సాధించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మనవి చేస్తున్నాను. ఇది విజన్ 2020 డాక్యుమెంటులో మేము ప్రవేశపెట్టినది. మేము అనుకున్న రూ.30 లక్షల కోట్లకు ప్రభుత్వానికి ఏ విధంగా ఇన్‌వెస్టుమెంటు వస్తోంది. అదే విధంగా ప్రైవేటు సంస్థల నుంచి ఇన్‌వెస్టుమెంటు ఎట్లా వస్తుంది, ప్రజల నుంచి ఇన్‌వెస్టుమెంటు ఏ విధంగా వస్తుంది అనేది సిస్టమేటిక్‌గా స్ట్రాటెజీగా ప్లాను తయారుచేసి ముందుకు వెడుతున్నాము. అందుచేత ఊరికే కాగితాల మీద కబుర్లు చెప్పడానికి ఇవ్వడం లేదు. ఈ ప్రభుత్వం ప్రతి చోట ప్రతి విషయంలోనూ ఇండికేటర్సు పెడుతున్నాము. ఏ డిపార్టుమెంటు ఎంత ఎఛీవ్ చేయాలి, ఎలా ఫంక్షను చేయాలి, ఇటు రెవెన్యూ ఎర్నింగ్ డిపార్టుమెంట్సు గాని, అటు ఎక్స్‌పెండిచర్ డిపార్టుమెంట్సు గాని అన్నీ స్ట్రీమ్‌లైన్ చేసుకుని, విజన్ డాక్యుమెంటుకి అనుగుణంగా సూచనలతో ముందుకు పోతున్నాము. అదే విధంగా ప్రైవేట్ ఇన్‌వెస్టుమెంట్సులో కూడా మొన్న జనవరి, 2001లో పార్టనర్‌షిప్ సమిట్‌లో చూశాము. ఇప్పటికే కొంతవరకూ ఇన్‌వెస్టుమెంటు వచ్చింది. అదే విధంగా ప్రాజెక్టు పైప్‌లైన్ ఇంప్లిమెంటేషను చూస్తే దాదాపు లార్జ్ మీడియం సెక్టారు గాని, స్మాల్ స్కేల్ సెక్టారుగాని దాదాపు రూ.72,959 కోట్ల 62 లక్షల వరకూ పైప్‌లైన్ ఇండస్ట్రీస్ ఉన్నాయి. అదే విధంగా Projects for which MOUs were signed and investments formed on the eve of partnership summit during 2001.అదే విధంగా వాటికి సంబంధించిన టూరిజం గాని, ట్రాన్స్‌పోర్టు గాని, రోడ్స్ అండ్ బిల్డింగ్సు గాని, ఐ.టి. అండ్ సి. గాని, మునిసిపల్ డిపార్టుమెంటు గాని, ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ డిపార్టుమెంటు గాని చూస్తే, ఐ.ఐ.సి., ఎ.పి ఐ.ఐ.సి. లతో కలిపి చూస్తే రూ.36,031 కోట్ల, 10 లక్షలు ఉంది. అదే విధంగా 33 ప్రాజెక్టులు ఆఫర్ చేస్తున్నారు. వాళ్లు రావడానికి సిద్ధంగా ఉన్నారు. రూ.21,473 కోట్లు, గ్రాండ్ టోటల్ గా చూస్తే ఒక లక్షా 30 వేల 445 కోట్ల, 72 లక్షల ఈనాడు ఇన్‌వెస్టుమెంట కొరకు

అయ్యాయి. కొన్ని ఎం.ఓ.యు.లు అయ్యాయి. కొన్ని రావడానికి సిద్ధంగా ఉన్నారు. ఆ విధంగా ప్రైవేటు ఇన్‌వెస్టుమెంటు చూస్తే 32 MOUs were signed with an in vestment of 24,391.30 crores. ఈ విధంగా చూస్తే ప్రైవేటు రంగంలో కావలసిన ఇన్‌వెస్టుమెంటు రావడానికి కావలసిన ఏర్పాట్లు రాష్ట్రప్రభుత్వం చేస్తోంది. ఒకప్రక్క ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయాలి. మరొకవైపు ఫ్రీ ఎకనామిక్ జోన్, ఐ.టి.లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, టూరిజంలో కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెట్టుకుంటున్నాము. ఇదంతా ప్రభుత్వంలో గాని, ప్రైవేటులో గాని ఇన్‌వెస్టు చేస్తే బాగుంటుందనే ఉద్దేశంతో రోడ్సు డెవలప్‌మెంటు, పోర్ట్సు డెవలప్‌మెంటు, ఏర్‌పోర్ట్సు డెవలప్‌మెంటు చేస్తూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తయారుచేస్తున్నాము. గత సంవత్సరంలో మన నష్టపోయింది రికవర్ చేయడానికి ఇమేజ్ అవసరం. ఆంధ్రప్రభుత్వం నేషనల్ లెవెల్‌లోనూ, ఇంటర్నేషనల్ లెవెల్‌లోనూ మంచి ఇమేజ్‌ను, క్రెడిబిలిటీని ఎస్టాబ్లిష్ చేసుకున్నాము. ప్రతి ఒక్కరు ఇన్‌వెస్టు చేయాలన్న ఆలోచనతో ముందుకు వస్తున్నారు. వారికి కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చరు ప్రొవైడ్ చేయాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతోంది. ఇదే విధంగా Compartive statement of implementation of proposals చేస్తూ gone into production టోటల్ ప్రపోజల్సు ఏవైతే వచ్చాయో వాటిలో ఎ.పి.లో 42 శాతం ఆల్‌రెడీ ప్రొడక్షనులోకి వెళ్లాయి. అండర్ ఇంప్లిమెంటేషను 20 శాతం ఉన్నాయి. ఇవి మహరాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, యు.పి., కర్ణాటకలలో చూస్తే ఆయా రాష్ట్రాలకు వచ్చిన ప్రపోజల్సులో ఎంత శాతం ప్రొడక్షనులోకి వెళ్లాయంటే, మహరాష్ట్ర 40 శాతం, గుజరాత్ 40 శాతం, తమిళనాడు 32 శాతం, యు.పి. 34 శాతం, కర్ణాటక 26 శాతం. ఇతర రాష్ట్రాలలో వచ్చిన ప్రపోజల్సులో ప్రొడక్షనులోనికి వెళ్లిన వాటి శాతం కంటే, మన రాష్ట్రంలో ఎక్కువ ఉంది. ఇది ఆలోచించవలసిన విషయ మని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. టోటల్ ఇన్‌వెస్టుమెంటు చూస్తే 2000 సంవత్సరంలో టోటల్ ఇన్‌వెస్టుమెంటు గ్రోత్ రేట్స్ మహరాష్ట్రలో 11.5 శాతం, గుజరాత్‌లో 10.3 శాతం, తమిళనాడులో 11.5 శాతం, కర్ణాటకలో 7.7 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 10.3 శాతం, ఒరిస్సాలో 7.4 శాతం ఉన్నాయి. అదే విధంగా ఇంప్లిమెంటేషను చూస్తే మన రాష్ట్రంలోనే 10.3 శాతం ఉంది. అనగా మనం మూడవ స్థానంలో ఉన్నాము. ఇంప్లిమెంటేషను చూస్తే మహరాష్ట్ర 14.7 శాతం, గుజరాత్‌లో 10.2 శాతం, ఎ.పిలో 8.2 శాతం.

ఈనాడు మనం ఇండస్ట్రియలైజేషన్ కాంపిటీషనులో లేము. అయితే ఫస్ట్ ప్లేస్ కొరకు చూస్తున్నాము. ఈ దేశంలో ఇండస్ట్రియల్ రెవల్యూషన్ వచ్చినపుడు దానిని మనం ఉపయోగించుకోలేకపోయాము. ఆనాడు ఇండస్ట్రియల్ రెవల్యూషనును ఉపయోగించుకుని, ప్రపంచం అంతా గ్రోత్ పెంచుకుని ముందుకు వెళ్లిన సందర్భంలో ఇదే కాంగ్రెసు ప్రభుత్వం కేంద్రంలో ఉంది. ఆనాడు ఇండస్ట్రియల్ రివల్యూషన్ ప్రపంచంలో వచ్చినపుడు దానిని గురించి ఆలోచన లేక మనం చేపట్టలేకపోయాం. అందువల్ల ఎంతో నష్టపోయాము. దానివల్ల భారతదేశమే కాదు, రాష్ట్రాలు కూడా నష్టపోవడం జరిగింది. ఆరోజు ఇండస్ట్రియల్ రివల్యూషన్ అవలంభించి ఉంటే స్ట్రాటజీ పెట్టుకుని వుంటే దేశం, రాష్ట్రాలు కూడా డెవలప్డ్ కంట్రీస్‌తో సమానంగా ఉండే పరిస్థితి ఉండేది. దానిని మిస్ అయ్యాం కాబట్టి ఈనాడు మనం సర్వీసు సెక్టారు వైపు చూడవలసి వస్తున్నది. యు.ఎస్.ఎ. గాని, జపాన్ గాని చూస్తే వాళ్లు మొట్టమొదట అగ్రికల్చర్ నుంచి ఇండస్ట్రీస్‌కు వెళ్లారు. ఇండస్ట్రీస్ నుంచి సర్వీస్ సెక్టారుకి ఇప్పుడు పోతున్నారు. దురదృష్టవశాత్తు భారతదేశం ఆనాడు ఇండస్ట్రియల్ రెవల్యూషన్ మిస్ అయినాము. అందుచేత అగ్రికల్చర్ సెక్టారు నుంచి సర్వీసు సెక్టారుకి డైరెక్టుగా జంప్ అవుతున్నాము. ఈ ఎకానమీలో ఇబ్బందికరమైన పరిస్థితులున్నాయి. అందుచేత మనం ఈరోజు సిస్టమేటిక్‌గా ఒక విజన్‌తో ముందుకు నడవాలనే ఆలోచనతో ఉన్నాము. ఇండస్ట్రియల్ రివల్యూషనును మిస్ అయి, ప్రపంచంలో చుట్టుప్రక్కల జరుగుతున్న టెక్నాలజీని మనం ఉపయోగించుకోలేకపోతే అభివృద్ధి పంథాలోకి వెళ్లలేము. ప్రపంచ టెక్నాలజీని ఉపయోగించుకోలేము. అదే విధంగా ప్రపంచంలో జరుగుతున్న విధానాన్ని కూడా ఉపయోగించుకోలేము.

సర్వీసు సెక్టారు గురించి రాజశేఖరరెడ్డి గారు మాట్లాడేరు. దానివల్ల ప్రపంచంలో గాని, భారతదేశంలో గాని, రాష్ట్రాలలో గాని 86 లేక 87 లక్షల వరకూ అగ్రికల్చర్ సెక్టారుకు ప్రాధాన్యత ఉంది. ఈరోజ కూడా అగ్రికల్చర్ లేబర్ అగ్రికల్చర్ మీద ఆధారపడే వారు ఎక్కువ మంది ఉన్నారు.

ప్రొడక్షను విషయంలో మన కంట్రిబ్యూషన్ జిఎస్‌డిపికి గాని, జిడిపికి గాని చూస్తే అగ్రికల్చర్ సెక్టారు నుంచి డైరెక్టుగా ఇండస్ట్రీస్‌కు, ఇండస్ట్రీస్ నుంచి సర్వీస్ సెక్టారుకు మారుతోందని గమనించాలి. దీనికి ప్రధానమైన కారణం సర్వీస్ సెక్టారులో ఉన్న స్కోప్. కావలసిన ఇన్‌వెస్టుమెంటు ప్రైవేటు సెక్టారులో వస్తుంది. ఈనాడు ఐ.టి. డెవలప్‌మెంటు చూస్తున్నాము. ఐ.టి. బ్రహ్మాండంగా కంట్రిబ్యూట్ చేస్తోంది. అమెరికా విషయం చూస్తే వారి జి.డి.పి. పెరగడానికి కారణం ఐ.టి. మనం చరిత్ర గుర్తు తెచ్చుకోవలసిన అవసరం ఉంది. జరుగుతున్న విధానాలను అవలంభించవలసిన అవసరం ఉంది. జపాన్‌ను తీసుకుంటే రెండు సంవత్సరాల క్రితం వారి ఎకానమీ కొలాప్స్ అయ్యే పరిస్థితి వచ్చింది. వాళ్లు రియలైజ్ అయ్యి, ఐ.టి. విధానం అవలంభించకపోవడం వల్లనే తమ ఆర్థిక వ్యవస్థ కుంటుపడిందని, ఐ.టి. ని ఉపయోగించుకున్న దేశాలు ముందున్నాయని గమనించగలిగారు. కాబట్టి ఐ.టి. ప్రొఫెషనల్సు ఇండియా నుంచి రావాలని చూస్తున్నారు.

ఈనాడు ఐ.టి. ఇంపార్టెంట్. తర్వాత టూరిజం ఇంపార్టెంట్. ఈ రెండు రంగాలనూ డెవలప్ చేయగలిగితే ఒకవైపు అన్ ఎంప్లాయిమెంటు పరిష్కారం అవుతుంది. మధ్య తరగతి కుటుంబాల వారు చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునే అవకాశం ఉంటుంది. దీనికి తోడు టూరిస్ట్సు రావడం వల్ల, ఇంటలెక్చువల్సు రావడం వల్ల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడటం జరుగుతుంది. ఒకవైపు మనకు నాలెడ్జి సొసైటీగా కావడానికి అవకాశం ఉంటుంది.

అదే విధంగా ఫారెన్ డైరెక్ట్ ఇన్‌వెస్టుమెంటు గురించి చెప్పారు. ఎకనామిక్ సర్వేలో 2000-2001, అదే విధంగా 1999-2000 మధ్య డిఫరెన్సు ఉన్న మాట వాస్తవం. నేను శాసనసభలో అప్పుడే చెప్పాను. 2000-2001 సర్వే టేబుల్ చూస్తే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఇన్‌వెస్టుమెంట్సు ఏ విధంగా వస్తున్నాయో అర్థం అవుతుంది. దానిని ఎనలైజ్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఇది ఎకనామిక్ సర్వే 2000-2001. ఏదైతే పబ్లిసిటీ చేయడం జరిగిందో, ఏదైతే ఆథెంటికేటెడ్ చేయడం జరిగిందో ఆ టేబిల్‌ని చూస్తే మనకు సుస్పష్టంగా అర్థం అవుతుంది.

మ. 3.50

యఫ్.డి.ఐ రిసీవ్డ్ 1991 నుండి 2000 వరకూ ఫిగర్స్ ఇవ్వడం జరిగింది. రెండు టేబుల్స్ ఉనానయి. ఈటేబుల్‌లో ఏ విధంగా ఉందో చూడలేదు. ఈ టేబుల్‌లో ఉన్నదాఅని ఎనలైజ్ చేసి చూస్తే, 91 నుండి 95 వరకూ టోటల్ యూనిట్స్ రిసీవ్డ్ 249. 1996 నుండి 2000 వరకూ ఈ ప్రభుత్వ హయాంలో చూస్తె, 269 యూనిట్స్, వారి ప్రభుత్వం పాలనలో ఉన్నప్పుడు చూస్తే 249 యూనిట్స్. ఇక పర్సంటేజ్ చూసినట్లయితే, 48.07 శాతం అప్పుడు రిసివ్ అయితే, ఈ ప్రభుత్వ కాలంలో 51.93 శాతం రిసీవ్ చేసుకోవడం జరిగింది. మొత్తం 518 యూనిట్స్ 1991 నుండి 2000 వరకూ రిసీవ్ చేసుకోవడం జరిగింది. ఇక ఫారెన్ ఈక్విటి రిసీవ్డ్ చూడవలసిన అవసరం ఉంది. దాదాపు 1991 నుండి 1995 వరకూ చూసినట్లయితే, రు. 2,635.77 కోట్లు, 1996-2000 వరకూ చూస్తే రు.7942.96 లక్షలు, ఆ రోజు యావరేజ్ చూస్తే 24.91 శాతం, ఈ రోజు ఈ ప్రభుత్వ హయాంలో 75.08 శాతం ఉంది.

ఎఫ్.డి.ఐ యూనిట్స్ గాన్ ఇన్‌టు ప్రొడక్షన్ దాదాపు 249 యూనిట్స్ వారి హయాంలో రిసీవ్ అయితే, 62 యూనిట్స్ ప్రొడక్షన్‌లో వెళ్లడం జరిగింది. 269 మా ప్రభుత్వ హయాంలో రిసీవ్ చేసుకుంటే 80 యూనిట్స్ వెళ్లాయి. ఫారెన్ ఈ క్విటీ చూస్తే, రు.206.30 కోట్లు వారి హయాంలో అయితే, మా హయాంలో రు.1,546.51కోట్లు, పర్సంటేజ్‌వైజ్ చూస్తే 11.77 శాతం, మాది 88.23 శాతం . ఈ విధంగా మొత్తం ఎఫ్.డి.ఐ 10 సంవత్సరాలు తీసుకున్నట్లయితే తెలుగుదేశం ప్రభుత్వంలోని చంద్రబాబునాయుడిగారి హయాంలోనే ఎక్కువ ఎఫ్‌డిఐ డిపాజిట్ వచ్చిందా లేదా అనేది వారు గ్రహించుకోవలసిన అవసరం ఉందని మనస్ఫూర్తిగా తెలియచేస్తున్నాను. దీనికి సంబంధించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కొన్ని రూల్స్ నిర్ణయిస్తారు. కొన్ని

సెక్టార్స్ నిర్ణయించడం జరిగింది. గవర్న మెంట్ ఆఫ్ ఇండియా పాలసీకి అనుగుణంగా ఇది వస్తుంది. మనకున్న పాలసీమేరకు వచ్చిందే ఈ ఎఫ్.డి.ఐ ప్రధాన విధానమని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

ఒకప్పుడు మన దేశంలొ నార్త్ ఇండియాకి ఎక్కువ ఇన్వెస్ట్‌మెంట్స్ పోయాయి. మన పోస్ట్ ఇండిపెండెన్స్ వచ్చిన తరువాత పోస్ట్ ఎకనామిక్ రిఫార్మ్స్ వచ్చిన తరువాత చూసినా, ముఖ్యంగా ఐ.టి వచ్చిన తరువాత చూసినట్లయితే సౌత్ ఇండియాలో ఇన్వెస్ట్‌మెంట్స్ పెరుగుతున్నాయి. ఎఫ్‌డిఐకి సంబంధించినంతవరకూ 22.12.2000వ తేదీన హిందూ పేపర్లో టేబుల్ పబ్లిష్ చేయడం జరిగింది. ఏ రాష్ట్రానికి ఏ విధంగా ఎఫ్‌డిఐ వచ్చింది, ఏ పిరియడ్‌లో ఏ విధంగా ఉన్నది సుస్పష్టంగా ఉంది. మన ఆంధ్రప్రదేశ్ గ్రోత్ రేట్ ఎఫ్‌డిఐలో 145.86 శాతం, గుజరాత్‌లో 94.6 శాతం, కర్ణాటకలో 87.96 శాతం, మధ్యప్రదేశ్‌లో –19.65 శాతం, మహారాష్ట్రలో 24.57 శాతం, తమిళనాడులో 57.1 శాతం, వెస్ట్ బెంగాల్‌లో –53.5 శాతం, ఢిల్లీలో –25.34 శాతం, హర్యానాలో –35.67, మొత్తం ఆల్ ఇండియాలో చూసినట్లయితే 6.58 శాతం . ఏ రాష్ట్రం చూసినా ఆంధ్ర ప్రదేశ్ నంబర్ వన్ స్థానంలో ఉంది.

ఎఫ్‌డిఐ ట్రెబుల్ తప్పుఅనే విధానంలో మాట్లాడారు. రైట్ చేసిన టెబుల్ 2000 సంవత్సరంది. అది చూసినట్లయితే, ఎకనామిక్ సర్వే చేయవచ్చు. హిందూ పేపర్‌లో వచ్చింది తేదీతో సహా చెప్పాను. ఈ పేపరు అతెంటికేటెడ్, అందులో పబ్లిష్ చేశారు. రు.3,662.88 కోట్ల ఎఫ్‌డిఐ ఇన్వెస్ట్‌మెంట్ మన రాష్ట్రానికి వచ్చింది. నిజమా, కాదా తెలుసుకోవాలి. ప్రైవేట్ ఇన్వెస్ట్‌మెంట్‌లో ఈ రాష్ట్రం అటు మిగతా రాష్ట్రాలతో పోలిస్తే తక్కువ కాదని చెప్పడంలో ఇదొక ఉదాహరణఅని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. మనం ఓవరాల్‌గా అనుకున్నంతగా రాకపోవడానికి కారణాలు అనేకం ఉన్నాయి. ఎఫ్‌డిఐ ఫిక్స్ చే సేది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి సెక్టార్స్, పాలసీలను బట్టి ఉంటుంది. వారు తయారుచేసిన సూచనల ప్రకారంగా వివిధ రాష్ట్రాల సెక్టార్లలో ఇన్వెస్ట్‌మెంట్ జరుగుతోంది. ప్రపంచంలోని కొన్ని దేశాలతో పోలిస్తే, మన భారతదేశం ఎఫ్‌డిఐ చాలా తక్కువ. అది చాలా స్పష్టంగా కనబడుతుంది. ఇది ఈ మధ్యనే ఎకనామిక్ టైమ్స్‌లో 25.2.01న పబ్లిష్ చేయడం జరిగింది. మొత్తం ఇన్వెస్ట్‌మెంట్‌లో ఇండియా షేర్ పర్సంటేజ్‌లో చూసినట్లయితే, 1997లో 2 శాతం, 98లో 1.5 శాతం, 99లో 1.0 శాతం. ఇండియాకి వచ్చిన షేర్ టెబుల్‌లో ఎఫ్‌డిఐ చూస్తె, మన షేర్ డిక్లయిన్ స్టేజ్‌లో ఉంది. ఇండియా పరిస్థితి యావరేజ్‌గా ఉంది. అయినప్పటికి ఉన్న పరిస్థితిలో ఎఫ్‌డిఐలో మన ఆంధ్రప్రదేశ్ నంబర్ వన్ స్థానంలో ఉందని మనవిచేస్తున్నాను.

The failure to launch second generation reforms and facilitate FDI flows has resulted in India being set back by five years on the foreign investment front. దీనిని మనం అర్థం చేసుకోవలసిన పరిస్థితి ఉంది. సెకండ్ జనరేషన్ రిఫార్మ్స్ ఉన్నాయి. అవి సరిగ్గా చేయలేకపోతున్నాముఅనే దానివల్లనే ఎఫ్‌డిఐ మనకు తగ్గుతోంది. ఆ విధంగా చాలా స్పష్టంగా కామెంట్ చేయడం జరిగింది. The clear indication is that India is yet to catch up on the liberation front. That is their comment. ఎఫ్‌డిఐ మనకు వచ్చింది మనం అనుకున్న దానికన్నా తక్కువయినా మిగతా రాష్ట్రాలతో పోలిస్తే, మనం ముందంజలోనే ఉన్నాము. F.D.I. policy needs re-orientation. దాని గురించి రాయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో ఇన్వెస్ట్‌మెంట్ చూసినట్లయితే, ఫుడ్ ప్రాసెసింగ్, ఐటి, ఇంజనీరింగ్ ఇండస్ట్రీ, పవర్, పెట్రోలియం, డ్రగ్స్, కెమికల్స్ వీటిలో ముందుగా మనకు ఇన్వెస్ట్‌మెంట్ వచ్చింది. కేంద్రప్రభుత్వం స్టేట్‌మెంట్ కూడా 27.2.2001వ తేదీన హిందూపేపర్లో వచ్చింది చూశాను. ఈనాడు కేంద్ర ప్రభుత్వం మరొక 17 సెక్టార్లు అధికంగా పెంచాలనే ఆలోచనలో ఉంది. దీని వల్ల ఫర్‌దర్‌గా మనకు ఇన్వెస్ట్‌మెంట్స్ వచ్చే అవకాశం ఉంది.

విజన్ 2020 డాక్యుమెంట్‌లో రు. 16 లక్షల కోట్లు ప్రైవేట్ ఇన్వెస్ట్‌మెంట్‌గా వస్తుందని అనుకున్నామో, అది రావడానికి స్కోప్ ఉంది. ఆ విధంగా సెక్టార్స్‌పెరుగుపతాయి. ఫుడ్‌ప్రాసెసింగ్ పెరుగుతుంది. అగ్రో ఇండస్ట్రీస్ పెరుగుతుంది వీటి వల్ల

అధికంగా ఇండస్ట్రీస్ వచ్చే అవకాశం ఉంది. దానివల్ల మనం అనుకున్న ఇన్వెస్ట్‌మెంట్ రీచ్ అవుతాము. అన్నీ 2020కి అవుతాయి. ప్రైవేట్ ఇన్వెస్ట్‌మెంట్‌కాని,గవర్నమెంట్ ఇన్వెస్ట్‌మెంట్‌గానీ, పీపుల్ ఇన్వెస్ట్‌మెంట్‌గాని, ఏద యినా ప్రభుత్వం స్పాన్సర్ చేయడం జరిగింది. సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ క్రింద దాదాపు రు. 800 కోట్లు సేవింగ్స్ చేయడం జరిగింది. ఈ రోజు చిన్న చిన్న బిజినెస్‌కి ఇన్వెస్ట్‌మెంట్స్ జరుగుతున్నాయి. సియంఇపై గ్రూప్స్ ద్వారా అనేక మందికి ఉపాధి అవకాశాలు కలిగే ప్రయత్నాలు జరుగుతున్నాయని తమద్వారా ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

సా.4.00

బడ్జెటుని ప్రవేశ పెట్టినప్పుడు ముఖ్యమంత్రి గారు స్పందిస్తూ భవిష్యత్తులో బడ్జెటుకి సీక్రసీ సీక్రసే మెయిన్‌టేన్ చేయాల్సిన అవసరం లేదని చెప్పారు. ఆ విధంగానే ఇందాకన నేను కూడా చెప్పాను. బ్రిటీష్ వారు మనలను పాలించారు. కాబట్టి, వారి సాంప్రదాయాలకు అనుగుణంగా నడుస్తున్నాము. ప్రస్తుతమున్న పరిస్థితులను అర్థము చేసుకొని, సిస్టమ్ మార్చుకోవాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ విధానాన్ని అనుసరిస్తున్నది. ఒకవైపు టెక్నాలజీని ఉపయోగించుకోవడమే కాకుండా, అకౌంటబిలిటీని పెంచి, పభుత్వ పనితీరులో ట్రాన్స్‌పరెన్సీ పెంచుకోవాలని, ఒకరిపై ఒకరికి ఏ విధమైన అపోహలు లేకుండా ఉండాలని, ప్రభుత్వం చేస్తున్నదంతా సుస్పష్టముగా ప్రజల ముందు, ప్రజా ప్రతినిధుల సభ ముందు పెట్టాలని అనుకొంటున్నాము. రాబోయే రోజుల్లో ' డ్రాఫ్ట్ బడ్జెటు' ని తయారు చేసి ప్రజల ముందు, ప్రజా ప్రతినిదుల ముందు, ఎక్స్‌పర్ట్స్ ముందు పెట్టి, వారి వారి సలహాలు తీసుకొని ఫైనల్‌గా బడ్జెటు ప్రపోజల్స్ తయారు చేసి, ఆ విధంగా శాసనసభలో పెట్టాలనే ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నదనడానికి ఉదాహరణ అని మనవి చేస్తున్నాను. This is also first exercise in the country. అమేరికాలో కూడా ప్రెసిడెంట్ ముందుగానే డ్రాఫ్ట్ బడ్జెటుని ప్రజలకు అందిస్తారు. ఆ పిమ్మట యు.ఎస్. కాంగ్రేస్ లో పెట్టడం జరుగుతుంది. అదే విధానాన్ని, అంత కంటే మెరుగైన విధానాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెటు రిఫామ్స్‌లో భాగంగా చేయడానికి ప్రయత్నిస్తోందని మనవి చేస్తున్నాను. గత సంవత్సరం జీరో బేస్డ్ బడ్జెటు పెట్టాము. దానిపైనా కామెంట్ చేశారు. నేడూ చేస్తున్నారు. కామెంట్ చేయడం వారి హక్కు. అయితే, జీరో బేస్డ్ బడ్జెటు సిస్టమ్ ప్రధాన ఉద్దేశ్యం ఖర్చుని తగ్గించుకొని, స్ట్రీమ్‌లైన్ చేసి, మనకున్న ఆదాయం చక్కగా ఉపయోగ పడుతుందనే ద్దేశ్యముతో పెట్టడం జరిగింది. దానిని బేస్ చేసుకొనే ఈ రోజు ఈ ఎక్సర్‌సైజ్ చేశాము. దానిని ఈ రోజు ప్రవేశపెట్టడం జరిగింది. ఇంకా డీటేల్డ్‌గా చేశాము. వీలైనంత వరకు అనవసరపు ఖర్చుని కట్ చేశాము. ఈ సంవత్సరం ప్లాన్ ఎక్స్‌పెండిచరు ఏ విధంగా వయబుల్‌గా ఉండాలి, ప్రతి పైసాకీ రిటర్న్ వచ్చే విధంగా ఆలోచన చేసి ప్లాన్ ఎక్సర్‌సైజ్ చేశాము. నాన్ ప్లాన్‌లో మరింత ఎక్సర్‌సైజ్ చేశాము. వీలైనంత వరకు ఇబ్బంది లేకుండా ఎంత వీలైతే అంత ఎక్స్‌పెండీచర్‌ని స్ట్రీమ్ లైన్ చేయడానికి, రెవెన్యూని స్ట్రీమ్‌లైన్ చేయడానికి , రెవెన్యూని పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం చేసే ప్రతి ప్రయత్నాన్ని విమర్శించే విధంగా మాట్లాడడం మంచిపని కాదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

'జీరో బేస్డ్ బడ్జెటు' రియలిస్టిక్ బడ్జెటు. ఆ విధంగానే గత సంవత్సరం పెట్టుకొన్నాము. కానీ కొన్ని ఇబ్బందులు వచ్చాయి. 11వ ఆర్థిక సంఘం ఇచ్చే వన్నీ రెవెన్యూలో పెట్టుకోవడం జరిగింది. అవి ఫైనల్‌గా రాలేదు. ఫైనల్ రిపోర్టు గురించి 11వ ఆర్థిక సంఘం అధికంగా గ్రాంట్స్ ఇవ్వాలని ముఖ్యమంత్రి గారు, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర ఆర్థిక మంత్రిని, ప్రధాన మంత్రిని కలిసిన సందర్భాలు మీకందరకు తెలుసు. బాండ్స్ విషయంలో కొంత ఇబ్బంది వచ్చింది. సంవత్సరం మధ్యలో మొదలుపెట్టాము కాబట్టి అనుకొన్న విధంగా బాండ్స్ రాలేదు. స్టేట్ ఫైనాన్సెస్ వంద కోట్లో, మరో రెండు వందల కోట్లో కలెక్షన్ జరిగే పరిస్థితి ఉంది. అట్లా చేస్తే బారోయింగ్స్ కూడా కొన్ని తక్కువగా జరుగుతున్నాయి. రెండువేల నాలుగు వందల కోట్లు మన షార్టేజీ కనిపిస్తున్నది. అదే స్ట్రాటజీ పేపర్‌లో పెట్టాము. మిగతా విషయాలు చెప్పడం జరిగింది.

బడ్జెట్‌ని అనలైజ్ చేస్తే 1999-2000 సంవత్సరంలో 1.1 పర్సెంట్ ఉంటే రాబోయే సంవత్సరంలో 2001-2002 కి టోటల్ రిసీట్స్ 15.02 పర్సెంట్‌కి పెరుగుతున్నాయి. టోటల్ నాన్ ప్లాన్ ఎక్స్‌పెండీచర్ చూస్తే, 1999-2000 సంవత్సరంలో

19.58 పర్సెంట్ ఉంది. ఈ సంవత్సరం 11.36 పర్సెంట్ ఈ సంవత్సరం ఇంక్రీజ్ ఉంది. ఇక్కడ నాన్ ప్లాన్ ఎక్స్‌పెండీచర్ తగ్గించుకోవడం జరిగింది. ఇవన్నీ ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఏదైతే 19.58 పర్సెంట్ ఉందో, ఆ సంవత్సరంలో ఉన్న పెండింగ్ బిల్స్ అనీ దాదాపు 1800 కోట్ల రూపాయలను చెల్లించడం జరిగింది. ఏ డిపార్ట్‌మెంట్‌కి ఎంత పే చేశామో మీకు ఇవ్వడం జరుగుతుంది. నాన్ ప్లాన్ ఎక్స్‌పెండీచర్ 1999-2000లో 19.58 శాతం ఉంది. ఈ సంవత్సరం తయారు చేసిన బడ్జెటులో 2001-2002 సంవత్సరానికి 11.36 పర్సెంట్ ఉంది. ప్లాన్ ఎక్స్‌పెండీచర్ చూస్తే, ఈ సంవత్సరం అంటే 2001-2002 లో 27.73 పర్సెంటు ఉంటే 1999-2000 సంవత్సరంలో 21.18 పర్సెంటు ఉంది. ఇక్కడ ప్లాన్ ఎక్స్‌పెండీచర్ పెరిగింది. నాన్ ప్లాన్ ఎక్స్‌పెండీచర్ తగ్గింది. ఇది గమనించాల్సిన విషయం. రెవెన్యూ ఎక్స్‌పెండీచర్ చూస్తే గత సంవత్సరంలో 1999-2000ల్లో 26.56 పర్సెంటు ఉంటే 2000-2001 సంవత్సరంలో 15.16 పర్సెంట్ ఈ సంవత్సరం ఉందని తెలియజేస్తున్నాను. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ పెరుగుతోందో లేదో మనం చూసుకోవాలి. This is nothing but to create assets. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ చూస్తే 13.61 శాతం పెరిగింది. దీంట్లో ప్రధానముగా ఇంట్రస్ట్ పేమెంట్స్ కొంచెం ఎక్కువగా పెరుగుతున్నాయి. ప్లాన్ ఎక్స్‌పెండీచర్ పెరిగింది. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ పెరిగింది టోటల్‌గా చూస్తే 13.61 శాతం పెరిగింది. రెవెన్యూ డెఫిసిట్ మేము ఎస్టిమేట్ చేసినది 2000-2001 తో చూస్తే రూ.727.96 కోట్లు తక్కువ ఉంది. ఏదైతే 2000-2001లో పెట్టామో దానికంటే ఈ రాబోయే సంవత్సరములో 727.96 కోట్లు తక్కువని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఫిస్కల్ డెఫిసిట్ చూస్తే రూ. 1250.08 కోట్లు తగ్గిందని తెలియజేస్తున్నాను. 2000-2001 సంవత్సరంలో బడ్జెటు ఎస్టిమేట్స్ మరియు రివైజ్డ్ ఎస్టిమేట్స్ చూసినట్లయితే రూ. 1250 కోట్లు తగ్గింది. ఈ ఫిస్కల్ డెఫిసిట్ రెవెన్యూ డెఫిసిట్‌లో రూ.727 కోట్లు తగ్గింది. ఇది చెప్పడానికి కారణం, ఒకవైపు జీరో బేస్డ్ బడ్జెటు తయారు చేసిన తరువాత వీలైనంత వరకు డీటేల్డ్‌గా ఎక్సర్‌సైజ్ చేసి వీలైనంత వరకు ఎక్స్‌పెండీచర్‌ని గానీ, డెఫిసిట్‌ని గానీ తగ్గించుకోడానికి ప్రయత్నం చేసి, అమలులో ఉన్న పరిస్థితులను అర్థం చేసుకొని ఈనాడు రెవెన్యూ డెఫిసిట్‌ని తగ్గించుకోవడం జరిగింది. ఫిస్కల్ డెఫిసిట్‌ని కూడా తగ్గించుకోవడం జరిగింది. ఆ విధంగా వచ్చే ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకొని కార్యక్రమాలు తీసుకొని చేయడం జరుగుతోందని తెలియజేస్తున్నాను.

టోటల్ జి.ఎస్.డి.పి.లో చూసినట్లయితే Revenue growth rate పెంచుకోవాలి. ఈ ప్రభుత్వ ఈనాడు పన్నులు వేయలేదు. నేను Vote on Account Budget పెట్టాను, గత సంవత్సరం జరుగుతున్న సంవత్సరానికి బడ్జెటుని ప్రవేశ పెట్టాను. ఈ సంవత్సరం కూడా ట్యాక్స్ ఫ్రీ బడ్జెటుని ప్రవేశ పెట్టాను. బడ్జెటు ప్రవేశ పెట్టబోతుంటే లోపల, బయట అందరూ ట్యాక్సుల భారం మోపుతారేమో అనే స్టాక్ రియాక్షన్ ఉండేది. స్టాక్ రియాక్షన్ గురించి హోం శాఖ మంత్రి గార్కి బాగా తెలుసు. వారికి విట్‌నెస్ కావాలంటే స్టాక్ విట్‌నెస్ లని ఉంటారు. పోలీసులకు విట్‌నెస్ కావాలంటే , వారు అ విట్‌నెస్‌ని ఎప్పుడంటే అప్పుడు తీసుకువచ్చి కోర్టులో పెడుతుంటారు. ఇది జరుగుతున్న సిస్టమ్. ఇక్కడ కూడా స్టాక్ రిప్లైస్, స్టాక్ సిస్టమ్ అన్నది మంచి పద్ధతి కాదు. స్టాక్ రిప్లైస్ కంటే రియాక్షన్‌సే ఇక్కడ చెప్పడం జరిగింది. మళ్లీ మీరు ట్యాక్స్ పెంచుతారని వారంటే లేదు నేను ట్యాక్స్ ఫ్రీ బడ్జెటే ప్రవేశపెడుతున్నామని చెప్పాము. నేషనల్ లెవల్లో , యూనీఫామ్ ఫ్లోర్ రేట్లు అవలంభిస్తున్నాము. దీని విషయంలో ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటగా కమిట్ అయ్యింది. మిగతా రాష్ట్రాలు తరువాత కమిట్ అయ్యాయి. రెవెన్యూ సోర్సెస్‌ని స్ట్రీమ్‌లైన్ చేయడం జరుగుతోంది. దీనికి కట్టుబడి ఉంటాము. ట్యాక్స్ ఫ్రీ బడ్జెటునే పెట్టడానికి కట్టుబడి ఉంటామంటే, లేదు మీరు పెంచుతారని అన్నారు.

సా. 4.10

ఆవిధంగా చూశారు గానీ మేము అన్న మాటకు కట్టుబడి వున్నాము. కానీ ఈరోజు కూడా, బయటా, యిక్కడా కూడా అదే మాట మాట్లాడుతూ వున్నారు. భవిష్యత్తులో ఏవిధంగా వుంటుందన్నది ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అందుచేత మనం రెవిన్యూ మీద కాన్‌సన్‌ట్రేట్ చేస్తున్నాము. వీటిని కాన్సంట్రేట్ చేసేప్పుడు అది ఏవిధంగా వుండాలన్న ఆలోచన

చేస్తున్నాము. ఈనాడు రెవిన్యూ ఏవిధంగా పెంచుకోవాలి? ఒకవైపు సెంట్రల్ నుంచి వచ్చే డివల్యూషన్స్ మనకు అనుకున్నంత రాకపోయినా, తగ్గుతున్నా, మనం మన స్టేట్‌లో వున్న రెవిన్యూ ఏవిధంగా పెంచుకోవాలని ముఖ్యమంత్రి గారు నిత్యం దానిమీద కాన్‌సన్‌ట్రేట్ చేస్తున్నారు. ఎందుకంటే మనకు రిసోర్సెస్ కావాలి వున్న రిసోర్సెస్ సరిపోవడం లేదు. మనకున్నటువంటి లూప్ హోల్స్‌ను అరికట్టేందుకుగాను మనకు రావలసిన రీసోర్సెస్‌ని పెంచుకున్నట్లయితే, దానితో అభివృద్ధిని చేసుకోవడానికి, సంక్షేమ కార్యక్రమాలు చేసుకోవడానికి అవకాశం వుంటుందన్న ఉద్దేశ్యంతో దీనిని కూడా ఒక సిస్టమెటిక్‌గా ప్లాన్ చేసుకుని, మీడియా టైమ్ పాలసీ, ఫిస్కల్ పాలసీ, అన్నది తయారు చేసుకుని దాదాపు సంవత్సరం వరకు 2004-05 లో ఏవిధంగా మన ఫిస్కల్ పొజిషన్ ముందుకు నడుస్తుంది అన్నది, ముందుగా అంచనా వేసుకుని గత సంవత్సరం నుంచి కూడా ప్రత్యేకమయిన శ్రద్ధతో రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌ను అంతా స్ట్రీమ్‌లైన్ చేసి, ఎవరెవరికి ఎంత, ఏ ఆఫీసరుకి ఎంత, ఏరియాకు ఎంత అన్న టార్గెట్స్ ఫిక్స్ చేసి, వాళ్లు అక్కడ ఎటువంటి పరిస్థితిలోనూ, ఎక్కడా కూడా ప్రభుత్వం ఫిక్స్ చేసిన ఒక్క పైసా కూడా వృధా కాకుండాను, లేకపోతే ఎవేషన్ కాకుండాను, చూసే విధంగా, వున్నటువంటి చట్టాలకు అనుగుణంగా వాళ్లు సిస్టమెటిక్‌గా పని చేసే విధంగా ఎప్పటికప్పుడు రివ్యూ చేస్తూ, మన రెవిన్యూను పెంచుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. మనకు వుండే టాక్సేషన్‌కు రావలసిన అమౌంటును రాబట్టు కోవడానికి ప్రభుత్వం స్ట్రీమ్‌లైన్ చేస్తున్నారు. ఆవిధంగా జిల్లాలో ఏవిధంగా వుంది, మండలాలలో ఏవిధంగా వుందో, అదేవిధంగా రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న అధికారులు ఏవిధంగా వారికి యిచ్చిన టార్గెట్స్ అచీవ్ చేస్తున్నారన్నటువంటి ప్రతి ఒక విషయాన్ని కూడా క్షుణ్ణంగా ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రిగారు రెవ్యూ చేస్తున్నారు. అందువల్ల మనకు ఈ రోజు కలెక్షన్స్ పెరుగుతున్నాయి. ఆవిధంగా డిపార్ట్‌మెంట్స్ అన్నీ కూడా ఎలర్ట్ అవుతున్నాయి. ఆవిధంగా మనం ప్రజల మీద టాక్స్ వేయకుండానే మన రెవిన్యూలను పెంచుకునే అవకాశం వుంటుంది. ముఖ్యంగా టాక్స్ రెవిన్యూ పర్సెంటేజ్ ఆఫ్ జి.ఎస్.డి.పి, 1998-99లో చూస్తే 7 శాతం , అదే 2000-01 కి 7.7 శాతం బడ్జెటులో చూపించడం జరిగింది. అందుచేత ఏదైతే 7.7 శాతం వుందో అది తగ్గ కుండా మెయిన్‌టెయిన్ అవడం గానీ లేదా దానికంటే ఎక్కువగా వెళ్లే విధంగా ఈ రోజు ప్రభుత్వం ఈనాడు స్ట్రీమ్ లైన్ చేస్తూ, అన్ని చర్యలూ తీసుకుంటోంది. అదేవిధంగా రెవిన్యూ ను ప్రొజెక్ట్ చేస్తూ ముందుకు వెడుతున్నాము. ఈ విధంగా ప్రొజెక్ట్ చేసి సిస్టమెటిక్‌గా 2000-01 సంవత్సరానికి రెవిన్యూ కలెక్షన్స్ మన గవర్నమెంట్ చేసినట్లయితే by 2005-2006 we will achieve 8.7% of G.S.D.P. tax collections అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. That is what we are putting great efforts to collect our revenues.

SRI K.R.SURESH REDDY: The Revenue Minister has taken the back seat.

SRI Y.RAMAKRISHNUDU: This Government is always a facilitator. He is facilitating me to speak freely from my chair. టోటల్ రిసీట్స్ చూస్తే State's own revenue 1998-99 నుంచి అబ్సల్యూట్ ఫిగర్స్‌లో చూసినా 1999 లో రూ. 8,932 కోట్లు వుంటే, 1999-2000 లలో రూ.10,438 వుంది. అదేవిధంగా 2000-01లలో చూస్తే రూ.12,454 వుంది మొత్తం యావరేజ్ 15.09 శాతం . అందుచేత, ఇంతకు ముందు కూడా లాస్ట్ టైము జీరోబేస్డ్ బడ్జెటు ప్రవేశ పెట్టినపుడు average 15 శాతం స్టేట్ టాక్సెస్ మైన్‌టేన్ చేస్తే మొత్తం రెవిన్యూ మెయిన్‌టెయిన్ చేయగలిగితే మొత్తం రెవిన్యూ మెయిన్‌టెయిన్ చేస్తే ఎక్స్‌పెండిచర్ 2 శాతం, 3 శాతం లెవల్లో మెయిన్‌టెయిన్ చేస్తే, 2004 సంవత్సరంలో అలాగే సర్‌ప్లస్‌కు రీచ్ అవుతాము. ఆవిధంగా నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ వస్తుంది. We are determined to maintain 15% of growth rate of our collection. బి.సి.ఆర్ .లో బ్యాలెన్స్ సర్‌ప్లస్ లో పడుతుందన్న విధంగా విధానాన్ని కూడా చెప్పడం జరిగింది. అందుచేత లాంగ్ ప్రాస్పెక్టివ్‌తో సిస్టమెటిక్‌గా పనిచేయడం జరుగుతుంది. ఆవిధంగా 15 శాతం యావరేజ్ మీద ఈ రెవిన్యూ రీసోర్స్‌లు ఏవిధంగా వుండాలన్నది మెయిన్‌టెయిన్ చేయడానికి ఆ విధంగా అన్ని చర్యలూ తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అదేవిధంగా ప్లాన్ అవుట్ లే చూస్తే గత సంవత్సరంలో టి.డి.పి. లో ప్రభుత్వం యావరేజ్ 18.42 శాతం ఈనాడు మెయిన్‌టెయిన్ చేస్తున్నాము. ప్లాన్ అవుట్ లేస్ గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అదేవిధంగా

ఒకసారి మీ ప్రభుత్వం ఏవిధంగా రెవిన్యూ కలెక్ట్ చేశారు? మా ప్రభుత్వం హయాంలో రెవిన్యూ ఏవిధంగా కలెక్టు చేశారు అన్నది చూస్తే , దానిని బట్టి ప్రభుత్వాలు ఏవిధంగా పనిచేస్తున్నాయి. ఏవిధంగా ముందుకు పోతున్నాయి అన్నది తెలుస్తుంది. ఆ విధంగా వున్న లూప్ హోల్స్ నన్నింటినీ సరిదిద్దుకొని, వున్నటువంటి మెషినరీని ఎలర్ట్ చేసి దాని ద్వారా తీసుకోవడం తప్ప టాక్సులు వేసి డబ్బులు కలెక్ట్ చేయాలన్న ఆలోచన గానీ, తాపత్రయం గానీ ఈ ప్రభుత్వానికెన్నడూ లేదు. వున్నటువంటి సిస్టాన్ని యింప్రూవ్ చేయాలి మన టెక్నాలజీని ఉపయోగించుకుని ఆన్ లైన్స్ ద్వారా వీటన్నిటినీ అప్‌డేట్ చేసుకోవాలి. ఈనాడు అన్ని డిపార్ట్‌మెంట్స్‌నీ కంప్యూటరైజ్ చేస్తున్నాము. అవన్నీ కూడా ఆన్ లైన్ మీద పెడుతున్నాము. అందువల్ల కంపేరిటివ్ స్టడీ చేస్తున్నాము. ఏవిధంగా వుండాలన్న విషయాన్ని ప్రతి నిమిషం రెవ్యూ చేయడం వల్ల ఆవిధంగా కలెక్షన్స్ పెరుగుతున్నాయని చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. Own revenue మనం చూసినట్లయితే own revenue of Andhra Pradesh has a percentage of G.S.D.P. 1991 నుంచి 94 వరకు చూస్తే యావరేజ్ మీద 12.92 శాతం ఓన్ రెవిన్యూ గ్రోత్ రేట్ వుంది. టి.డి.పి హయాములో 1995-96 నుంచి 1999-2000 వరకు చూసినట్లయితే అక్కడ 5 సంవత్సరాలు, యిక్కడ 5 సంవత్సరాలు కంపేర్ చేస్తే, 15.74 శాతం గ్రోత్ రేట్ వుంది . ఎంత వ్యత్యాసం అన్నది చూసి, మెయిన్‌టెయిన్ చేయవలసిన అవసరం వుంది . ఎప్పుడయితే జి.ఎస్.డి.పి గ్రోత్ రేట్ ఏవరేజ్ మీద పెరుగుతుందో ఒకసారి చూడాలి. ఆరోజు దాదాపు 13 శాతం వుంటే, ఈ రోజు 16 శాతం వరకు కూడా యావరేజ్ ఓన్ రెవిన్యూ గ్రోత్ రేట్ వుంది. అదేవిధంగా మేము రియలిస్టిక్‌గా వేసుకోవడం జరిగింది. ప్లాన్ రెవిన్యూ కలెక్షన్స్ చేస్తున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇప్పుడు కాంగ్రెసు ప్రభుత్వానికి ,టి.డి.పి. ప్రభుత్వానికి వుండేటువంటి తేడా చెప్పాను.

ఇప్పుడు స్టేట్ ఓన్ టాక్సెస్ మిగతా రాష్ట్రాలతో పోల్చితే ఏవిధంగా మన రెవిన్యూ ప్లాన్ చేస్తున్నామో ఒకసారి అర్థం చేసుకోవాలి. అందుకే యింత డీటేల్డ్‌గా స్టాటిస్టిక్స్ చెప్పవలసి వస్తున్నది. ప్రతి ఒక్కరూ బయట చూశాము, పేపర్లో చూశాము. అలాగే యిక్కడా చూశాము అన్నారు. ఎవరు చూసినా స్టేట్ రెవిన్యూ డెట్స్, అలాగే ఎఫ్.డి, ఆర్.డి , యింకోటింకోటి అని అందరూ మాట్లాడుతున్నారు. Just I wanted to clarify every body about what is going-on in the Government and how we are streamlining the system. అని చెప్పడానికి మాత్రమే కొంత కష్టమయినప్పటికీ ఈ స్టాటిస్టిక్స్ చెప్పవలసి వస్తున్నది. అందువల్ల స్టేట్ ఓన్ టాక్స్ రెవిన్యూ మనం చూసినట్లయితే 2000-01 మనం బడ్జెట్ ఎస్టిమేట్స్ చూస్తే the percentage increase over the previous year 20.41 శాతం ఆంధ్రప్రదేశ్, అదేవిధంగా గుజరాత్ 20.86 శాతం, కర్ణాటక 11.94 శాతం, అదేవిధంగా ఒరిస్సా చూసినట్లయితే 25.07 శాతం, పంజాబ్ 27.31 శాతం మనం చూసినట్లయితే మనం మెయిన్‌టెయిన్ చేయవలసి వుంటుంది ఆంధ్ర ప్రదేశ్ ఫస్ట్ 4 ప్లేస్‌లలో వుంది. సౌత్ ఇండియాలో, రెవిన్యూ కలెక్షన్స్‌లో మన ఆంధ్రప్రదేశ్ గ్రోత్ రేట్ మొదటి స్థానంలో వుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. సౌత్ ఇండియాలో మన రాష్ట్రం కలెక్షన్‌లో మొదటి స్థానంలో వున్నాము. అలాగే ఆల్ ఇండియాలో చూసినట్లయితే, మూడవ స్థానంలో వున్నాము. ఆల్‌మోస్ట్ గుజరాత్, ఆంధ్రప్రదేశ్ ఈక్వల్ ఫుటింగ్‌లో వెళుతున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. రాబోయే రోజులలో our State is going to be No.1 State in the revenue collections. అని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదేవిధంగా స్టేట్‌మెంట్ ఆఫ్ గ్రోత్, విడిగా గ్రోత్ సేల్స్ టాక్స్ గురించి చూసినట్లయితే సేల్స్ టాక్స్ 17.24 శాతం 2000-01లో వుంటే అది యావరేజ్ 5 సంవత్సరాలకు 21.28 శాతం వుంది. ఎక్స్‌పెండిచర్ చూసినటయితే యావరేజ్ మూడు సంవత్సరాలకు 11.21 శాతం, 2000-01 ఆర్.ఇ. చూస్తే 17.09 శాతం వుంది. మోటర్ వెహికిల్స్ టాక్స్ 13.62 శాతం 200-01లో వుంటే, అది 5 సంవత్సరాలకు యావరేజ్ 12.71 శాతం వుంది. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ యావరేజ్ 5 సంవత్సరాలకు చూస్తే 16.65 శాతం వుంది.

సా.4.20

ట్యాక్సెస్ యర్నింగ్ డిపార్టుమెంట్సును క్యాటగిరివైజ్ చేయడం జరిగింది. ఈచ్ డిపార్టుమెంటు ఈచ్ ఏరియా, ఈ చ్ డిస్ట్రిక్ట్ ను మేము స్ట్రీమ్‌లైన్ చేశాము. అదే విధంగా రెండు క్రైటేరియాస్ పెట్టడం జరిగింది. దానిలో ఏది యావరేజ్ పెరఫార్మన్స్ ఏది పూర్ పెరఫార్మన్స్ కేటగిరివైజ్ చేయడమే కాకుండా అధికారులు కూడా ఏ విధంగా పనిచేస్తున్నారు ఎక్కడెక్కడ లూప్ హోల్స్ ఉన్నాయి, రెవెన్యూ కలక్షన్సు తగ్గడానికి అధికారులు కారణమా లేకపోతే ఎవేజన్ కారణమా అనేది స్పష్టంగా తెలుసుకోడానికి ఒక టేబుల్ తయారు చేశాము. ఆ టేబుల్ ప్రకారంగా కాన్‌స్టెంటుగా చూస్తే రెవెన్యూ కలక్షన్సు పెంచుకొనేటటువంటిది ఈ ప్రభుత్వం అని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఆ విధంగా ఈ ప్రభుత్వం ముందుకు వెళుతుందని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. స్టేట్ ఆఫ్‌ది బడ్జెట్ ఆఫ్ 2000-2001 మనం చూసినట్లయితే రాష్ట్రానికి వచ్చే కలక్షన్సు ఏవిధంగా ఉన్నాయో మనం చూసుకోవలసిన అవసరం ఉన్నది. I am not blaming any one. I am only mentioning as to how the states are affected by the devolutions which are declining from time to time. ఎందు చేత అంటే ఇది ఒక సాంప్రదాయాన్ని డెవిల్యూషన్సు మనకు ఉండేటటువంటి రాజ్యాంగ హక్కులను, administrative relations, legislature relations and financial relations అని రాష్ట్రాలకు కొన్ని హక్కులు ఇవ్వబడ్డాయి. రాష్ట్రాలకు రావలసినటువంటి వాటాలు ఏ విధంగా ఉండాలి అనేది ఇంతకు ముందుకూడా చెప్పి ఉన్నాము. 11వ ఫైనాన్స్ కమీషన్ ముందు ముఖ్యమంత్రిగారు, రాష్ట్ర ప్రభుత్వం అనేక పర్యాయాలు చెప్పడం జరిగింది. సెంట్రల్లీ స్పాన్సర్ స్కీమ్స్ ఇస్తు న్నారు, సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్ కంటే దాని మూలంగా డబ్బులు ఇచ్చినట్లయితే స్టేట్ ప్రయారిటీ ప్రకారంగా స్టేట్సును డెవలప్ చేయడానికి అవకాశం ఉంటుంది. మన దేశంలో 70 శాతం డెవలప్‌మెంటు ఎక్స్‌పెండిచర్ చేస్తావుంటే మనకు వచ్చేది 27 శాతం . అదే విధంగా 30 శాతం డెవలప్‌మెంటు చేయవలసింది కేంద్ర ప్రభుత్వం అయితే 80, 83 శాతం వరకు కూడా వాళ్ల దగ్గరే ఉంటుంది. ఈక్వాలిటి మెయిన్‌టైన్ చేయాలని మన రాజ్యాంగంలో చెప్పిన ప్రకారంగా ఎక్కువ ఎమౌంట్ ఇచ్చినట్లయితే స్టేట్ ప్రయారిటీస్ పెట్టుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవచ్చు. రాష్ట్రం బలంగా ఉంటే కేంద్రం కూడా బలంగా ఉంటుంది . ఆ విధంగా భారతదేశం అంతా డెవలప్ కావడానికి అవకాశం ఉంటుంది. అందుచేత కేంద్ర ప్రభుత్వం ఎక్కువ డబ్బు ఇవ్వవలసిన అవసరం ఉంది. ఆ విధంగా అడుగుతున్నాము. రిసోర్‌సెస్ గురించి ఇది ఒక ఆర్.బి.ఐ. రిపోర్టు 2000-2001 పేజ్ 15లో చాలా స్పష్టంగా వారు చెప్పడం జరిగింది. " However, in terms of rate of growth it shows a lower growth of 8.2% as compared with the growth of 24.5% in 1999-2000, disselaration reflected mainly in grants and loan component from the Centre. ' ఆంధ్రప్రదేశే కాదు అన్నీ రాష్ట్రాలకు రావలసినటువంటి డివల్యూషన్సు అన్నీ దాదాపు 24.5 శాతం నుంచి 8.2 శాతానికి తగ్గిపోయాయని ఆర్.బి.ఐ. రిపోర్టులో సుస్పష్టంగా చెబుతున్నది. అందుచేత మొదటి నుంచి చెబుతున్నాము. రావలసినటువంటి గ్రాంట్సు, డివల్యూషన్ కాని 50 శాతం ఇచ్చినట్లయితే రాష్ట్ర ప్రభుత్వంయొక్క ఆర్థిక విధానం బాగుపడుతుంది దానితోబాటు అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందని చెప్పడం జరిగింది. అదే విధంగా ఇ.ఎఫ్.సి. రిపోర్టు వాళ్లు ప్రవేశపెట్టారు. ఒకవైపు స్టేట్ ఫైనాన్సు గురించి చెప్పుకొన్న తరువాత కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఈ సంవత్సరంలో , గత సంవత్సరంలో తగ్గినటువంటి విధానం కాదు. ఎప్పటి నుంచో తగ్గుతూ తగ్గుతూ వచ్చి ఒక విధానాన్ని అవలంబిస్తున్నటువంటి పరిస్థితులు. ఈనాడు రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ ఏ విధంగా ఉన్నదో చెప్పడానికి ఇది ఒక నిలువటద్దం అని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అందుచేత పేజి 16లో ' Inter-se Devolutions of Revenues ' ఆంధ్రప్రదేశ్‌కు 17.5 శాతం వస్తే బీహార్‌కు130.1 శాతం కర్నాటకకు87.2 శాతం, మధ్యప్రదేశ్‌కు 117.5 శాతం, ఒరిస్సాకు 113.8 శాతం, రాజస్థాన్‌కు 106.9 శాతం, ఉత్తరప్రదేశ్‌కు 117.1 శాతం, పశ్చిమ బెంగాల్‌కు 135.1 శాతం, ఆల్ ఇండియా 91.1శాతం . మనకు తగ్గుతున్నాయి ఉన్నటువంటి ఉద్దేశ్యంతోటి ఇ.ఎఫ్.సి. రిపోర్టు వచ్చిన తరువాత ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో ప్రధాన మంత్రిగారిని, ఫైనాన్సు మంత్రిగారిని కలవడం జరిగింది. దాని మీద కొంతవరకు రికన్సిడర్ చేస్తూ ఫైనల్ రిపోర్టు పార్లమెంటులో పెట్టడం జరిగింది. దానివల్ల ఏదన్నా లాభం వస్తుంది

అని అనుకొన్నాము. మనం 738 కోట్ల రూపాయలు రెవెన్యూ రిసీపుట్సు గా చూపించుకున్నామో అది వస్తుందని అనుకున్నాము కాని అది రాలేదు. మొత్తం 5 సంవత్సరాలలో 2000-2001 నుంచి 2005 వరకు చూసినట్లయితే 424.87 కోట్ల రూపాయలు మాత్రమె పెట్టడం జరిగింది. దీంట్లో బ్రేకప్ చూసినట్లయితే ఈ సంవత్సరం 47.94 కోట్ల రూపాయలు, వచ్చే సంవత్సరం 83 కోట్ల రూపాయలు పైచిలుకు వస్తుంది ఆ పై సంవత్సరం 90 కోట్ల రూపాయలు వస్తుంది, ఆ పై సంవత్సరం 100 కోట్ల రూపాయలు వస్తుంది ఆ విధంగా 5 దఫాలుగా వచ్చే అవకాశం ఉంది. ఒక సంవత్సరంలోనే 738 కోట్లరూపాయలు మనం రావాలని అనుకొంటే మొత్తం 5 సంవత్సరాలో కలిపి 424 కోట్ల రూపాయలు ఫైనల్ రిపోర్టులో పెట్టారు. దీని గురించి కూడా ప్రస్తావన తీసుకురావడం జరిగింది. మనకు రావలసినటువంటి గ్రాంట్సు ఎక్స్‌పెక్టెడ్ చేసినటువంటి డివల్యూన్సు తగ్గిపోతున్నాయి. ఆ విధంగా స్టేట్ ఇబ్బందులలో పడేటటువంటి పరిస్థితి ఉందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఈ 424 కోట్ల రూపాయలు మామూలుగా ఇవ్వరు దీనికి కావలసినటువంటి ఫిసికల్ పెర్‌ఫార్మన్స్ చూపించాలి. రిఫార్మ్స్, పెర్‌ఫార్మెన్స్ , ఆ క్రైటేరియా కూడా ఫిక్స్ చేయడం జరిగింది. ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం రిఫార్మ్స్, పెర్‌ఫార్మెన్స్ స్టేట్‌గా ముందుకు వెళుతుంది కాబట్టి దాని ప్రకారంగా ఈ ప్రభుత్వానికిబహుశ వస్తుందని ఆశిస్తున్నాము. ఇప్పటివరకు ఒక్కపైసా కూడా రాలేదని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

కేంద్ర నిధులలో భారీకోత ఇంకెక్కడ గ్రామీణాభివృద్ధి అని ఈనాడు పేపర్లో పబ్లిష్ చేయడం జరిగింది. బహుశ అందరి దగ్గర ఉండి ఉంటుంది. ఇఎస్ చూస్తే ఈ సంవత్సరం 60 కోట్లరూపాయలు అయితే గత సంవత్సరం 167 కోట్లరూపాయలు, డ్వాక్రా ఈ సంవత్సరం 4 కోట్ల రూపాయలు అయితే గత సంవత్సరం 40 కోట్ల రూపాయలు, ఐఆర్‌డిపి తదితరాలు చూస్తే ఈ సంవత్సరం 41 కోట్ల రూపాయలు, గత సంవత్సరం 86 కోట్లరూపాయలు, వాటర్ షెడ్సు ఈ సంవత్సరం 30 కోట్లరూపాయలు అయితె గత సంవత్సరం 100 కోట్ల రూపాయలు, గ్రామీణ నీటి సరఫరా పథకం ఈ సంవత్సరం 80 కోట్ల రూపాయలు అయితే గత సంవత్సరం 200 కోట్ల రూపాయలు ఆ విధంగా మనకు రావలసినటువంటి రిసోర్సెస్ విపరీతంగా తగ్గిపోవడంవల్ల కొంత ఫైనాన్షియల్ ప్రాబ్లమ్ వచ్చింది. మనకు రావలసినటువంటిది ఎక్కువగా ఉన్నప్పటికి కేంద్రంలో ఉన్న ఆర్థిక పరిస్థితులో మరొక దానివల్లో మనం అనుకొన్నటువంటిది నిధులు లేకపోవడంవల్ల ఈ సంవత్సరం కొన్ని ఇబ్బందులు వచ్చాయి చెప్పవలసిన అవసరం ఉంది. డివల్యూషన్ సెంటర్సు చూస్తే ఎస్. ఆర్‌బిఐ రిపోర్టులో " Devolutions and Transfer of Resources from the Centre " 17వ టేబుల్ చూసినట్లయితే మనకు రావలసిన గ్రాంట్సు ఫ్రమ్ సెంటర్ ఏ విధంగా తగ్గాయో మనకు అర్థం అవుతుంది.

SRI K.R.SURESH REDDY: Please conclude.

SRI Y.RAMAKRISHNUDU: I have no objection to conclude, provided you accept my presentation.

(Interruptions)

మీరు అసత్యాలు మాట్లాడుతూవుంటే మేము ఓపికగా కూర్చొన్నాము. If you dispute even a single line which I am quoting then I am accountable for whatever you say. అందుచేత మనం అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. ఓపిక కూడా ఉండాలి.వినాలని మన అందరిని ప్రజలు ఎంపిక చేసి ఇక్కడకు పంపించారు.
సా. 4.30

ప్రజల ఆశలు నెరవేర్చాలంటే, అందరూ ఏం చెబుతున్నారో వినాలి, ప్రతిపక్షం వారి వద్ద మంచి అభిప్రాయాలు ఉంటే చెప్పమనండి. వింటాము.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః హింసించవద్దు.

శ్రీ వై. రామకృష్ణుడుః రికార్డుతో మాట్లాడుతుంటే హింస అంటే ఎట్లా? వినలేకపోతున్నారా? గ్రాంట్స్ ఫ్రం ది సెంటర్ 47 శాతం. 1999-2000 ల కంటే ఈ సంవత్సరం 2000-2001లో 5.4 శాతానికి తగ్గింది. These figures are relating to the entire country for all the States not merely for Andhra Pradesh. మన షేర్ మనకు తగ్గింది. గ్రాంట్స్ ఫ్రం ది సెంటర్ 47 శాతం ఉండేది, 5.4 శాతానికి తగ్గింది. గ్రాస్ లోన్స్ ఫ్రం ది సెంటర్ చూస్తే, 22.8 శాతం నుండి 4.8 శాతానికి తగ్గింది. Gross total net transfer of resources from the Centre to the States నుండి 27.6%. 6.7 శాతానికి తగ్గింది. అందుచేత ఈ విధంగా ఉంది పరిస్థితి. ఒక వైపున రిసోర్సెస్ పెంచుకోవాలి. మాగ్జిమం డెవలప్ చేసి, దాని ద్వారా స్టేట్ రిసోర్సెస్ 15 శాతం వరకూ కాన్‌స్టెంట్‌గా పెంచుకునే ప్రయత్నం చేసుకుంటున్నా, సెంట్రల్ గవర్నమెంట్ నుంచి వచ్చేది కాన్‌స్టెంట్‌గా తగ్గిపోతున్నది. దీని వల్ల ఫైనాన్షియల్ ప్రాబ్లమ్ వస్తున్నది. ఇందాక సెంట్రల్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన దానిలో కాస్తా కూస్తో వడ్డీ రేటును తగ్గించారని అన్నారు. ఎంత వరకూ కరెక్టో తెలియదు. నేను చూడలేదు. దాని వల్ల ఏదయినా వస్తే కొంత ఇంప్రూవ్‌మెంట్ ఉండే పరిస్థితి ఉంటుంది. ఈ నాడు చూస్తే రాష్ట్ర ప్రభుత్వానికి చాలా రకాలైన ఇబ్బందులు ఉన్నాయి. అవన్నీ వివరంగా ఇప్పుడు చెప్పనవసరం లేదు. రెండవది చూస్తే, ఎక్స్‌పెండిచర్‌కు సంబంధించి, డ్యూ ఉంది. రెవెన్యూ రిసీట్స్ గురించి బాగా చెప్పారు కానీ ఎక్స్‌పెండిచర్ ఎంత అనేది చెప్పలేదని అన్నారు. మనకు గల పరిస్థితిలో దాదాపు కొంత వరకూ షార్టేజి ఉంది. దీని వల్ల కొంత వరకూ ఖర్చు చెయ్యలేదు. ఖర్చు చేసేది ఎఫెక్టివ్‌గా చేసి, రిటర్న్సు తెచ్చుకునే ప్రయత్నం రాష్ట్రప్రభుత్వం చేసిందనే మాట మనవి చేస్తున్నాను. ముఖ్యంగా చూస్తే,...

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః డీటెయిల్స్ చెప్పండి.

శ్రీ వై. రామకృష్ణుడుః అన్ని వివరాలు నా వద్ద ఉన్నాయి. వినడానికి ఓపిక ఉండాలి. 1999-2000 సంవతరంలో రు. 30,426.42 కోట్లు percentage increase over previous year 14.24%. The Revised Estimate in 2000-01 is going to be the total expenditure which I had committed on the Floor of the House while I was delivering my budget speech. If we see the Revised Estimate, this is going to be the expenditure actuals for the current year. రు. 31529.41 కోట్లు percentage increase over previous year 3.63 per cent. అందుచేత జీరో బేస్డ్ బడ్జెట్ వల్ల, ఏ విధంగాను ఉపయోగం లేదని గౌరవ సభ్యులు చెప్పారు. ఎక్స్‌పెండిచర్ గ్రోత్ రేట్ చూస్తే, చాలా స్పష్టంగా కనిపిస్తోంది. 14.24 శాతం ఎక్స్‌పెండిచర్ గ్రోత్ రేట్ 1999-2000 over 1998-1999 లో ఉందో that has come down to 3.63 per cent. జీరో బేస్డ్ విధానం వల్ల ఎక్కడ కట్ చెయ్యాలో అక్కడ కట్ చేసి, స్ట్రీమ్‌లైన్ చేశాము. 2001-2002 బడ్జెట్ ఎస్టిమేట్స్ ఇప్పుడు పేపర్ మీద పెట్టాము. 35.823.62 కోట్లు పెట్టాము. 13.60 % percentage increase growth rate over previous year. ఈ సంవత్సరం క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ 17. ప్లస్ పెరిగింది. క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ పెరగడం వల్ల, పవర్‌కి ఇవ్వలేకపోయి, ఎలొకేషన్ అసిస్టెన్స్ కూడా పెరిగింది. ఇంట్రెస్ట్ పేమెంట్స్ పెరిగాయి. ఈ మూడు కారణాల వల్ల ఎక్స్‌పెండిచర్ పర్సంటేజి వేరియేషన్ కొంత వరకూ పెరిగింది అని మనవి చేస్తున్నాను. క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ మనం చూస్తే, 17.32 శాతం అని ఇందాకే చెప్పాను. ప్లాన్ ఎక్స్‌పెండిచర్ పర్సంటేజి increase over previous year 2000-2001 చూస్తే, రు.8084.47 కోట్లు, 2001-2002లో రు. 10,326.65 కోట్లు ప్లాన్ క్రింద పెట్టడం జరిగింది. ఆ విధంగా చూస్తే, గ్రోత్ రేట్ 27.10 శాతం నుండి 27.73 శాతానికి పెరిగింది. ఆ విధంగా ఒక వైపున ఎక్స్‌పెండిచర్ కూడా పెంచడం జరిగింది. నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ చూస్తే, దాని ఎఫెక్ట్ ఏదయితే ఉందో, గవర్నమెంట్ చిత్తశుద్ధితో దానిని తగ్గించాలని చూస్తున్నది. ఆ విధంగా ఎక్సర్‌సైజ్ చేస్తున్నాము. 2000-2001కి 19.59 శాతం ఉంటే, అది 11.37 శాతానికి తగ్గి ంది అనేది వాస్తవం. అందుచేత ఎక్స్‌పెండిచర్ టైములో చూస్తే పర్సంటేజ్ ఆఫ్ క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ 2.7 శాతం 1998-99లో ఉండగా, 3.3 శాతం 2002కి

ఇంప్రూవ్ చెయ్యడం, అసెట్స్ క్రియేట్ చెయ్యడం జరిగింది. ఉన్న అసెట్స్ ఎట్లా ఉపయోగించాలి, ఏ విధంగా వాటిని ప్రొటెక్ట్ చెయ్యాలి అనే ఆలోచనతో ముఖ్యమంత్రిగారు క్యాబినెట్ సబ్ కమిటీని వేశారు. ఎక్కడెక్కడ అసెట్స్ ఉన్నాయనేది వర్కవుట్ చేస్తున్నాము. ఎక్కడ ఎంత గవర్నమెంట్ అసెట్స్ ప్రయివేట్ పరంగా ఉన్నాయి, ఏ విధంగా వాటిని రికవరీ చెయ్యాలి, రికవరీ చెయ్యడానికి ఏ రకంగా నిర్ణయాలు తీసుకోవాలి, గవర్నమెంట్ ప్రాపర్టీని ఏ విధంగా కాపాడుకోవాలి, దాని వల్ల రిటర్న్ తెచ్చుకునే అవసరం ఉందనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతున్నది. నాన్‌శాలరీ ఒ అండ్ ఎంకు అధిక ప్రాధాన్యత, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాము. రాజశేఖర రెడ్డిగారు మాట్లాడుతూ అసెంబ్లీని, సెక్రెటేరియెట్‌ను అమ్మివేస్తారా, ఇంకా వేటిని అమ్మేస్తారు అనే విధంగా మాట్లాడారు. అది సరైనది కాదు. గవర్నమెంటుకి గల అసెట్స్‌ను కాపాడుకోడానికి, వాటి వల్ల ఫెసిలిటీస్ పెంచి, రాబోయే కాలంలో అసెట్స్ మరిన్ని క్రియేట్ చెయ్యడానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని మనవి చేస్తున్నాను. దీనిని గమనించాలి. రెవెన్యూ ఎక్స్‌పెండిచర్, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ చూస్తే, 1956-57 నుంచీ కూడా క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌ను ఒకసారి చూడవలసిన అవసరం ఉంది. " ఏమీ ఖర్చు చెయ్యడం లేదు మీ ప్రభుత్వం, నిల్, క్యాపిటల్ అసెట్స్ క్రియేట్ చెయ్యడం లేదు" అనే విధానంలో చాలా మంది మాట్లాడారు. క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ ఒకసారి చూస్తే, 1950లలో మరియు 1960లలో చూస్తే, అదే విధంగా 1970లలో, 1980లలో, 1990లలో వారి ప్రభుత్వంలో ఏ రకంగా ఉంది, మా ప్రభుత్వ కాలంలో ఏ రకంగా ఉంది అనేది ఒకసారి చెప్పాలి. 1950లలో కాంగ్రెస్ ప్రభుత్వంలో క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ 8.78 శాతం ఉంది, 1960లలో 5.4 శాతం ఉంది. టోటల్ ఎక్స్‌పెండిచర్ చూస్తే, 1970లలో 38.05 శాతం ఉంది. 1980లలో 7.64 శాతం ఉంది. 1990లలో రాజశేఖర రెడ్డిగారి పార్టీ అధికారంలో ఉండగా 39.1 శాతం ఉంటే, చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వంలో ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది కనుక 145.89 శాతం క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ ఉంది ఎవరేజ్ మీద అని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. దీనిని అర్థం చేసుకునే అవసరం ఉంది. అదే కాదు. ఈ సంవత్సరం కానీ గత సంవత్సరం కానీ 63.24 శాతం ఉంది. ఏవరేజ్ మీద 40.28 శాతం ఉంటే రాబోయే సంవత్సరాలలో ఇంకా పెంచాలనే దృక్పథంతో ఉన్నాము. క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ ఏ ప్రభుత్వంలో చూసినా, చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వంలో 145.89 శాతం ఉందని మనవి చేస్తున్నాను. మేజర్ ఫిస్కల్ పాలసీ చూస్తే, మొత్తం ఎక్స్‌పెండిచర్ జి.డి.పి రేటులో ఆంధ్ర ప్రదేశ్ చూస్తే, .......

(అంతరాయం)

రాజశేఖర రెడ్డిగారు వినాలి.
సా. 4.40

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః నాకు అర్థం కావడం లేదు. బేసిక్‌గా 140 శాతం, 130 శాతం క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌లో పెరిగింది, పెరిగింది, పెరిగింది అంటూ సుత్తి కొడుతున్నారు మాకు. మేము అనేది టోటల్ క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ లాస్ట్ 6 ఇయర్స్‌లో రు. 16 వేల కోట్లు పెట్టారు. కానీ అదే సమయంలో increase in public debt 30,000 crores. Net increase in public debt Rs.5,000 crores. Total Rs.35,000 crores. Assets-Liabilities ratio 1:4.3 అంటే, కాంగ్రెస్ పార్టీ పీరియెడ్‌లో 1989-94లో టోటల్ లయబిలిటీ రు. 13 వేల కోట్లు అయితే, అసెట్స్ రు. 13,500 కోట్లు ఉంది. అసెట్స్, లయబిలిటీ రేషియో అంటారు, మనకు తెలుసు- అది 2001-2002 ఈ సంవత్సరంలో అన్నీ కలుపుకుని వస్తే, టోటల్ లయబిలిటీ రు.48 కోట్లు, ఆ లెక్కన వేస్తే రు. 30 వేల కోట్లు అవుతుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా 1989-94లో అసెట్స్,లయబిలిటీ రేషియో 1 : 1.01 అంటే అసెట్స్ లయబిలిటీ కంటే ఎక్కువగా ఉండేవి. లాస్ట్ 6 ఇయర్స్‌లో assets were only 0.43 per cent ఉంది. ఇది కరెక్టా, కాదా?

SRI Y. RAMAKRISHNUDU: I am prepared to answer every clarification. But in the middle I am not supposed to give clarification. Let me complete the entire process of answering. Then I will definitely answer. వెనక నుంచి సురేష్‌రెడ్డిగారు సరిగ్గా ప్రాప్టింగ్ చేస్తున్నట్లు లేదు.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డిః ప్రాంప్టింగ్ అవసరం లేదు.

శ్రీ వై. రామకృష్ణుడుః నేను క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ గురించి మాట్లాడుతున్నాను. వారు లయబిలిటీ గురించి చెబుతున్నారు. లయబిలిటీ ఏ విధంగా వచ్చిందనేది చెబుతాను. I Came along with books. వారి నుంచి వారసత్వంగా తీసుకున్నాము అనేది చెబుతాను. తొందరపడకండి. నేను ఇంకా క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌లోనే ఉన్నాను. దానికీ, దీనికీ లింక్ చేసి, మధ్యలో చెప్పలేను.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డిః ఇంకా దివాలా తియ్యలేదు.

SRI Y. RAMAKRISHNUDU: When I come to the Liabilities aspect the debts which they had given to us I will submit. I have got the evidence. అన్నీ చెబుతాను. కొంత ఓపిక పట్టండి. ఒకదాని తరువాత ఒకటి వస్తాను. ఎక్స్‌పెండిచర్ అడిగారు. చెబుతాను. రిసీట్స్ చెబుతున్నాను. లేదు, అప్రాప్రియేషన్‌లో చెప్పుకుందాము అంటే సరే. This is what I said regarding capital expenditure. ఎక్స్‌పెండిచర్, జి.డి.పి రేషియో చూస్తే, 1994-95లో 15.2 శాతము, 1999-2000లో 18.1 శాతం. పెండింగ్ బిల్స్ గురించి డిపార్ట్‌మెంట్‌వైజ్ అడిగారు.1999-2000లో రు. 1800 కోట్లు డ్యూస్ ఉన్నాయి. 2000-2001లో రు. 1802 కోట్ల 75 లక్షల వరకూ బిల్స్ చెల్లించాము. అదే విధంగా అప్పు గురించి వద్దాము. డెట్ ఎందుకు వచ్చింది? ఎక్స్‌పెండిచర్ ఎట్లా వచ్చింది అంటే అదంతా చెప్పడానికి టైం లేదు. చాలా రకాలైన కమిట్‌మెంట్స్ రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నాయి. పీపుల్ యాస్సిరెపన్స్ ఉన్నాయి. ఈ ప్రభుత్వం మంచి చేస్తుందనే నమ్మకం ప్రజలకు ఉంది. రిసోర్సెస్ చాలకపోతే అప్పు తెచ్చుకునే బాధ్యత కొంత వరకూ ఉంది. ప్రొడక్టివిటీ యాక్టివిటీస్ మీద ఖర్చు చేస్తున్నారు అనే మంచి మాట చెప్పారు. ప్రొడక్టివిటీ యాక్టివిటీస్ మీద ఖర్చు చేస్తే తప్పు లేదని అప్రీషియేట్ చేశారు. 23 ప్రాజెక్ట్స్ వరకూ రాష్ట్ర ప్రభుత్వం అందులో రు. 16 వేల కోట్లు పెట్టింది. ఇర్రిగేషన్, ఫారెస్ట్, ఎడ్యుకేషన్, హెల్త్, ఎన్నో రకాలైన 23 ప్రాజెక్టుల మీద రు. 16 వేల కోట్ల ఇన్వెస్ట్‌మెంట్ ఉంది. ఇప్పటికే ఫారెస్ట్ రీజనరేషన్ ప్రోగ్రాం ఒకటి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రారంభమయింది. మరొకటి కూడా ప్రారంభించాలని అనుకుంటున్నాను. ప్రతి పైసా ప్రాఫిట్ యాక్టివిటీస్‌లో ఖర్చు చెయ్యాలి. రెవెన్యూ పెరగాలి, స్టేట్ ఎకానమీ పెరగాలి, పర్ క్యాపిటా ఇన్‌కం పెరగాలి. దాని వల్ల స్టాండర్డ్ ఆఫ్ లివింగ్ పెరగాలి అనే ఉద్దేశంతో ముందుకు పోతున్నాము. అంతే తప్ప ఊరికే అప్పు చేసి అన్ ప్రొడక్టివిటీ యాక్టివిటీస్ మీద ఖర్చు చెయ్యడం లేదు. ముందే చెప్పాను. దాదాపు 47 సంవత్సరాల నుంచీ పరిపాలించిన ఒకే ఒక పార్టీ, దేశాన్ని, ఎన్నో రాష్ట్రాలను పరిపాలించినది కాంగ్రెస్ పార్టీ. ఆ రోజు నుంచీ ఈ రోజు వరకూ ఎక్కడా, ఎప్పుడూ అప్పు లేకుండా ఏ సంవత్సరం లేదు. ఒక రోజుకీ, ఒక రోజుకీ పెంచుతూ పెంచుతూ వచ్చి, రాష్ట్ర ప్రభుత్వాల మీద ఇంత భారం పడడానికి కారణం కాంగ్రెస్ పార్టీనేనని చెబుతున్నాను.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

yes. I have come with evidence.

ఫిస్కల్ ఎకనమీ బుక్ వారికి పంపుతున్నాను. శంకరన్ అనే ఎకనమిస్ట్‌ది. దానిలో చూస్తే, డెట్ పొజిషన్ తెలుస్తుంది. చూడండి. దేశం ఎట్లా ఉంది స్వతంత్రం వచ్చిన దగ్గర నుండి ఏ రకంగా అప్పులో ఉంది, అప్పు ఏ విధంగా ఇంక్రీజ్ అయింది, భారతదేశాన్ని ఎవరు అప్పుల పాలు చేశారు అనేది చూడండి. అటువంటి పరిస్థితి నుంచి ఈ ప్రభుత్వం బయట పడడానికి చిత్తశుద్ధితో పని చేస్తున్నది.

భారం అయినా, ఎవరు చేసినా, వారు చేసినా కానీ గవర్నమెంట్ అనేది కంటిన్యుయెస్ ప్రాసెస్. గవర్నమెంట్ ప్రయారిటీస్, ప్రజల యాస్పిరేషన్స్ చూడవలసిన అవసరం ఉంది అనే ఉద్దేశంతో ఎంత భారం అయినా, అభివృద్ధిని ఆపరాదని, అభివృద్ధిలోకి ఈ రాష్ట్రాన్ని తీసుకుపోవాలని ముఖ్యమంత్రిగారు పని చేస్తున్నారు కనుక ప్రతి పైసా రిటర్న్ వచ్చేట్లుగా ప్రొడక్టివిటీ యాక్టివిటీస్‌కు ఖర్చు చేస్తున్నాము. ప్రతి పైసా వాల్యూ ఉండేట్లు, ఆచితూచీ ఖర్చు చెయ్యాలనే సిద్ధాంతంతో ప్రభుత్వం పని చేస్తున్నది. ఇంతకు ముందు ఎక్కువ రాష్ట్రాలు వారి పాలనలోనే ఉన్నాయి. అదే విధంగా, consolidated table 20.6 at page 209 Fiscal Economics if we see, in this consolidated picture of debt of Government of India కోట్లలో ఉంది.

1950-51లో స్వతంత్రం వచ్చిన కొత్తలో చూస్తే, ఇంటర్నల్ డెట్ రు. 2022.3 కోట్లు, ఎక్స్‌టర్నల్ డెట్ రు. 32.3 కోట్లు ఉంది. బ్రిటిష్ గవర్నమెంట్‌కు అప్పు ఉన్నామన్న మాట. అదర్ అవుట్‌స్టాండింగ్ లయబిలిటీస్ చూస్తే రు. 811.060 కోట్లు ఉంది. ఇంటర్నల్, ఎక్స్‌టర్నల్, అదర్ అవుట్‌స్టాండింగ్ లయబిలిటీస్ 1950-51లో స్వతంత్రం వచ్చిన మొదటి రోజులలో వారే ఉన్నారు కనుక మనకు తెలిసిందే. ఆ రోజుకు రు. 2865.4 కోట్లు భారత దేశం అప్పు ఉన్న సంగతి అవునా, కాదా?

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఈ భారం రాష్ట్రాల మీద ఏ రకంగా పడిందీ చెబుతున్నాను. 1998-99 కి వచ్చేసరికి మొత్తం ఇంటర్నల్ డెట్ ఆఫ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రు. 4,58,842 కోట్లు. ఎక్స్‌టర్నల్ డెట్, అదర్ అవుట్‌స్టాండింగ్ లయబిలిటీస్ చూస్తే మొత్తం 1998 సంవత్సరానికి ఈ దేశం రు. 8,75,924.85 కోట్లు అప్పు ఉంది. ఎందుకంటే ఇదంతా వంశపారంపర్యంగా వస్తోంది. దాని భారమంతా రాష్ట్రాలకు పడింది. రాష్ట్రాలకు వచ్చే ట్యాక్స్ తక్కువ వచ్చింది. అప్పు కాంగ్రెస్ టైంలో పెరిగిందా, లేదా అని అనడానికి మనవి చేస్తున్నాను. రేషియో ఆఫ్ ఇంటర్నేషనల్ డెట్ మరియు నేషనల్ ఇన్‌కం చూస్తే 1990-91లో 52.81 శాతం ఉంది. 1951-52లో 22.06 శాతం ఉంది. ఆ విధంగా పెరుగుతూ వచ్చింది. ఈ పెరుగుతున్న భారం రాష్ట్రాల మీద పడింది అని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఆ విధంగా జరుగుతోంది. ఆ విధంగా రాష్ట్రప్రభుత్వానికి వస్తే, ఏదో విధంగా ఉన్న విధానాన్ని మార్చుకునే అవసరం ఉంది.

సా. 4.50

మనకున్న డెట్ బర్డెన్ తగ్గించుకోవలసిన అవసరం వుంది. ఇంటరెస్ట్ బర్డెన్ కూడా తగ్గించుకోవలసిన అవసరం వుంది. ఆ విధంగా తగ్గించుకుంటే తప్ప లాభంలేదు. లేనట్లయితే మనం భవిష్యత్తులో యిబ్బందుల్లో పడతాము అనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటూ ఎక్కడికక్కడ ప్లాన్ చేసుకుంటూ వుంది. అందుకనే మీడియం టెర్మ్ ఫిస్కల్ ఫ్రేమ్ వర్క్ తయారుచేయడం జరిగింది. నర్సింహయ్యగారు పత్రికరించి చెప్పారు. ఎవరో చెబితే మేము తయారు చేశామని వారన్నారు. ఎకనమిస్టులను, కాస్తో కూస్తో అనుభవం వున్న వారిని ఎవరిని అడిగినా చెబుతారు. డిపార్ట్‌మెంట్‌లో అనుభవం వున్న వారు వున్నారు. అనుభవం వున్న ప్రజా నాయకులు వున్నారు. ఏవిధంగా ముందుకు వెళ్లాలనే ఆలోచనతో సిస్టమేటిక్‌గా పంచవర్ష ప్రణాళికను తయారు చేసుకొని, లాంగ్ టెరమ్ ఫిస్కల్ ప్లాన్ తయారు చేసుకొని, యాన్యువల్ ఫిస్కల్ ప్లాన్ తయారు చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతోందని తెలియజేస్తున్నాను. మేము చాలా స్పష్టంగా చెప్పాము. ఈనాడున్న డెట్ పర్సెంటేజ్ జియస్‌డిపితో పోలిస్తే 27 శాతం రఫ్‌గా వుంది. అది 2004 నాటికి 33 శాతానికి పోతుంది. తరువాత స్టెబిలైజ్ అయి, ఆ తరువాత డిక్లయిన్ అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వ ఫిస్కల్ పాలసీని గురించి నేను అనేక పర్యాయాలు చెప్పడం, స్ట్రాటజీ పేపర్స్‌లో వివరించడం జరిగింది. మా ఫిస్కల్ పాలసీ ఆరకంగా వుంది. డెట్ పెరుగుతోందని అంటున్నారు. రాబోయే రెండు, మూడు సంవత్సరాల కాలంలో డెట్ పెరగడానికి కారణాలున్నాయి. డెట్ బర్డెన్, యింటరెస్ట్ బర్డెన్ పెరిగింది. నిధుల కొరత వుంది. కొన్ని డిమాండ్స్ తీర్చవలసినవి వున్నాయి. పీపుల్స్ యాస్పిరేషన్స్ వున్నాయి. వీటన్నింటినీ చేపట్టడం కోసం కావలసిన నిధుల గురించి కొంతవరకు మనం అప్పులు చేయవలసిన అవసరం వుందని సుస్పష్టంగా స్ట్రాటజీ పేపర్‌లో చెప్పాము. మరొకసారి ఈ

సందర్భంగా మనవిచేస్తున్నాను. ఇంటరెస్ట్ బర్డెన్‌కు సంబంధించి, సెంట్రల్ లోన్ చూస్తే , అది ఈనాటిది కాదు. రాష్ట్ర ప్రభుత్వాలకు ఏవయితే లోన్స్ యిచ్చారో, అందులో మన ప్రభుత్వ వాటా 1991లో రు. 4368 కోట్లు. 1995-96లో అది రు. 9675 కోట్లయింది. అది ఎవరి పీరియడో తమరే చెప్పాలి. ఇప్పుడు 2000-2001 నాటికి సెంట్రల్ లోన్ టు స్టేట్ గవర్నమెంట్ రు. 19829 కోట్లకు పెరగడం జరిగింది. ప్రత్యేకంగా సెంట్రల్ గవర్నమెంట్ నుండి వచ్చే డెట్ గురించి చెబుతున్నాను. ఆవిధంగా చూసినట్లయితే రాష్ట్రం ఏవిధంగా ముందుకు వెడుతుంది? మన టోటల్ డెట్‌లో 58 శాతం యించుమించు సెంట్రల్ డెట్ వుందని మనవి చేస్తున్నాను. డెట్ అవుట్‌స్టాండింగ్ యాజ్ పర్సెంట్ ఆఫ్ జియస్‌డిపి ఇందాక చెప్పాను. నెక్స్ట్ యియర్ 29.56 శాతం వుంటుంది. అది పెరిగే అవకాశం వుంది. తరువాత తగ్గించడానికి సిస్టమేటిక్‌గా పంచవర్ష ప్రణాళిక వేసుకొని డెట్ కంటెయిన్ చేయడానికి, డెట్ రిటైర్‌మెంట్ పాలసీని ఈ ప్రభుత్వం అవలంబిస్తుందని మనవి చేస్తున్నాను. ఒకసారి యావరేజ్ ఇంటరెస్ట్ రేట్ చూసినట్లయితే యింటరెస్ట్ బర్డెన్ పెరుగుతూ వుంది. 1990 - 91 లో యావరేజ్ యింటరెస్ట్ 10 శాతం కాగా 2000- 2001లో 14. 1 శాతానికి పెరగడం జరిగిందని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. ప్రభుత్వ విధానాలు మీకు, ప్రజలకు తెలియాలనే వుద్దేశంతో ఫిస్కల్ స్ట్రాటజీ పేపర్స్ పబ్లిష్ చేయడం, హౌస్‌లో పెట్టడం, ఈ వివరాలు యివ్వడం జరిగిందని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. అదే విధంగా యింటరెస్ట్ బర్డెన్ చూస్తే , యింటరెస్ట్ పేమెంట్ , రెవిన్యూ రిసీట్ రేషియోను మిగతా రాష్ట్రాలతో మనం పోల్చి చూస్తే ఎట్లా వుందనేది తెలుస్తుంది. 1995-2000 మధ్య కాలంలో మన ఇంటరెస్ట్ పేమెంట్, రెవిన్యూ రిసీట్స్ రేషియో 16.9 శాతం వుంది. బీహార్‌కు సంబంధించి 20.1 శాతం, గుజరాత్‌లో 17.3 శాతం, కేరళలో 18.5 శాతం, పంజాబ్‌లో 31.4 శాతం, ఉత్తరప్రదేశ్‌లో 21.8 శాతం, వెస్ట్ బెంగాల్‌లో 16.3 శాతం వుంది. ఆ విధంగా రాష్ట్రాలన్నీ యింటరెస్ట్ బర్డెన్‌తో వున్నాయి. మనకు వచ్చే రెవిన్యూ రిసీట్స్ తక్కువగా వుండడం వల్ల అనేక యిబ్బందుల పాలయ్యే పరిస్థితి వుంది. కొన్ని పాలసీలను మార్చుకోవలసిన అవసరం వుంది. 11వ ఫైనాన్స్ కమిషన్ ముందు మా ప్రభుత్వం స్పష్టంగా చెప్పింది. వీలైనంతవరకు యింటరెస్ట్ వెయివ్ చేస్తే బాగుంటుందని కోరడం జరిగింది. ప్రభుత్వ రెవిన్యూ రిసీట్స్ కంటే యింటరెస్ట్ పెరుగుతే యిబ్బందులు ఏర్పడతాయి. ఇంటరెస్ట్ రేటు పెరుగుతే రిపేమెంట్ పెరుగుతుంది. అందువల్ల మనకు వచ్చే రిసోర్సెస్ కట్ అయ్యే పరిస్థితి వుంది. అందువల్ల యింటరెస్ట్ రేట్‌ను వెయివ్ చేయండని 11వ ఫైనాన్స్ కమిషన్ ముందు అడగడం జరిగింది. వారు ఈ అంశాన్ని పరిశీలించకుండా నెగెటివ్ చేశారనేది తెలుసుకోవలసిన అవసరం వుందని గౌరవసభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. సెంట్రల్ గవర్నమెంట్ టోటల్ డెట్ ఏదయితే స్టేట్ గవర్నమెంట్‌కు యిచ్చిందో దానిలో మార్కెట్ లోన్స్,అటానమస్ బాడీస్ నుండి వచ్చినవి, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చినవి, మొత్తం 1992-93 సంవత్సరంలో రు. 8328 కోట్లు పైచిలుకు కాగా, అందులో 70 శాతం సెంట్రల్ గవర్నమెంట్ లోన్స్ అధ్యక్షా. 1993-94 లో 71 శాతం, 1994-95లో 71 శాతం, 1995-96లో 71 శాతం పైచిలుకు వున్నాయి. 2000-2001 సంవత్సరానికి అది 61 శాతానికి తగ్గింది. అదే విధంగా ఈ సంవత్సరం, ప్రత్యేకంగా వచ్చే 2001-2002 సంవత్సరానికి 60 శాతానికి తగ్గే అవకాశం వుంది. అంటే టోటల్ సెంట్రల్ లోన్స్ తగ్గుతున్నాయని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అవుట్ స్టాండింగ్ డెట్ కూడా మోస్ట్ యింపార్టెంట్. అది కూడా మనం చూసుకోవాలి. మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి మన డెట్ పొజిషన్ ఎలా వుందో చూసినట్లయితే , సుస్పష్టంగా అవుట్‌స్టాండింగ్ పబ్లిక్ డెట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కనబడుతుంది. 1995-96 సంవత్సరానికి ........అధ్యక్షా, ఇదంతా చదవాలంటే టైమ్ పడుతుంది. ఇప్పటికే రాజశేఖరరెడ్డిగారు అసహనానికి గురిఅవుతున్నారు. అందువల్ల స్కిప్ అవుట్ చేస్తాను. కావాలంటే పేపర్స్ పంపుతాను. 1995-96లో రు. 15164 కోట్లు. చంద్రబాబునాయుడు గారు అధికారం చేపట్టేనాటికి రు. 15220 కోట్లు అవుట్ స్టాండింగ్ పబ్లిక్ డెట్ వుంది అధ్యక్షా. ఆ తరువాత మిగతా ఎమవుంట్ పెరిగిందనేది మనవి చేస్తున్నాను. ప్రతి ఒక్కరు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వచ్చాకనే అప్పులు చేశారని, ఈ ప్రభుత్వం వల్లనే అప్పుల ఊబిలో మునిగిపోయామని, ఈ ప్రభుత్వానిదే బాధ్యత అనీ అంటున్నారు. 1996 వరకు మధ్యలో కొంత పీరియడ్ తప్ప వారే అధికారంలో వున్నారు. 199697 వరకు టోటల్ డెట్ రు. 17220 కోట్లు. చంద్రబాబునాయుడు గారు పదవి చేపట్టేనాటివరకు ఆ డెట్ వుందనే విషయం మనవి చేస్తున్నాను. తరువాత అనేక ప్రయారిటీస్ ఫిక్స్ చేయడం జరిగింది. ఏ డవలప్‌మెంట్ చేయకుండా వచ్చిన డబ్బు వచ్చినట్లు ఏదో చేస్తున్నట్లుగా హౌస్‌లో గందరగోళం చేస్తున్నారు. 200 నుండి 300 శాతం వరకు ఎక్సెస్ టెండర్స్ వారి

పీరియడ్‌లో యివ్వడం జరిగింది. కృష్ణా జిల్లాకు వెడితే అక్కడి వారు చెబుతున్నారు. ఆరోజు ప్రొక్లయిన్‌కు రు. 80 మీటర్‌కు యిస్తే, ఈనాడు జన్మభూమి, నీరు -మీరు మొదలైన కార్యక్రమాల సందర్భంగా మీటర్‌కు రు. 10 మాత్రమే యివ్వడం జరిగింది. ఎక్స్‌పెండిచర్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి, తెలుగుదేశం ప్రభుత్వానికి మధ్య ఆ డిఫరెన్స్ వుందనే విషయం తెలియజేస్తున్నాను. వారి గవర్నమెంట్‌లో రు. 80 , రు. 50 అలా యిచ్చి చేయిస్తే ఈ గవర్నమెంట్‌లో రు. 10 కే చేయించారండీ. అదే ఈ ప్రభుత్వ స్పెషాలిటీ మరియు ఎఫిషియన్సీ అనేది తెలియజేస్తున్నాను.

అదే విధంగా స్టేట్ వైడ్ పర్ క్యాపిటా డెట్ చూడవలసిన అవసరం వుంది. డిటెయిల్డ్‌గా మాట్లాడవలసిన అవసరం వుంది.

సా. 5.00

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి: డిటెయిల్డ్‌గా చెప్పండి.

శ్రీ వై. రామకృష్ణుడు: 2000-01 బడ్జెట్ ఎస్టిమేట్స్ అన్ని రాష్ట్రాలవి తీసుకుంటే ఒక విషయం స్పష్టం అవుతుంది . పర్ క్యాపిటా డెట్ ఇన్ రూపీస్ చెబుతున్నాను. అధ్యక్షా. మన ర్యాంక్ చూస్తే 11వ ర్యాంక్. మనకంటే డెట్ ఎక్కువగా వున్న రాష్ట్రాలు పది వున్నాయి. మన ఆంధ్రప్రదేశ్ 11వ స్థానంలో వుంది.అదే విధంగా బీహార్ 17వ స్థానంలో వుంది. కర్నాటక 12వ స్థానంలో, కేరళ 6వ స్థానంలో, అంటే అప్పర్ డెట్‌లో వుంది. మధ్యప్రదేశ్ 16వ స్థానంలో, మహారాష్ట్ర 10వ స్థానంలో, ఒరిస్సా 7వ స్థానంలో, పంజాబ్ 3వ స్థానంలో, రాజస్థాన్ 6 వ స్థానంలో, తమిళనాడు 13వ స్థానంలో, ఉత్తరప్రదేశ్ 14వ స్థానంలో, వెస్ట్ బెంగాల్8వ స్థానంలో వున్నాయి. ఒకసారి పర్ క్యాపిటా డెట్ యిన్ రూపీస్ చూస్తే రు. 5410 కోట్లు అధ్యక్షా. అదే వెస్ట్ బెంగాల్‌లో రు. 6948 కోట్లు. నరసింహయ్యగారు నోట్ చేసుకోవాలి. ఉత్తరప్రదేశ్‌లో రు. 4931 కోట్లు, కేరళ చిన్న రాష్ట్రం అయినప్పటికీ , వారి బడ్జెట్ తక్కువ అయినప్పటికీ వారికి రు. 7507 కోట్లు. కర్నాటక రు. 5065 కోట్లు, గుజరాత్ రు. 6585 కోట్లు, మధ్యప్రదేశ్ రు. 5675 కోట్లు, ఒరిస్సా రు. 6984 కోట్లు. పంజాబ్ రు. 13944 కోట్లు. రూపాయలలో చూసినట్లయితే మన రాష్ట్రంకంటే యించుమించు చాలా రాష్ట్రాలలో పర్ క్యాపిటా డెట్ ఎక్కువ వుందనేది గ్రహించుకోవలసిన అవసరం వుందనేది గౌరవసభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మనం ఏదో అప్పులతో బ్రతుకుతున్నామని గొప్పలు చెప్పడం లేదు. ఈదేశం ఈ పరిస్థితిలో వుండడానికి కారకులు ఎవరు? అన్ని రాష్ట్రాల పరిస్థితి , దేశ పరిస్థితి ఈ రకంగా వుండడానికి కారకులు ఎవరు? ఇవన్నీ మనం అర్థం చేసుకోవాలి. చంద్రబాబు ప్రభుత్వం అప్పుల్లో వుంది, చంద్రబాబు అప్పులు చేశాడు అనే విధానంతో మాట్లాడడం మంచిది కాదు. బాధ్యతగల ప్రజాప్రతినిధులు దేశం పరిస్థితి, రాష్ట్రం పరిస్థితి అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. వాస్తవాలను అర్థం చేసుకోవలసిన పరిస్థితి వుందని నోముల నర్సింహయ్యగారికి మరీమరీ తెలియజేస్తున్నాను. మీ కేరళ, వెస్ట్ బెంగాల్ పరిస్థితి ఎలా వుందో అర్థం చేసుకోవలసిన అవసరం వుందని తెలియజేస్తున్నాను. అదే విధంగా షేర్ ఆఫ్ ఈఛ్ స్టేట్ యిన్ టోటల్ డెట్ యాజ్ ఆన్ మార్చ్ 31, ఎంతనేది ఆర్‌బిఐ రిపోర్ట్ చూస్తే తెలుస్తుంది. టోటల్ డెట్‌లో మన షేర్ 0.42 పర్సెంట్. కేరళ 0. 96 పర్సెంట్, మహారాష్ట్ర 1. 30 శాతం , రాజస్థాన్ 2. 4 శాతం, ఉత్తరప్రదేశ్ 0.09 శాతం, వెస్ట్ బెంగాల్ 3.59 శాతం, రియాలిటీ ఏమిటనేది గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. డెట్ యాజ్ పర్సెంటేజ్ ఆఫ్ జియస్‌డిపి, కంపేర్డ్ టు ఆల్ స్టేట్స్ చూసినట్లయితే సుస్పష్టంగా కనబడుతుంది. ఆంధ్రప్రదేశ్ టోటల్ జియస్‌డిపి పర్సెంటేజ్ 1999-2000 సంవత్సరంలో చూసినట్లయితే 20.95 పర్సెంట్. బీహార్ 35.31 శాతం, కేరళ 28.16 శాతం, ఒరిస్సా 39. 95 శాతం, పంజాబ్ 34.89 శాతం, రాజస్థాన్ 31.95 శాతం, తమిళనడు 16.77 శాతం, ఉత్తరప్రదేశ్ 29.28 శాతం, వెస్ట్ బెంగాల్ 30. 44 శాతం అధ్యక్షా. దీనిలో జియస్‌డిపి డెట్ రేషియో చూస్తే వెస్ట్ బెంగాల్, కేరళ రాంష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ కంటే అధిక స్థానంలో వున్నాయనేది అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. ఉత్తరప్రదేశ్‌లో ఏ ప్రభుత్వం వుందో తమకు తెలుసు. మహారాష్ట్రలో ఏ ప్రభుత్వం వుందో తెలుసు. వెస్ట్ బెంగాల్‌లో ఏ ప్రభుత్వం వుందో తెలుసు. గుజరాత్‌లో ఏ ప్రభుత్వం వుందో తెలుసు. మీ పార్టీలు పరిపాలిస్తున్న రాష్ట్రాలలో కంటే ఈ రాష్ట్రంలో

పర్ క్యాపిటా డెట్ తక్కువ వుందనే విషయం గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. అదేవిధంగా మనం చూసినట్లయితే ఈనాడు కేంద్రప్రభుత్వం కూడా పాజిటివ్‌గా నిర్ణయాలు తీసుకుంటోంది. రాష్ట్రాల మీద అధిక భారం పడకుండా వుండాలనే వుద్దేశంతో వుంది. వారి బడ్జెట్‌ను చూసినట్లయితే పాజిటివ్‌గా, రాష్ట్రాల డెట్ బర్డెన్ తగ్గించాలనే ఆలోచనతో వున్నట్లుగా వుంది. డిటెయిల్స్ పర్కవుట్ చేస్తాము. మిగతా ఎక్సర్‌సైజ్ కూడా చేస్తే డెట్ ఏవిధంగా వుందనేది తెలుస్తుంది. ఏ కంట్రీ తీసుకున్నా, ఏ రీజియన్ తీసుకున్నా, ఎక్స్‌టర్నల్ ఎయిడ్ విషయంలో యిలాగే వుందనే విషయంలో సందేహం లేదు.ఈనాడు అప్పు తీసుకురావడం తప్పు కాదు. అప్పు తెచ్చి, కావలసిన విధానంలో , సక్రమ విధానంలో ప్రొడక్టివ్ యాక్టివిటీస్‌కు ఖర్చు చేస్తే ప్రజల ఆదాయం పెరుగుతుంది. మనీ ఎవైలబిలిటీ పెరుగుతుంది. కొంతవరకు కెపాసిటీ పెరుగుతుంది. పర్చేజింగ్ పవర్ పెరుగుతుంది. ఆ విధంగా అభివృద్ధి జరుగుతుందనే విధానంలో అన్ని దేశాలు వెడుతున్నాయి. రష్యా పర్సెంటేజ్ ఆఫ్ జిడిపి 88 శాతం, ఇండోనేషియా 81 శాతం, మలేషియా 48 శాతం, సౌత్ కొరియా యింకా చాలా దేశాలు వున్నాయి. చైనా 15 శాతం , యుయస్ఏ 53.17 శాతం, జపాన్ 58 శాతం వరకు వుంది. ఈ విధంగా ఏ రీజియన్ తీసుకున్నా డెట్ వుంది. రాష్ట్ర ప్రభుత్వం ఏదో తప్పు చేసిందనే విధంగా మాట్లాడడం తప్పు. రాష్ట్రానికి వుండే పరిస్థితుల్లో కొంతవరకు యిబ్బందికరమైన విధానం వున్నప్పుడు తప్పదు. ఇక్కడ సభ్యులందరు గమనించవలసింది ఒకటి వుంది. మనకున్న డెట్‌లో ఒకటి షార్ట్ టెరం డెట్, రెండవది లాంగ్ టెరం డెట్. లాంగ్ టెరం డెట్ వల్ల కొంతవరకు మనకు నష్టం జరగదు. దాన్ని మనం ఉపయోగించుకుంటున్నాము. కొంతవరకు రిపేమెంట్ చేయడానికి స్కోప్ వుంటుంది. మారిటోరియం రావడమే కాకుండా యింటరెస్ట్ రిలియబుల్‌గా వుంటుంది. షార్ట్ టెరం డెట్ ఎక్కువగా వున్నప్పుడు ఆ దేశాలు, ప్రాంతాలు, రాష్ట్రాలకు ప్రమాదం ఏర్పడుతుంది. అవి డెట్ ట్రాప్‌లో పడతాయి. మనకుండే ఎకనమిక్ ఎస్టిమేట్స్ ప్రకారం చూస్తే షార్ట్ టెరం డెట్ 8 పర్సెంట్ ఆఫ్ జియస్‌డిపి కంటే మించి వుండకూడదు. 8 శాతానికి మించినట్లయితే ఆ గవర్నమెంట్ డెట్ ట్రాప్‌లో వున్నట్లుగా చెప్పడం జరిగింది. జియస్‌డిపిలో ఆల్ యిండియా యావరేజ్ 4 శాతం కాగా మన రాష్ట్రం వాటా 1.7 శాతం వుంది. డెట్ ట్రాప్‌లో పడకుండా వుండడంకోసం ప్రొఫెసర్స్ మరియు ఎకనమిస్ట్స్ ఎడ్వయిజ్ తీసుకుంటాము. వారు చెప్పిన విధానంలో చూస్తే డెట్ ట్రాప్‌లో వున్నట్లు కాదు. ఈ డెట్ ఎలా తగ్గించాలనేది అందరి ఆలోచన, ప్రభుత్వ ఆలోచన కూడా. ఉన్న పరిస్థితులను ఎలా మౌల్డ్ చేసుకోవాలి, ఎలా సిస్టమేటిక్‌గా చేయాలి, ఆంధ్ర రాష్ట్రాన్ని ఎలా ముందుకు తీసుకువెళ్లాలి అనే ఆలోచనతో రాష్ట్రం ముందుకు వెడుతోందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. లాంగ్ టెరం డెట్‌లో రీజనబుల్ లిమిట్స్‌లో వున్నామని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. నేను ప్రతి విషయం చెప్పదలచుకున్నాను. ప్రజలు ఫైనాన్స్ మినిస్టర్ ఏమి చెబుతారో అని ఎదురు చూస్తూ వుంటారు. అందువల్ల వారి కోసం చెప్పవలసిన అవసరం వుంది. డిపెండింగ్ అపాన్ ది మోడ్ ఆఫ్ ది హౌస్ , నేను చైర్ అనుమతితో కంటిన్యూ అవుతాను. డెఫిసిట్ ఫైనాన్సింగ్ చూస్తే అందులో కొంత డెఫిసిట్ వుంది. ఆ విధంగానే మిగతా చోట్ల వుంది. డెఫిసిట్ ఫైనాన్స్‌ను కంట్రోల్ చేయాలి. ఈ సంవత్సరం 8000 కోట్ల రూపాయల పైచిలుకు డెఫిసిట్ బడ్జెట్ పెట్టడం జరిగిందని గౌరవసభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

సా 5.10

ఈ డెఫిసిట్‌ను తగ్గించడానికి మా మిడ్‌టెర్మ్ ఫిస్కల్ ఫ్రేమ్‌వర్క్‌లో దీన్ని స్ట్రేటజీగా తీసుకుని ఈ సంవత్సరం ఎంతవరకు చేయగలం, రాబోయే అయిదు సంవత్సరాల్లో ఎంతవరకు చేయగలం, అదేవిధంగా విజన్ 2020లో ఏవిధంగా ఈ రాష్ట్రాన్ని ఫైనాన్షియల్ సెక్టారులో ముందుకు తీసుకపోవాలనే విషయాన్ని ఈ ప్రభుత్వం ఆలోచిస్తున్నదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. **Deficit finance was there since First Five Year Plan itself.** ఫస్ట్ ఫైవ్ ఇయర్ ప్లాన్ నుంచి కూడా ఈ డెఫిసిట్ ఫైనాన్సింగ్ నడుస్తోంది. ఫస్ట్ ఫైవ్ ఇయర్ ప్లాన్ 1951-56లో మొదలైతే, ఆ రోజున్నే భారతదేశానికి సంబంధించి రూ.232కోట్ల డెఫిసిట్ వుంది. 8వ ప్లాన్‌కు వచ్చేసరికి అది దాదాపు రూ.20వేల కోట్లకు పెరగడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి టోటల్ రెవెన్యూ డెఫిసిట్ చూస్తే, కరెంట్ ఇయర్ అంటే 2002 సంవత్సరంలో బడ్జెట్ ఎస్టిమేట్స్ రూ. 3841కోట్లు పెడితే, అది రివైజ్డ్ ఎస్టిమేట్స్‌కు వచ్చేసరికి, కొంత ఎఫెక్టివ్‌గా పనిచేయడం వల్ల ఫరదర్‌గా దాన్ని రూ.3113 కోట్లకు తగ్గించడం

జరిగిందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఫిస్కల్ డెఫిసిట్ కూడా రూ. 8460 కోట్ల నుంచి రూ. 7209కోట్లకు తగ్గించడం జరిగింది. ఈనాడు జిఎస్‌డిపిలో ఫిస్కల్ డెఫిసిట్‌గాని, రెవెన్యూ డెఫిసిట్‌గాని చూసినట్లయితే రెవెన్యూ డెఫిసిట్ ఆఫ్ జిఎస్‌డిపి 2.81 శాతం నుంచి 2000-2001 సంవత్సరంలో 2.5శాతానికి తగ్గించాలని అనుకోవడం జరిగింది. ఫిస్కల్ డెఫిసిట్ ఈ సంవత్సరం బడ్జెట్ ఎస్టిమేట్స్‌లో 6.11 శాతం వుంటే రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో దాన్ని 5.8శాతానికి తగ్గించడానికి ప్రయత్నం చేయడం జరిగింది. వీలైనంతవరకు రెవెన్యూ డెఫిసిట్‌ను, ఫిస్కల్ డెఫిసిట్‌ను తగ్గించుకోవాలనే ఉద్దేశ్యంతోటే ఈ ప్రభుత్వం ముందుకు పోతోందని ఈ సందర్భంగా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. డెఫిసిట్ గురించి తెలుసుకోవాలంటే నాదగ్గర వున్న ఈ పేపర్లన్నింటినీ రాజశేఖర్‌రెడ్డిగారికి పంపిస్తాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు అయినప్పటి నుంచి అన్ని వివరాలు నాదగ్గర వున్నాయి. అవన్నీ చెప్పాలంటే ఇప్పుడు టైములేదు, అవన్నీ వారికి పంపిస్తాను, చూసుకోవచ్చు India - Andhra Pradesh Macro Economy at the millennium threshold - key indicators. ఇది ఆర్‌బిఐ పబ్లిక్ చేసిన పుస్తకం . అందులో ఒక షీట్ చూసినట్లయితే, 1999-2000కు సంబంధించి రెవెన్యూ డెఫిసిట్ ఆఫ్ సెంటర్ చూసినట్లయితే అది 3.81 శాతం వుంది . అదేవిధంగా revenue deficit of all the states put together అది 2.95 శాతం వుంది. అదేవిధంగా revenue deficit of Centre plus all the states put together చూస్తే 6.76శాతం వుంది. అయితే revenue deficit of Andhra Pradesh చూస్తే అది 1.4 శాతం వుంది. సెంటర్‌కు సంబంధించి ఫిస్కల్ డెఫిసిట్ చూస్తే అది 5.64, స్టేట్స్ అన్ని కలిపి చూస్తే అది 4.7 శాతం, Centre and all the states కలిపి చూస్తే 9.83 శాతం, ఆంధ్రప్రదేశ్ ఫిస్కల్ డెఫిసిట్ 1999-2000లో 3.7శాతం వుంది. These figures are given by the Reserve Bank of India. పేజీలు మీకు పంపిస్తాను, చూసుకోవచ్చు . ఫిస్కల్ డెఫిసిట్ వుండడం తప్పు కాదు. ఫిస్కల్ డెఫిసిట్ వుండడం వల్ల గత సంవత్సరం రూ.7వేల కోట్ల అప్పు తీసుకున్నాం, అదేవిధంగా ఈసంవత్సరం రూ.8వేల కోట్ల పైచిలుకు అప్పు తీసుకుని ఫిస్కల్ డెఫిసిట్‌ను పూడ్చవలసిన అవసరం వుంది. ఒక క్రైటేరియా పెట్టుకోవడం జరిగింది. భవిష్యత్తులో ఫిస్కల్ డెఫిసిట్, రెవెన్యూ డెఫిసిట్ ను ఏవిధంగా కంటెయిన్ చేయాలి, రెవెన్యూ-డెఫిసిట్స్ మధ్య గ్యాప్స్ లేకుండా రెవెన్యూస్‌ను పెంచుకుంటామని ఇంతకుముందే చెప్పడం జరిగింది. రాజశేఖర్‌రెడ్డిగారు తన స్పీచ్‌లో మాట్లాడుతూ, ఫిస్కల్ డెఫిసిట్‌లో రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ చాలా ఎక్కువగా ఖర్చు పెడుతున్నారు, అది మంచిది కాదని చెప్పారు. దానికి నేను సమాధానం చెప్పవలసిన అవసరం వుంది. ఆంధ్రప్రదేశ్ లో 45.4శాతం అయితే, బీహార్‌లో 46.3శాతం, హర్యానా-46.8శాతం, కేరళ-66.7శాతం, మధ్యప్రదేశ్-65.8శాతం, మహారాష్ట్ర-51.3శాతం, ఒరిస్సా-52.6శాతం, పంజాబ్-64.9శాతం, రాజస్తాన్-61.7శాతం, తమిళనాడు-59.8శాతం, ఉత్తరప్రదేశ్ - 47.6, వెస్ట్‌బెంగాల్-72.8శాతం వుంది. ఫిస్కల్ డెఫిసిట్‌లో రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ విషయంలో అన్ని రాష్ట్రాలతో మనం పోల్చుచూసుకుంటే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే కొంత సేఫ్‌గా వుందని చెప్పవలసి వస్తుంది. Fiscal deficit as ratio to NSDP అది కూడా చూసినపుడు, మిగిలిన రాష్ట్రాలతో పోల్చుకున్నపుడు ముఖ్యంగా వెస్ట్‌బెంగాల్‌లో 7.1శాతం, ఉత్తరప్రదేశ్-7.6శాతం, రాజస్తాన్-8.6శాతం, ఒరిస్సా-9.4శాతం, ఆంధ్రప్రదేశ్-5.5శాతంగా వుంది. అందుచేత మనమూ ఇబ్బందులో వున్నాం, వాళ్లు కూడా ఇబ్బందుల్లో వున్నారు. భారతదేశంలోని మిగతా రాష్ట్రాలతో పోల్చుకుంటే, మనం కొంతవరకు కంఫర్టబుల్‌గానే లెస్ ట్రబుల్‌సమ్‌గా వున్నామని గౌరవ సభ్యులందరికీ మనవి చేస్తున్నాను. నాదగ్గర కంపేరిటివ్ టేబుల్స్ వున్నాయి, ఇప్పటికే చాలా సమయం అయింది, నేను ఇంకా ఎక్కువ సమయాన్ని తీసుకోదలుచుకోలేదు. ఇప్పుడు నేను ఎకానమీకి వస్తున్నాను, ఎందుకంటే అది చాలా ముఖ్యమైన విషయం . ఇండివిడ్యువల్‌గా మీరు అడిగిన ప్రశ్నలకు చాలావరకు, వీలైతే ప్రధానమైన రెండు, మూడింటికి సమాధానం చెబుతాను. గౌరవ సభ్యులు రెయిజ్ చేసిన వాటికి వీలైతే, సమయం ఇస్తే సమాధానం చెబుతాను. లేకుంటే వారికి వ్రాసి పంపుతాను. ఎకానమీ అన్నది చాలా ముఖ్యమైనది. ఈనాడు ఫుడ్ ప్రొడక్షన్, ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ , గ్రాస్ ఫిస్కల్ కేపిటల్ ఫార్మేషన్‌ను చూసుకోవలసిన అవసరం వుంది, అదేవిధంగా పర్ కేపిటా ఇన్‌కమ్‌ను చూసుకోవలసిన అవసరం వుంది. ఏవిధంగా మనం ముందుకెళుతున్నామనే విషయాన్ని చూసుకోకుంటే, ఫైనల్‌గా రూ. 35వేల కోట్లు ఖర్చు పెట్టినా, లేకపోతే కేంద్రప్రభుత్వం కొన్ని లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసినా ఫలితాలు టాంజిబుల్‌గా వుండవు. జిఎస్‌డిపి చూసినట్లయితే గత సంవత్సరంలో 4.37 శాతం వుంది. 97-98లో -1(మైనస్ వన్ పర్సెంట్) శాతం వుంది. 98-99లో

10.29శాతం వుంది. 99-2000, 97-98 సంవత్సరాల్లో సీజనల్ కండిషన్స్ సరిగా లేకపోవడం వల్ల, ఎందుకంటే, agriculture is linked with seasonal conditions. సీజనల్ కండిషన్స్ సరిగా లేకపోతే అగ్రికల్చరల్ ప్రొడక్షన్ పెరగదు, రెండోదేమంటే ప్రైసెస్. ఈ రెండు ఫ్యాక్టర్స్‌ను మనం గమనించవలసి వుంటుంది. 98-99లో the seasonal conditions were very favourable. ఇంచుమించు గత పది సంవత్సరాల నుంచి అంటే 1991 నుంచి this has gone up to 10.29%. 1999-2000 సంవత్సరంలో 4.37శాతానికి తగ్గడానికి కారణం ఏమంటే దాదాపు 800 మండలాల్లో డ్రౌట్ వస్తే అవి డ్రౌట్ మండలాలుగా డిక్లేర్ చేయబడ్డాయి. కొన్ని చోట్ల క్రాప్ లేదు, మరి కొన్ని చోట్ల క్రాప్ డ్యామేజ్ అయింది. వ్యవసాయానికి అనుకూలమైన వాతావరణం లేక పోవడం వల్ల జిఎస్‌డిపి గ్రోత్ రేట్ 4.37శాతానికి వచ్చింది. 2000-2001 సంవత్సరంలో ఎడ్వాన్స్ ఎస్టిమేట్స్ వచ్చేసరికి అది 5.15 శాతానికి వచ్చింది. ఇది ప్లస్ అయిందా లేదా గౌరవసభ్యులు ఆలోచించవలసిన అవసరం వుంది. ఇంకా ఎక్స్‌పెక్ట్ చేశాం, బాగా వుంటుందని అనుకున్నాం, ఖరీఫ్ సీజన్‌లో వాతావరణం అనుకూలంగానే వుంది, ఖరీఫ్ సీజనులో రైస్ ప్రొడక్షన్ దాదాపు వంద లక్షల టన్నుల వరకు వచ్చింది. అయితే రబీ లో బాగా డ్యామేజ్ జరిగింది. చాలా ప్రదేశాల్లో రుతుపవనాలు అనుకూలంగా లేకపోవడం వల్ల ఇబ్బంది వచ్చింది. ప్రొడక్షన్ పెరగవచ్చనే ఆలోచన ఆనాడు రాష్ట్ర ప్రభుత్వానికి వుంది. ఫుడ్ ప్రొడక్షన్ దాదాపు 165 లక్షల టన్నుల వరకు వస్తుందని సీజన్‌కు ముందు ఎస్టిమేట్ చేశాం, ఆవిధంగా టార్గెట్ చేశాం . అయితే సీజన్ వచ్చిన తర్వాత ఖరీఫ్ వరకు బాగానే వుంది, అయితే రబీలో మాత్రం ఫుడ్ ప్రొడక్షన్ అనుకున్నంత మేరకు రాలేదు. ఒకసారి జిఎస్‌డిపి చూసినట్లయితే, గత సంవత్సరం కంటె ఈసంవత్సరం పెరిగిందా, లేదా? గౌరవసభ్యులు ఆలోచించవలసిన అవసరం వుంది. గత సంవత్సరానికి కరెంట్ ఇయర్ 2002కు 0.4శాతం పెరుగుదల వుంది.

వ్యవసాయానికి ఈ ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తోంది. ఈనాడు నీరు-మీరు కార్యక్రమం క్రింద, జన్మభూమి కార్యక్రమం క్రింద అగ్రికల్చర్ ప్రొడక్షన్‌ను ఇంప్రూవ్ చేయాలని, ఆన్ గోయింగ్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేయాలని, గోదావరి వాటర్‌ను ఏవిధంగా ఉపయోగించుకోవాలో కూడా ప్రభుత్వం ఆలోచిస్తోంది. రెయిన్ వాటర్, సర్ఫేస్ వాటర్‌ను ఏవిధంగా ఉపయోగించుకోవాలి, గ్రౌండ్ వాటర్‌ను ఏవిధంగా క్రియేట్ చేయాలి, క్రియేట్ చేసిన వాటర్‌ను డ్రింకింగ్ వాటర్‌గా, లేకపోతే ఇరిగేషన్ కోసం ఏవిధంగా ఉపయోగించుకోవాలనే విషయాలకు సంబంధించి లాంగ్ టెర్మ్ స్ట్రేటజీని పెట్టుకోవడం జరిగింది. ఈ నీరు-మీరు కార్యక్రమం క్రింద చెరువులను మరమ్మత్తులు చేయడం జరిగింది. ఈ నీరు-మీరు కార్యక్రమం ఏవిధంగా ఉపయోగపడింది, ప్రభుత్వ అగ్రికల్చరల్ పాలసీల వల్ల రైతాంగం ఏవిధంగా ఛానలైజేషన్ అయిందో, కెనాల్ సిస్టం ఏవిధంగా ఇంప్రూవ్ చేశారో, ఎంత ప్రొడక్షన్ పెరిగిందో రైతులను, వాటర్ యూజర్స్ అసోసియేషన్స్‌ను అడిగితే చెబుతారు, ఇక్కడ మనం రాజకీయంగా విమర్శించుకోవడం కాదని గౌరవ సభ్యులందరికీ మనవి చేస్తున్నాను.
సా 5.20

అందుచేత అగ్రికల్చర్ సెక్టార్‌లో దాదాపు ఆరు గ్రోత్ ఇంజన్స్ పెట్టుకోవడం జరిగింది. ఈ ఆరింటిలో రైతాంగానికి సంబంధించి ప్రధానమైనవి లైవ్‌స్టాక్, హార్టికల్చర్. ఇవన్ని కూడా ఇంపార్టెన్స్ ఇచ్చినట్లయితే దాని వల్ల మనకు అగ్రికల్చర్‌లో గ్రోత్ పెరుగుతుంది అనే ఉద్దేశ్యంతో ఆ విధంగా యాక్సిలరేటెడ్ అగ్రికల్చర్ గ్రోత్ కావాలనే ఉదేశ్యంతో ఆ పని చేశాము. ఆ విధంగా మనం చూసినట్లయితే సర్వీస్ సెక్టార్ కూడాఆ విధంగానే ఇంప్రూవ్ అవుతుంది. అందుచేత అగ్రికల్చర్ సెక్టార్‌లో మనం చేశాము. సర్వీస్ సెక్టార్‌లో పూర్తిగా మనం చూస్తే దానిలో ఇన్వెస్ట్‌మెంట్ విపరీతంగా పెరిగింది. అదే విధంగా టూరిజం కాని, ఐటి కాని అదే విధంగా మనం ఇవన్నీ చూస్తుంటే దీనికి కావలసిన నూతన విధానాన్ని ఏ విధంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడ్ చేసినట్లయితే ఏ విధంగా ఇన్వెస్ట్‌మెంట్ వస్తుందో - నేను ఇందాక కూడా చెప్పడం జరిగింది. ఆ విధంగా మనకు సర్వీస్ సెక్టార్‌లో ఎంప్లాయ్‌మెంట్ దొరుకుతుంది. అదే విధంగా ఐటి ఇంప్రూవ్ చేసినట్లయతే , టూరిజం ఇంప్రూవ్ చేసినట్లయితే మనకు ఉన్న అన్‌ఎంప్లాయ్డ్ గ్రాడ్యుయేట్స్ ఎవరైతే ఉన్నారో వారికి కూడా చదువుకున్న వారికి, చదువుకోబోయే వారికి కూడా ఏదైతె వారిని స్కిల్డ్ పర్సన్స్‌గా తయారు చేస్తున్నారో వారిని ఉపయోగించుకున్నట్లయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. వారికి జీవన ఉపాధి

ఉంటుంది. ఆ విధంగా వారు జీవితంలో పైకి రావడానికి అవకాశం ఉంటుంది. నాలెడ్జ్ సొసైటీని తయారు చేయాలి. అగ్రికల్చర్ సెక్టార్‌లో కాని, సర్వీస్ సెక్టార్‌లో కాని, గ్లోబల్ లెవల్‌లో ఉండే టెక్నాలజీని ఉపయోగించుకోవాలనే ఉద్దేశ్యంతో ఈనాడు రాష్ట్రప్రభుత్వం ముందుకు వెళుతోంది అని కూడా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అదే విధంగా గ్రోత్ రేటు చూసినట్లయితే వారి ప్రభుత్వంలో 1990-91 నుంచి 1994-95 వరకు 4.86 శాతం ఉంది. అదే విధంగా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వంలో 1995-96 నుంచి 1999-2000 వరకు 5.35 శాతం ఉంది. అది యాన్యుయల్ యావరేజ్. ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టడానికి కారణం ఈక్విటబుల్ ఎకనామిక్ గ్రోత్ రావాలి అని. అందుచేత అందరూ సమానమైన రీతిలో – ఎందుచేతనంటే ఒకవైపు ప్రమోటర్‌గా ఉండి కావలసిన ఇన్వెస్ట్‌మెంట్‌ని ప్రమోట్ చేయాలి. కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడ్ చేయాలి. ఒక ప్రొవైడర్‌గా, ప్రమోటర్‌గా, ఫెసిలిటేటర్‌గా ఈ ప్రభుత్వం అన్ని రంగాలలోను అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలి. అన్ని వర్గాల వారికి అన్ని అవకాశాలు ఇవ్వాలి. వీలయినంత వరకు పేదరికం నిర్మూలించాలి. పేదరికం నిర్మూలించడమే కాదు – ఎప్పుడైతే ఎకానమి గ్రో అవుతుందో అప్పుడు ఈక్విటబుల్ గ్రోత్ వచ్చి పేదరికం నిర్మూలించడానికి సులువు అవుతుంది. ఆర్థికంగా దానికి సంబంధించిన పాలసీస్‌ను అన్నిటినీ కూడా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుంది అని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఆ విధంగా సెకండరీ సెక్టార్, టర్షియరీ సెక్టార్ లకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, అగ్రికల్చర్ ఇంప్రూవ్ చేస్తూ డ్రౌట్‌ప్రోన్ ఏరియాలు ఏవైతే ఉన్నాయో వాటిని అన్నిటినీ కూడా భవిష్యత్తులో మానవుడు చేయగలిగిన ప్రయత్నం చేసి డ్రౌట్‌కి లోను కాకుండా చేయాలని అన్ని విధాల ప్రభుత్వం కృషి చేస్తున్నది. అందుచేత డ్రై ల్యాండ్ ఫార్మింగ్ కాని, వాటర్‌షెడ్ ప్రోగ్రామ్స్ కాని, గ్రౌండ్ వాటర్ డెవలప్‌మెంట్ కాని అవన్నీ చేపట్టడం ద్వారా వాటర్‌ని క్రియేట్ చేసుకోవడం, వాటర్‌ని ప్రిజర్వ్ చేసుకోవడం దానిని ప్రాపర్‌గా యుటిలైజ్ చేసుకోవడం, ప్రతి డ్రాపాఫ్‌వాటర్‌ని కూడా మనం ఉపయోగించుకోవడం చాలా అవసరం. అందుచేత సాగునీరు డెవలప్ చేయాలి అనుకుంటున్నాము. ఇందాక రాజశేఖర రెడ్డి గారు మాట్లాడుతూ నాగార్జునసాగర్ చేపట్టామని, లేకపోతే ఇంకో ప్రాజెక్టు చేశామని, ఇంకో ప్రాజెక్టు చేశామని , చెప్పారు. రాజశేఖర రెడ్డి గారు చెప్పిన తీరు చూస్తే గోదావరి డెల్టా కూడా వారే చేసినట్లు చెబుతున్నారు. పాపం కాటన్ దొర గారు గోదావరి డెల్టా, కృష్ణా డెల్టా, పెన్నా డెల్టా ఆయన టైమ్‌లో ఏర్పాటు చేస్తే అవి అన్ని వారే చేసినట్లుగా చెప్పుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు అంటే ఇంతకంటే మోసం ఏమి ఉంటుంది? ప్రీ ఇండిపెండెంట్ ఇండియా వరకు చూస్తే రాజశేఖర రెడ్డి గారు చాలా చెప్పారు. ఈ ప్రాజెక్టులు చేశాము, ఆ ప్రాజెక్టులు చేశాము అన్నారు. వారిని సూటిగా ఒక్క ప్రశ్న అడుగుతున్నాను. ఇన్ని ప్రాజెక్టులు చేసినప్పటికి మరి ఈనాటి వరకు రాయలసీమ ఎందుకు వెనుకబడి ఉంది? దానికి మీరు సమాధానం చెప్పగలరా? ఇన్ని సంవత్సరాలలో ఈ రాష్ట్రంలో ఎక్కువ సంవత్సరాలు దాదాపు 40 సంవత్సరాలు పరిపాలించిన, ఎక్కువ మంది ముఖ్యమంత్రులు మీ పార్టీకి సంబంధించిన వారే ఉన్నారు. ఈ వెనుకబడిన ప్రాంతాలు వెనుకబడి ఎందుకు ఉన్నాయి? మీరు సమాధానం చెప్పగలరా? ఒకటి నాగార్జున సాగర్ చేశారు. అది కూడా ఇప్పటికీ పూర్తి కాలేదు. ఇంకా కెనాల్స్ ఇంప్రూవ్ చేస్తున్నారు. ఏ విధంగా చేసినప్పటికీ ఎవరు చేసినప్పటికి కొంతవరకు జరిగాయి. గత సంవత్సరంలో చూస్తే చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో 3 లక్షల ఎకరాల పై చిలుకు ఈనాడు ఇరిగేషన్‌లో కొత్త ఆయకట్ తీసుకు రావడం జరిగింది. 10 లక్షల అడిషనల్ ఆయకట్ జరిగింది. ఇదంతా చూసినప్పుడు అభివృద్ధి కనిపించడం లేదా? ఈ ప్రభుత్వం ఇరిగేషన్‌లో ప్రయారిటీ ఇస్తున్నాము కాబట్టి గోదావరి జలాలను ఏ విధంగా ఉపయోగించుకోవాలి అనే ఆలోచనతో గోదావరి యుటిలైజేషన్ అథారిటీ బోర్డు అని పెట్టి ఇప్పటికే కొన్ని ప్రాజెక్టులు అప్రూవ్ చేయడం జరిగింది. ఆ ప్రాజెక్టులకు ఈ బడ్జెటులో కొంతవరకు డబ్బులు పెట్టుకోవడం జరిగింది. మిగతా ప్రాజెక్టుల క్రింద ప్రతి నెల రెండు మీటింగులు పెట్టి గోదావరి వాటర్ కాని, కృష్ణా వాటర్ కాని ఏవిధంగా ఉపయోగించుకోవాలి అని ఆలోచన చేస్తున్నాము. తెలుగు గంగ ఎవరు చేపట్టారు? దానికి ఎవరు ఉపయోగపడుతున్నారు? మీ ప్రాంతంలో చిత్రావతి ఉంది. రాజశేఖర రెడ్డి గారు ఎప్పటి నుంచో ఎమ్ఎల్‌గా, ఎమ్‌పిగా మంత్రిగా కూడా ఉన్నారు. ఈ నాడు అపోజిషన్ లీడర్‌గా ఉండి చిత్రావతి గురించి అడుగుతున్నారు. మీరు ఎందుకు చేపట్టలేకపోయారు? ఎందుకు చేపట్టలేదు అని

మీరు మమ్ములను అడుగుతున్నారు.  ఎందుకైనా కాని మీరు చేపట్టలేక పోయారు కాబట్టే ఆ క్రెడిట్ తీసుకుని ఆ ప్రాజెక్టును కూడా మేమే పూర్తి చేస్తాము అని చెబుతున్నాను.

అంతే కాకుండా గౌరవ సభ్యులకు మనవి చేసేది ఈ ప్రాజెక్టులు అన్నీ కూడా ఒక ప్లాన్ ప్రకారం చేసుకుని ఒక విధానంతో ముందుకు వెళ్లాలి.  దానికి కావలసిన రీసోర్సెస్ చూస్తే అన్ని ఆర్గనైజేషన్స్, ఏజెన్సీస్ నుంచి చూస్తే ఈనాడు రీసోర్సెస్ దాదాపు రు.50 వేల కోట్లు మొబిలైజ్ చేయాలి ఈ ప్రాజెక్టులకు అన్నిటికీ కూడా.  దాని వల్ల దానికి కావలసిన విధానంలో చేయాలనే ఉద్దేశ్యంతో దాదాపు నెల రోజుల క్రితం – నేను కూడా ఉన్నాను ముఖ్యమంత్రి గారితో ప్రధాన మంత్రి గారి దగ్గరకు వెళ్లడం జరిగింది.  ఇచ్చంపల్లి, పోలవరం ప్రాజెక్టులు నేషనల్ ప్రాజెక్టులుగా తీసుకోమని అడగడం జరిగింది.  అవన్నీ బడ్జెటులో పెట్టాము. ఈ విధంగా అగ్రికల్చర్‌ను డెవలప్ చేయాలనే ఉద్దేశ్యంతో వివిధ పథకాల క్రింద డ్రింకింగ్ వాటర్, ఇరిగేషన్ వాటర్ ఉపయోగించుకునే విధంగా స్కీమ్స్ అన్నీ కూడా తయారు చేయడం జరుగుతోంది.

ఫుడ్ ప్రొడక్షన్ చూసినట్లయితే మొత్తం అన్ని సంవత్సరాల నుంచి దాదాపు మనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు నెంబర్ వన్ ప్లేస్‌లో ఉన్నాము.  1998-99 లో 149 లక్షల టన్నులు వచ్చింది.  This is the highest in the State since the formation of Andhra Pradesh. అని కూడా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.   అదే విధంగా సెకండ్ హయ్యెస్ట్ 2000-2001 సంవత్సరానికి 140 లక్షల టన్నులు అడ్వాన్స్ ఎస్టిమేట్స్ వేశారు.  ఇందాక నేను చెప్పినట్లు 165 లక్షల టన్నులకు టార్గెట్ ఇచ్చాము.  సీజనల్ కండిషన్స్ వల్ల రబీ బాగోకపోవడం వల్ల తగ్గుతుంది అని ఇచ్చారు కాని ఎ.పి ఫార్మేషన్ అయిన దగ్గర నుంచి ఫుడ్ ప్రొడక్షన్‌లో ఇది సెకండ్ ప్లేస్‌లో ఉంటుంది అని కూడా మనవి చేస్తున్నాను.  మూడవ ప్లేస్ చూసినట్లయితే 1999-2000 సంవత్సరంలో 136 లక్షల టన్నులు, 1996-97 లో నాల్గవ స్థానంలో 132.38 లక్షల టన్నులు ఉంది.  అందుచేత 1, 2, 3, 4 ప్లేసెస్ చూసినట్లయితే ఇది చంద్రబాబు నాయుడి గారి ప్రభుత్వంలోనే ఫుడ్ ప్రొడక్షన్ పెరిగిందా, లేదా చూడమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.  కనీసం మీ ప్రభుత్వాలు ఉన్నప్పుడు ఒక్క ప్లేస్ కూడా రాలేదు.  కనీసం ఒక్క దగ్గర కూడా రాలేదు అన్న విషయం గౌరవ సభ్యులు తెలుసుకోవలసిన అవసరం ఉంది.  ఆ విధంగా ఇరిగేషన్ ప్రాజెక్టులకు, అగ్రికల్చర్‌కు ప్రాముఖ్యత ఇవ్వడం వల్ల, ఆ విధంగా కావలసిన అగ్రికల్చరల్ పాలసీస్ తయారు చేయడం వల్ల రైతులు ఎడ్యుకేట్ చేయబడుతున్నారు.  వాటర్ యూజర్స్ పెట్టి సిస్టం డెవలప్ చేయడం వల్ల ఈ నాడు అగ్రికల్చర్ ప్రొడక్షన్ పెరిగింది.  కొన్ని సంవత్సరాలలో మనకు సీజనల్ కండిషన్స్ బాగోలేకపోయినా కూడా పాత సంవత్సరాలతో పోల్చుకుంటే still we are far better అని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.  ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ గురించి నేను ఇందాక చెప్పడం జరిగింది.  ఈ సంవత్సరం వచ్చే సరికి నేషనల్ లెవల్లో సిమెంట్ ఇండస్ట్రీ దెబ్బ తింది.  లెదర్ ఇండస్ట్రీ బాగా దెబ్బ తింది.  అదే విధంగా నాన్ మెటాలిక్ మినరల్ ప్రొడక్షన్ దెబ్బ తింది.  స్మాల్‌స్కేల్ యూనిట్స్ కొన్ని మూత పడడం ఇవన్ని జరిగాయి.  దాని వల్ల ఇండస్ట్రియల్ గ్రోత్ కు కొద్దిగా స్లంప్ ఉందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.  ఆ విధంగా చూస్తే అడ్వాన్స్ ఎస్టిమేట్స్ ప్రకారం it may go up.  2.6 పర్సెంట్ వరకు ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ గ్రోత్ రేట్ ఉందని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.  ఈ విధంగా కంపారిటివ్ టేబుల్స్ ఇవ్వదలచుకోలేదు.

ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ గురించి నేను ఇందాక చెప్పడం జరిగింది.  ఈ సంవత్సరం వచ్చే సరికి నేషనల్ లెవల్లో సిమెంట్ ఇండస్ట్రీ దెబ్బ తింది.  లెదర్ ఇండస్ట్రీ బాగా దెబ్బ తింది.  అదే విధంగా నాన్ మెటాలిక్ మినరల్ ప్రొడక్షన్ దెబ్బ తింది.  స్మాల్‌స్కేల్ యూనిట్స్ కొన్ని మూత పడడం ఇవన్ని జరిగాయి.  దాని వల్ల ఇండస్ట్రియల్ గ్రోత్ కు కొద్దిగా స్లంప్ ఉందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.  ఆ విధంగా చూస్తే అడ్వాన్స్ ఎస్టిమేట్స్ ప్రకారం it may go up.  2.6 పర్సెంట్ వరకు ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ గ్రోత్ రేట్ ఉందని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.  ఈ విధంగా కంపారిటివ్ టేబుల్స్ ఇవ్వదలచుకోలేదు.

ముఖ్యంగా చూసినట్లయితే పర్ క్యాపిటా ఇన్‌కమ్. This is very important as far as poor people are concerned. పర్ క్యాపిటా ఇన్‌కమ్ మనం చూసినట్లయితే 1999–2000 సంవత్సరంలో గ్రోత్ రేట్ 3.33 పర్సెంట్. ఇది 2000–2001 లో 4.07 శాతం అంటే దానిలో మనకు పెరిగిందా, లేదా అన్నది అర్థం చేసుకోండి. దీనికి రెండు కారణాలు ఉన్నాయి. ఒకటి ఎప్పుడైతే పర్ క్యాపిటా ఇన్‌కమ్ పెరిగిందో జిఎస్‌డిపి గ్రోత్ రేటు పెరిగింది. రెండవది పాప్యులేషన్ కంట్రోలు వచ్చింది. పాప్యులేషన్ తగ్గడం వల్ల కూడా పెరుగుతుంది. పర్ క్యాపిటా ఇన్‌కమ్ ఎప్పుడైతే పెరిగిందో మనకు పవర్ పర్చేజింగ్ పెరుగుతుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో 73 శాతం పాప్యులేషన్ ఉంది. అక్కడ మనం చూసినట్లయితే ఈ పర్ క్యాపిటా ఇన్‌కమ్ పెరిగే పరిస్థితి కనిపిస్తున్నది. అగ్రికల్చర్ గ్రోత్ ఈ సంవత్సరం బాగుంటుంది. దాదాపు 3 శాతం వరకు ఉంటుంది. అగ్రికల్చర్ గ్రోత్ ఎప్పుడు బాగుంటుందో, అదే విధంగా పర్ క్యాపిటా ఇన్‌కమ్ ఎప్పుడు బాగుంటుందో అప్పుడు రూరల్ ఎకానమీ బాగుంటుంది. ఇది 4.07 శాతంగా ఉంది. This is the development done during Chandrababu Naidu's time. This is during 2000–2001 అని చెప్పి మనవి చేస్తున్నాను. ఏమీ జరగలేదు అని చెబుతున్నారు. ఈ ఫ్యాక్ట్స్ ఫిగర్స్ కనిపిస్తున్నాయా? లేదా? అని కూడా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

సా 5.30

ఆవిధంగా పాప్యులేషన్ కేమ్ డౌన్ టు 1.1.శాతం . ఎక్కడో 1.2శాతం, ఎరౌండ్ టు పర్సెంట్ వున్నది. ఈనాడు 1.1శాతానికి జనాభా పెరుగుదల రేటు తగ్గిందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఒకవైపు జనాభా పెరుగుదల రేటును తగ్గించుకుంటూ వస్తున్నాం, మరొక వైపు జిఎస్‌డిపి, పర్ కేపిటా ఇన్‌కమ్ పెరుగుతోంది. పేద ప్రజల యొక్క పర్ కేపిటా ఇన్‌కమ్ పెరగడం వల్ల వారి సేవింగ్ కెపాసిటీ, పర్చేజింగ్ పవర్ పెరుగుతుంది. దాని వలన వారు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటున్న విషయాన్ని ఈనాడు మనం చూస్తున్నామా, లేదా? అన్నది ఈ సందర్భంగా అడుగుతున్నాను.

గ్రామీణ ప్రాంతాల్లో డ్వాక్రా గ్రూపులు కాని, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ, వచ్చిన డబ్బును బ్యాంకుల్లో డిపాజిట్ చేసుకుంటున్నారు. ఒకవైపు బ్యాంకులు లోన్లు ఇస్తున్నాయి, మరొక వైపు వారికి ప్రభుత్వం రివాల్వింగ్ ఫండ్‌ను ఇస్తోంది. దీని వల్ల వారి స్టాండర్డ్ ఆఫ్ లింగ్ పెరుగుతోంది. చంద్రబాబు నాయుడిగారి ప్రభుత్వంలోనే ఈవిధంగా పెరిగిందని చెప్పడానికి ఉదాహరణే ఈ 4.07 శాతం పర్ కేపిటా ఇన్‌కమ్ అని గౌరవసభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

2000–2001 సంవత్సరానికి సంబంధించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎకనామిక్ సర్వే రిపోర్టును మొన్న పార్లమెంటులో పెట్టడం జరిగింది. దీనిలో ఒక టేబుల్ వున్నది. దాన్ని చూసినట్లయితే, మిగతా రాష్ట్రాలకంటె మన రాష్ట్రంలో చాలా స్పష్టంగా పర్ కేపిటా ఇన్‌కమ్ పెరుగుతోంది. రూరల్ ఏరియాలో వుండే అన్‌స్కిల్డ్ లేబర్ యొక్క ఇన్‌కమ్ ఏవిధంగా పెరుగుతోంది, వాళ్ల వేజ్ బిల్లు ఏవిధంగా పెరుగుతోందనే విషయాన్ని చూసినట్లయితే, ఆంధ్రప్రదేశ్ ఇంతకుముందు ఎప్పుడూ కూడా మైనస్‌లోనే వుండేది. 1999–2000 సంవత్సరం చూసినట్లయితే, ప్లస్ 4.13శాతం వున్నది, నేషనల్ యావరేజ్ ప్లస్ 1.15శాతం వున్నది. ఈనాడు రాష్ట్రంలో అన్‌స్కిల్డ్ అగ్రికల్చరల్ లేబర్ వేజ్ బిల్, వారి ఇన్‌కమ్ ఎలా వున్నదని చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ . అందుచేత పర్ కేపిటా ఇన్‌కమ్ కానీ, అదేవిధంగా జిఎస్‌డిపి గ్రోత్ రేటు కానీ చూసినట్లయితే ఈనాడు అగ్రికల్చరల్ లేబర్ యొక్క పర్ కేపిటా ఇన్‌కమ్ పెరుగుతోంది. That is the intention of the State Government అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. పేదరికాన్ని నిర్మూలించడానికి ఈ ప్రభుత్వం చేపట్టే వివిధ రకాలైన చర్యల వల్ల ఏర్పడ్డ ఫలితం ఇదని కూడా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఈ ప్రభుత్వం ముఖ్యంగా ఈక్విటబుల్ ఇకనామిక్ గ్రోత్ కావాలనుకుంటున్నది. ఇండస్ట్రియలిస్టులను ప్రమోట్ చేయాలనుకుంటున్నది. వాళ్లు ఇన్వెస్ట్ చేయాలనుకుంటే అడ్డురావడం లేదు. పేదవారికి కావలిసిన వెల్ఫేర్ స్కీములు గాని, పథకాలు గాని, విధానాలు గానీ అవలంబించినట్లయితే అదీ ముఖ్యంగా అగ్రికల్చర్ ఇరిగేషన్ అవలంబించినట్లయితే రూరల్ ఎకానమీ ఇంప్రూవ్ అవుతుంది. దాని మూలంగా స్టేట్ ఎకానమీ ఇంప్రూవ్ కావడమే గాకుండా పేదవాళ్ల ఎకానమీ ఇంప్రూవ్ అవుతుందనే ఆలోచనతోటి ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నది. అర్బన్ ఏరియాస్‌లో దాదాపు రూ.700 కోట్ల పై చిలుకు , రూరల్ ఏరియాస్‌లో రూ.400 కోట్ల పై చిలుకు ఇన్వెస్ట్‌మెంటు జరుగుతోంది . ఇదిగాకుండా డిఎఫ్ఐడి వారు పూర్తిగా గ్రాంటు క్రింద రూ. 1600కోట్లు ఇస్తున్నారు. అదేవిధంగా పేదరిక నిర్మూలన కొరకు అవసరమైన ఆర్థిక సహకారాన్ని అందిస్తామని ప్రపంచబ్యాంకు ముందుకు వస్తున్నది. ఈనాడు ప్రభుత్వ పని తీరును చూసి, ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను చూసి, ప్రభుత్వం యొక్క కమిట్‌మెంటును చూసి పేదరికాన్ని నిర్మూలించడానికి అనేక సంస్థలు ముందుకు వస్తున్నాయన్న విషయాన్ని ఈసందర్భంగా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

అన్నింటికంటె ప్రధానమైనది జనాభా సమస్య . ఈసమస్యను మనం పరిష్కరించుకోవాలి. ఈనాడు పాశ్చాత్య దేశాలు అభివృద్ధి చెందుతున్నాయంటే దానికి కారణం జనాభా పెరుగుదల నియంత్రణలో వుంది కాబట్టి . అందుచేత వాళ్ల ఇన్వెస్ట్‌మెంటు పెరుగుతోంది. జనాభా పెరుగుదల ఎప్పుడైతే కంట్రోల్‌లో వుండి ఇన్వెస్ట్‌మెంటు పెరుగుతుందో అప్పుడు డెవలప్‌మెంట్ ఆటోమేటిక్‌గా జరిగే అవకాశం వుంది. ముఖ్యంగా జనాభా పెరుగుదలను నియంత్రణ చేసుకోవాలనే విధానంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం వెడుతున్నది. కాబట్టి 1992-96 వ వ సంవత్సరంలో 1.64శాతం జనాభా పెరుగుదల రేటు వుంటే, అది 2000-2001 సంవత్సరానికి వచ్చేసరికి 1.1శాతానికి తగ్గడం జరిగింది. అనేక రకాలైన పాలసీలు పెట్టడం జరిగింది. చర్చ కూడా జరిగింది. గౌరవ ప్రతిపక్షనాయకులు చక్కగా సహకరించి సూచనలు ఇచ్చారు. ఈ జనాభాను ఏవిధంగా తగ్గించాలనే దాని మీద ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుని అవలంబించడం వల్ల ఈనాడు ఆంధ్రప్రదేశ్ భారతదేశానికే ఆదర్శంగా వున్నదని చెప్పడంలో సందేహం లేదని మనవి చేస్తున్నాను. ఈనాడు పాప్యులేషన్ పాలసీని ఏవిధంగా చేశారని, రైతు బజారులను ఏవిధంగా పెట్టారని, వాటర్ యూజర్స్ సంఘాలను ఏవిధంగా నడుస్తున్నాయి, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాలు ఏవిధంగా నడుస్తున్నాయి, వీటి వల్ల ఫలితాలు ఏవిధంగా వస్తున్నాయనే తదితర విషయాలను స్టడీ చేయడానికి మిగతా రాష్ట్రాల నుంచి ఇక్కడకు వచ్చి అడుగుతున్నారు. కాని ఇక్కడ వున్న కొంతమంది దాన్ని చూడలేకపోతున్నారని మనవి చేసున్నాను. బయటివాళ్లు వచ్చి మన నుంచి నేర్చుకోవాలనే విధానంలో మనం నడస్తున్నాం, దానికి ప్రతి ఒక్కరు గర్వపడాలని గౌరవ సభ్యులకు, ప్రతిపక్షనాయలకు మనవి చేస్తున్నాను. కంపేరిటివ్ స్టేట్‌మెంట్స్ చాలా వున్నాయి. ఇవన్నీ చెప్పలేదు. కేపిటల్ ఎక్స్‌పెండిచర్‌కు రెఫ్లెక్షన్ జిఎస్‌సిఎఫ్ వస్తుంది. అది 1998-99 వరకు వున్నది. 1997-98లో 0.42శాతం వుంటే, 1998-99లో 19.49శాతం వున్నది. మిగతా అంతా కూడా స్టాటిస్టికల్ డిపార్టుమెంటు వాళ్లు ఎస్టిమేట్ చేస్తున్నారు. నెక్స్ట్ టైమ్ అవన్నీ కూడా సభ ముందు పెట్టడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఎసెట్స్ క్రియేషన్‌కు, వున్న ఎసెట్స్‌ను కాపాడుకోవడానికి కేపిటల్ ఎక్స్‌పెండిచర్ ఏవిధంగా చేస్తున్నామనే విషయాన్ని కూడా గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఇకపోతే మార్కెట్ ఇంటర్‌వెన్షన్ గురించి ఇంతకుముందు నా స్పీచ్‌లో రెండవ పేజీలో చెప్పడం జరిగింది. అగ్రికల్చర ల్ ప్రొడక్షన్ కు ఏఏ రకాలైన క్రాప్స్‌ను మనం ఎంతవరకు మ్యాచ్ చేయగిలిగామని ఆలోచించి, రైతులకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో మార్కెట్ ఇంటర్‌వెన్షన్ చేసినది భారతదేశంలో మొట్టమొదట ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమనేది ఈసందర్భంగా మనవి చేస్తున్నాను. ఆవిధంగా కొంతవరకు చేశాము. చేయవలసినది వున్నది, దాన్ని కూడా చేస్తున్నాం . ఆవిధంగా రైతులను ఆదుకునేందుకు ఈనాడు చంద్రబాబునాయుడుప్రభుత్వం పని చేస్తున్నదని మనవి చేస్తున్నాను.

ఎకానమీ కొంతవరకు తగ్గింది.   గత సంవత్సరం కంటె  ఈ కరెంటు ఇయర్‌లో ఎకానమీ పెరిగినప్పటికీ  ఇంకా పెరగవలసిన అవసరం వుంది.   అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ ఎకానమీ 6.6శాతం వుండేది 6శాతానికి తగ్గినట్లుగా  వాళ్ల రిపోర్టులు చెబుతున్నాయి.   అదేవిధంగా వరల్డ్‌రేటు ఫినామినా చూసినప్పటికి కూడా  జపాన్ 1.8శాతం వుంటే, ఇప్పుడు 1.6శాతం, యుఎస్‌ఏ కు సంబంధించి 2000 సంవత్సరంలో  5.1శాతం వుంటే, ఇప్పుడు  2.3శాతం వరకు ఎకానమీ బాగా తగ్గిపోతున్నది. ఎక్కడైతే గ్రోత్  తగ్గిందో దాని ఎఫెక్ట్ మొత్తం వరల్డ్ మీద పడుతుంది.  ఆవిధంగా యు.కె., ఫ్రాన్స్, యూరప్, జర్మనీ, స్విట్జర్లాండు గానీ ఇటువంటి ఎడ్వాన్స్‌డ్ డెవలప్డ్ కంట్రీస్‌లో కూడా  ఎకానమీ స్లో డౌన్ అయింది.   ఆవిధంగానే మనకు కొంత స్లో డౌన్ అయింది.   గత సంవత్సరం కంటె ఈసంవత్సరం కొంత మెరుగ్గా వున్నామనే  విషయాన్ని కూడా గమనించవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఎంప్లాయిమెంటు గురించి చూసినట్లయితే,  సర్వీస్ సెక్టారులో అదేవిధంగా ఇండస్ట్రీస్ సెక్టారులో జాబ్స్ క్రియేషన్‌కు ఛాన్సెస్ వున్నాయి.   ఈరోజు దాదాపు 30లక్షల మంది అన్‌ఎంప్లాయిడ్ లిటరేట్స్ వున్నారు.  వీళ్లకు  జాబ్స్ ప్రొవైడ్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నది.   ఈనాడు ఇండస్ట్రీస్ అన్నీ కూడా ప్రైవేటు సెక్టారులోకి వస్తున్నాయి.   అదేవిధంగా టూరిజం, ఐ.టి. లు ప్రైవేటు సెక్టారులోకి వస్తాయి.   ఆవిధంగా ఎంప్లాయిమెంట్ ఎక్కువ క్రియేట్ చేయాలని,  సెల్ఫ్ ఎంప్లాయిమెంట్  క్రియేట్ చేయడానికి కావలసిన పాలసీలన్నీ ఈనాడు ప్రభుత్వం  అవలంబించడం జరిగింది.   గ్రామీణ  ప్రాంతాల్లోని మహిళలు పని చేయడానికి అవకాశం లేని సమయంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన   డ్వాక్రా పథకాల ద్వారా మెజారిటీ మహిళలు ఏదో విధంగా వ్యాపారం చేసి  వాళ్ల కుటుంబాలకు సంపాదన  ఇస్తున్నారా లేదా అన్నది ఆలోచన చేయవలసిన అవసరం వున్నది.   ఆవిధంగా సెల్ఫ్ ఎంప్లాయిమెంటును క్రియేట్ చేసున్నాం .   దానికి కావలసిన ఫెసిలిటీస్‌ను క్రియేట్ చేస్తున్నాం .  ఇండస్ట్రీస్‌లో ప్రొడక్షన్ ఎక్కువగా వున్నట్లయితే ఎంప్లాయిమెంటు వస్తుంది.   సర్వీస్ సెక్టారును మనం ఇంప్రూవ్ చేసుకోగలిగితే ఎంప్లాయిమెంటు పెరుగుతుంది.   రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎక్కడ అవసరం అనుకుంటే  అక్కడ, ఎక్కడ ఎమర్జెన్సీ వున్నదనుకుంటే అక్కడ రిక్రూట్‌మెంటు జరుపుతుంది తప్ప అవసరం లేని చోట చేయదు.   ఇప్పుడున్న ఆర్థిక పరిస్థితుల్లో  ఫర్‌దర్‌గా రిక్రూట్‌మెంట్ చేయడానికి స్కోప్ లేదని  గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

ఎడ్యుకేషన్ విషయం చూసినట్లయితే గత సంవత్సరం దాదాపు  27వేల మంది టీచర్స్‌ను ఎపాయింట్ చేశాం .  వారే గాకుండా  34వేల మంది వాలంటీర్స్‌ను కూడా ఎపాయింట్ చేయడం జరిగింది.   అదేవిధంగా డాక్టర్స్‌ను, పారా మెడికల్ టీచర్స్‌ను ఎపాయింట్ చేయడం జరిగింది.   పోలీసు వ్యవస్థలో ఎపాయింట్‌మెంట్స్ జరిగాయి.  ఆవిధంగా ప్రధానమైన వ్యవస్థలలో, కావలసిన చోట  రిక్రూట్‌మెంట్ చేయడానికి  ఈ ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదు.

సా. 5-40

ఎక్కడైతే స్టాఫ్ అవసరం లేదో అక్కడ వున్న స్టాఫ్‌ను డిప్లాయ్ చేయడం వలన మనం పని సక్రమంగా నడిపించుకోగలుగుతాము. ఆ విధంగా  వున్న  ఉద్యోగస్థులకు  ట్రైనింగ్ ఇచ్చి స్కిల్ పెంచడం వలన ప్రొడక్టివిటీ పెరిగి రాష్ట్రానికి లాభం చేకూర్చాలనే ఉద్దేశ్యం తోటి చేస్తున్నాము. 31-12-2000న ఎంప్లాయ్‌మెంట్‌కు సంబంధించి ఒక సర్వే రిపోర్టు పబ్లిష్ చేయడం జరిగింది.  అలాగే ఇండియా టు డేలో కూడా పబ్లిష్ చేయడం జరిగింది.  యూత్‌ను స్టడీ చేసి ఇంటర్వ్యూ తీసుకుంటే  వాళ్ల కోరికలు ఎలా వున్నాయంటే సైంటిస్ట్ అవ్వాలని 6 శాతం మంది, యాక్టర్ అవ్వాలని 5 శాతం, బిజినెస్‌మెన్ మరియు ఇండస్ట్రియలిస్ట్  అవ్వాలని 26 శాతం, స్పోర్ట్స్‌మెన్ అవ్వాలని 12 శాతం, సోషల్ వర్కర్ అవ్వాలని 7 శాతం, డాక్టర్ అవ్వాలని 8 శాతం, అడ్మినిస్ట్రేటర్ అవ్వాలని

9 శాతం, ఈ విధంగా 73 శాతం, అదర్ ఎంప్లాయ్‌మెంట్ కోరే వాళ్లు 27 శాతం వున్నారు. ఇది గవర్నమెంట్ రిపోర్టు కాదు, ప్రైవేట్ మ్యాగజైన్స్ వాళ్లు స్టడీ చేసిన రిపోర్టు. ఈనాడు రాష్ట్ర ప్రభుత్వంలో దాదాపు 30 లక్షల మంది వరకు చదువుకున్న నిరుద్యోగులు – క్వాలిఫై అయిన ఇంజనీర్లు, డాక్టర్లు, పోస్టు గ్రాడ్యుయేట్స్ వున్నారు. ఈనాడు వుండే మోడరన్ టెక్నాలజీకి మానవ మేధస్సు కావలసిన అవసరం వున్నది. దీనికి తగ్గట్టుగా ట్రైనింగ్ క్యాంపస్‌లు ఓపన్ చేసి వాళ్లకు అవకాశాలు కల్పించి కావలసిన విధంగా ఇంప్రూవ్ చేయాలనే ఉద్దేశ్యంతోటి చేస్తున్నాము. ఎంప్లాయ్‌మెంట్ అవసరం వున్న చోట రిక్రూట్‌మెంట్‌కు ఏ విధమైన అభ్యంతరం ఈ ప్రభుత్వానికి లేదు. ఉద్యోగస్థులను ప్రాపర్‌గా యుటిలైజ్ చేసుకోవాలి. కావలసిన విధానంలో రీ నేషనలైజ్ చేయాలనే ఆలోచన ఈనాడు ప్రభుత్వానికి వున్నదని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

ముఖ్యంగా శాంతి భద్రతల విషయం గురించి పెద్దలు మాట్లాడారు. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయం ప్రధానమైన సమస్యగా వున్నది. ఏ ప్రాంతంలో ఫాక్షనిజం వుంటే ఆ ప్రాంతం అభివృద్ధి చెందే అవకాశం లేదనేది ఈనాడు సుస్పష్టంగా మనకు కనబడుతున్నది. అందుచేత ఈ ఫాక్షనిజం వుండడానికి వీలు లేదనే దృష్టితో కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఫాక్షన్స్ మర్డర్స్ 1998వ సంవత్సరంలో 39 వుంటే 2000 సంవత్సరానికి వచ్చేసరికి 12కు తగ్గింది. 1999వ సంవత్సరంలో 19 మర్డర్స్, ఆ విధంగా స్కేలింగ్ డౌన్ అవుతున్నాయి.

ఈనాడు వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాలనుకున్నప్పుడు అక్కడ ప్రశాంతమైన వాతావరణం వుండాలి. ఈనాడు ఇండస్ట్రియలిస్టులు కానీ, మరొకరు కానీ, ఆ వాతావరణాన్ని చూసి భయపడే పరిస్థితికి రాకూడదు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి సజావుగా వుండాలనే ఉద్దేశ్యంతోటి ప్రభుత్వం వున్నది కాబట్టి ప్రతి విషయం ఆలోచిస్తున్నాము. మర్డర్స్ రేటు కానీ, క్రైమ్ రేటు కానీ గత కాలంతోటి పోల్చి చూస్తే ఈనాడు ఆ రేట్స్ తగ్గడం జరిగింది. మత కలహాలు కూడా ఈనాడు లేవు. ఫాక్షనిజాన్ని తగ్గించడానికి ఈ ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తున్నది. ఈ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలలో అభివృద్ధి కావాలనుకుంటే ప్రశాంత వాతావరణం అవసరం. అందుచేత ప్రశాంత వాతావరణాన్ని క్రియేట్ చేయడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి వున్నదని గౌరవ సభ్యులకు మనవిచస్తున్నాను.

ఈ నాడు అవినీతి గురించి అనేక రకాలుగా మాట్లాడడం జరిగింది. ముఖ్యమంత్రిగారు నిన్ననే అన్ని వివరంగా చెప్పడం జరిగింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం గుడ్ గవర్నమెంట్‌గా వుండాలనుకున్నప్పుడు ప్రశాంతమైన వాతావరణం వుండాలి. టెక్నాలజీని డెవలప్ చేసుకోవాలి. ఫాక్షనిజం లేకుండా చూడాలి. ఇలా వున్నప్పుడే క్రైమ్‌లెస్ స్టేట్‌గా , కరప్షన్‌లెస్ అడ్మినిస్ట్రేషన్‌గా వుండగలదు. హ్యూమన్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్, ఎమ్ పవర్‌మెంట్ ఆఫ్ పీపుల్ చాలా ముఖ్యమైన ఇష్యూ. ఇందాక ప్రసాదరావుగారు మాట్లాడుతూ చెప్పారు. జన్మభూమి కార్యక్రమానికి 34 మంది ఆఫీసర్లు అక్కడ ప్రజల ముందు కూర్చుని ' మేము ఈ కార్యక్రమాలు చేశాము, మీకు ఏమైనా అభ్యంతరాలు వున్నాయా, మీలో బెనిఫిషరీస్ ఎవ్వరైనా వున్నారా' అనేది అక్కడనే ప్రజల ముందే స్క్రూటినీ చేసి ప్రజల దగ్గరకు ప్రభుత్వాన్ని తీసుకుని వెడితే ఆ జన్మభూమి కార్యక్రమాన్ని గురించి విమర్శించిన సందర్భాలున్నాయి. అదే విధంగా లోకల్ బాడీస్ కానీ, సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ విషయంలో కానీ, ఈనాడు జిల్లా పరిషత్‌లో ఏ విధంగా వుండాలి, వాళ్లకు ఏ పవర్స్ వుండాలి, వాళ్ల ఆర్థిక వ్యవస్థ ఏ విధంగా వుండాలి, అదే విధంగా మండల్ సెటప్ ఎలా వుండాలి, విలేజెస్ ఎలా వుండాలి, కన్వర్జెన్స్ ఆఫ్ యాక్టివిటీస్ ఏ విధంగా వుండాలి, ప్రతి 300 మందికి ఒక వ్యక్తిని నియమించి ఆ వ్యక్తికి రెస్పాన్సిబులిటీ ఇవ్వాలి. ప్రభుత్వం స్థానికంగా వుండే విధానాన్ని అవలంభించే విధంగా ఒక వైపు లోకల్ గవర్నమెంట్‌ను ఎంకరేజ్ చేసుకుంటూ, వాళ్లకు కావలసిన సప్పోర్టు ఇస్తూ, మరొక వైపు ప్రజల ద్వారా వచ్చిన సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ గ్రూప్స్ కానీ, అక్కడ వుండే స్థానిక యాక్టివిటీ కానీ ఇవన్నీ కూడా కన్వర్జెన్సీ చేసి సరైన, స్వేచ్ఛ అయిన, నిక్కచ్చి అయిన ప్రభుత్వాన్ని ఈ రాష్ట్రప్రభుత్వం ప్రజలకు అందించడానికి కృషి చేస్తుందని మనవిచేస్తున్నాను. అందుచేత ట్రాన్స్‌పరెన్సీ వుండాలి, ఎకౌంటబులిటీ

వుండాలి, కంప్యూటరైజేషన్ చేయాలి, అన్ని విధాలుగా గ్రామ స్థాయి వరకు ఇంటర్‌నెట్ పెట్టాలి, ఆ విధంగా ఫెసిలిటీస్ ఇవ్వాలి. అందుచేత వివిద రంగాలలో, వివిధ రకాలైన నిపుణుల సలహాలను తీసుకుని, అదే విధంగా ప్రపంచంలో వుండే టెక్నాలజీనంతటిని అవగాహనలోకి తీసుకుని, మనకు వుండే హ్యూమన్ క్యాపిటల్‌తోటి, అదే విధంగా విజన్ డాక్యుమెంట్‌లో వుండే గోల్స్‌ను ఆధారంగా చేసుకుని ఈనాడు రాష్ట్ర బడ్జెట్‌ను తయారు చేయడం జరిగింది. ఆ విధంగా రాష్ట్రం యొక్క అభివృద్ధికి ఈ విజన్, ఈ బడ్జెట్ నాంది అనేది ఈ సందర్భంగా మనవిచేస్తు, నేను ప్రవేశ పెట్టిన ఈ బడ్జెట్‌ను సపోర్టు చేయవలసినదిగా సెలవు తీసుకుంటున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- అధ్యక్షా, ప్రత్యేకంగా దాదాపు . . . . . . .

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, గౌరవనీయ రాజశేఖరరెడ్డిగారు అడిగిన విషయానికి జవాబు చెప్పడానికి మరచిపోయాను. పర్టిక్యులర్‌గా దీనిలో దాపరికం ఏమీ లేదు. కాగ్ రిపోర్టు వచ్చిన తరువాత అందరికి ఓపన్‌గా వుంటుంది. అందరు చూడవచ్చు. 1997-98వ సంవత్సరం లయబిలిటీస్ 100 శాతం వుంటే ఎసెట్స్ 71 శాతం వున్న మాట వాస్తవం. అదే విధంగా 1998-99వ సంవత్సరంలో కూడా 100 శాతం లయబిలిటీస్ వుంటే ఎసెట్స్ 72 శాతం వున్న మాట వాస్తవం. అయితే మనం ఇక్కడ ఒకటి గమనించవలసిన అవసరం వున్నది. ఈ లయబిలిటీస్, ఎసెట్స్ చూసేప్పుడు ఈ లయబిలిటీస్‌ను మనం ఈ నాడు వున్న రేట్లలో చూస్తున్నాము. టోటల్ లయబిలిటీస్ 35 వేల కోట్ల రూపాయలు వుంటే అది ఈనాడు వున్న రేట్ల మీద చూస్తున్నాము. కానీ మనం ఎసెట్స్ చూసేప్పుడు ఆ ఎసెట్స్ వాల్యూ, 10 సంవత్సరాల క్రితం ఎసెట్స్ వాల్యూ ఎంత వున్నది, ఈ రోజు వాల్యూ ఎంత వున్నది అనేది చూస్తే వారికే తెలుస్తుంది . వారు అడిగిన స్టాటిస్టిక్స్ నేను ఇస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- అధ్యక్షా, ఇప్పటికి దాదాపు రెండు గంటల 45 నిమిషాలు వారు మా తలలు తిన్నా ఫరవాలేదు కానీ, టి.వి. మరియు వీడియోల తలలన్నీ కూడా పూర్తిగా తినేసి వుండాలి .

సా.5.50

I will not add at all to any such brain-eating section further.

అధ్యక్షా, నేను కొన్ని స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. వాటికి దయచేసి స్పెసిఫిక్‌గా సమాధానాలు చెప్పండి. భారత దేశానికి ప్రధాన మంత్రిగా చంద్రశేఖర్‌గారు వున్నపుడు మన దేశానికి సంబంధించిన కొన్ని టన్నుల బంగారాన్ని అమ్మిన విషయం వాస్తవమా, లేకపోతే, పి.వి.నరసింహారావు గారు వున్నపుడు అమ్మడం జరిగిందా? జి.ఎస్.డి.పి. గడచిన 5 సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్‌లో కేవలం 5.2% పెరిగిన విషయం వాస్తవమా? మరి నేషనల్ యావరేజ్ 5.8% మేరకు పెరిగిన విషయం వాస్తవమా కాదా? పెర్ క్యాపిటా ఇన్‌కమ్ 5 సంవత్సరాల క్రితం నేషనల్ యావరేజ్ కంటె మన రాష్ట్రానికి సంబంధించిన పెర్ క్యాపిటా ఇన్‌కమ్ కేవలం రు.200/-ల మటుకే తక్కువ వుంటే, ఈవాళ రు.450/- లకు తక్కువగా వున్న విషయం వాస్తవమా?

గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బాగుందని ఈ మంత్రివర్గం అనుకుంటోందా? రైతులకు కావలసిన రెమ్యూనరేటివ్ ప్రైసెస్ వస్తున్నాయని మీరు అనుకుంటున్నారా? గడచిన 18 సంవత్సరాలలో ఒక్క 5 సంవత్సరాలు మినహా, మిగతా 13 సంవత్సరాలలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో వున్న విషయం వాస్తవం అవునా, కాదా? చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వంటి బ్యాలన్సింగ్ రిజర్వాయర్‌ల నిర్మాణం చేపట్టవలసిన బాధ్యత ఆ 5 సంవత్సరాలు అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీకి ఎక్కువగా వుందా, 13 సంవత్సరాలు అధికారంలో వున్న తెలుగుదేశం ప్రభుత్వానికి ఎక్కువగా వుందా? శ్రీమతి ఇందిరాగాంధీగారు ప్రధాన

మంత్రిగా వుండగా, అంతకు ముందు 100 సంవత్సరాల క్రితం నిర్మించిన గోదావరి బ్యారేజ్‌ను మోర్ దాన్ రు.100.00 కోట్లు ఖర్చు పెట్టి పునర్నిర్మాణం చేసిన విషయం అవాస్తవమా?

ఇచ్చంపల్లి ప్రాజక్ట్‌ను నేషనల్ ప్రాజక్ట్‌గా నిర్మాణం చేయండని కేంద్ర ప్రభుత్వం ముందు ఒక ఉత్తరం వ్రాసి ఇస్తే, అక్కడకు మీ బాధ్యత అయిపోయిందా? గడచిన 3,4 దశాబ్దాలలో నేషనల్ ప్రాజక్ట్‌గా ఏ ఒక్క ప్రాజక్ట్ భారత ప్రభుత్వం చేపట్టని విషయం అవాస్తవమా? మీ విజన్ డాక్యుమెంట్స్‌లో వుండే ఆబ్జెక్టివ్స్‌లో పేర్కొన్న 'పేదరికాన్ని పూర్తిగా నిర్మూలిస్తాం, అందరికీ కావలసిన మేలు చేస్తాము'అని పేర్కొన్నవి కాన్‌స్టిట్యూషన్‌లో ఎన్‌ష్రైన్ చేసిన ప్రిన్సిపుల్స్‌లో వున్న విషయం అవాస్తవమా? అధ్యక్షా, వారు మాట్లాడుతూ, గడచిన 5, 6 సంవత్సరాలలో రాష్ట్రం యొక్క ఆదాయాన్ని విపరీతంగా పెంచిన ఘన కీర్తి తమదేనని అన్నారు. నిజంగా అది ఘన కీర్తే. కిలో రు.2.00 బియ్యం పథకానికి, సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు పరచడానికి కాని, లేకపోతే రైతులకు రు.50/- లకే హార్స్ పవర్ విద్యుత్ ఇవ్వడానికి, రు.3,000.00 కోట్లు అదనంగా ఖర్చవుతోంది కాబట్టి రు.3,000.00 కోట్ల మేరకు అదనంగా పన్ను వేసి, ఈ 3 ప్రధానమైన వాగ్దానాలను తుంగలో తొక్కిన తరువాత కూడా మీరు వేసిన పన్నులను వెనుకకు తీసుకోకుండా వుండడం అవాస్తవమా?

1989-94 మధ్య గల 5 సంవత్సరాలలో సాలీనా రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం కేవలం రు.6,000.00 కోట్లు అయితే, 1994 నుంచి 2001 వరకు, అంటే ప్రస్తుత సంవత్సరాన్ని కూడా లెక్కలోకి తీసుకుంటే, ఈ 8 సంవత్సరాలకు యావరేజ్ ఇన్‌కమ్ రు.14,000.00 కోట్లు అవుతున్న విషయం అవాస్తవమా? ఇదే సమయంలో, మన రాష్ట్రం కంటె ఏ మాత్రం పాప్యులేషన్‌లో కాని, లేకపోతే ఏరియాలో కాని, పెద్దదైన వెస్ట్ బెంగాల్‌లో యావరేజ్ రెవిన్యూస్ ఆఫ్ ది స్టేట్ గవర్నమెంట్, మన దగ్గర ఆదాయం రు.14,000.00 కోట్లు వుంటే, అక్కడ రు.8,000 కోట్లు వుండడం అవాస్తవమా? వారు ఆ మేరకు తక్కువ పన్నులు వేస్తున్నారు.

మీరు అధికారంలోకి వచ్చినపుడు ఈ రాష్ట్రానికి సంబంధించిన జి.ఎస్.డి.పి.లో మీరు చెప్పిన ప్రకారమే, 6.3 శాతం స్టేట్ ఓన్డ్ రెవిన్యూస్ వస్తున్నాయి. అంటే, 8.74% ఇప్పుడు వచ్చింది. అంటే, 2.4% మేరకు జి.ఎస్.డి.పి. మేరకు పన్నులు పెరిగాయి. అంటే, ఈ రాష్ట్రంలో ఎవరికైనా రు.100/- ఆదాయం వస్తే, ఇంతకు ముందు మీరు అధికారంలోకి వచ్చినపుడు కేవలం 6.32% పన్ను వేస్తూ వుంటే, ఇప్పుడు 8.74%, అంటే 2.4% ఎక్కువ పన్నులను వేస్తున్న విషయాన్ని మీరు ఒప్పుకుంటున్నారా?

పన్నులు ఎక్కువ వేస్తున్నారు, దానివల్ల ఆదాయం పెరుగుతోంది కాని, దాని వల్ల జరుగున్నది ఏమిటనేది ఆలోచన చేయండి. ఇంతకు ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నపుడు ఆదాయం తక్కువ వున్నా, రెవిన్యూ డెఫిసిట్ 1.34 % వుండేది. 1989-94 మధ్య కాలంలో తక్కువ ఆదాయం వున్నా, రెవిన్యూ డెఫిసిట్ తక్కువ వుంది. అసలు మీకు అధికారాన్ని అప్పగించిన 1994-95 సంవత్సరంలో రెవిన్యూ సర్‌ప్లస్ దాదాపు రు.232.00 కోట్లు వుంది. ఆ రోజులలో అతి తక్కువ ఆదాయం వున్నపుడు, తీసుకొచ్చిన అప్పులు, ఆ అప్పులకు రాష్ట్ర ప్రభుత్వంలో రెవిన్యూ సర్‌ప్లస్‌ను కూడా కలిపి, ఎంతో కొంత ఆస్థులను తయారు చేస్తే - అంటే, రు.100.00 అప్పులు తీసుకొస్తే, రు.101.00 ఆస్థులను చేసారు. అది గొప్ప, ఈ రోజు మీరు రాష్ట్రానికి సంబంధించిన ఆదాయం పెరిగింది, ఆదాయంతోపాటు రెవిన్యూ డెఫిసిట్ కూడా విపరీతంగా పెరిగింది. కరెంట్ ఇయర్‌లో రు.8,429.00 కోట్లు అప్పులు చేస్తే, అందులో రు.3,802 కోట్లు క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ పెడుతున్నారంటే, అది లెస్ దాన్ 45%. మీరు ఇది గొప్పనుకుంటున్నారా?

గడచిన 6 సంవత్సరాలలో మొత్తం నెట్ అప్పులు మీరు రు.35,000.00 కోట్లు చేస్తే, అందులో క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ కేవలం రు.16,000.00 కోట్లేనని మీరు ఒప్పుకుంటున్నారా లేదా? ఫారిన్ డైరక్ట్ ఇన్‌వెస్ట్‌మెంట్ గురించి మీరు 'హిందూ రిపోర్ట్'ను కోట్ చేసారు. అసలు మొత్తం భారత దేశంలోకే వస్తున్నది తక్కువ అయితే, ఆ తక్కువ వచ్చిన దాంట్లో ఆంధ్ర ప్రదేశ్‌కు

చాలా గొప్పగా వస్తుందని అన్నారు. కాని ఆంధ్ర ప్రదేశ్‌కు వస్తున్నది కేవలం సగటున 3.5 %కంటె ఎక్కువ లేదు. 1995 లో 0.83% వచ్చింది, 1996 లో 8.6% వచ్చింది, 1997 లో 2.01% వచ్చింది, 1998 లో 2.2% వచ్చింది, 1999 లో 4.3 % వచ్చింది, 2000 సంవత్సరంలో ఎంత వచ్చిందీ లెక్కలు లేవు. సగటున 3.5% కంటె ఎక్కువగా లేని విషయం వాస్తవమా కాదా? భారత దేశంలో ఆంధ్రప్రదేశ్‌కు-- కనీసం మనకు వున్న ఏరియా కాని, మనకు వున్న పాప్యులేషన్ కాని లెక్కలోకి తీసుకుంటే, కనీసం 15% రావాలి కదా? మనకున్న హైటెక్ చీఫ్ మినిస్టర్‌ను కలుపుకుంటే, కనీసం 25% రావాలి కదా? 25% కాదు, అందులో 10వ భాగం 3.5% వరకు వచ్చింది. అది వాస్తవమా, కాదా? మీరు కోట్ చేసేటపుడు 'హిందూ'లో వచ్చిన ఫిగర్స్‌ను కోట్ చేయకండి, నేను గవర్నమెంట్ ఆఫ్ ఇండియా స్టాటిస్టిక్స్ కోట్ చేస్తున్నాను. I will quote a small reference from Hanumantha Rao's Andhra Pradesh, He says about 1974-83 period. "The period between 1974 to 1983, i.e., eight years could in fact be termed as a golden era in fiscal management. During this period the revenue surpluses not only covered the entire payment of public debt, but also financed part of capital outlays." Our surpluses not only used to pay the entire public debt, but also used to finance part of the capital outlay. The only exception was 1981-82. Even in that year the revenue surpluses financed up to 80% of the repayment of public debt..

సా . 6 .00

అధ్యక్షా, మరి ఇంత అన్యాయంగా పబ్లిక్ ఫైనాన్స్ చేస్తూ రాష్ట్రాన్ని పూర్తిగా అన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు . నెట్ పర్ క్యాపిటా డెట్ ఏపి లో తక్కువ ఉందని అంటున్నారు . మీరంతా లాటరీ వాళ్లు కదా, బీహారు, పంజాబు, హర్యానా, యుపి, వెస్ట్ బెంగాల్ ఈ అన్ని రాష్ట్రాల పేర్లు చెబుతూ, మిగిలిన రాష్ట్రాల పర్ క్యాపిటా డెట్ మనకంటే ఎక్కు వ ఉందని చెబుతున్నారు . నేను తక్కువ ఉండాలని అనుకోవడంలేదు . ఎక్కువ ఉండాలి . ఎక్కువ ఉన్నప్పుడు వారి దగ్గర వంద రూపాయలు అప్పు తీసుకోండి . మనద గ్గర వున్న 20, లేక 40 కలిపి 140 రూపాయల క్యాపిటల్ ఎసెట్ క్రియేట్ చేసి ఆ లాభంతో అప్పు తీర్చడానికి ప్రయ త్నం చేస్తే అభ్యంతరం లేదు . బయట నుండి అప్పు తెచ్చిన డబ్బును రెవిన్యూ డెఫిసిట్‌లోకి వాడుకుంటున్నారు . This is an absolutely bad fiscal management. మా ఆర్గ్యుమెంట్ మేము చెప్పాము, మీ ఆర్గ్యుమెంట్ మీరు వినిపించారు . ఇన్ని రకాలుగా చెప్పినా ఆంధ్రప్రదేశ్ క్యాపిటల్ హైదరాబాదు కాదు బెంగుళూరు అంటారు . దీనికి ఎవరూ ఏమీ చేయలేరు . లేకపోతే ఒక పనిచేద్దాము . మీకు ఇష్టం వచ్చిన విధంగా ఇండియాలో ఉన్న గొప్ప ఎకనమిస్ట్‌లను ముగ్గురు నలుగురిని సెలక్ట్ చేసుకుని, ఇంతకుముందు 89-94 మధ్య కాంగ్రెస్ అధికారంలో వుండగా ఫిస్కల్ మేనేజిమెంట్, గడచిన 6 సంవత్సరాల మీ మేనేజిమెంట్ అంతా ఆ కమిటీతో ఎంక్వయిరీ చేయించితే మాకు సమ్మతమే .

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

డా . ఆర్ రవీంద్రనాథ్ రెడ్డి (అలంపూర్) ః అధ్యక్షా, There is a saying that vision without action ends in hallucination. ఇంతకు ముందు కూడా చెప్పాను . మీరు విజన్ 2020 చెప్పారు . స్వర్ణాంధ్రప్రదేశ్ సాధిస్తామని చెప్పారు . నేను అనుకున్నాను . బడ్జెట్ వార్షిక ప్రణాళిక ద్వారా కేటాయింపుల ద్వారా విజన్ 2020 సాధిస్తారని అనుకున్నాను . మంత్రిగారు మాట్లాడుతూ గవర్నమెంట్ స్పాన్సర్డ్, ప్రమోటెడ్ ఇన్వెస్ట్‌మెంట్ లెక్కలోకి తీసుకుంటామని అన్నారు . 20 సంవత్సరాలకు 30 లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేయవలసి ఉంది . ఈ డెవలప్‌మెంట్ ప్రతి సంవత్సరం కానిస్టెంట్‌గా వుండాలి, ఒక సంవత్సరం 5 శాతం ఉండి, మరొక సంవత్సరం జీరో ఉండడానికి లేదు . ఇది 1999 లో ప్రారంభమయి 2020 కి పూర్తవుతుంది . అంటే రెండు సంవత్సరాలు పూర్తయి మూడవ సంవత్సరంలో అడుగు పెట్టాము . ఆ ప్రకారంగా 30 లక్షల కోట్లు భాగిస్తే సంవత్సరానికి లక్షన్నర కోట్ల వంతున ఇప్పటికి మూడు లక్షల కోట్లు గవర్నమెంట్ స్పాన్సర్డ్, ప్రమోటెడ్, వార్షికప్రణాళిక అన్ని కలిపి మూడు లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేసి ఉండాలి . వచ్చే

సంవత్సరం ఇన్వెస్ట్ చేయాల్సిన ఒకటిన్నర లక్షల కోట్ల గురించి ఎటువంటి ఆలోచన చేస్తున్నారు ? చెప్పాల్సిన అవసరం ఉంది . ఈ విజన్ 2020 డ్రాఫ్ట్‌లో చిన్న తరహా సర్వీసుల ద్వారా 10 లక్షల ఉద్యోగాలు ప్రతి సంవత్సరం క్రియేట్ చేస్తామని చెప్పడం జరిగింది . గత 2 సంవత్సరాల నుండి 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చి ఉంటారు . వచ్చే సంవత్సరానికి ఇంకా 10 లక్షలు ఉద్యోగాలు ఇస్తే ఆంధ్రప్రదేశ్‌లో 30 లక్షల నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయి . ఇది మన నమ్మకం . మరి రెండు సంవత్సరాల ముందు కంటే ఈ సంవత్సరం నిరుద్యోగుల సంఖ్య 31 . 32 కు పెరిగింది . అంటే ఇంకా 1 లక్ష 32 వేలకు పెరిగింది . ఈ విధంగా వున్నప్పుడు మనం స్వర్ణాంధ్రప్రదేశ్ ఏవిధంగా సాధించుకోగలుగుతాము . చెప్పాల్సిన అవసరం ఉంది . మనం గోదావరీ జలాలు 720 టిఎంసి వాడుతుండగా ఇంకా 770 టిఎంసి సముద్రంలో కలిసిపోతున్నది . దీనిని వెనుకబడిన ప్రాంతాలకు, కరువు ప్రాంతాలకు మళ్లించి 23 . 5 లక్షల ఎకరాలకు నీరు అందిస్తామని అన్నారు . ఎస్ఎల్‌బిసిని టన్నెల్ ద్వారా తీసుకోవాలా, లిఫ్ట్ ద్వారా తీసుకోవాలా అనే మీమాంసలో పడి గత 20 సంవత్సరాల నుండి ఈ విధంగా గడుపుతూనే వున్నారు . ఇప్పుడు అదే పద్ధతిలో గోదావరి జలాల విషయం కేంద్రం తీసుకోవాలా లేక స్టేట్ తీసుకోవాలా అనే మీమాంసలో పెట్టి పెండింగ్‌లో పెడతారా తీసుకుంటారా చెప్పాల్సిన అవసరం ఉంది . విజన్ 2020 లో 23 . 5 లక్షల ఎకరాలను సాగుబడిలోకి తెస్తున్నామని చెప్పడం జరిగింది .

మేడమ్ స్పీకర్ ః క్లారిఫికేషన్లు అడగండి .

డా ఆర్ రవీంద్రనాథ్ రెడ్డి ః ఇది క్లారిఫికేషన్ కాదంటారా ?

మేడమ్ స్పీకర్ ః క్లారిఫికేషన్ అంటే 1, 2 నిముషాలు ఉంటుంది కానీ దీర్ఘోపన్యాసం అంటే ఎలా ?

డా. ఆర్ రవీంద్రనాథ్ రెడ్డి ః మంత్రిగారు గ్రోత్ అవకాశాలు పెంచామని అంటూ దానికి మరో 6 కారణాలు కలిపారు . జీరో బేస్డ్ బ డ్జెట్ అంటే ప్రయారిటైజ్డు స్కీములు , డిపార్ట్‌మెంట్స్‌కు మాత్రం ఎలాట్‌మెంట్ చేస్తాము, డబ్బు వృధా కాదు, ఎంత అవసరం వుంటే అంత మాత్రమే కేటాయించడం జరుగుతుందని చెప్పారు . వృధాకాదు, పైసా మిగలదు అన్నారు . మరి రు 1800 కోట్లు మిగిలించి పెండింగ్ బిల్స్‌కు పేమెంట్ చేయడం జరిగింది . ఎప్పుడయితే కరక్టుగా జీరో బేస్డ్ బడ్జెట్ ప్రయారిటైజు చేసి డిపార్ట్‌మెంట్స్‌కు ఎలాట్ చేసినప్పుడు ఏవిధంగా ఈ డబ్బును ఆదా చేయగలిగారు ? ఇది అర్థం కాది సబ్జక్టు . అది చెప్పాలి . స్కీములు అన్నీ చేసి వుండకపోవచ్చు, లే కపోతే డబ్బు రిలీజ్ చేయకపోవచ్చు రెంటిలో ఏదో ఒకటి జ రిగింది . ఆ విషయం చెప్పాలి .

పాప్యులేషన్ గ్రోత్ రేటు తగ్గిస్తామని అన్నారు . 1 . 3 నుండి 0 .0 కు వచ్చే 5 సంవత్సరాలలో పర్ యానమ్ రే టు తగ్గిస్తామని 1న్నారు. గత సంవత్సరం దాని బడ్జె ట్ ఎలోకేషన్ కంటే కూడా ఈ సంవత్సరం దానికి తగ్గించడం జ రిగింది . ఈ విధంగా వుంటే పాప్యులేషన్ గ్రోత్‌రేటు ఏ విధంగా తగ్గుతుందో చెప్పాల్సిన అవసరం ఉంది . కరప్టెడ్ ఆఫీసర్స్ గురించి చాలా వ్యతిరేకంగా మాట్లాడుతున్నాము . ఎక్కడ వున్నా కరప్షన్ పని పడతామని ముఖ్యమంత్రిగారు చెప్పగా విన్నాము . అయితే కేంద్రంలో సెంట్రల్ విజిలెన్స్ కమీషన్ కరప్టెడ్ ఆఫీసర్స్‌ను ఇంటర్నెట్‌లో పెట్టి చూపిస్తున్నారు . అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం కూడా అటువంటి చర్య తీసుకుంటుందా అని మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను .

సా. 6.10

అదే విధంగా సోషల్ ఆడిట్ విషయంలో మా నాయకులు మాట్లాడడం జరిగింది. సోషల్ ఆడిట్ నిర్వహిస్తారా? కేంద్రంలో కన్సల్టేటివ్ కమిటీలు వున్నాయి. వాటివల్ల మనకు ఇబ్బందులు రాకుండా వుంటుంది. ముందే ఫలానా డిపార్ట్‌మెంట్స్‌కు కన్సల్టేటివ్ కమిటీలను డిఫరెంట్ పార్టీస్‌తో వేసినట్లయితే, కన్సల్టేషన్ జరిగిపోతుంది. దానివల్ల బడ్జెట్‌కు సంబంధించి, ప్రసంగాలూ, ఇన్ని క్వశ్చన్స్, వుండవు. అందుకని కన్సల్టేటివ్ కమిటీలను వేస్తారా? అదే విధంగా రాయలసీమకు కొన్ని స్కీమ్స్‌ను మీరు ప్రపోజ్ చేసారు, కొన్ని స్కీమ్స్‌ను అనౌన్స్ చేసారు. గాలేరు, నగరి, హంద్రీ నీవా వంటి ప్రాజక్టులు పూర్తి కావాలంటే, కనీసం 100 టి.ఎం.సి.ల నీరు కావాలి. అది ఏ వాటర్ ఇస్తారు, అస్యూర్డ్ వాటర్ ఇస్తారా, సర్‌ప్లస్ వాటర్ ఇస్తారా అనేది చెప్పలేదు. ఆ పని చేయకుండా ఆ ప్రాజక్ట్‌లను ఏ విధంగా పూర్తి చేస్తారో చెప్పాలి.

ఫైనల్‌గా, మహబూబ్ నగర్ జిల్లాలో ముఖ్యమంత్రిగారు ఎన్నో ప్రాజక్ట్‌లకు ఫౌండేషన్ స్టోన్ వేసారు. బీమా ప్రాజక్ట్‌కు సెంట్రల్ వాటర్ కమిషన్ శాంక్షన్ వచ్చింది. బీమా ప్రాజక్ట్ 1 అండ్ 2 కు, సంగబండ, నెట్టెంపాడు ప్రాజక్ట్‌లకు శంకుస్థాపన చేసారు. జూరాల ప్రాజక్ట్‌లో 40% కమాండ్ ఏరియా డవలప్ అయింది. వాటినన్నిటినీ ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? వాటికి ఎలొకేట్ చేసిన రు.5.00 కోట్లు రు.2.00 కోట్లు చాలా మీగర్ అమౌంట్స్, అవి సరిపోవు. వాటికి పూర్తి అమౌంట్స్ ఎప్పటిలోగా ఇచ్చి, ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

SRI ASADUDDIN OWAISI (Charminar) : Madam Speaker, I have only seven clarifications. The Hon'ble Finance Minister has just now read out the facts and figures. It seems that he is very proud that his Chief Minister has increased the debt burden on the people of Andhra Pradesh from Rs.11,617 crores in 1995 to Rs.37,712 crores. I want to know from the Finance Minister that is he really proud of it? You are justifying the debt of Rs.26,041 crores, which has been imposed during Hon'ble Chief Minister's tenureship of five and half years. During 1999-2000 the state debt has increased to 24.15%. Is it not higher than 21.5% which is the average for all the states?

Secondly, the World Bank has given certain targets for fiscal deficiencies in "Andhra Pradesh Economic Restructuring Project" and those fiscal targets were accepted by the Hon'ble Chief Minister vide his letter dt.14-05-1998 addressed to the Chief of the World Bank. Those annual targets for fiscal deficiencies during 1998-99 is 3.09%. What is the fiscal deficiency now? In 1999-2000 it is 3.4%, 2000-2001 it is 2.7%, 2001-2002 it is 2.7% and it is 2.5% in 2002-2003. The Chief Minister has written a letter on 14th May, 1998 and accepted all the conditions. The Chief Minister has also accepted that the state will achieve a positive revenue balance of 0.4% G.S.D.P. in 2001-2002, whereas we have deficit revenue balance now.

Thirdly, the plan outlay for the last year was Rs.8228 crores and it was reduced to Rs.7692 crores. What made this Government to decide for ambitious plan when they do not have funds? Now, this year the Government has gone for Rs.8991 crores. Why do this Government is going for such ambitious plans?

The XI Finance Commission has already tabled its report. Let the Hon'ble Chief Minister clarify as to how much they are going to get.

The APTRANSCO has submitted its Annual Revenue Requirement and they are showing a gap of Rs.2192 crores, whereas the Government is only giving a subsidy of Rs.1626 crores. There is a gap of Rs.566 crores. How are you going to bridge this gap? Is it in the form of increasing tariff once again?

The people of Hyderabad are facing drinking water problem. What plans he has to solve the drinking water problem? Whether he intends to bring water from river Krishna or not?

Lastly, the Minorities Welfare department was allocated Rs.32 crores during last year's budget but out of the above promised funds only Rs.6.40 crores have been released. This was also accepted by the Principal Secretary, Finance Department during the deliberations of the Committee on Minorities Welfare.

I request the Hon'ble Finance Minister to kindly clarify to the above seven specific points, which I hope he would be able to clarify.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఆర్థిక శాఖా మంత్రిగారు చాలా వివరాలను చెప్పారు. ఆరోహణ క్రమం నుంచి అవరోహణ క్రమం వరకు, అవరోహణ క్రమం నుంచి ఆరోహణ క్రమం వరకు చెప్పారు. కాని మనకు సంబంధించిన ఎకనామిక్ సర్వే, 2000-01 లో సెంట్రల్ స్టాటస్టికల్ ఆర్గనైజేషన్ వారి లెక్కల ప్రకారం, the comparable estimate of Gross State Domestic Product prepared by C.S.O. in 1997-98, the Andhra Pradesh State is the fifth largest economy in the country after Maharashtra, U.P., Tamilnadu and West Bengal. Is it a fact or not? ఒకవేళ జి.ఎస్.డి.పి.కు సంబంధించి ఈ మేరకు వెనుకబడి వుంటే, మన గ్రామీణ ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందా, లేక తగ్గుతుందా? ప్రత్యేకించి గ్రామీణ ప్రజలు అంగళ్లలో పాత బట్టలు కొనుక్కొని ధరిస్తున్న విషయం వాస్తవమా కాదా ఒకసారి పరిశీలించి చెబితే బాగుంటుంది. మరొక విషయం, మనకు స్ట్రక్చరల్ అడ్జస్ట్‌మెంట్ లోన్ వస్తుందనేది నిజం. దానికి సంబంధించి మీరు చేసుకున్న ఒప్పందాలు ఏమిటి, వాటిని సభ ముందు వుంచగలరా? ప్రభుత్వం వ్యూహ పత్రాలను విడుదల చేసింది. Absolutely, it is mentioned in the letter addressed to the Manager, World Bank and the same was handed over to him when he visited our state. అందుకోసం, దీనికి సంబంధించి, సి.పి.ఐ.(ఎం) పార్టీ అనేక వివరాలతో కూడిన లెటర్స్‌ను ముఖ్యమంత్రిగారికి పంపించడం జరిగింది. దీంట్లో వున్న లోపాలను కూడా తెలియజేయడం జరిగింది. ఇప్పుడున్న పరిస్థితులలో మూడు రకాలైన పెట్టుబడులు 'విజన్' లక్ష్యాన్ని సాధించడానికి వస్తాయని అంటున్నారు. అది సాధ్య పడుతుందో లేదో తెలియదు కాని, ఇప్పుడు మన రాష్ట్రంలో 15 జిల్లాలలో, 150 మండలాలలో తీవ్రమైన కరువు వుంది. ఈ కరువును అధిగమించడం కోసం ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుందా లేదా? రైతాంగం ఆత్మహత్యల గురించి ఒక్క మాట కూడా చెప్పలేదు. వాటిని అంకికట్టడానికి అవకాశం వుందా లేదా? వ్యవసాయ కూలీలు వలసలు వెళుతున్నారు. హైదరాబాదు నగరం, ఇతర పట్టణాలలో ఉదయం 8.00 గంటక నుంచి 10.00 గంటల వరకు గుంపులుగా వారు కనపడతారు. వారు అర్థాకలితో అలమటిస్తున్నారు. వారిని రక్షించడానికి వీలుందా, లేదా? గిరిజనులకు సంబంధించి, ఫారెస్ట్ ప్రాడ్యూస్‌కు కనీస మద్దతు ధర రాక అనేక ఇబ్బందులకు గురవుతున్న విషయం వాస్తవమా, కాదా? అవినీతి లేకుండా పోయిందని చెబుతున్నారు. అవినీతి విషయంలో దళిత విద్యార్థులకు సంబంధించిన రెసిడెన్షియల్ స్కూల్స్‌లో రు.80.00 లక్షల అవినీతి జరిగిందని ఇంతకు ముందు ఎ.సి.బి. డైరక్టర్, ప్రస్తుత సిటీ పోలీ స్ కమీషనర్ రాములుగారు ఒక సవివరమైన రిపోర్ట్‌ను ఇస్తే, ఇప్పటివరకు అది కదలలేదు. అవినీతి మీద ఉక్కు పాదం పెట్టారా లేకపోతే లిబరల్‌గా ఒదిలేసారా? ఇవన్నీ చూస్తే, మింగ మెతుకు లేదు, మీసాలకు సంపెంగ నూనె అన్నట్లుగా వుంది తప్ప మరొకటి కాదు. మనకు ఏ ఇతర రాష్ట్రాలతోనూ పోలిక వద్దు. మన రాష్ట్రానికి సంబంధించి, ఉత్పత్తిని పెంచేవైపు మీరు తెచ్చిన అప్పులు ఎంతవరకూ ఉపయోగపడ్డాయో సెలవివ్వాలి.

శ్రీ జి.అప్పల సూర్యనారాయణ : అధ్యక్షా, ఒకే క్లారిఫికేషన్. సాధారణంగా 3 టైప్స్ ఆఫ్ ఇన్‌కమ్ వుంటుంది. ప్రైమరీ ఇన్‌కమ్ అగ్రికల్చర్‌నుంచి, సెకండరీ ఇన్‌కమ్ ఇండస్ట్రీస్ నుంచి, థర్డ్ సర్వీసెస్ నుంచి వుంటుంది. ప్రైమరీ ఇన్‌కమ్‌కు సంబంధించి, అగ్రికల్చరిస్ట్స్ యొక్క పరిస్థితి బాగోలేదు కాబట్టి టాక్స్ చేసేటపుడు విస్తృత పరిధిలో వారిని ఇన్‌క్లూడ్ చేయమని నేను కోరడం లేదు. అదే సందర్భంలో ఇండస్ట్రీలో త్రూ అవుట్ ది వరల్డ్ రెసెషన్ వుంది కాబట్టి దాని గురించి మాట్లాడడం లేదు. ఇటీవల

న్యూస్ పేపర్స్‌లో చాలా మంచి ఆర్టికల్స్ వచ్చాయి. టాక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వల్ల లాభాలు లేవు కాని, విస్తృతం చేయడం వల్ల చాలా అడ్వాంటేజ్ వుందని చెప్పారు కాబట్టి ఈవాళ కార్పొరేట్ హాస్పిటల్స్, కార్పొరేట్ స్కూల్స్ అని అనేకరకాలైనవి వున్నాయి. అటువంటి పరిస్థితులలో వారి మీద సెస్ పెట్టి, ఎక్కడైనా ఇన్‌కమ్ పెంచుకోవాలంటే, సర్‌ఛార్జ్ విధిస్తున్నారు కాబట్టి, ఇన్‌కమ్ సోర్సెస్ మొబిలైజేషన్ కోసం సెస్‌ను విధించి, ఆ సెస్ ద్వారా ఇంటర్నల్ రిసోర్సెస్‌ను మొబిలైజ్ చేసుకోవాలి. ఆర్థిక శాఖా మంత్రిగారు ఎకనామిక్స్ చాలా బాగా చెప్పారు, చాలా సంతోషం. ఆయన 'లా' చదివినా ఎకనామిక్స్ ప్రొఫెసర్‌లాగా మాట్లాడారు. అదే సందర్భంలో బుక్ కంటె కూడా ఆయన స్పీచ్ బాగుంది కాబట్టి ఆ స్పీచ్ కాపీ ఇస్తారా అని అడుగుతున్నాను.

సా.6.20

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్) : గౌరవ మంత్రిగారు, నేను మాట్లాడేటప్పుడు అడిగిన ఒక్కదానికయినా సమాధానం చెప్పలేదు. దయచేసి ఇప్పుడయినా ఆర్థిక శాఖామాత్యులు చెబుతారని ఆశిస్తున్నాను. రాష్ట్రంలో డిసెంబర్ 31, 2000 సంవత్సరం వరకూ ప్రభుత్వం గుర్తించిన ఎస్.సి, ఎస్.టి, బ్యాక్‌లాగ్ పోస్టులు 13,704. వారు మాట్లాడేటప్పుడు ఉద్యోగాలు భర్తీ చేసే పరిస్థితి లేదని అన్నారు. ఎక్కడయినా అవసరం ఉంటే చేస్తామని అన్నారు. ఈ పోస్టులు భర్తీ చేయదలచుకోలేదా, భర్తీ చేస్తే ఎప్పటివరకూ చేస్తారు, అసలు భర్తీ చేస్తారా, లేదా, ఈ విషయాన్ని దయచేసి క్యాటగారికల్‌గా చెప్పవలసిన అవసరం ఉంది.

( అంతరాయం )

వరంగల్ జిల్లాలో ఎస్ఆర్ఎస్‌పి సెకండ్ ఫేస్‌అని అన్నారు. దానికి ఒక్క రూపాయి కూడా కేటాయించ లేదు. అది మూడు జిల్లాలయిన నల్గొండ, ఖమ్మం, వరంగల్‌కు సంబంధించింది. ఈ బడ్జట్‌లో దానికి ఎంత డ బ్బు కేటాయిస్తారు. అసలు కేటాయించారా, లేదా?

రైతులకు ఎలాగూ గిట్టుబాటు ధర రావడం లేదు. మద్ధతు ధర లేదు. వారిని ఆదుకోవడానికిగాను ప్రభుత్వం వరి, మిర్చి, పత్తి వంటి పంటల మీద రాష్ట్ర ప్రభుత్వ పరంగా విధించిన పన్నులను ఉపసంహరించుకుంటారాఅని తమ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.....

శ్రీ కాగిత వెంకటరావు: పంచాయితీరాజ్ శాఖ నుండి ఆర్ అండ్ బి శాఖ ట్రాన్స్‌ఫర్ చేసిన రోడ్లు షుమారుగా 19,000 కి.మీ.లను తీసుకోవడం జరిగింది. గతంలో 5,000 కి.మీల వరకూ తీసుకున్నారు. మొత్తం కలిపి 24,000 కి.మీ. ఈనాడు తీసుకోవడం జరిగింది. బడ్జట్ బుక్‌లో 35వ పేజీలో 1.1.9 పేరాగ్రాఫ్‌లో చూపించడం జరిగింది. ఈ సంవత్సరంలో ఉన్న రోడ్లు, డ్యామేజ్ అయిన బిటి రోడ్లు, ప్రాజెక్టులు డెవలప్ చేయడానికి ఏ విధంగానూ మొత్తాన్ని చూపించలేదు. కాబట్టి షుమారుగా ఇది ఎంత అవుతుందని అంచనా వేశారు. దాదాపు 11,000, 12,000 గ్రామాలకు ఇవన్నీ లింక్ రోడ్స్. ట్రాన్స్‌పోర్ట్‌కి అన్ని విధాలా పబ్లిక్ న్యూసెన్స్‌ని కలిగిస్తోంది. దీనికి గాను బడ్జట్‌లో ఎంతెంత కేటాయించారు, ఎప్పటిలోగా పూర్తి చేస్తారని తమద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: ట్యాక్స్‌లేని బడ్జట్‌అని అన్నారు. సంతోషం . ఈ రాష్ట్ర ప్రజలకు యూజర్స్ ఛార్జెస్ పెంచములని అష్యూరెన్స్ ఇస్తారా? గత సంవత్సరం రూరల్ హౌజింగ్ 5 లక్షలని అన్నారు. అవి ప్రారంబించలేదు. ఆ 5 లక్షలు కాకుండా ఈ సంవత్సరం ఎన్ని ఇళ్లు అనేది ప్రకటించలేదు. 5 లక్షలే ఈ రెండు సంవత్సరాలకు కలిపి చేస్తారా? లేదా ఆ 5 లక్షల ఇళ్లకు అదనంగా మళ్లీ ఈ సంవత్సరం 5 లక్షలు నిర్మిస్తారా? 1999-2000 సంవత్సరానికి సంబంధించి లక్షలాది మంది విద్యార్థులకు

స్కాలర్‌షిప్స్ ఇంకా రిలీజు చేయలేదు. అది ఎప్పటిలోగా రిలీజు చేస్తారు? ఈ విషయం నోట్ చేసుకోవడం లేదు. బీద విద్యార్థులకు సంబంధించింది. ఈ స్కాలర్‌షిప్స్ ఎస్‌సి,ఎస్‌టి, బిసి, మైనారిటి మొదలైన లక్షలాది మంది విద్యార్థులకు సంబంధించింది.

ఈనాడు వెలాదిమంది బీదవారు వైట్‌కార్డ్ హోల్డర్స్ ఆసుపత్రులలో ఆపరేషన్ చేయించుకోవాలంటే యంఎల్‌ఏలు ముఖ్యమంత్రికి లెటర్ రాస్తె, దాదాపు రు.20,000, రు.30,000, రు.40,000 ల వరకూ డబ్బు రిలీజు చేసేవారు. ఈనాడు వేలాది అప్లికేషన్స్ పెండింగ్‌లో ఉన్నాయి. అవి రిలీజు కాలేదు. చాలా మంది చనిపోయారు. నిమ్స్ ఆసుపత్రికి నేను స్వయంగా వెళ్లాను. ఫండ్స్ రిలీజు కాలేదని అన్నారు. అందుకుగాను వెంటనే ఫండ్స్ రిలీజు చేసి అప్లయి చేసిన పేదవారందరికి ఇస్తారా?

బార్ అండ్ రెస్టోరెంట్స్ ఏప్రెల్ నుండి ఓపెన్ చేస్తామని అంటున్నారు. ఓపెన్ చేస్తున్నారా, లేదా?

( అంతరాయం )

ప్రభుత్వ విధానాన్ని చెప్పమని అంటున్నాను. గతంలో ముఖ్యమంత్రిగారు విద్యావ్యాప్తికి సంబంధించి నిరక్షరాస్యత నిర్మూలన గురించి మాట్లాడుతూ, ఈ రాష్ట్రంలో 7,000 అప్ గ్రేడెడ్ ప్రైమరి స్కూల్స్‌గాను, 4,000 హైస్కూల్స్‌గాను అప్‌గ్రేడ్ చేస్తామని అన్నారు. కార్పస్ ఫండ్ కట్టవలసిన అవసరం లేదని అన్నారు. కానీ 28వ తేదీన కార్పస్‌ఫండ్ కట్టనట్లయితే అప్లికేషన్స్ ఎంట్రీ చేసుకోమని అన్నారు. ఆ కార్పస్‌ఫండ్‌ని మినహాయిస్తారా, లేదా? కేంద్ర ప్రభుత్వం అంత్యోదయ స్కీమ్ క్రింద కార్డ్స్ ఇవ్వమన్నారు. కాని ఇక్కడ వైట్ కార్డ్స్ రీప్లేస్ చేసి అవే ఇస్తున్నారు. నిజంగా కార్డ్స్ లేనివారు చాలా మంది ఉన్నారు. వారి పరిస్థితి ఏమిటి? సిమెంట్ ధర ఎక్కువయ్యింది. నిర్మాణాలన్నీ పూర్తిగా తగ్గిపోయాయి. రెండు రోజులలో తగ్గిస్తామని అన్నారు. సిమెంట్ ధర తగ్గించే చర్యలు తీసుకుంటారా లేదా?

శ్రీ వై. రామకృష్ణుడుః కొన్ని క్లారిఫికేషన్స్‌తప్ప మిగతా అన్నీ కూడా నా జవాబులో ఉన్నాయి. కొన్ని క్లారిఫికేషన్స్ అడిగారు. కొంత మంది క్లారిఫికేషన్స్ అడిగారు, కొన్ని ఇండివిడ్యుల్ ఇష్యూస్ అడిగారు. బడ్జట్‌లో అన్ని వివరాలకు సబంధించి స్కీమ్‌వైజ్ పెట్టాము. దాదాపు పెద్ద బండిల్ పెట్టాము. ఏ డిపార్ట్‌మెంట్‌కి, ఏ స్కీమ్‌కిఅనే వివరాలన్నీ ఉన్నాయి. వారు చూడలేకపోతే రేపు డిమాండ్స్ ఉన్నాయి. అప్పుడే వివరాలు అడగవచ్చు. కొన్ని ముఖ్యమయిన ఇష్యూస్ మీద క్లారిఫికేషన్స్ చెబుతాను. రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ, గోల్డ్ స్టాక్ షేర్స్ ఎప్పుడు అమ్మారని అడిగారు. ఇందాకే బుక్‌లో ఉన్నది చదివాను. ఒక్కటే చెప్పారు. జనతా గవర్నమెంట్‌లో అమ్మినా, కాంగ్రెస్ గవర్నమెంట్‌లో అమ్మినా, ఆ రోజు ఉండే ఎకనామిక్ ప్రైస్ ఆ విధంగా ఉందని , కాబట్టే ఆ రోజు అమ్మిన గోల్డ్‌స్టాక్‌యొక్క ప్రతిబింబంఅదని చెప్పవలసిన అవసరం ఉంది. బుక్‌లో ఉన్న మ్యాటర్ చదివాను. వారు అన్నట్లుగా, జనతా గవర్నమెంట్ అంటే, దానికన్నా ముందు ఏ ప్రభుత్వం ఉంది. జనతా గవర్నమెంట్ లో గోల్డ్ స్టాక్స్ అమ్మడానికి కారణం ఏమిటో ఇందాకే నా స్పీచ్‌లో చెప్పాను.
సా. 6.30

అదే విధంగా రెమ్యునరేటివ్ ప్రైసెస్ గురించి చెప్పడం జరిగింది. దీని విషయమై నేను చాలా స్పష్టముగా చెప్పడం జరిగింది. ప్రభుత్వం ఇప్పటికే మార్కెట్ ఇంటర్‌వెన్షన్ చేసింది. కొంతవరకు అగ్రికల్చర్ ప్రొడక్ట్స్ కొనడం జరిగింది. ఇంకా పర్స్యూ చేస్తున్నాము. రైతులకు వచ్చే నష్టాన్ని భర్తీ చేయడానికి మినిమం సపోర్ట్ ప్రైస్ ప్రకారము మిల్లర్లను, మిగతా యూనిట్స్‌ని అలర్ట్ చేయడం జరిగింది. ఆ విధంగా ఎంతవరకు చెశామన్నది నా బడ్జెటులో చెప్పడం జరిగింది. రాజశేఖరరెడ్డి గారు జి.ఎస్.డి.పి. 1999-2000 సంవత్సరంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా జి.డి.పి. కంటే తక్కువ ఉందా అని అడిగారు.

ఒక్కో సంవత్సరంతో కంపేర్ చేస్తే అట్లాగే ఉంటుంది. ఇంకా వివరాలు కావాలంటే అప్రాప్రియేషన్ బిల్లుపై చర్చ వస్తుంది కాబట్టి అప్పుడు ఉదాహరణలతో చెపుతాను. 1998-99వ సంవత్సరములో రాష్ట్ర జి.ఎస్.డి.పి. 10.29 శాతం ఉంటే ఆల్ ఇండియా జి.డి.పి. 6 పర్సెంట్ అరౌండ్ ఉంది. ఆ విధంగా ఫ్లక్చుయేషన్స్ ఉన్నాయి. స్థానిక పరిస్థితులను బట్టి ఫ్లక్చుయేషన్స్ ఉంటాయి. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాది స్టేబుల్‌గా ఆవరేజ్‌గా ఆరు శాతం తో నడుస్తోంది. మనది ఆవరేజ్‌గా చూస్తే 5.3 శాతం వరకు గత సంవత్సరములో ఉంది. లేటెస్ట్ ఎస్టిమేట్స్ ప్రకారం 5.2 శాతం ఉందని గౌరవ సభ్యులకు తెలియజెస్తున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, ఎంత అన్యాయంగా జవాబు చెపుతున్నారో చూడండి. బిఫోర్ లాస్ట్ ఇయర్ 10.7 పర్సెంటు ఉందని చెప్పారు. అంతకు ముందు సంవత్సరం ( - ) 2 శాతం ఉందని చెపుతున్నారు. మీరు గత 5 సంవత్సరాల ఆవరేజ్ తీసుకోండి. నాకు అభ్యంతరం లేదు. మన జి.ఎస్.డి.పి. ఎంత? నేషనల్ ఆవరేజీ ఎంత ? మీరంటున్నట్లు 5.2 పర్సెంట్ అన్నది అవాస్తవమా?

శ్రీ వై.రామకృష్ణుడు :- మన ఆన్యువల్ ఆవరేజీ 5.29 పర్సంట్ వరకు ఉంది. కేంద్రప్రభుత్వానిది అరౌండ్ ఆరు శాతం వరకు ఉందని నేను నా ప్రసంగంలో చెప్పడం జరిగింది. బహుశా వారు నేను చెపుతున్నప్పుడు సభలో లేకపోయి ఉండవచ్చు. పర్‌క్యాపిటా ఇన్‌కం మన రాష్ట్రానిది ఎంత ఉందో చెప్పాము. జి.ఎస్.డి.పి. తదితర పూర్తి వివరాలన్నీ నాదగ్గరున్న పేపర్స్‌లో కలిసి పోయాయి. రాజశేఖరరెడ్డి గార్కి ఇంత వివరంగా చెప్పానా మళ్లీ అనుమానాలు వస్తాయని నేను అనుకోలేదు. తరువాత ఆయనకి వ్రాతపూర్వకంగా పంపిస్తాను. I invite Mr. Y.S. Rajasekhar Reddy to speak on the Appropriation Bill, we will reply, he can note down and he can react. గోదావరి బ్యారేజీ ఎవరు కట్టారనే విషయం చెప్పారు. గోదావరీ బ్యారేజ్ కాంగ్రెస్ టైమ్‌లో కట్టారు. ఒక విషయం గుర్తుంచుకోవాల్సి ఉంది. డెల్టాస్ ఎవరు క్రియేట్ చేశారు. ఉన్న డెల్టా స్‌ని ప్రొటెక్ట్ చేయడానికి అక్కడ తప్పదు.

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు (కడియం) :- మీరే చేశారని అనుకొంటున్నారు.

శ్రీ వై. రామకృష్ణుడు :- జక్కపూడి రామ్మోహనరావు గారు అట్లాగే మీరు ప్రచారం చేయండి. ఎవరు కట్టారో తెలుస్తుంది. గోదావరీ బ్యారేజీని సర్ ఆర్థర్ కాటన్ కట్టారు. ధవళేశ్వరం బ్యారేజీకి వంద సంవత్సరాల సమయం ఇచ్చారు. వంద సంవత్సరాల సమయం ఇస్తే ఇప్పటికి 110 సంవత్సరాలయ్యింది. ఇంతవరకు డ్యామేజీ ఏమీ కాలేదు. డ్యామేజీ జరిగితే ప్రమాదం ఉంటుందని ఊహించి మీరొక బ్యారీజీ కట్టడం జరిగింది. దీని లైఫ్ 25 సంవత్సరాలు. అది ఉన్న పొజీషన్. ఉన్న ఆయకట్టుని ప్రొటెక్ట్ చేయడానికే కట్టింది తప్ప the original ayacut was created during the period of British, which I wanted to bring to your notice. ఇచ్చంపల్లి గురించి ఒక్క లెటర్ వ్రాస్తే సరిపోతుందా ? అని అన్నారు. ఒక్క లెటరే కాదు, నేను పర్సనల్‌గా వెళ్లాను. We have been pursuing the matter. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాని వీలైనంత తొందరగా చేపట్టమని కోరుతున్నాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, మొత్తం భారతదేశములో ఎక్కడైనా నేషనల్ ప్రాజక్టు ఉందా ? ఏ ప్రాజక్టునైనా ఆ విధంగా తీసుకొన్నారా ? ఈ ప్రాజక్టు అయిపోతుందనే విశ్వాసం మీకుందా ? పెండింగ్‌లో పెట్టాలన్నదే మీ ఉద్దేశ్యం గా కనిపిస్తున్నది.

శ్రీ వై.రామకృష్ణుడు :- ఎప్పుడూ ఒకే పద్ధతా ! కంటిన్యువస్‌గా ఫాలో అప్ చేస్తున్నాము. పాత పద్ధతే ఫాలో కావాల్సిన అవసరం లేదు. It is the responsibility of the State Government and the Union Government to take up

these big projects in the interest of the state and in the interest of the people at large. అందుచేత టేకప్ చేశాము. వారు ఏ విధంగా రెస్పాండ్ అవుతారో వేచి చూడాలి. పాత రోజుల్లో ఎట్లా చేశారో, ఇప్పుడూ అలానే చేస్తారనేది that is the hypothetical question. You can ask the Union Finance Minister.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- నేను నా స్పీచ్‌లో చెప్పాను. వారు ఆల్‌రెడీ అడిగారు. నేషనల్ ప్రాజక్ట్ అనే కాన్‌సెప్ట్ ఉందా? ఉంటే దాని విషయమై చెప్పండి.

శ్రీ వై.రామకృష్ణుడు :- ఉన్నాయా ? లేవా? అని కాదు. ఉన్నామంటే ఉన్నాము. బాక్రానంగల్ , దామోదర్ వ్యాలి రెండు ప్రాజక్టులు ఉన్నాయి.

శ్రీ ఎన్. ఇంద్రసెనారెడ్డి :- ఐ యామ్ సారీ.

మేడమ్ స్పీకర్ :- వారు చెప్పేది వినండి

SRI Y. RAMAKRISHNUDU: We have already made a request to the Government of India to take up these projects. Again, I am I requesting Mr. N. Indrasena Reddy garu, being the Floor Leader of the Bharatiya Janata Party, to come along with me to meet the Hon'ble Prime Minister to request him to take up these projects as national projects. ఐ రిక్వెస్ట్ ఎప్పుడో చాలా ప్రాజక్టులు చేపట్టి ఉంటారు. అది వారి కన్‌సిడరేషన్‌లో ఉంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, నా ఉపన్యాసములో చాలా చక్కగా చెప్పాను. బాక్రానంగల్ అని ఏదైతే వారు అంటున్నారో అది నేషనల్ ప్రాజక్టు కాదు. నేషనల్ ప్రాజక్ట్స్ అన్నది ఇంతకు ముందెక్కడా తీసుకోలేదు. అప్పుడు పార్టీషన్ సమయంలో కేంద్ర ప్రభుత్వము ఫైనాన్షియల్ సపోర్ట్ చేసింది. అక్కడ నుండి వచ్చిన వారికి ఎంప్లాయిమెంట్ క్రియేట్ చేయడానికి వెంటనే చేయడం జరిగింది. బాక్రానంగల్ , దామోదర్ వ్యాలీ ప్రాజక్టు రెండూ నేషనల్ ప్రాజక్టులు కావు అనే కాన్‌సెప్ట్ అర్థం చేసుకోవాలి.

మేడమ్ స్పీకర్ :- మంత్రి గార్ని పూర్తి చేయనీయండి. సమయం 7 గంటలు కాబోతోంది.

SRI Y. RAMAKRISHNUDU: Let us not resort to arguments. ఎ ప్రాజక్టులు ఇచ్చాము. ఏ ప్రాజక్టులు ఇవ్వలేదు, ఏ ప్రాజక్టులు ఇస్తారు. It is the intention of the State Government to place the matter before the Government of India for their consideration. We are repeatedly insisting for it.

SRI N. INDRASENA REDDY: If it is a financial commitment, we will come.

SRI Y. RAMAKRISHNUDU: This is not correct. Bu,t it is left to you. From our side, we have already requested the Hon'ble Prime Minister to consider these projects as national projects.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- నేషనల్ ప్రాజక్టు అనే పదం ఏమిటండీ. కేంద్రప్రభుత్వం వచ్చి కన్‌స్ట్రక్ట్ చేసి ఇవ్వాలంటే...

SRI Y. RAMAKRISHNUDU: Yes, we are requesting them to finance these projects. Without money, what can we do? If money is there, we ourselves can construct them. This is related to finances.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ :- ఇదేమి పద్ధతండీ. Let him complete his reply. If you have any doubt, you can seek clarification.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- బయటకి తప్పుడు సమాచారం పోతోంది.

సా.6.40

(అంతరాయం )

అధ్యక్షా, నేను ఇన్‌సిస్ట్ చేసి చెపుతున్నాను. నేషనల్ ప్రాజెక్టులకు దానికి ఎంత డిఫరెన్స్ వుందో చెప్పమనండి.

మేడమ్ స్పీకర్ ః- ఏమిటిది? On behalf of the Government of India, how can I tell?

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి ః- అధ్యక్షా, మేము....

(అంతరాయం )

మేడమ్ స్పీకర్ ః- మీరు ఉదయం 8.30 గంటల నుంచీ హౌస్‌లో కూర్చోండి. అప్పుడు ఖచ్చితంగా రిప్లై వినడం జరుగుతుంది. మీరు వెళతారు వస్తారు, వెళతారు వస్తారు. వచ్చినప్పుడు మాట్లాడాలంటే మాట్లాడతారా? ఏమి పద్ధతి యిది?

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి ః- ఈ హౌస్‌లో మాట్లాడేప్పుడు ఏదైనా సరే వాస్తవాలు మాట్లాడాలి. లాస్ట్ టైము బడ్జెటు స్పీచ్‌లో, అప్పటి ఫైనాన్స్ మినిస్టర్ మాట్లాడుతూ బయట నుంచి వచ్చిన అప్పులో కేంద్ర ప్రభుత్వం 30 శాతం తీసుకుంటుందని ముందు చెప్పారు. నేను ఆరోజు కౌంటర్ వేస్తే కాదన్నారు. తెల్లారిన తరువాత ప్రివిలేజ్ మోషన్ యిస్తున్నామంటే , వారే ముందు వచ్చి నేను చెప్పింది కరెక్టు కాదు అన్నారు. ఇప్పుడు కూడా అదేవిధంగా మమ్మల్ని మిస్ లీడ్ చేస్తున్నారు. అందువల్ల అదే కాకుండా...

శ్రీ వై. రామకృష్ణుడు:- విజన్ 2020 డాక్యుమెంట్‌లో ఏ అంశమయితే వుందో అది డైరెక్ట్ ప్రిన్సిపల్స్ ఆఫ్ కాన్స్టిట్యూషన్‌లో వున్నాయా లేదాని రాజశేఖర రెడ్డి అడిగారు. దానిలోనివన్నీ కూడా దీనిలో పొందుపరచడం జరిగింది. రాజ్యాంగంలోని విషయాలు అన్నీ యించుమించు , రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం ఏవిధంగా నడచుకోవాలో, ఏవిధంగా చేయాలో అన్నవి అన్నీ అందులో పొందుపరచడం జరిగింది. అందుచేత , అమలు చేయడంలో లోపాలు వుంటే వుండవచ్చుగానీ, పొరపాటు జరిగిందని ఒప్పుకునే వారు కొంతమందే వున్నారు. రాజ్యాంగంలోని వున్న విషయాలు, లేని విషయాలన్నింటినీ క్రోడీకరించి విజన్ 2020 పెట్టడం జరిగింది .రాజ్యాంగంలోవే దీనిలోనూ వుంటాయి. Directive Principles of the Constitution of India. మిగతా విషయాలూ యిందులో వున్నాయి . అందుచేత అవి పెట్టుకోవడం జరిగింది. అందుచేత the

Constitution is a guide to the Government. We are going to respect the Constitution. We are not misusing the constitution as it was misused earlier by sombody else.

రైస్ సబ్సిడీ గురించి చెప్పారు. కరెంటు విషయంలో కూడా రూ. 1000 కోట్లు బడ్జెటులో పెట్టాము. ఈ సంవత్సరం కూడా రైస్ సబ్సిడీని కంటిన్యూ చేస్తున్నాము. దానికి కావలసిన నిధులు యిందులో పెట్టాము. కార్డుల స్థానంలో కూపన్స్ యివ్వడం జరిగింది. ఎక్కడయితే బోగస్ కార్డులు వున్నాయో, అక్కడ వాటిని తగ్గించడం కోసం కార్డులను గుర్తించి కూపన్స్ యిచ్చినట్లయితే బాగుంటుందని, ఈ పద్ధతిని చేపట్టడం జరిగింది. దీని వల్ల సేవింగ్స్ వచ్చాయి. యింకా కొంత మంది అలాగే వున్నారు. అందుచేత ఎమ్.పి.ఏ. సర్వే చేస్తున్నాము. అది పర్ఫెక్ట్‌గా అయిన తరువాత ఎవరెవరికి కూపన్స్ యివ్వాలన్న దానిని పకడ్బందీగా , ఎఫెక్టివ్‌గా, ప్రాపర్‌గా టార్గెట్ చేయగలుగుతాము. అలా చేయక పోతే వున్న వాళ్లే లేని వాళ్లుగా మారి, దీనిని తీసుకునేందుకు అవకాశం వుంది. కనుక ఇదివరకటి పద్ధతి మంచిది కాదని, ఎఫెక్టివ్‌గా టార్గెటింగ్ చేయడానికి తగిన చర్యలు తీసుకున్నట్లుగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా, గతంలో పన్నులు చాలా వున్నాయాని వారన్నారు. వివరాలు చదువుతాను అంటే టైము అయిపోతుందన్న ఉద్దేశ్యంతో చదవలేదు. ఒక్కొక్క సంవత్సరం అప్పుడప్పుడు సర్‌ప్లస్ వున్న మాట వాస్తవం . 1951 నుంచీ తీసుకుంటే చాలా చోట్ల రెవిన్యూ డెఫిసిట్స్ వున్నాయి. చాలా చోట్ల ఫిజికల్ డెఫిసిట్స్ వున్నాయి. ఇక్కడ ఒక సంవత్సరం కాకపోతే ఒక సంవత్సరం సర్‌ప్లస్ రావాలని అన్నారు. అది చాలా కరెక్టు వాదన.

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి :-అంతకు ముందు , 1989 , 1994 సంవత్సరాలకు మొత్తము 1.3 శాతం టోటల్ రెవిన్యూ డెఫిసిట్ అన్నారు. అంతకు ముందు ఫిస్కల్ డెఫిసిట్ మాత్రమే వుంది. రెవిన్యూ డెఫిసిట్ లేదు. ఈ 5, 6 సంవత్సరాల నుంచి రెవిన్యూ డెఫిసిట్ అన్నది చాలా ఎక్కువగా వున్నాయన్నది వాస్తమా?

శ్రీ వై. రామకృష్ణుడు :- రెవిన్యూ డెఫిసిట్ దాదాపు 1970 నుంచి వస్తున్నది . 1950 నుంచీ పెరుగుతున్నది. మధ్య మధ్యలో అంటే 1960 లో ఒక సంవత్సరం మాత్రమే సర్‌ప్లస్ వుంది . నేను పూర్తి వివరాలను పంపిస్తాను. రెవిన్యూ, ఫిస్కల్ డెఫిసిట్ సంవత్సం సంవత్సరానికి పెరుగుతోంది. ఈ విధానాన్ని దృష్టిలో పెట్టుకుని దానిని ఏవిధంగా తగ్గించాలన్న వుద్దేశ్యంతో మేము వున్నాము. అందుకు గాను విజన్ పాలసీ కూడా తయారు చేస్తున్నాము. ఆ వివరాలు అన్నీ గౌరవ సభ్యులకు అందజేస్తాము .

అదేవిధంగా అప్పుల గురించి చెప్పారు. It is a well taken point. ఇప్పుడు వున్న పరిస్థితులలో రెవిన్యూ, ఫిస్కల్ డెఫిసిట్ వుంది. అందువల్ల మనం లోను తీసుకోవలసిన పరిస్థితి వుంది. కాకపోతే సర్‌ప్లస్ వుంది. అప్పు తీసుకుంటే బాగుండదన్న విధానం చెప్పారు. That is a well taken point and ఇందులో we are working out the capital expenditure. కాపిటల్ ఎక్స్‌పెండిచర్ గూర్చి చెప్పారు. డాటాను చదివాను. ముఖ్యంగా క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ ప్రత్యేకంగా ఈ సంవత్సరం రూ. 510 కోట్లు. ఇందాకే చెప్పాను, ప్లాన్ క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ రూ.3,802 కోట్లని. అలాగే నాన్ ప్లాన్‌లో యింకో రూ. 13 కోట్లు వుంది. మొత్తం నెట్ రూ. 1,195 కోట్లు వుంది . మొత్తం యిదంతా చూసుకుంటే రూ. 5010 కోట్లు క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌గా ఈనాడు ప్రపోజ్ చేయడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదే విధంగా ఒవైసీ గారు మాట్లాడుతూ, మైనారిటీలకు ఎంత కేటాయించారని అడిగారు. ఇప్పటికే రూ. 11.05 లు రిలీజ్ చేశాము. ఇంకో రూ. 5 కోట్లు రిలీజ్ చేస్తున్నాము. మొత్తం రూ.32.37 కోట్లలో, రూ. 27.24 కోట్లు యివ్వడం జరిగిందని మనవి చేస్తున్నాను.

ఎస్.ఆర్.ఎస్.పి స్టేజ్ II has the budget allocation. అందుచేత the budget allocation to the SRBC is Rs. 20.00 crores. అదేవిధంగా గౌరవ సభ్యులు మాట్లాడుతూ ఎస్.ఆర్.ఎస్.పి ఫేజ్ 2 కి ఈ బడ్జెటులో రూ.20 కోట్లు పెట్టడం జరిగిందని ఈ సందర్భంగా మనవి జేస్తున్నాను.

అదేవిధంగా ఉద్యోగాల గురించి చూసినట్లయితే ఎస్.సి, ఎస్.టి, బ్యాక్‌లాగ్‌ల గురించి యిందాకే చెప్పాను. 31 లక్షల కన్నా ఎక్కువ నిరుద్యోగులు వున్నారని, ఈ రికార్డులో చూపాము. బడ్జెటులో, ఎకనామిక్ సర్వేలో దాని గూర్చి వుంది. సర్వీస్ సెక్టారును ఇంప్రూవ్ చేయవలసి వుంది. మనకు ఏ సెక్టారులో ఉపయోగం వుంటుందో అక్కడ వాళ్లను రిక్రూట్ చేసుకోవాలి . అన్ ఎంప్లాయ్‌మెంట్ రేట్ పెరగకుండా ఉండాలని , చదువుకున్న వాళ్లందరికీ సరైన ఉద్యోగాలు వచ్చేలా చేయాలి. అలా రావాలంటే , మనకు వున్న సర్వీస్ సెక్టార్, ఇండస్ట్రీస్ సెక్టార్ బాగా పెరగవలసిన అవసరం వుంది.

సా.6-50

దానికి కావలసినటువంటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా ప్రవైడ్ చేస్తున్నాము. ఎస్.సి., ఎస్.టి., బ్యాక్‌లాగ్ పోస్టులు గురించి చెప్పారు. This I will examine. పేమెంట్ ఆఫ్ 1800 కోట్లరూపాయలు గురించి చెప్పారు. ఏ విధంగా జెడ్.బి.బి. కట్ చేశారని అడిగారు. దీంట్లో రెవెన్యూ ఎక్స్‌పెండిచర్, నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌లో కాని అనేక రకాలైన కాంపోనెంట్సు ఉంటాయి. శాలరీస్, కాంపోనెంట్సు పెన్షన్సు ఇవి అన్నీ పోగా అదర్ ఎక్స్‌పెండిచర్ ఉంటాయి. దానిలో స్కోప్ ఉన్నది ఆ స్కోప్పు ఉన్నంతవరకు స్కీమ్స్ చేశాము. స్కీమ్స్ కంప్లీట్ అయినచోట క్లోజ్ చేయడం జరిగింది. స్కీమ్స్‌ని ఎక్కడ తగ్గించలేదు. రాష్ట్రానికి అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగపడేటటువంటి వాటిని తగ్గించలెదు. మిస్‌లేనియస్ ఎక్స్‌పెండించర్ చాలావరకు కట్ చేసి 1800 కోట్ల రూపాయలు చెల్లించవలసిన బిల్సు ఉంటే ఆ బిల్సు అన్నీ పేమెంటు చేయడం జరిగింది. కన్సల్‌టేటివ్ కమిటీస్ వేయమని అడిగారు అసెంబ్లీ కమిటీస్ తమ ఇష్టం అధ్యక్షా, దానికి నేను ఆన్సర్ చెప్పేది లేదు. ప్రాజెక్ట్సు చాలా తక్కువ డబ్బులు కేటాయించామన్నారు. దీంట్లో వివరాలు అన్ని ఇవ్వడం జరిగింది. ఇరిగేషన్ డిమాండ్సులో ఆ వివరాలు అన్ని ఆ మంత్రిగారు చెబుతారు. నా బడ్జెట్ స్పీచ్‌లో మొత్తం ఇరిగేషన్‌కు ఎంత యాలకేట్ చేశామో చెప్పడం జరిగింది. మేజర్ ఇరిగేషన్‌కు2,743 కోట్ల రూపాయలు ప్లాన్, నాన్ ప్లాన్‌కు కలిపి వేశాము. మీడియం ఇరిగేషన్‌కు 287.59 కోట్లు మైనర్ ఇరిగేషన్‌కు 263.55 కోట్ల రూపాయలు మొత్తం ఇరిగేషన్‌కు సంబంధించి ఏర్పాటు చేశాము. వివరాలు అన్ని కావాలని అనుకొంటే డిమాండ్సులో ఇవ్వడం జరుగుతుంది లేకపోతే బుక్స్‌లో కూడా చూసుకోవచ్చు. ఎపిఇఆర్‌పి ఎప్పటి నుంచో అమలు జరుగుతోంది. ఇందాక నా స్పీచ్‌లో 23 ప్రాజెక్ట్సు నడుస్తున్నాయని చెప్పాను. డిఫరెన్సు ఏజెన్సీల దగ్గర నుంచి తెచ్చినటువంటివి అవి అన్నీ నడుస్తున్నాయి. వరల్డు బ్యాంక్, జపాను, ఆస్ట్రేలియా నుంచి తెచ్చినా 23 ప్రాజెక్ట్సు ఇంప్లిమెంటేషన్‌లో ఉన్నాయి.

పవర్ టారిఫ్ గురించి చెప్పారు It is before the APERC and it has to decide. వాళ్లు అవార్డు వచ్చిన తరువాతనే ప్రభుత్వం దగ్గరకు వస్తుంది. అప్పుడు we will think it over. ఎస్.డి. ఆర్.డి. గురించి ఆల్‌రెడీ చెప్పడం జరిగింది. హైద్రాబాదు ట్విన్‌సిటీస్ వాటర్ గురించి చెప్పారు this government is committed to bring water, agument it and supply to the Hyderabad twin cities. నరసింహయ్యగారు మాట్లాడుతూ జి.ఎస్.డి.పి. ఫోర్తులార్జెస్టు ఎకానమీ అన్నారు.సర్వే ఇవ్వడం జరిగింది. సర్వేలో చెప్పింది యధార్థమే నేను చెప్పింది యదార్థమే కాకపోతే ఇయర్సు తేడా వుంటాయి గత సంవత్సరం నేను చెబితే ఈ సంవత్సరం పాత సంవత్సరాలు అన్నీ కూడా చెప్పడం జరిగింది. స్ట్రక్చరల్ ఎడ్జెస్టుమెంటు లోను గురించి చెప్పారు. స్ట్రక్చరల్ ఎడ్జెస్టుమెంటు లోను కూడా బడ్జెట్‌లో మొత్తంగా వివరాలు అన్నీ చెప్పాము. మనకు రిసోర్‌సెస్ ఏ విధంగా వస్తుంది ఆ రిసోర్‌సెస్ ఏ విధంగా ఉపయోగించుకుంటున్నాము. అందుచేత దాంట్లో వివరాలు మళ్లీ మళ్లీ చెప్పకుండా డిటైల్ చెప్పాలంటే రేపు అప్రాప్రియేషన్ బిల్లులో చెబుతాను. మీరు చెప్పినవి అన్నీ

నోట్ చేసుకున్నాను. కరువు గురించి అడిగారు ఇప్పటికి 6 జిల్లాలకు 6 కోట్ల రూపాయల ఇచ్చారు ఇంకా 3 జిల్లాలకు 3 కోట్ల రూపాయలు ఇచ్చాము. ఆ విధంగా డబ్బు రిలీజ్ చేయడం జరిగింది. త్రాగునీటికి ఏవిధంగా ఇబ్బంది లేకుండా చేయమని సంబంధించిన డిపార్టుమెంటును కలెక్టర్సును ఎలర్టు చేశాము. ప్రతిపాదనలు కూడా పంపమని అడిగాము. ప్రపోజల్సు గురించి వెయిట్ చేస్తున్నాము రాగానే కరువు మీద మిగతా అన్నీటి మీద చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

త్రాగునీటికి సంబంధించినంతవరకు ఏఏ ప్రాంతాలలో ఇబ్బందులు ఉన్నాయో ఆ ప్రాంతాలలో త్రాగునీటి పనులు చేపట్టడంలో ప్రభుత్వం ఏ విధంగా వెనుకాడదని కూడా ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. అప్పలసూర్యనారయణ గారు బడ్జెట్ స్పీచ్ కావాలని అడిగారు అది మీ ఇష్టం . Because, it is going to be a public document, everybody can use it. కాగిత వెంకటరావు రోడ్డు డ్యామేజస్ గురించి చెప్పారు. దానికి కూడా గ్రాంట్సు పెట్టడం జరిగింది. గత సంవత్సరంలో కూడా 729 కోట్ల రూపాయలు పెట్టాము. దాంట్లో చాలావరకు రిపేర్సు కోసం ఖర్చు పెట్టడం జరిగింది. ఈ సంవత్సరం కూడా రోడ్సుకు ప్రయారిటీ ఇస్తు న్నాము. రఘువీరారెడ్డిగారు యూజర్సు చార్జీలు పెంచమని అస్యూరెన్సు ఇస్తారా అని అడిగారు ఇవి అన్నీ కూడా అయిపోతెటికల్ క్వొశ్చన్, అయిపోతెటికల్ క్వొశ్చన్ ఆన్సర్ చేయడం అది మంచి సాంప్రదాయం కాదు. యూజర్సు సర్వీస్ చార్జీస్ లోకల్ వాళ్లకే ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన. ప్రభుత్వం కలక్టు చేసుకొని ట్రెజరీలో పెట్టుకోవాలనే అటువంటి ఆలోచన చేయడం లేదు. సర్వీస్ చార్జీస్ వాళ్లే కలక్టు చేసుకొని డిపాజిట్ చేసుకొని మళ్లీ ఆ ఏరియా ఇంప్రూవ్‌మెంటుకో, ఏరియా ఇంప్రూవ్‌మెంటుకో వాళ్లు ఉపయోగించుకొనేటటువంటి చేయాలనేటటువంటిది ప్రభుత్వ ఆలోచన.

అదే విధంగా హౌసింగ్, స్కాలర్‌షిప్పు గురించి చెప్పారు. హోసింగ్‌లో ఈ సంవత్సరం 5 లక్షల ఇళ్లు పెట్టడం జరిగింది. ఇప్పటికి 37 లక్షల పైన ఇళ్ల నిర్మాణం జరిగింది. మిగతా హౌసెస్ ఇప్పుడు జరుగుతావున్నాయి. This is the continuous programm of our Government and we are giving top priority to it.

అదే విధంగా సి.ఎం .రిలీఫ్ ఫండ్ గురించి అడిగారు సి.ఎం .గారి దగ్గర అన్ని అప్లికేషన్సు పెడింగ్‌లో ఉన్నాయి. Depending upon resources. ఇప్పుడు అన్నీ గుజరాత్‌కు ఫండ్సు వెళుతున్నాయి స్కూల్సు అప్‌గ్రేడేషన్ ఎడ్యుకేషన్ డిమాండ్‌లో ఆ మంత్రిగారు చెబుతారు. ఇవి అన్నీ కూడా తరువాత మళ్లీ డిస్‌కషన్ జరుగుతుంది. ఆ డిస్‌కషన్‌లో మళ్లీ ఆ వివరాలు అన్నీ చెబుతాను. I thank all the Hon'ble Members for giving a patient hearing.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, అన్నీటి కంటే ముఖ్యంగా ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్ ఉద్యోగాలు 13,704 ఉన్నాయి. ఈ ప్రభుత్వానికి ఈ ఉద్యోగాలు భర్తీ చేయవలసిన కానిస్ట్యూషనల్ ఆబ్లిగేషన్ ఉన్నది. ఇప్పటికే చాలా ఆలశ్యం అయినది ఈ బ్యాక్‌లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి. ఇది కాక ఎస్.సి., ఎస్.టి., బి.సి. విద్యార్థులకు రావలసిన స్కాలర్‌షిప్పు దాదాపుగా రెండు సంవత్సరాల నుంచి రాలేదు. ఈ విషయాలు రెండు ప్రత్యేకమైన శ్రద్ధ తో రెండు రోజుల్లో దీనికి సంబంధించిన ఆర్డర్సు వచ్చే ఏర్పాట్లు చేస్తారా? తప్పకుండా చూడవలసిన అవసరం చాలా గట్టిగా వున్నది. It is a constitutional obligation. The Government has to issue orders within next one or two days.

SRI Y. RAMAKRISHNUDU: Just now, I have stated that the obligations of the constitution will be fulfilled by us, as we have every respect to it.

MADAM SPEAKER: The House is adjourned to meet again at 8.30 a.m. on Thursday, the 01st March, 2001.

(The House then adjourned at 6.59 p.m. to meet again at 8.30 a.m. on Thursday, the 01st March, 2001. )

.......

T